ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపాలు

# ANDHRA PRADESH
# LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

## OFFICIAL REPORT

శుక్రవారము, ఫిబ్రవరి 17, 2006

12 వ శా. స. VI స. వాల్యూం -- I నంబరు --3

శక సంవత్సరము - 1927, మాఘం - 28

## FRIDAY, THE 17th FEBRUARY, 2006

## 12 L.A. VI S. VOL-- I No. - 3

*28 - **Magh , 1927 - S.E.***

#

శాసనసభ సచివాలయము

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు - 500 004.

**LEGISLATURE SECRETARIAT**
**PUBLIC GARDENS**
**HYDERABAD**
**500 004.**

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ
## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | ః | శ్రీ కె. ఆర్. సురేష్‌రెడ్డి |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | ః | శ్రీ యు . పురుషోత్తమ రెడ్డి<br>శ్రీ బి. వేదవ్యాస్<br>డా.(శ్రీమతి) కుతూహలమ్మ<br>శ్రీ నాదెండ్ల మనోహర్<br>శ్రీ డి. నరేంద్ర కుమార్<br>శ్రీ ఎ. గోవింద నాయక్ |
| కార్యదర్శి | ః | శ్రీ కె. తుల్జానంద్ సింగ్ |
| ఉప కార్యదర్శులు | ః | శ్రీ ఎస్. వెంకటేష్<br>శ్రీ ఎస్. రాజ సదారామ్<br>శ్రీ యు. జగదీశ్వర్<br>శ్రీ ఎన్. అంజయ్య |
| సహాయ కార్యదర్శులు | ః | శ్రీ డి.శివరావు<br>శ్రీ ఎం. పాండురంగాచార్య<br>శ్రీ ఎం.వి.వి.సత్యానందం<br>శ్రీ పి. సీతారాములు<br>శ్రీ కె.ఎ.నర్సింహరాజు<br>శ్రీ డి. నర్సింహులు<br>శ్రీ పి. సత్యనారాయణ<br>శ్రీ కె. తులసీరాం<br>శ్రీ డి. సత్యనారాయణ<br>శ్రీ ఎ. రామిరెడ్డి |
| చీఫ్ రిపోర్టర్ | ః | శ్రీమతి వి. గిరిజా సుందరి |

--------

ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు
అధికార నివేదిక

( పన్నెండవ శాసనసభ)
( ఆరవ సమావేశము : మూడవరోజు )
శుక్రవారము, ఫిబ్రవరి **17, 2006**
సభ ఉ. గం. **8.30** లకు ప్రారంభమైనది
( గౌ. సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు )

----------

## విషయ సూచిక


1. సభా కార్యక్రమము

   వాయిదా తీర్మానముల గురించి

2. నక్షత్రపుగుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు
3. సభా సమక్షములో ఉంచిన పత్రములు
4. ప్రభుత్వ తీర్మానము

   మతపరమైన విశ్వాసాలు దెబ్బతినేలా ప్రొఫెట్ మహమ్మద్ కేరికేచర్స్‌ను, డెన్మార్క్ పత్రికలో ప్రచురించడం గురించి

5. సంతాప ప్రతిపాదనలు

   1. ఆంధ్రప్రదేశ్ శాసన సభ మాజీ సభ్యులు శ్రీ వి. ఆదాము గారి మృతిపట్ల
   2. ఆంధ్రప్రదేశ్ శాసన సభ మాజీ సభ్యులు శ్రీ విజయ శిఖామణిగారి మృతిపట్ల

6. గవర్నర్ గారి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానముపై చర్చ
7. హోం శాఖ మంత్రి ప్రకటన

   మతపరమైన విశ్వాసాలు దెబ్బతినేలా ప్రొఫెట్ మహమ్మద్ కేరికేచర్స్‌ను, డెన్మార్క్ పత్రికలో ప్రచురించడంపై


-------

## సభా కార్యక్రమము

## వాయిదాతీర్మానముల గురించి

MR. SPEAKER: Today, I have received five adjournment motions. The adjournment motion notice given by Dr. N. Janardhan Reddy and others regarding lack of Government support to the Handlooms workers and non-payment of remunerative payment to the handloom products, resulting in suicides has been disallowed.

The adjournment motion notice given by Dr. G.Vijayarama Rao and others regarding submergence of villages in scheduled area under the Polavaram Project without obtaining the permission of the President of India has been disallowed.

The adjournment motion notice given by Sri Nomula Narasimhaiah and others regarding operation of Lifts in the state by the Government, especially on the Nagarjuna Sagar Right Canal has also been disallowed.

The adjournment motion notice given by Sri Chada Venkat Reddy and others regarding operation of all Lifts in the state by the Government, especially on the Nagarjuna Sagar Right and Left canals with regular supply of power in order to save the ryots has also been disallowed.

The adjournment motion notice given by Sri G. Kishan Reddy regarding non-release of scholarships and non-reimbursement of fee to the backward clas students causing lot of injustice to them has also been disallowed. We will go to the question hour. Question No.5241.

శ్రీ నోముల నర్సింహయ్య (నకిరేకల్) : అధ్యక్షా, రైతులకు సంబంధించిన సమస్య. ప్రభుత్వాన్ని ఒక ప్రకటన చేయమనండి.

శ్రీ చాడా వెంకట రెడ్డి (ఇందుర్తి) : నాగార్జునసాగర్ కుడి, ఎడమ కాల్వల రైతులు బాగా ఇబ్బంది పడుతున్నారు.

మిస్టర్ స్పీకర్ : మీరు ఇప్పుడు ఇచ్చిన అడ్జర్న్‌మెంట్ మోషన్లో అంశాలనే బిఏసిలో ప్రయార్టీస్ ఫిక్స్ చేసుకున్నాము. బడ్జెట్ డిమాండ్‌లలో మొదటి అంశం Irrigation and other groups లో వీటిని టాప్ ప్రయార్టీలో పెట్టాము. You can take it up in it. Venkat Reddy garu, your subject can also be taken up in it.

శ్రీ నోముల నర్సింహయ్య : ఒకవైపు క్యాబినెట్ మీటింగులు జరుగుతున్నాయి...

మిస్టర్ స్పీకర్ : అవునండీ ! you can take it up in the Governor's Address. You will be given opportunity today.

శ్రీ చాడ వెంకటరెడ్డి : సాగర్ కుడి, ఎడమ కాల్వల కింద ఉన్న రైతులు చాలా ఆందోళనగా ఉన్నారు.....

(తెలుగుదేశం, టి.ఆర్.ఎస్. పార్టీలకు చెందిన గౌ.సభ్యుల నుండి అంతరాయం )

(At this juncture, the Hon'ble Members belonging to C.P.I. & C.P.I. (M) parties rushed to the Well of the House)

మిస్టర్ స్పీకర్ : ఈరోజు గవర్నర్ ప్రసంగం మీద మీ అందరి ఉపన్యాసాలుంటాయి. ఆ తరువాత గవర్నమెంట్ రిప్లయ్ ఇస్తుంది. You can mention it while speaking on the Governor's Address. అందులో మీరు మాట్లాడండి. ఈరోజు మీకు అవకాశం వస్తుంది. ఈరోజు చర్చ ఉంది గవర్నర్‌గారి ప్రసంగం మీద. ఆ అవకాశాన్ని ఉపయోగించుకోండి. No body will stop you.

(ప్రతిపక్షపార్టీల నుండి నిరంతర అంతరాయం )

(" పోలీసుల పహరాలో పోలవరం నిర్మాణమా, Shame, Shame " అని వ్రాయబడిన ప్లకార్డులను టి.ఆర్.ఎస్.కు చెందిన గౌ.సభ్యులు సభలో ప్రదర్శించసాగారు)

డా.జి. విజయరామారావు (స్టేషన్ ఘనపూర్) : రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా 1/70 చట్టానికి వ్యతిరేకంగా , 73వ రాజ్యాంగ సవరణ చట్టానికి విరుద్ధంగా ఈరోజు పోలవరం ప్రాజెక్టు నిర్మాణాన్ని చేపడుతున్నారు.....

మిస్టర్ స్పీకర్ : మీరు లేవనెత్తిన అంశాన్ని ఈ రోజు చర్చించడానికి మీకు అవకాశాలున్నాయి. ఈరోజు గవర్నర్‌గారి ప్రసంగం మీద your party will get an opportunity to speak.

(ఈ దశలో " రాష్ట్రంలోని లిఫ్టులన్నీ ప్రభుత్వమే నిర్వహించాలి " అని వ్రాయబడిన ప్లకార్డులను సిపిఐకి చెందిన గౌ.సభ్యులు, " చేనేత రంగాన్ని ఆదుకోవాలి " అని వ్రాయబడిన ప్లకార్డులను తెలుగుదేశం పార్టీకి చెందిన గౌ.సభ్యులు, "ఇందిరమ్మ రాజ్యం అంటే ఇందిరాసాగర్ (పోలవరం) ఆదివాసులను ముంచడమా" అని వ్రాయబడిన ప్లకార్డులను తె.రా.స.కు చెందిన గౌ.సభ్యులు, " సాగర్ ఎడమ, కుడి కాల్వల లిఫ్టుల సాగుభూమిని ఆయకట్టు అంతర్భాగంగా చూడాలి" అని వ్రాయబడిన ప్లకార్డులను సిపిఐ(ఎం)కు చెందిన గౌ.సభ్యులు సభలో ప్రదర్శించసాగారు)

మీకు అవకాశాలున్నాయి. మార్గం లేదంటే, I will agree with you. ప్రతి పార్టీకి సమయం ఇవ్వబడుతుంది. ఆ అలొకేట్ చేసిన సమయంలో మీరు ఏ అంశాలు ముఖ్యమైనవని అనుకుంటారో, ఆ అంశాలపై మాట్లాడటానికి ఈరోజు అవకాశం ఉంది మీకు. When you have all the opportunities available, you should avail all those opportunities.

డా.జి.విజయరామారావు : రాజ్యాంగంలోని అయిదవ షెడ్యూల్‌కు వ్యతిరేకంగా పోలవరం నిర్మాణం జరుగుతోంది.

MR. SPEAKER: Yesterday, the whole day has been spent on that subject and again you have given adjournment motion on the same subject. You are misusing the opportunities. I need to reexamine the option available under adjournment motions. As per the rules, a subject which is once discussed in the House cannot be raised in the form of adjournment motion.

మీరు అడ్జర్న్‌మెంట్ మోషన్లో ఇచ్చిన అంశాలపై గవర్నర్‌గారి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే చర్చలో లేవనెత్తి మీ డిమాండ్స్ చెప్పండి. You put forth your demand and your party's view so that the Hon'ble Chief Minister will

reply to it. When the option is clearly available to you then why should you disturb the proceedings of the House?

(చేనేత రంగాన్ని ఆదుకోవాలి, చేనేత కార్మికులను ఆదుకోవాలంటూ తెలుగుదేశం పార్టీకి చెందిన గౌ.సభ్యులు నినాదాలివ్వసాగారు )

(లిఫ్టు రైతుల్ని కాపాడాలి, కాపాడాలి అని వామపక్షాల సభ్యులు నినాదాలివ్వసాగారు)

ఈ రోజు మీకు అవకాశం ఉంది. మీరు నాకు అయిదు అడ్జర్న్‌మెంట్ మోషన్లు ఇచ్చి ఈ విధంగా హౌజ్‌ను స్టాల్ చేస్తే ఏమి ఉపయోగం? నేను చెప్పాను కదా ! మీకు మాట్లాడటానికి అవకాశం లేకపోతే, then I welcome you. But today you have the opportunity to speak on the Governor's Address. కాని ఈ రోజు మీకు అవకాశం ఉంది. Today, you can debate on the Governor's Address and you can mention your issues in it and the Government will reply to it. ఈ దినమంతా మాట్లాడుదాము.

(ఉభయ వామపక్షాలు, తెలుగుదేశం పార్టీకు చెందిన గౌ.సభ్యులు నినాదాలివ్వసాగారు )

మీరు లేవనెత్తిన అంశాలన్నీ చర్చించడానికి ఈరోజు అవకాశం ఉంది. ఆ చర్చ తరువాత ప్రభుత్వం రిప్లయ్ వస్తుంది. ఆ రిప్లయ్‌లో మీరు అడిగిన అంశాలకు ప్రభుత్వం ఏ విధంగా స్పందిస్తుందో మీరు వేచి చూడాలి.

(అంతరాయం కొనసాగింపు)

This is not proper. You are all senior Members and well versed with the rules and procedures,

(అంతరాయం )

ఈ విధంగా అయితే -- I am sorry, I cannot help you.

(చేనేత రంగాన్ని కాపాడాలి, కాపాడాలి అని తెలుగుదేశం పార్టీకి చెందిన గౌ.సభ్యులు, లిఫ్టులన్నీ ప్రభుత్వమే నిర్వహించాలని ఉభయ కమ్యూనిస్టు పార్టీలకు చెందిన గౌ.సభ్యులు వెల్ దగ్గర నిలబడి నినాదాలివ్వసాగారు )

ఈ రోజు చర్చకు అవకాశం ఉన్నప్పుడు ఇంత అల్లరి అవసరం లేదు. మీకు అవకాశం ఉంది. We have listed agenda to facilitate all these issues. Ample time will be given to all of you in the Governor's Address and you can debate your issues in it.

డా.జి. విజయరామారావు : రాజ్యాంగంలోని 5వ షెడ్యూలుకు వ్యతిరేకంగా పోలవరం నిర్మాణం జరుగుతోంది.....

MR. SPEAKER: Vijayarama Rao garu, you have raised the same subject yesterday and interrupted the proceedings. ఈ రోజు మీరు ఇచ్చిన అడ్జర్న్‌మెంట్‌మోషన్‌కు sanctity ఉండాలి కదా ! You should not misuse any option. Today, you have an opportunity to debate and you can use that opportunity.

శ్రీ నోముల నర్సింహయ్య : సార్, రైతులకు సంబంధించిన అంశం ఇది.

డా.జి. విజయరామారావు : సార్, ఇక్కడ మాట్లాడటం కాదు.

MR. SPEAKER: I have made it very clear. ఈ రోజు అయిదు అడ్జర్న్‌మెంట్ మోషన్స్ వచ్చాయి. వాటన్నింటిపైన మాట్లాడటానికి ఈరోజు మీకు సమయం ఉంది. ఆ సమయాన్ని మీరు ఉపయోగించుకోండి.

(లిఫ్టులన్నీ ప్రభుత్వమే నడపాలి అని వామపక్షాలు నినాదాలివ్వసాగారు )

అయిదు డిఫరెంట్ సబ్జక్ట్సు మీద అడ్జర్న్‌మెంట్ మోషన్స్ ఉన్నాయి. ఈ రోజు జరిగే చర్చలో మీరు అవే అంశాల్ని లేవనెత్తండి. మీకు ఎటువంటి ఇబ్బంది లేదు. మీరు అడ్జర్న్‌మెంట్ మోషన్లో లేవనెత్తిన అంశాలు ముఖ్యమైనవి అనుకుంటే you avail the opportunity today.

ఉ.8.40

వినండి. మీరు మొదలు పెట్టండి . You will be given ample time. ముఖ్యమంత్రి గారే రిప్లయి చేస్తున్నారు రేపు.

(Interruptions from Sri Nomula Narasimhaiah & Sri Chada Venkat Reddy)

I am sorry, this is not proper. నేను మీకు స్పష్టంగా చెప్పాను. Ambiguity లేదు. ఇబ్బంది లేదు. మీకు ఏమి ఇబ్బంది ఉంది? మీరు మాట్లాడటానికి సమయం ఉంది. అవకాశం ఉంది. ఉపయోగించుకోండి ఆ అవకాశాన్ని. మీరు మాట్లాడేక ముఖ్యమంత్రి గారే రిప్లయి ఇస్తారు. గవర్నరు గారి ప్రసంగం మీద ధన్యవాదాలు చెప్పేదాని మీద వారి రిప్లయే ఉంటుంది. What more you want? నేను చెబుతున్నాను. వేరే రూపం ఏమీ లేదు. ఈ రోజే చర్చిద్దాము. What more do you want? You take advantage of it. నేను చెప్పేను కదా! ఇబ్బంది ఏమీ లేదు. ఈ రోజు 5 అడ్జర్నుమెంటు మోషన్సు ఇచ్చారు. వాటన్నిటి మీద స్టేట్‌మెంట్సు ఇవ్వడం వీలు కాదు. మాట్లాడటానికి మీకు ఈ రోజే అవకాశం ఉంది. What more do you want? ఈ రోజు అవకాశం ఉంది. మీరు Governor's Address మీద మాట్లాడటానికి అవకాశం ఉంది. ఈ సమస్య పైన ఎప్పుడు మాట్లాడాలి, ఎలా మాట్లాడాలి చెప్పేను. ఈ రోజు క్వశ్చన్ అవర్ తర్వాత ఇమీడియెట్‌గా చర్చించండి. చెబుతున్నాను కదా. What more can the Chair do? మీరు లేవనెత్తిన అంశాలపై మాట్లాడమని చెబుతున్నాను. ఈ రోజే మాట్లాడండి. 5 అడ్జర్నుమెంటు మోషన్సు ఇచ్చారు. You should know the procedures. ప్రతి ఒక్క అంశాన్ని చర్చించడానికి today the whole day we are sitting and working. Kindly, go back to your seats.

( అంతవరకూ నినాదాలు చేస్తూ ముందుకు వచ్చిన గౌరవ సభ్యులు తమ తమ స్థానాలకు వెళ్లి కూర్చున్నారు.)

శ్రీ కె. రోశయ్య : అధ్యక్షా, గవర్నరు గారి ప్రసంగానికి ధన్యవాదాలు చెప్పే తీర్మానాన్ని నిన్న ఇంట్రడ్యూస్ చేయడం జరిగింది. దాని మీద మాట్లాడటానికి వారికి సంపూర్ణమైన అవకాశం ఉంది. అత్యంత ప్రధానమైన ప్రజా సమస్యల గురించి వారు ప్రస్తావన చేయడానికి ప్రయత్నిస్తున్నారనేది అర్థం అవుతోంది గానీ, క్షమించాలి, నా వరకూ నేను సరిగా అర్థం చేసుకోలేకపోతున్నాను. ఏ సమస్య మీద వారు ఏం మాట్లాడుతున్నారో తెలియని వాతావరణం ఉంది.

( అంతరాయం)

అధ్యక్షా, గౌరవనీయులు నర్సింహా రెడ్డి గారు అడ్జర్నుమెంటు మోషను ఇచ్చామంటున్నారు. ఓ.కె. అడ్జర్నుమెంటు మోషనును రిసీవ్ చేసుకున్నారు, రిజెక్టు చేశారు. దాని తర్వాత ఏం మాట్లాడుతున్నారనేది అర్థం కావడం లేదు. ప్రతిపక్ష నాయకులకు, ప్రతిపక్షంలో ఉన్న మిత్రులకు, ప్రభుత్వ పక్షంలో ఉన్న మిత్రులకు అందరికీ ఒకటే విజ్ఞప్తి చేస్తున్నాను. మనం చర్చించుకుంటే అనేక సమస్యల గురించి తీవ్రంగా స్పందించడానికి కూడా అవకాశం ఉంటుంది. చర్చలో మీరు కొన్ని అంశాలను లేవనెత్తితే ప్రభుత్వానికి కూడా దానికి జవాబు చెప్పాల్సిన గురుతరమైన బాధ్యత ఉంటుంది. అలా కాకుండా సభా సమయాన్ని వృ

ధా చేసుకుంటే, ప్రభుత్వం కూడా నిమ్మకు నీరెత్తినట్టు కూర్చుంటుంది. చర్చిస్తే ప్రభుత్వ యంత్రాంగంలో చలనం ఉంటుంది. విషయాలను ప్రస్తావించండి. ఒకరి తర్వాత ఒకరు మీరు ప్రస్తావిస్తే ముఖ్యమంత్రి గారు వారి ప్రసంగంలో జవాబు ఇస్తారు. జవాబు కంటే కూడా ముఖ్యంగా డిపార్టుమెంటులో కదలిక వస్తుంది. మీరు ప్రస్తావించిన సమస్య మీద అంతో ఇంతో డిపార్టుమెంటు కదిలి పని చేయాల్సిన అవసరం వస్తుంది. నిన్న ఒక రోజు అయింది. మొన్న కండోలెన్సు అయింది. గవర్నరు గారి ప్రసంగం మీద చర్చ చేసుకోవాలి. ఒక రోజున దానిని సద్వినియోగం చేసుకోలేకపోయాం. ఇది రెండవ రోజు. ముఖ్యమంత్రి గారు జవాబు చెప్పాలి. నేను ఇంకొకటి కూడా ప్రభుత్వం వైపు నుంచి చెబుతున్నాను, చర్చ సాగుతూ వుంటే, టైము చాలదు అనుకుంటే, కావాలంటే సాయంత్రం వరకూ కూడ కూర్చుందాము. చర్చించుకుందాము. జవాబు వినండి. తర్వాత మీకు ఆప్షన్సు ఎటుతిరిగీ ఉంటాయి. గవర్నమెంటు జవాబుతో మీకు తృప్తి లేకపోతే మీకు ఆప్షన్సు ఉంటాయి. ఎడాప్టు చేసుకోవచ్చు. కాని చర్చకు అవకాశం లేని వాతావరణం కల్పించవద్దు. దయచేసి సభను చర్చకు పరిమితం చేసి నడిపించుకుందాం. అనేక సమస్యల మీద ఆలోచనలు ఉంటాయి. ఎవరినీ తప్పు పట్టము. ఒక్కొక్కరికి ఒక్కొక్క సమస్య మీద ప్రాధాన్యత ఉంటుంది. పార్టీ తరపున గాని, సభ్యుల తరపున గాని ప్రస్తావించండి. నా మనవి, సభను నడుపుకోడానికి దయచేసి, సహకరించండి.

శ్రీ నోముల నర్సింహయ్య : సబ్జెక్టులోకి పోకుండా ఒక మాట చెప్పాలి, అవకాశం ఇవ్వండి.

MR. SPEAKER: The Government has made its stand very clear. మీరు లేవనెత్తిన అడ్జర్నుమెంటు మోషన్సుపై ధన్యవాదాల ఉపన్యాసాలలో మీరు ఎవైల్ చేసుకోండి. రేపు ముఖ్యమంత్రి గారి రిప్లయ్ ఉంటుంది.

శ్రీ నోముల నర్సింహయ్య : పెద్దలు రోశయ్య గారు చెప్పిన విషయాలతో ఏకీభవిస్తున్నాను. నా మనవి ప్రభుత్వానికి తమరి ద్వారా ఏమిటంటే, అనేక సమస్యలు గవర్నరు గారి ప్రసంగంలో ప్రస్తావించారు. రాష్ట్రంలో ప్రజలు, వివిధ వర్గాల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలున్నాయి. ఇమీడియెట్‌గా ప్రభుత్వం వాటి మీద రియాక్టు అయితే, ఒక మాట చెబితే ప్రజలకు గాని, ప్రతిపక్ష నాయకులకు గాని నమ్మకం వస్తుంది. అంతే తప్ప, సభా సమయాన్ని వృధా చేయాలని గాని, గవర్నరు గారి ప్రసంగం మీద పార్టీలు గాని, సభ్యులు గాని వారి ఫీలింగ్సు చెప్పకూడదని గాని కాదు. రెండవ అంశం, ఎట్టి పరిస్థితులలోను అసెంబ్లీని స్టాల్ చేయాలనే దురుద్దేశం లేని వాళ్లం. ప్రజా సమస్యలను మాత్రమే చర్చించాలనుకునే వాళ్లలో మొట్టమొదటి వాళ్లం. దయచేసి, ప్రభుత్వం అటువైపు నుంచి వాళ్ల రియాక్షను, ఫీలింగ్సు చెబితే బాగుంటుంది. సభా సమయం వృధా కాదు. నిన్న మీరు చెప్పగానే కూర్చున్నాం కదా.

శ్రీ పి. కేశవ్ (ఉరవకొండ) : అధ్యక్షా, మేము చేనేత రంగం మీద అడ్జర్నుమెంటు మోషను ఇచ్చాం. తమరు రిజెక్టు చేశారు. రాష్ట్రంలో ప్రధానమైన సమస్యగా మరొకసారి తమ దృష్టికి తెచ్చాము. ఈ నేపథ్యంలో ఒకటి రిక్వెస్టు చేశాం. జీవో ఇచ్చినట్లు ఈ రోజు వార్తాపత్రికలలో చూశాం. శాసన సభ నడుస్తూ ఉంటే ఒక ప్రకటన ఇవ్వమన్నాం . అది ఒక మేజర్ ఇండస్ట్రీ. వ్యవసాయ రంగం తర్వాత దాదాపు కోటి జనాభా దాని మీద ఆధారపడి ఉన్నారు. ప్రభుత్వం జీవో ఇచ్చింది కాబట్టి, ఒక స్టేట్‌మెంట్ ఇస్తే సభకు గౌరవంగా ఉంటుంది. సభా గౌరవాన్ని కాపాడాలని కోరుతున్నాను.

ఉ. 8 . 50

అత్యవసర పరిస్థితి సమస్యలపైన ఎడ్జర్నమెంట్ మోషన్ ఇవ్వడం ప్రతిపక్షాల హక్కు. అని ప్రభుత్వానికి వేరే చెప్పాల్సిన అవసరం లేదు . అయితే ప్రధానంగా వీటిని రిజెక్ట్ చేస్తూ ఉంటారు . ఇది సంప్రదాయంగా వస్తున్న పద్ధతి . ప్రజలయొక్క అత్యవసరమైన సమస్యలను ప్రొజెక్ట్ చేస్తున్నపుడు ప్రభుత్వ స్పందన వాటిపైన ఉంటే బాగుంటుంది . గవర్నరుగారి ప్రసంగం తప్పనిసరిగా జరగాలి కానీ నిన్న వృధా అయింది . ఈ రోజు సజావుగా జరగాలని మా అభిప్రాయం .

ఈ రోజు, రేపు ముగింపు చేసుకుంటే తప్ప , బడ్జెట్ సమయం సద్వినియోగం చేసుకోవలసిన అవసరం ఉందని మాపార్టీ వైపు అభిప్రాయపడుతున్నాము . అత్యవసర సమస్యలు ఎప్పటికప్పుడు ప్రభుత్వం వైపు నుండి సానుకులమైన స్పందన రావడం ద్వారా సభ సజావుగా జరగడానికి బాగుంటుందని మాపార్టీ వైపు నుండి ప్రభుత్వానికి సహకరిస్తామని తెలియజేస్తున్నాను .

డా . జి . విజయ రామారావు ః సార్, అత్యవసర ప్రజాసమస్యలపైన ఎడ్జర్నమెంట్ మోషన్ ఇవ్వాలి . నిన్న మేము లేవనెత్తిన అంశం పైననే ఈ రోజు కూడా వచ్చాము . మళ్లీ మళ్లీ ఎందుకు లేవనెత్తుతున్నారు అని సభ్యులు చాలామందికి అనుమానం వస్తున్నది . మీ ముందు మా పాయింట్ చెప్పాల్సిన అవసరం ఉంది . నిన్న చర్చ జరిగింది తరువాత హౌస్ నడవలేదు . మేము డిమాండ్ చేసిన నాలుగయిదు అంశాలలో స్పష్టత కోరాము . రాజ్యాంగంలోని 5 వ షెడ్యూలు ........

మిస్టర్ స్పీకర్ ః ఎడ్జర్నమెంట్ మోషన్ ఏమన్నా ఉంటే మాట్లాడుతున్నాము . నిన్నటి ఇష్యూ అంటే మళ్లీ డైవర్ట్ అవుతుంది .

డా జి . విజయ రామారావు ః రాజ్యాంగంలోని 5వ షెడ్యూలుకు వ్యతిరేకంగా నిర్ణయం జరిగితే 1/70 యాక్ట్‌కు వ్యతిరేకంగా అది రాజ్యాంగ విరుద్ధం కాదా ? ప్రజా సమస్య కాదా ? అత్యంత ........

MR. SPEAKER: Please don't go into subject. The House has to run as per the rules and procedure.

శ్రీ ఎన్ . కిరణ్‌కుమార్ రెడ్డి (వాయల్పాడు) ః అధ్యక్షా, I would like to bring to the notice of the Members through you 505 of Kaul and Shakdhar. It has been held that an Adjournment Motion on a matter which can be raised during debate of the Motion of Thanks on Presidential Address, Budget Discussion, Motion on international situations, Motion regarding a matter of public importance such as Food Policy etc., to be held in the same Session is not in order. Similarly, a matter which can be raised under any procedural device - Calling Attention Notices, Short Notice Questions, Half an Hour Discussions and Short Duration Discussions cannot be raised through an Adjournment Motion.

I request the Members through you Sir, 30 రోజులు మనకు సెషన్ ఉంది కాబట్టి చాలా అవకాశాలు ఉన్నాయి కాబట్టి ఎడ్జర్నమెంట్ మోషన్ రూపంలో అవకాశం లేనివాటిని మాత్రమే తీసుకుని వచ్చి సభాసమయం వృధా చేయకుండా చేయాలని కోరుతున్నాను .

డా . జి . విజయ రామారావు ః ఎడ్జర్నమెంట్ మోషన్ తప్ప వేరే వాటి గురించి వచ్చే అవకాశం లేదు . చాలా ప్రధానమైన అంశం .

మిస్టర్ స్పీకర్ ః ఒక్క నిముషం కూర్చోండి . I have to set the records straight. Today I have received five Adjournment Motions. Kaul and Shakdhar what Chief Whip has quoted is very clear. మీరు లెవనెత్తిన అంశాలు ప్రాధాన్యత కల అంశాలే వాటిని ఈ రోజు చర్చించడానికి ఈ రోజు వరకు అవకాశం ఉంది . Under the Motion of Thanks on Governor's Address మాట్లాడడానికి అవకాశం ఉన్న సమస్యపై చర్చచేసి దానిని ఉపయోగించుకుని then the Government would reply to that. Subsequently if you are not satisfied you have other options. If the matter is of public importance, today itself, it could be taken up. There is no ambiguity. ఇందులో ఏ అంశం చర్చించడానికి అవకాశం లేదనే ప్రశ్న లేదు . ఈరోజు క్వశ్చనవర్ తరువాత ఇమీడియట్‌గా

చర్చిద్దాము . కాబట్టి let us go into Question Hour. I will take up thereafter the discussion on Motion of Thanks on Governor's Address. All the Members can participate in it.

డా జి . విజయ రామారావు : రెగ్యులర్ బిజినెస్ సర్ .

MR. SPEAKER: Every thing whatever you speak in the august House will be a part of business of the House. కాబట్టి మీరు లేవనెత్తిన అంశాలు you can avail under the Governor's Address. మీకు మాట్లాడానికి స్కోప్ ఇక్కడ ఉందనేది I am trying to enlighten you.

DR. G. VIJAYARAMA RAO: When the Government is not responding what is the point in raising under different options. If the Government is not coming forward for any solution, there is no point in coming under various options.

MR. SPEAKER: Today, I will take up under Governor's Address.

డా జి . విజయ రామారావు :ఎడ్జర్నమెంట్ మోషన్ క్రింద కాదు .

మిస్టర్ స్పీకర్ : మీకు మాట్లాడడానికి అవకాశం ఉంటుంది అని చాలా స్పష్టంగా చెప్పాను .

డా జి . విజయ రామారావు : ఎడ్జర్నమెంట్ మోషన్ క్రింద తీసుకోలేని అంశం . వేరే నిబంధన క్రింద కూడా తీసుకోలేని అంశం .

MR. SPEAKER: I am permitting you today. మీకు ఈ రోజు మాట్లాడడానికి అవకాశం రాబోతుంది . ఆ అవకాశం ఉపయోగించుకోండి .

( సిపిఎం పార్టీ గౌరవసభ్యులు తమస్థానాల నుండి లేచి అవకాశం ఇవ్వాలని కోరారు )

రాజయ్యగారూ, మీపార్టీ మాట్లాడేప్పుడు you can refer the issue. Kindly resume your seat.

(INTERRUPTIONS)

శ్రీ కె . రోశయ్య : చేనేత కార్మికులు గానీ, మిగిలిన సమస్యలు గానీ ఎడ్జర్నమెంట్ మోషన్‌లో ప్రస్తావించరు . వాటిని చర్చలలో ప్రస్తావించవచ్చు . లేకపోతే ప్రభుత్వమే తగిన సమయంలో తగు సమాధానం చెబుతుంది .

( తెలంగాణా రాష్ట్ర సమితి గౌరవసభ్యులు డా . జి . విజయ రామారావు, సర్వశ్రీ నాయిని నరసింహా రెడ్డి, టి . హరీష్‌రావు తదితరులు పోడియం వద్దకు వచ్చారు )

MR. SPEAKER: I request the Members to resume their seats. ఈ రోజు మాట్లాడడానికి అవకాశం ఉంది . You can speak today. ఈ రోజు మీరు మాట్లాడుతారు .

శ్రీ టి . హరీష్ రావు (సిద్ధిపేట) : గవర్నమెంట్ నుండి స్పందన లేదు సార్ .

శ్రీ నాయని నరసింహా రెడ్డి (ముషీరాబాద్)ః తెలంగాణాకు అన్యాయం జరిగితే ఎట్లా సార్, మేము వచ్చింది అందుకు .

మిస్టర్ స్పీకర్ ః నర్సింహా రెడ్డిగారూ, ఏ సమస్య, ఏ అన్యాయం అనేది చర్చల ద్వారా తేలుతుంది . చర్చలలో పార్టిసిపేట్ కావాలి . సమయం ఉపయోగించుకోవాలి . ఈరోజు మాట్లాడడానికి అవకాశం ఉంటుంది . అందులో whatever you feel you can express. మీరు మాట్లాడదలచుకున్న అన్ని అంశాలు చర్చించండి . You will be given an opportunity to speak.

ఉ.9.00

( వెల్ వద్దనున్న తెలంగాణా రాష్ట్ర సమితి సభ్యులచే తీవ్ర అంతరాయం )

మీరు ఈ విధంగా ప్రీ డిటర్మైన్డ్‌గా వస్తే బాగుండదు. You have to see. మీకు అన్ని అవకాశాలూ వున్నాయి, మీకున్న ఫ్లెగ్జిబిలిటీస్‌ను గురించి చెప్పాను. మీరు వాటిని ఉపయోగించుకోవచ్చును. By stalling the House no purpose would be served.

( తిరిగి అంతరాయం )

ఈ సభలో చర్చ జరగాలి కాని డిజ్‌రప్షన్స్ కాదు. It should not be done. Please take your seats. క్వశ్చన్ అవర్ తరువాత let us find a mechanism to get over this impasse. Let the Question Hour continue. ప్రశ్నోత్తరాల సమయం తరువాత I will try to look into the details. I will try to find a way out. I request the Members to take their seats. ప్రశ్నోత్తరాలు అనేవి, హౌజ్ యొక్క ప్రాపర్టీ. క్వశ్చన్ అవర్‌లో అనేక క్వశ్చన్స్ వస్తూ వుంటాయి, మీరు వాటి మీద మాట్లాడవచ్చు.

శ్రీ ఎ.చంద్రశేఖర్ (వికారాబాద్) ః సర్, మేము రేపటి నుంచి మాట్లాడనే మాట్లాడము. ఈ సబ్జక్ట్‌తోసహా మరే సబ్జక్ట్ గురించీ మాట్లాడము.

మిస్టర్ స్పీకర్ ః మాట్లాడము అంటే ఎట్లా ? మీరు అన్నిటిని గురించీ మాట్లాడాలి, అన్ని చర్చలలో పాలు పంచుకోవాలి.

శ్రీ ఎ.చంద్రశేఖర్ ః సర్, ప్రభుత్వం నుంచి అసలు స్పందనే లేదు.

MR. SPEAKER: I request the Members to kindly take their seats.

శ్రీ ఎ.చంద్రశేఖర్ ః సర్,మాకు సరియైన సమాధానం రాకపోతే మేము మాట్లాడకుండా ఇక్కడనే కూర్చుంటాము.

( తెలంగాణా రాష్ట్ర సమితి సభ్యులు స్పీకర్ పోడియం వద్ద కూర్చున్నారు )

మిస్టర్ స్పీకర్ ః హౌజ్‌ను ఈ విధంగా డిజార్డర్‌లో పెట్టి కొనసాగించడం బాగుండదు. This is not proper. You can't take away the opportunity of other Members.

శ్రీ ఎస్.రామలింగారెడ్డి (దొమ్మాట)ః సర్, గాంధీగారి సాక్షిగా ఇక్కడ అన్యాయం జరుగుతోంది.

మిస్టర్ స్పీకర్ ః ఈ రకమైన సరిస్థితులలో I can't continue the House. I request the Members to kindly go back to their seats.

Now, the House is adjourned for ten minutes.

(The House then adjourned at 09.02 AM)

( సభ విరామం అనంతరం తిరిగి ఉ.9.12 ని.లకు ప్రారంభమయినది )
( గౌ. సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు )

( ఇంతకుముందు నుండే పోడియం వద్ద బైఠాయించిన టి.ఆర్.ఎస్., గౌ. సభ్యులు పోలవరం ప్రాజెక్ట్‌ని ఆపాలి, ఆపాలిఅని నినాదాలు చేయసాగారు )

MR.SPEAKER: I request the Members to kindly resume your seats.

(Interrutions)

మిస్టర్ స్పీకర్: గవర్నర్‌గారి ప్రసంగానికి ధన్యవాదాలు తెలపడం ముఖ్యమైనది. అనేక అంశాలు దాని మీద లేవనెత్తడానికి అవకాశం ఉంటుంది. Other Political Parties have also to speak. అప్పుడు మీకు మాట్లాడడానికి అవకాశం ఉంది. ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలి. ఈ రోజు ముఖ్యమైన రోజు. పూర్తి రోజు అందరూ, ప్రతి పొలిటికల్ పార్టీ మాట్లాడడానికి అవకాశం ఉంటుంది. ఆ సబ్జెక్ట్ మీద చర్చించండి. అప్పుడు ఈ సబ్జెక్ట్ చర్చించడానికి అవకాశం ఉంది. గవర్నర్‌గారి ప్రసంగానికి ధన్యవాదాలు చెప్పకుండా ఎలా ఉంటారు.

డా.జి. విజయరామారావు: రాజ్యాంగం 5వ షెడ్యూల్ క్రింద పొందుపరచిన హక్కులకు వ్యతిరేకంగా పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణం జరుగుతూ ఉంది. గిరిజనుల హక్కులకు విరుద్ధమైన ప్రాజెక్ట్......

మిస్టర్ స్పీకర్: I am appealing to the Members to kindly resume your seats. ఈ విధంగా రోజూ హౌజ్‌కి ఈ పరిస్థితిని తీసుకువచ్చి సభను వాయిదా వేయించడం మంచిది కాదు. గవర్నర్‌గారి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపేటప్పుడు అన్ని విషయాలు మాట్లాడండి. 295 మంది సభ్యులున్న ఈ సభలో ఇటువంటి ప్రాక్టీస్ మంచిది కాదు. The matter is very clear. గవర్నర్‌గారి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపేటప్పుడు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలి. నేను విజయ రామారావుగారికి అప్పీల్ చేస్తున్నాను. నేను చాలా స్పష్టంగా చెబుతున్నాను. మీరు చెప్పదలచుకున్న విషయం సమయం వచ్చినప్పుడు చెప్పండి. ఈ విధంగా సభ్యులు పోడియం వద్ద కూర్చుంటే కష్టం. ఈ రోజు మాట్లాడడానికి మీకు అవకాశం ఉంది. మీరు అలా మాట్లాడకుండా ఇక్కడకు రావడం న్యాయం కాదు. ఆ అవకాశాన్ని వినియోగపరుచుకోండి.

డా. జి. విజయ రామారావు: రాజ్యాంగం ప్రసాదించిన హక్కులకు వ్యతిరేకంగా గిరిజనుల హక్కులకు వ్యతిరేకంగా పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణం జరుగుతూ ఉంటే, అది అత్యంత ప్రాముఖ్యత కలిగిన సమస్య కాదా?ఇది ఎమర్జెన్సీ మ్యాటర్ కాదా? దీనికన్నా ముఖ్యమైనది ఏదైనా ఉందా?

( పోడియం వద్ద బైఠాయించిన టి.ఆర్.ఎస్., గౌ. సభ్యులు పోలవరం ఆపాలి, ఆపాలిఅని నినాదాలు చేయసాగారు )

మిస్టర్ స్పీకర్ః ఈ రోజే మాట్లాడడానికి అవకాశం ఉంది. ఈ రోజు చర్చకు వస్తుంది. You can discuss then. You cannot stall the proceedings like this. మీరు లేవనెత్తిన అంశాన్ని చర్చించడానికి క్వశ్చన్ అవర్ తరువాత వెంటనే అవకాశం వస్తుంది. ఆ అవకాశాన్ని వినియోగించుకొని మీరు మాట్లాడండి. రేపు గౌ.ముఖ్యమంత్రిగారి రిప్లయి ఉంటుంది. ఈ విధంగా చేయడం బాగా లేదు. ఇది ప్రాపర్ వే కాదు.

డా.జి. విజయ రామారావుః రాజ్యాంగంలో పొందుపరచిన 5వ షెడ్యూలుకి వ్యతిరేకంగా గిరిజన హక్కులకి వ్యతిరేకంగా పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణం జరుగుతోంది...

మిస్టర్ స్పీకర్ః మీరు చెప్పదలచుకొన్నది మీకు అవకాశం వచ్చినప్పుడు చెప్పండి. ఈ విధంగా చెప్పడం మంచిది కాదు. I am appealing to the Memers to kindly resume their seats.

శ్రీ సున్నం రాజయ్య (భద్రాచలం )ః అధ్యక్షా, ఈ రోజు ఏదైతే పోలవరం అంశం మీద అడ్జర్న్‌మెంట్ మోషన్ ఇచ్చారో దానిని ప్రత్యేకంగా చర్చించాలి. అది పూర్తిగా గిరిజన ప్రాంతం. గిరిజన ప్రాంతాలు మునికిపోతున్నాయి. దీనికిగాను ప్రత్యేకంగా ఒక అజెండా పెట్టి శాసనసభలో అన్ని పార్టీలు చర్చించి తుది నిర్ణయం తీసుకోవాలి. ప్రభుత్వం ప్రకటన చేయాలి. ప్రత్యేకంగా చర్చించడానికి ఒక టైమ్ పెట్టాలి. ఆ తరువాత మాట్లాడడానికి అవకాశం కల్పించండి. సభలో అన్ని పార్టీలవారు మాట్లాడిన తరువాత ప్రభుత్వంతో సమాధానం చెప్పించాలి. కాబట్టి ఎప్పుడు చర్చించాలనేదానికి సమయం చెప్పండి.

మిస్టర్ స్పీకర్ః ఈ రోజు గవర్నర్‌గారి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపేటప్పుడు ఇచ్చిన అడ్జర్న్‌మెంట్ మోషన్ గురించి మాట్లాడడానికి అవకాశం ఉంటుంది. నేను సభ్యులందరికి ఆ అవకాశాన్ని వినియోగించుకోవలసిందిగా అప్పీల్ చేస్తున్నాను.

శ్రీ చాడా వెంకటరెడ్డిః ఈ పోలవరం ప్రాజెక్ట్‌కి సంబంధించి ఆల్ పార్టీస్ మీటింగ్‌లో చర్చించడం జరిగింది. నిన్న కూడా చర్చించబడింది. ఇంకా అనుమానాలు నివృత్తం చేయవలసిన అవసరం ఉంది. ఏ ప్రాంతానికి ఎంత కేటాయిస్తున్నారో చర్చిస్తే మంచిది. తెలంగాణా ప్రాంతానికి అన్యాయం జరుగుతుందనే అంశం ఉంది. దాని మీద చర్చించాలని అభిప్రాయపడుతున్నాము. గవర్నర్‌గారి ప్రసంగం మీద అనేక విషయాలు చర్చించవలసిన అవసరం ఉంది. సభా సమయం నిన్న వృథా అయిపోయింది. ఈ రోజు కూడా సభా సమయం వృథా కావద్దనీ, పోలవరం మీద తెలంగాణాకి జరుగుతున్న అన్యాయం మీద గవర్నర్‌గారి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే సమయంలో మాట్లాడడానికి అవకాశం ఉంది. కాబట్టి సభను నడపడానికి గౌరవ సభ్యులందరూ సహకరించాలని తమ ద్వారా సభ్యులందరికి విజ్ఞప్తి చేస్తున్నాను.
ఉ.9.20

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు (సిరిసిల్ల) :- అధ్యక్షా, పోలవరం కావాలి, ఆపాలి అనే ఈ చర్చలో మా పార్టీ అభిప్రాయం స్పష్టంగా మనవి చేస్తాను. పోలవరం చాలా ముఖ్యమైన ప్రాజెక్టు. ఈ ప్రాజెక్టు విషయంలో అనేక సందేహాలు వస్తున్నాయి.

MR.SPEAKER : I seek your intervention only as to how to restore the normalcy in the House.

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు:- అధ్యక్షా, అదే మనవి చేస్తున్నాను. పోలవరం, అలాగే అనేక నీటికి సంబంధించిన ప్రాజెక్టులు, గోదావరి జలాల సమస్య ప్రధానంగా చర్చకు వస్తున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా ప్రాజెక్టులకు, ఏ ప్రాంతములో ఎంతెంత నీటిని కేటాయిస్తున్నారు, ఎంత బడ్జెటు కేటాయిస్తున్నారు అన్న విషయమై రాష్ట్ర ప్రజలందరికి సంతృప్తి కలిగించే విధంగా చర్చించడానికి ప్రభుత్వం నిర్దిష్టమైన సమయం కేటాయించి, ఈ రోజు ప్రకటిస్తే మనందరము చర్చలో పాల్గొందాము.

శ్రీ జి. కిషన్ రెడ్డి (హిమాయత్‌నగర్):- అధ్యక్షా, పోలవరం ప్రాజెక్టు సమస్యపై అఖిల పక్ష సమావేశం జరిగింది. ఇంకా ప్రజల్లో అనుమానాలను నివృత్తి చేయాలి. అనేక రాజకీయ పార్టీలు అనేక సందేహాలను లేవనెత్తుతున్నాయి. వాటిపై కూడా చర్చించాల్సిన అవసరం ఉంది. రాష్ట్రంలో కాంగ్రెస్, టి.ఆర్.ఎస్. పార్టీల సంకీర్ణ ప్రభుత్వం ఉంది. సంకీర్ణ ధర్మం పాటించాలి. అలా పాటిస్తూ, సభ సజావుగా జరిగేట్లు చూడాలి. పోలవరం సమస్యపైన ప్రత్యేకమైన చర్చ జరిపి సమస్యను పరిష్కారం చేయాలి. తెలంగాణా ప్రజల్లో పోలవరం ప్రాజెక్టుపై ఇంకా అనేక అనుమానాలు ఉన్నాయి. మిగతా ప్రాజెక్టులను ప్రారంభించకుండా, పోలవరం ప్రాజెక్టునే ప్రారంభించడంలో అనేక అనుమానాలు ఉన్నాయి. తెలంగాణా రాష్ట్ర సమితితో కలిసి అధికారంలో పాలు పంచుకొంటున్నారు. అక్కడ (కేంద్రంలో) ఏమో మెచ్చుకోవడం, ఇక్కడేమో వ్యతిరేకించడం ఇది మంచిది కాదని మనవి చేస్తున్నాను. సంకీర్ణ ధర్మం పాటించి ఈ రోజు ఈ సమస్యపై చర్చకు తీసుకోండి.

(అంతరాయం)

MR.SPEAKER: I appeal to the Members to kindly resume your seats.

శ్రీ కె. రోశయ్య :- అధ్యక్షా, గౌరవనీయులు విజయరామారావు గారు, మిగిలిన స్నేహితులందరికి నేను వినయ పూర్వకంగా విజ్ఞప్తి చేస్తున్నాను. దయచేసి శాసనసభ కార్యక్రమాలను సజావుగా జరుపుకొందాము. మీరు ఏ విషయం చర్చించాలన్నా సభలో నియమ నిబంధనల ప్రకారం అవకాశాలు పుష్కలంగా ఉన్నాయి. వారు రాజ్యాంగ ఉల్లంఘన జరిగిందని అంటున్నారు. రాజ్యాంగ ఉల్లంఘన జరగలేదని మేము చెపుతున్నాము. అయినా, జరిగిందంటూ భావించి వారు కోర్టుకి వెళ్లారు. సమస్య కోర్టు పరిశీలనలో ఉంది. అది తేలాలి. దయచేసి ఇక్కడ ఆగ్రహించవద్దు. నిన్న, ఈ రోజు జరుగుతున్న కార్యక్రమాలు చూస్తే, నియమ నిబంధనలను ప్రతి క్షణం ఉల్లంఘిస్తూ సభా కార్యక్రమాలకు అడ్డు పడుతున్నారు. వారిని బయటకు పంపించవద్దని నిన్నటి నుండి ఎంతో సంయమనంతో ఉన్నాము. వారందరు మిత్రులు. వారు కొన్ని సమస్యలపైన వారి వారి అభిప్రాయలను వ్యక్తం చేస్తున్నారు. సభ సజావుగా జరుపుకొందామని అనుకొంటున్నాము. దురదృష్ట వశాత్తు, అలా కాకుండా మమ్మల్ని సస్పెండ్ చేయాల్సిందే, లేకపోతే సభ జరగదు అని వారనడం చాలా విచారకరం. అటువంటి భావన మీ కోర్కెను మన్నించకూడదని అనుకొంటున్నాము. కాని, సభని నిర్వహించాల్సిన బాధ్యత మాపై ఉంది. తమరి అనుమతితో ఈ మోషన్‌ని మూవ్ చేస్తున్నాను.

Mr. Speaker, Sir, I beg to move"

"that under sub-rule 1 of Rule 300 of the Andhra Pradesh Legislative Assembly the following members be suspended from the service of the House for two days i.e. today and tomorrow:

1. Dr. G. Vijaya Rama Rao
2. Sri T.V. Narasimha Reddy
3. Sri A. Chandrasekhar
4. Sri A. Govind Naik
5. Sri K. Eshwar
6. Sri T. Harish Rao
7. Sri S. Ramalinga Reddy
8. Sri K. Nagesh

9. Sri T. Padma Rao
10. Sri M. Satyanarayana Reddy
11. Smt. M. Padma Devender Reddy

MR.SPEAKER: Motion moved. The Question is

“that under sub-rule 1 of Rule 300 of the Andhra Pradesh Legislative Assembly the following members be suspended from the service of the House for two days i.e. today and tomorrow:

1. Dr. G. Vijaya Rama Rao
2. Sri T.V. Narasimha Reddy
3. Sri A. Chandrasekhar
4. Sri A. Govind Naik
5. Sri K. Eshwar
6. Sri T. Harish Rao
7. Sri S. Ramalinga Reddy
8. Sri K. Nagesh
9. Sri T. Padma Rao
10. Sri M. Satyanarayana Reddy
11. Smt. M. Padma Devender Reddy

The Motion was adopted and the members as mentioned by the Minister for Finance & Legislative Affairs be suspended from the service of the House for two days. I request that the suspended members may kindly leave the House.

(Interruptions)

The Secretary is directed to call the marshals to remove that the suspended members from the House.

(Interruptions)

ఉ.9.30

MR. SPEAKER : Question No.5241, Minister for Finance, Health,Medical and Family Welfare.

SRI K. ROSAIAH : I have already answered. I will answer once again. Sir, I have appealed to TRS Members.

MR. SPEAKER : Your appeal has not been heeded to. Other Floor Leaders have also appealed. I have also made an appeal. But we had no other option but to go on with this Motion.

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

### ప్రభుత్వ ఆసుపత్రులలో మందులకు నిధుల కేటాయింపు

ప్రశ్న నెం .11 (5241)

సర్వశ్రీ పి.కేశవ్, దేవినేని ఉమామహేశ్వరరావు (నందిగామ), సిహెచ్.సత్యనారాయణమూర్తి (పాలకొల్లు)–

గౌరవనీయులైన ఆర్థిక, చిన్న మొత్తాల పొదుపు, లాటరీలు, ఆరోగ్య, వైద్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

అ) 2005-06 సంవత్సరంలో ప్రభుత్వ ఆసుపత్రులలో ఔషధాల కొనుగోలు కోసం ఎంత మొత్తం నిధులు కేటాయించారు;

ఆ) ఇప్పటి వరకు వాస్తవంగా ఎంత మొత్తం నిధులు విడుదల చేశారు;

ఇ) ఆసుపత్రులకు ఔషధాల కోసం నిధులు మంజూరు చేయడంలో ఏ కార్యవిధానాన్ని అనుసరించారు;
ఈ) ఆసుపత్రులలో ఔషధాల కొరత వున్న విషయం వాస్తవమేనా?

**ఆర్థిక, చిన్న మొత్తాల పొదుపు, లాటరీలు, ఆరోగ్య, వైద్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి ( శ్రీ కె.రోశయ్య):**

అ) రూ.89.10 కోట్లు.
ఆ) రూ.89.10 కోట్లు.
ఇ) పడకల సంఖ్య, ఇన్-పేషెంట్ల సంఖ్య, అవుట్ పేషెంట్ల సంఖ్య, ఆధారంగా ఆసుపత్రులకు ఔషధాలకోసం నిధులను మంజూరు చేయడమౌతున్నది.
ఈ ) లేదండీ.

శ్రీ పి.కేశవ్: అధ్యక్షా, మందులు కొరతలేదనేటటువంటి మాట మంత్రిగారు చెప్పారు. రాష్ట్రంలో దాదాపు 8 కోట్ల జనాభాకు మనం కేటాయిస్తున్నది 80-90 కోట్ల రూపాయలు అంటే చాలా తక్కువ, మనిషికి 10 రూపాయలు వస్తుందో లేదో కూడా తెలియనటువంటి పరిస్థితి వున్నది. మందులు కొరత లేదని అనేటటువంటి మాట మంత్రిగారు చెప్పడం కొంచెము బాధాకరం . ప్రతిరోజు పేపరు తీస్తే మందులుకొరత అనే న్యూస్ లేని పేపరు లేదు. మనమందరం చూస్తున్నాము. పిహెచ్‌సిలో కాని ప్రభుత్వ ఆసుపత్రులలో కాని పేషెంట్సుకు స్లిప్పులు రాసి బయటకు పంపిస్తున్నారు తప్ప మందులు ఇచ్చే పరిస్థితి లేదు. ఈ రోజు రాష్ట్రంలో మొత్తం విషజ్వరాల మయం అయిపోయింది. విషజ్వరాల పరిస్థితిలో కూడా ప్రభుత్వం ఒక అడుగు ముందుకు వేసి డబ్బులు ఇవ్వలేని పరిస్థితి వున్నది. మరో వైపు శాసన సభలో మంత్రిగారు మందుల కొరత లేదని చెప్పడం నిజంగా బాధాకరం . అందులో రోశయ్యగారి లాంటి వ్యక్తి చెప్పడం అనేది సరైన చర్య కాదు. ఈ 90 కోట్ల రూపాయలతో ఏ రకంగా మందులు కొనుగోలు చేపట్టబోతున్నారు? ఈ 90 కోట్ల రూపాయల మందుల కొనుగోలుకు ఏదైనా ప్రొసీజర్ ప్రభుత్వం వద్ద వుందా? ఈ రోజు రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేసిన మందులు మేము వెరిఫై చేస్తే ఆంధ్ర ప్రదేశ్‌లో కొంత ఎక్కువ ధర పెట్టి కొన్నటువంటి పరిస్థితి వున్నది. ఉదాహరణకు యాప్సిలిన్ ఇంజక్షన్ ఆంధ్రప్రదేశ్‌లో 6.95 పైసలకు కొంటే తమిళనాడులో 3.15 రూపాయలకు కొంటున్నారు. ఇఎస్ఐ వాళ్లు 3.00 రూపాయలకు కొంటున్నారు. సిప్రోఫ్లాక్సిన్ తీసుకుంటే ఆంధ్రప్రదేశ్‌లో 250 రూపాయలకు కొంటే ఇఎస్ఐ వాళ్లు 79 రూపాయలకు కొంటున్నారు. ఈ నేపధ్యంలో చూస్తే 80 కోట్లరూపాయలు సద్వినియోగం చేసుకోవాలని మనవి చేస్తున్నాను. ఎంత మొత్తం కేటాయించాము అనే దాని కన్నా నాణ్యమైన మందులు తక్కువ రేటులో కొంటున్నామా అనేటటువంటింది ఈరోజు ప్రధానమైనటువంటి అంశం . కాబట్టి మందులు కొనుగోలుకు ఏ విధమైన విధానాన్ని అనుసరిస్తున్నామో స్పష్టం చేయమని అడుగుతున్నాను.

శ్రీ కె.రోశయ్య: అధ్యక్షా, గౌరవనీయులైన కేశవ్‌గారి మాట కొంతవరకు యదార్ధం . అందరికి మందులు అందుతున్నాయా అని కాదు . 8 కోట్ల మంది ప్రజానీకానికి మందులు మనం ఉచితంగా ఇస్తామని అనేది ప్రభుత్వ ఆసుపత్రులలో గతంలో కాని ఇవాళ కాని ఆ రకమైనటువంటి ఆలోచన లేదు. పేదలైనటువంటి వాళ్లు , ఆర్థిక స్థోమత లేనటువంటి వాళ్లు బిపిఎల్ క్రింద ఉన్నటువంటి వారికి ప్రత్యేక సదుపాయం చేసే దానికే. మొట్టమొదటి మాట 89 కోట్ల 10 లక్షల రూపాయలు సరిపోతాయని, చాలు అనికాదు. ఇంకా పెంచాలని ప్రభుత్వానికి ఆలోచనలో ఉంది. పెంచే దానికి ప్రయత్నం చేస్తున్నాము. రేపు బడ్జెటులో మరి కొంత పెంచే ప్రయత్నం చేస్తాము. ఇవి ఎలా పర్చేజ్ చేస్తున్నారని అడిగారు. మేము అధికారంలోకి వచ్చిన తరువాత ఇంతవరకు టెండర్సు పిలవలేదు. గత ప్రభుత్వం టెండర్సు పిల్చిన టెండర్సు ద్వారా ఖరీదు చేస్తున్నారు. ఆ టెండర్సు ప్రకారంగా మందులు ఇవాళ కూడా డెలివరీ చేస్తున్నారు. బహుశ ఇవి ముగిసిన తరువాత మరల ఫ్రెష్ టెండర్సు కొత్త సంవత్సరం నుంచి మొదలు పెట్టవలసి వున్నది. అయితే వారు చెప్పిన మాటాలతో నేను ఏకీభవిస్తున్నాను. కొన్ని రాష్ట్రాలలో ఒక్కొక మందుచౌకగా ఇస్తున్నారు.

మన రాష్ట్రంలో కొంటే, బహుశ నేను  ఊహిస్తున్నాను. ఆ రోజు మన దగ్గర ఉన్నటువంటి అంకెలు లోయస్టు అయితే ఇచ్చివుంటారేమే నేను వారికి మోటివేషన్ కాని మరొకటి కాని ఆపాదించే దానికి తయారుగా లేను.  ఈ టెండర్సు పిల్చింది జనవరి 2004లో అదే కొనసాగుతుంది. మేము వచ్చిన తరువాత ఇలాంటివి కేశవ్‌గారు చెప్పినటువంటి మాటలు మరి కొన్న చోట్ల విని యాంటిబయాటిక్స్ ని మనిషికి లైఫ్ సేవింగ్స్ డ్రగ్స్ అంటారు. నాకు తెలిసినంతవరకు 1992, 93, 94 సంవత్సరాలలో నేను వైద్య శాఖను నిర్వహించే అవకాశం కల్గింది. అంతకుముందు నుంచి కూడా పబ్లిక్  సెక్టార్ అండర్ టేకింగ్స్ నుంచి  ప్రొక్యూర్ చేసే వాళ్లం . ఆ విధానం కొనసాగుతూ వచ్చింది.  ఒక సందర్భంలో స్మాల్‌స్కేల్ ఇండస్ట్రీస్ సంబంధించిన అతను ఎవరో హైకోర్టుకు వెళ్లి  మా దగ్గర మందులు కొనుగోలు చేయడంలేదు మేము చౌకగా ఇస్తామని అన్నారు. హైకోర్టు ఏమి చెప్పింది వారి దగ్గర మీరు కొనుగోలు చేయండి, టెండర్సు పిల్చినప్పుడు వారికి అవకాశం  ఇవ్వమన్నారు. ఆ నాడు ప్రభుత్వం 1996లో చాలా స్ట్రాంగ్‌గా  లైఫ్ సేవింగ్స్ డ్రగ్స్ స్మాల్‌స్కేల్ ఇండస్ట్రీస్ నుంచి  కాదు రికగ్నైజ్డు పబ్లిక్ సెక్టార్ అండర్‌టేకింగ్స్ దగ్గర కొనాలి అని చెప్పి ఎఫిడవిట్ ఫైల్ చేసి ఫెయిల్ అయ్యాము.  హైకోర్టులో వచ్చిన తీర్పుపైన సుప్రీం కోర్టులో ఎస్ఎల్‌పి వేసి అల్టిమేట్‌గా సుప్రీంకోర్టులో రాష్ట్ర ప్రభుత్వాలకు సంపూర్ణమైన స్వేచ్ఛ వున్నది, ఇలాంటివి కొనుగోలుచేసేటప్పుడు పబ్లిక్‌సెక్టారు దగ్గర కొనవచ్చు అనే మాట అన్నారు.  ఇంతకు ముందు ఒకసారి చెప్పాము మరల ఒకసారి చెబుతున్నాము. వారు జడ్జిమెంటు ఇవ్వడం జరిగింది. జడ్జిమెంటును ఆధారం చేసుకొని పిఎస్‌యులలో ఖరీదు చేయవచ్చు.  ఇవాళ అలాంటి దాంట్లో  ఒక లెకునా ఏమి కనబడింది అంటే  డైరక్టుగా కంపెనీ నుంచి  కాకుండా  వాళ్ల తరపున డిస్ట్రిబ్యూటర్, సిఎన్ఎఫ్ ఏజెంటు, ఒక మధ్యమనిషి వుండి వాళ్లు కొనుగోలుచేసే పద్ధతిలో అనుమతి ఇస్తూవుంది. ఇటీవల కొన్ని కంప్లైంట్సు వచ్చాయి. వీటి అన్నిటిని దృష్టిలో పెట్టుకొని లేటెస్టుగా ప్రభుత్వం జి.ఒ. ఇచ్చింది. నేను మిత్రులు అందరితో, డాక్టర్సుతో,  హెడ్స్ ఆఫ్ డిపార్టుమెంట్సుతో మాట్లాడి ఎందుకు అట్లా జరిగింది అంటే,  సుప్రీం  కోర్టు జడ్జిమెంటు ప్రకారం పిఎస్‌యుల  దగ్గర నుంచి ప్రొక్యూర్‌చేసే సర్వాధికారాలు రాష్ట్ర ప్రభుత్వానికి ఉన్నాయని 2000 సంవత్సరంలో చెప్పామని, చెబితే2003 సంవత్సరంలో లోకాయుక్త దగ్గరకు ఎవరో వెళ్లి  మాదగ్గర కూడా మందులు  కొనాలని అడిగారు. లోకాయుక్త తీర్పు ఏమి చెప్పింది పిఎస్‌యుల దగ్గర నుంచే కాకుండా మల్టినేషనల్ కంపెనీలను కన్సిడర్ చేయండిఅన్నారు. డైరక్షన్ కూడా కాదు. లోకాయుక్త తీర్పు సుప్రీం కోర్టు తీర్పును ఓవర్‌రైడ్ చేసే అధికారం వుండదు కదా?  దేశంలో కెల్లా  ఉన్నతమైన న్యాయస్థానం ఇచ్చిన తీర్పును దృష్టిలో పెట్టుకోవాలి.   ఏమి జరిగిందో నాకు తెలియదు ఆ వివరాలలోకి నేను వెళ్లడం లేదు. 2003లో ఒక జి.ఒ. ఇచ్చినా పియస్‌యుల, మల్టీనేషనల్, ఎస్ఐఎస్ఐ  యూనిట్స్ దగ్గర నుంచి  కొనవచ్చు అన్నారు. ఎస్ఐఎస్ఐ యూనిట్స్ అనేది లోకాయుక్త కూడా చెప్పలేదు.  సుప్రీం కోర్టులో అంతకుముందు రెండు జడ్జిమెంట్సులో లేదు. So some mistake has happened.  దానిని రెక్టిఫై చేయడానికి స్టాండర్డు డ్రగ్స్ ఉండాలి . ముఖ్యంగా లైఫ్ సేవింగ్స్ డ్రగ్స్ బహుశ  నాకు తెలిసినంతవరకు 280 రకాల మందులు, మందులు ఎన్నో కొంటే దానిలో 25, 26 , సబ్జెక్టు టు కరక్షన్  లిమిట్  మించదు.  ఆ డ్రగ్స్‌ని పిఎస్‌యుల దగ్గర నుంచి డైరక్టుగా కొనాలి. No middlemen will be allowed.    ఆ కంపెనీ మన రాష్ట్రంలో ఇచ్చినటువంటి రేటు మనకు తక్కువగా కనిపించినా  మనం అంగీకరించిన దరిమిలా మన విచారణలో మిత్రులు కేశవ్‌గారు చెప్పినట్టు కేరళ, కర్నాటక ఇంత కంటే ఎంతవరకు తక్కువగా ఇస్తున్నారని తెలిస్తే,  ఆ రేటు ఇస్తామని టెండరు కండిషన్‌లో అది కూడా పెట్టాము. మిడిల్‌మ్యాన్ ఉండకూడదు.  కోట్  చేసిన రేటు  మనకు తక్కువగా కనబడ్డా ఇంతకంటే  తక్కువ ఇస్తుంటే కుదరదని అంతే కాకుండా పబ్లిక్ సెక్టార్ అండర్‌టేకింగ్స్  యూనిట్స్  ఫంక్షనల్‌లాగా ఉండాలి ఇది కూడా గవర్నమెంటు ఆఫ్ ఇండియాకు వ్రాసి వాళ్లు ఇచ్చినటువంటి జాబితా ఏదైతే వున్నదో వాళ్ల దగ్గర నుంచి పర్చేజ్ చేయాలని అనుకుంటున్నాము.
ఉ.9.40

ప్రధానంగా లైఫ్ సేవింగ్ డ్రగ్స్ స్టాండర్డ్ డ్రగ్స్‌గా ఉండాలి.  ఊరికే మందు ఇచ్చామంటే సరిపోదు.   డ్రగ్ కంట్రోలర్ డిపార్ట్‌మెంట్ అధికారులు ప్రైవేటు లేక ప్రభుత్వ ఆసుపత్రులలో శాంపిల్స్ తీస్తారు.  చాలా రిపోర్ట్స్ ఉన్నాయి.  మేము చేసిన విధానపరమైన ఛేంజ్ ఉన్నది.  మిగిలిన డ్రగ్స్‌కు నార్మల్‌గా టెండర్స్ పిలవటం జరుగుతోంది.  టెండర్‌లో స్టాండర్డ్స్ కూడా ఎప్పటికప్పుడు ప్రిస్క్రైబ్ చేసుకుంటారు.  ఒక బ్యాచ్ వచ్చిన తరువాత హెల్త్ అండ్ మెడికల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్‌లో కూడా

విడిగా ఆ డ్రగ్ బ్యాచ్ శాంపుల్‌ను ఎనలైజ్‌చేసి ఇది సవ్యంగా ఉన్నదని అన్న తరువాత రిలీజ్‌చేస్తారు. పొరపాట్లు జరిగిన చోట డ్రగ్ కంట్రోలర్ డిపార్ట్‌మెంట్ చర్య తీసుకుంటుంది. ఈ డబ్బు సరిపోదని అన్నారు. ఇక చాలు, అక్కర్లేదనేది మా భావన కాదు. వెసులుబాటునుబట్టి రాబోయే బడ్జెట్‌లలో కేటాయింపులు పెంచటానికి ప్రయత్నం చేస్తాము.

శ్రీ పి. కేశవ్: అధ్యక్షా, మంత్రిగారు చాలా సుదీర్ఘంగా చెప్పారు. అందుకు వారికి నా ధన్యవాదాలు. అందులో కొన్ని అర్థసత్యాలు ఉన్నాయి. అసత్యాలని అననుగాని అర్థసత్యాలు ఉన్నాయి. పబ్లిక్ సెక్టార్ అండర్‌టేకింగ్స్‌వద్ద కూడా కొనుక్కోవచ్చని సుప్రీంకోర్టు చెప్పింది. వారివద్దనే కొనుగోలుచేయాలని సుప్రీంకోర్టు చెప్పలేదు. లోకాయుక్త తీర్పు ఇందులో ఎందుకు ఇంప్లిమెంట్ అయినదంటే ఈ రాష్ట్రంలో మందులు అధిక ధరలకు కొంటున్నారు. తమరికి తెలుసు, హైదరాబాద్ ఫార్మాసిటీగా పేరుపొందింది. వందలాది యూనిట్‌లు ఇక్కడ ఉన్నాయి, మాకందరికీ ప్రొవిజన్ కల్పించండి, ఆనాటి ప్రభుత్వం సరైన చర్యతీసుకోలేదంటూ లోకాయుక్తకు వెళితే అధిక ధరలకు కొనుగోలుచేస్తున్న విషయం స్పష్టంగా ఎస్టాబ్లిష్ అయినది, అధిక ధరలు ఎంతమేరకు ఉన్నాయనేది తమరు తెలుసుకోవాలి. ఆరు రూపాయలు, మూడు రూపాయలు అని ఇక్కడ తేడా చెప్పారు. బడ్జెట్‌లో ఓన్లీ లైఫ్ సేవింగ్ డ్రగ్స్ అని అన్నారు. అన్ని యాంటిబయెటిక్స్ లైఫ్ సేవింగ్ డ్రగ్స్ కాదు. Very few are life saving drugs in antibiotics. యాంటిబయెటిక్స్ కోసం 2003లో రూ.33 కోట్లు ఖర్చుపెట్టాము. అవే మందులు కొనుగోలుచేయటానికి లోకాయుక్త ఆర్డర్ ఇచ్చిన తరువాత ప్రభుత్వం జి.ఓ. ఇష్యూచేసి ఓపెన్ టెండర్ విధానం ద్వారా మందులు కొనుగోలు చేయాల్సి వచ్చింది. కేవలం రూ.11 కోట్లతో అదే క్వాంటిటీ ఆఫ్ మెడిసిన్స్ కొనుగోలుచేయటం జరిగింది. 1/3 of the priceతో ఆ మొత్తం కొనుగోలుచేయటం జరిగింది. ఈనాడు ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని రోశయ్యగారు స్పష్టంగా చెప్పారు. ప్రభుత్వరంగ సంస్థలకు ఇవ్వాలని అనుకుంటున్నామని చెప్పారు. ప్రభుత్వరంగ సంస్థలకు ఇవ్వాల్సిందే, అవి మన గవర్నమెంట్‌కు సంబంధించినవి కాబట్టి that is in line with the policy of the government వాటిని కాపాడాలి. ప్రభుత్వరంగ సంస్థలకే కట్టుబెట్టటం అనేది గతంలో ఇక్కడ జరిగింది. దానిమీదనే లోకాయుక్త స్పందించింది. ప్రభుత్వరంగ సంస్థలు ఏమిచేస్తున్నాయంటే మరలా ఇదే స్మాల్ స్కేల్ ఇండస్ట్రీస్‌కు ఆర్డర్ ఇచ్చి తీసుకుని వారిద్వారా, డిస్ట్రిబ్యూటర్స్‌ద్వారా చేయించారు. 2/3$^{rd}$ of the price ఎక్కడకుపోయింది? గవర్నమెంట్‌కుగాని, ప్రభుత్వరంగ సంస్థలకుగాని రాలేదు, మధ్యలో ఉన్నటువంటి దళారీలకు, డిస్ట్రిబ్యూటర్స్‌కు పోయింది. ఇంకా ఎంత ఘోరం జరిగిందంటే ప్రభుత్వరంగ సంస్థలు కొన్ని మూసేసిన తరువాత కూడా మూడు, నాలుగు సంవత్సరాలు వాటిపేరుమీద మందులు సరఫరాచేయటం జరిగింది. అదే డిస్ట్రిబ్యూటర్ వేరే స్మాల్ స్కేల్ ఇండస్ట్రీస్‌తో కలసి చేసుకుంటూ వచ్చాడు. నేను ఎక్కడో చెప్పటంలేదు. ఈ ప్రభుత్వంలో సెక్రటరీగారు ఇచ్చిన నివేదికను నేను ఉటంకిస్తున్నాను.

మంత్రిగారు చాలా elaborativeగా చెప్పారు. We are very happy. ఈ బ్యాక్‌డ్రాప్‌లో మేము ఒక్కటే అడుగుతున్నాము. We are not against the Public Sector Undertakings. పబ్లిక్‌సెక్టార్ అండర్‌టేకింగ్స్ కేవలం 5 మాత్రమే ఉన్నాయి. మేమైతే పొలిటికల్ రిఫరెన్సెస్ అయితే చేయదలచుకోలేదు. డిస్ట్రిబ్యూటర్స్ వివరాలు పత్రికల్లో వచ్చినప్పటికీ నేను వాటి జోలికి పోదలచుకోలేదు. ఆ డిస్ట్రిబ్యూటర్స్‌కు పొలిటికల్ లీనియెన్సెస్ ఉన్నాయనేది ఒకటి. Other side of the scenario ఏమంటే దాదాపు 100 స్మాల్ స్కేల్ యూనిట్స్ ఉన్నాయి. ఒక్కొక్క స్మాల్‌స్కేల్ యూనిట్‌లో సుమారు 200 మంది ఎంప్లాయీస్ ఉన్నారు. ఫార్మాసిటీగా పేరుపొందిన హైదరాబాద్‌లో ప్రైవేట్‌వారినుండి కొనుగోలుచేయమని మనం చెబుతున్నాము. కర్ణాటక, మహారాష్ట్రలలో పబ్లిక్‌సెక్టార్ అండర్‌టేకింగ్స్ ఉన్నాయి. ఆ రాష్ట్రాలలో ఆయా ప్రభుత్వాలు ఆ పబ్లిక్ సెక్టార్ అండర్‌టేకింగ్స్‌వద్దనుండే ఎక్స్‌క్లూజివ్‌గా కొనుగోలుచేయాలనే ఆర్డర్ ఇవ్వలేదు. కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు, they have only made preferential allotment of 10% leverage.

MR. SPEAKER: Please conclude.

శ్రీ పి. కేశవ్: రూ.30 కోట్లలో దాదాపు రూ.20 కోట్లు మధ్యవర్తులకు పోతుందంటే ఈ సభలో డిస్కస్‌చేయగలిగే ఫైనాన్షియల్ కంట్రోల్ ఏమి ఉంటుంది? ముఖ్యమంత్రిగారు కూడా ఈ ఫైల్ రన్ అయినప్పుడు చాలా పాజిటివ్‌గా రెస్పాండ్ అయ్యారు. పబ్లిక్‌సెక్టార్ అండర్‌టేకింగ్స్‌వారు ముఖ్యమంత్రిగారికి రిప్రజెంట్ చేసి తమకు ఎక్స్‌క్లూజివ్‌గా ప్రివిలేజ్ ఇవ్వాలని అన్నప్పుడు ఆ విధానం సరైనది కాదంటూ ముఖ్యమంత్రిగారు సమ్మర్లీ రిజెక్ట్ చేశారు. మరలా మధ్యవర్తులుపోయారు, డిస్ట్రిబ్యూటర్లుపోయారు, ప్రభుత్వంమీద ఒత్తిడి తెచ్చారు అనే విషయం పత్రికల్లో చూశాము. ఒత్తిడి రాలేదని రోశయ్యగారు ప్రకటన చూశాము. ఆ విషయం మాకు అనవసరం. మేము ఒక్కటే అడుగుతున్నాము. పబ్లిక్‌సెక్టార్ అండర్‌టేకింగ్స్‌కు మోనోపలీ ఉండే సిట్యుయేషన్ క్రియేట్ చేయవద్దు. అవి మన రాష్ట్రానికి చెందినవి కావు. ఆయా రాష్ట్రాలలో కూడా వాటికి మోనోపలీ సిట్యుయేషన్ ఇవ్వలేదు. మన రాష్ట్రానికి చెందిన 100 యూనిట్స్‌కు కూడా ప్రక్క రాష్ట్రాలలో కాంపిటీటివ్ అడ్వాంటేజ్ లేదు. 15% ఆ రాష్ట్రంలో ఉండేటువంటి స్మాల్ స్కేల్ యూనిట్స్‌నుండి తమిళనాడులో అదేవిధంగా కర్ణాటకలో కొంటున్నారు. ఈనాడు మన రాష్ట్రంలో ఉన్నవాటినుండి ఆవిధంగా కొనమని నిర్ద్వంద్వంగా చెప్పినట్లయితే ఈనాడు వారు నడిరోడ్డున పడే పరిస్థితి వస్తుంది. కాంపిటీటివ్ ఎట్మాస్ఫియర్‌లో క్వాలిటి కాంప్రమైజ్ కావద్దు. ఇంటర్నేషనల్ క్వాలిటి పెట్టుకోండి. ప్రాణం విలువను ఖరీదు కట్టలేము. క్వాలిటి కాంప్రమైజ్ కాకుండా ఫెయిర్ ఎట్మాస్ఫియర్ ఉండేట్లు చూడమనండి. కొంత కావలసి వస్తే పబ్లిక్‌సెక్టార్ అండర్‌టేకింగ్స్ పెట్టమనండి. ఇంత ఎలాబరేటివ్ ఇష్యూలో గవర్నమెంట్ డెసిషన్ మేజర్ డెసిషన్ అవుతుంది. క్వాలిటిమీద మీరు కాంప్రమైజ్‌కాకుండా ఒకవేళ అవసరమనుకుంటే ఆల్ పార్టీ మీటింగ్ పిలవండి, ఫెయిర్‌గా డెసిషన్ తీసుకోండి.

శ్రీ కె. రోశయ్య: అధ్యక్షా, ఒకటి, రెండు పాయింట్స్ స్పష్టంగా క్లారిఫై చేసిన తరువాత వివరాలలోకి వెళతాను. కొన్ని రకాల మందులరేట్లలో వ్యత్యాసం ఉన్నదని అన్నారు. స్పష్టంగా చెబుతున్నాను. మేము వచ్చిన తరువాత టెండర్స్ పిలవటంగాని, హైరేట్స్‌కు ఇవ్వటంగాని జరగలేదు. మీ కాలంలోనే జరిగింది. ఆ అగ్రిమెంట్స్‌కు టైమ్ ఉంది కాబట్టి కొనసాగిస్తున్నాము. ఇప్పుడు కరెక్ట్ చేయటానికి ప్రయత్నంచేస్తున్నాము. సుప్రీంకోర్టు జడ్జిమెంట్‌గురించి ప్రస్తావిస్తూ హాఫ్ సత్యం అని అన్నారు. కేశవ్‌గారూ, దయచేసి ఒక్క విషయం గమనించండి. ఎక్స్‌క్లూజివ్‌గా పి.ఎస్.యు.లనుండి కొనవచ్చని అన్నారు.

శ్రీ పి. కేశవ్: కొనాలి అని లేదు.

శ్రీ కె. రోశయ్య: మీరు మాట్లాడేప్పుడు సహనంతో కూర్చున్నాను. 2003 వరకు ఈ ఆలోచన ఎందుకు రాలేదు? మీరు చాలాకాలం పరిపాలన చేశారు కదా? ఈ విశాలమైన దృక్పథం ఆనాడు ఎందుకు రాలేదు? ఎస్.ఎస్.ఐ. యూనిట్స్‌కు ఇవ్వాలని ఎందుకు అనుకోలేదు? మీరు చెప్పిన లోకాయుక్త జడ్జిమెంట్‌లో ఎక్కడైనా ఎస్.ఎస్.ఐ. యూనిట్స్‌కు ఇవ్వమని ఉందేమో చెప్పండి. ఎస్.ఎస్.ఐ. యూనిట్స్ అని అనకుండా మల్టీనేషనల్స్‌ను కూడా కన్సిడర్ చేయమంటే దానికి తోడుగా జి.ఓ.లో ఎస్.ఎస్.ఐ. యూనిట్స్ అని వ్రాస్తే అప్పుడు తప్పు జరిగినట్లా? ఇప్పుడు తప్పు జరిగినట్లా? తప్పు కాదు, తప్పున్నర. ఎందుకంటే తీర్పును వక్రీకరించి చెప్పటం, జి.ఓ.లో మెన్షన్ చేయటం తప్పు. ఆల్ పార్టీ మీటింగ్ పిలవమని వారు చెప్పారు. దేవేందర్‌గౌడ్‌గారు ఇప్పుడు సభలో లేరు. మీరు వారితో మాట్లాడండి. నేను వారితో మాట్లాడాను. కిషన్‌రెడ్డి, నర్సింహయ్య, సుధాకరరెడ్డి, అక్బరుద్దీన్‌లతో మాట్లాడాను. హెడ్స్ ఆఫ్ డిపార్ట్‌మెంట్స్‌ను కూర్చోబెట్టి ఇదెలా జరిగింది ఏమిటి అని అడిగాను. వారికి మోటివ్స్ ఆపాదించటం కాదు. మధ్యవర్తులకు ఇదివరలో అవకాశం కల్పించాము. ఆవిధంగా ఉన్నది. మేము, మీరు గవర్నమెంట్‌లో ఉన్నప్పుడే ఉన్నది. ఇప్పుడు we are totally eliminating the middlemen in whatever name they are, whether C & F Agent, Distributor, Stockist or any other. We are very clear. Company has to supply directly. కంపెనీ మాత్రమే టెండర్ వేయాలి. దేనికైనా కంపెనీయే రెస్పాన్సిబుల్. కేంద్రప్రభుత్వం ఈ కంపెనీలు పనిచేస్తున్నాయి, వీటినుండి కొనవచ్చంటేనే కొంటాము. కేంద్రప్రభుత్వంనుండి, రామ్‌విలాస్ పాశ్వాన్‌నుండి ఒక ఉత్తరం, మినిస్టర్ ఆఫ్ హెల్త్‌నుండి మరొక ఉత్తరం వచ్చాయి. పబ్లిక్‌సెక్టార్ అండర్‌టేకింగ్స్‌నుండి యాంటిబయొటిక్స్ కొనుగోలు చేయాలని ఉత్తరాలు వచ్చాయి.

సుప్రీంకోర్టులో ఎస్.ఎల్.పి. వేసింది ఎవరు? హైకోర్ట్ వీరివద్దనే తీసుకోమంటే హైకోర్ట్ ఇచ్చిన తీర్పుకు వ్యతిరేకంగా ఎస్.ఎల్.పి. ఏమని ఫైల్ చేశారు? ఆనాడు గవర్నమెంట్‌లో ఎవరైతే మిత్రులు ఉన్నారో హైకోర్ట్ ఇచ్చిన తీర్పు తప్పని భావించి సుప్రీంకోర్టుకు వెళ్లినప్పుడు సుప్రీంకోర్టు తీర్పు ఇస్తూ 1999లో ఒకసారి చెప్పాము, మరలా చెబుతున్నాము, పి.ఎస్.యు.లనుండి కొనుగోలుచేయటానికి రాష్ట్రప్రభుత్వాలకు రైట్ ఉన్నదని చెప్పటం జరిగింది. లోకాయుక్త చెప్పిన తీర్పులో లేనటువంటి మాటను మీరు చేర్చి అర్థసత్యమో లేక మరొకటో మీరు చెప్పారుగాని నేను మాత్రం ఆ మాట అనలేదు.

ఉ.9.50

నేను వాటీజ్ దేర్ ఇన్ రికార్డ్ అనేది స్పష్టంగా చెప్పాను. పి ఎస్ యూ లను మనం శంకించడం మొదలుపెడితే........ నా మీద కాని అధికారుల మీద కాని, ముఖ్యమంత్రి గారి మీద కాని పి ఎస్ యులు ఒత్తిడి తెచ్చే పరిస్థితే వుంటే అవి ఇట్లా ఎందుకు మూతపడతాయి? వాళ్లకు ఇంటరెస్ట్ లేదు. ఐ డి పి ఎల్ దేశంలోనే ప్రసిద్ధమైనది ఎందుకు మూతపడుతుంది? వాళ్లకు ఇంటరెస్ట్ లేదు. కాని పి ఎస్ యూస్ తయారుచేసిన మెడిసిన్స్ సబ్ స్టాండర్డ్ కాకుండా...... not of quality అంటారే...... అట్లా కాకుండా క్వాలిటీతో వుంటాయి. అధ్యక్షా, కిషన్ రెడ్డి గారు మరల ఒక మాట రాశారు నాకు. నేను అడిగినప్పుడు ఎస్ అన్నారు. మరల వారేమన్నారంటే ఎస్ ఎస్ ఐ యూనిట్స్‌కి ఉపాధి పోతుందన్నారు. అధ్యక్షా, ఉపాధి కల్పించేకార్యక్రమాలు వేరే వున్నాయి. కాని మనిషికి ప్రాణ రక్షణ కల్పించడానికి ఇచ్చే మందులు, మంచి మందులు ఇచ్చేదానికి,మందులు ఎఫెక్టివ్‌గా వుండేదానికి స్పూరియస్ డ్రగ్ ఇవ్వకుండా వుండేదానికి ప్రయత్నం చేయడం........ ఈ రెండూ మనం భిన్నంగా చూడాలి. ఎస్ ఎస్ ఐ యూనిట్స్‌కు ఉపాధి కల్పించకపోతే ఏమవుతాయన్నారు. ఉపాధి అవకాశాలు కల్పించేదానికి వేరే కార్యక్రమాలు వున్నాయి. ఉదాహరణకు క్లాత్ ఇదివరలో కొనేవారో లేదో నాకు తెలియదు. మేము ఖరీదు చేస్తున్నాము. హేండ్‌లూమ్ నుంచి దుప్పట్లు కాని, టవల్స్ కాని, ఖాదీ గుడ్డ కాని ఇలాంటివి కొనాలని అంటున్నాము. అలాగే మనం ఖరీదు చేసే మందులు సుమారుగా రు. 89 కోట్లలోదాదాపు రు.15 కోట్లు మాత్రమే యాంటీ బయాటిక్స్. అవి సుమారుగా 13, 14, 15 కోట్ల వరకు వుండొచ్చు. టెండర్స్ వేస్తే కాని తెలియదు. అవి పోను మిగిలిన వాటిని రాష్ట్రంలోని ఎస్ ఎస్ ఐ యూనిట్స్‌కు ఇవ్వడానికి వీలుంది. ఈ రాష్ట్రంలో వున్నటువంటి యూనిట్స్‌ను పరిరక్షించడానికి, వాటికి ప్రభుత్వ తోడ్పాటు ఇవ్వాలని మీకు ఎంత ఆత్రుత వుందో నాకు అంతే ఆత్రుత వుంది. కాని ఏ సందర్భంలో చేయాలో, ఎక్కడ సహాయం చేయగలుగుతామో అక్కడ సహాయం చేయాలని ఆలోచిస్తున్నాం కాని మందుల నాణ్యతలో కాంప్రమైజ్ అయి వారు ఎట్లా ఇచ్చినా ఫరవాలేదనో, లో రేట్‌కు ఇస్తారనో కాదు. లో రేట్‌కే తీసుకోవాలనుకుంటే .......నేను ఒకటే అడుగుతున్నాను. 1983 నుంచి 2003 వరకు 20 సంవత్సరాల కాలంలో మీరు ఎందుకని ఆ రకమైన ఆలోచన చేయలేకపోయారు? పి ఎస్ యూస్ నుంచే ఎందుకు ఖరీదు చేశారు? ఎందుకు మిడిల్ మ్యాన్‌ను అంగీకరించారు? మీరు చేసిన పొరపాట్లు మేము సరిదిద్దుతున్నాము. ఇది కూడా తప్పనుకుంటే పొరపాటు. దీనిలో యాంబిగ్విటీ ఏమీ లేదుఅధ్యక్షా.

(తెలుగుదేశం పార్టీ సభ్యుల నుంచి అవాంతరాలు )

MR. SPEAKER: That is enough. It has been answered adequately. It has been answered adequately. Q.No. 4752 has been postponed at the request of the Member. Q. No. 4418 has been answered at the request of the Member. Q.No. 4816 has been postponed at the request of the Member.

శ్రీ జి. కిషన్ రెడ్డిః సార్, నా పేరు తీసుకున్నారు కాబట్టి నాకు సమాధానం చెప్పడానికి అవకాశమివ్వండి.

మిస్టర్ స్పీకర్ః మీ పేరు తీసుకోవడం కాదండీ. ఈవెంట్స్ ఏవైతే జరిగాయో వాటి గురించి చెప్పారు. ఈ విషయమై మీతో మాట్లాడడం జరిగిందని చెప్పారు. It can be taken up in the Governor's Address. I am sorry. Now, Q. No. 4401. This is question hour. You have been given supplementaries. Government has replied . I am sorry. I have made it very clear. After 9.30 A.M single supplementary. You are aware of the rules. I am once again telling that after 9.30 only single supplementaries. He has not named you, Keshav Garu. He has taken your name because has spoken to you.

శ్రీ పి. కేశవ్ః సర్, గతంలో మంత్రి గారిని ఆల్ పార్టీ మీటింగ్ పెట్టమని అడిగినప్పుడు మంత్రిగారేమన్నారంటే దేవేందర్‌గౌడ్ గారిని అడిగాను, కిషన్ రెడ్డి గారిని అడిగాను అని అన్నారు. కాని నేను దేవేందర్ గౌడ్ గారితో విషయం కనుక్కున్నప్పుడు మంత్రి గారు దేవేందర్ గౌడ్ గారితో ఈ విషయం టెలిఫోన్‌లో మాట్లాడుతూ నాణ్యమైన మంచి మందులు కొనుగోలు చేసుకుంటున్నామని అంటే వారు మంచిది....... అలాగే కొనండి అన్నారు తప్ప ఇలా పబ్లిక్ సెక్టార్ కంపెనీస్ కేవలం ఐదు కంపెనీలకేగుత్తాధిపత్యం కట్టబెడుతున్నామని వారు టెలిఫోన్‌లో చెప్పలేదు సార్ దయచేసి మీరు వినాలి. రెండవది ఇది గత ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం కాదు సర్ రోశయ్య గారు మాట్లాడుతూ మీ గవర్నమెంటులో ఎందుకు చేయలేదని బ్లేమ్ చేయబోయారుసర్ I am quoting from his own file. This policy was formulated and introduced by the Congress Government, itself. అంటేఇప్పుడు ఈ అధికార యంత్రాంగం కొంచెం భుజాలు తడుముకుంటున్నది. The policy was put to judicial scrutiny and the stamp of approval. So, the policy was in practice in 2005 and later on changed by the TDP Government. ఈ పాలసీని మార్చింది తెలుగుదేశం ప్రభుత్వమే సర్. మందుల కొనుగోలుఅంశాన్ని కేవలం కొన్ని గుత్తాధిపత్య సంస్థల పరిధి నుంచి తప్పించడం జరిగింది. సర్, వినడానికి ఓపిక వుండాలి. వారు మాట్లాడితే సుప్రీం కోర్టు జడ్జిమెంట్ అంటున్నారు. సుప్రీం కోర్టు జడ్జిమెంటు వారి ముందు పెట్టిన అంశం మీద తీర్పు ఇచ్చింది కాని కేవలం ప్రభుత్వరంగ సంస్థల నుంచి కొనుగోలు చేయాలనేది సుప్రీం కోర్టు జడ్జిమెంటు కాదు. It is against natural justice. మీరు పదివేల మందినిరోడ్డు మీదికి ఒక్క నిర్ణయంతో తోసేస్తామంటున్నారు సర్. రెండవది. క్వాలిటీ మందులు కొనుగోలు చేయాలి కాబట్టి అంటున్నారు సర్. క్వాలిటీ మీద మీరు ఇంటర్నేషనల్ స్టాండర్డ్స్ మెయిన్‌టెయిన్ చేయాలని మేము డిమాండ్ చేస్తున్నాము సర్. రెండోది సర్. మీరు చెప్పిన పబ్లిక్ సెక్టార్ కంపెనీస్ క్వాలిటీ మందులు సప్లై చేయలేకపోయాయని ఈ ప్రభుత్వంలోనే ఐడెంటిఫై చేశారు సర్. ఎన్ ఎస్ క్యు లిస్ట్ . నాట్ స్టాండర్డ్ క్వాలిటీ లిస్ట్ అంటారు సర్. అంటే నాట్ టుది స్టాండర్డ్ క్వాలిటీ అని. అందులో మీరు ఐడెంటిఫై చేసిన కర్నాటక యాంటీబయాటిక్ ఫార్మాస్యూటికల్స్ లిమిటెడ్ వారు ఎరిత్రోమైసిన్, ఎస్టోఫిల్ అనే ట్యాబ్‌లెట్స్ సప్లై చేసినప్పుడు they are treated as NSQs. .. అదేవిధంగా సిప్రోఫ్లాక్సిన్ ట్యాబ్‌లెట్ సప్లై చేసినప్పుడు కూడా it has been treated as NSQ. అట్లాగే అమోక్సిసిలిన్ ట్యాబ్‌లెట్స్ సప్లై చేసినప్పుడు కూడా ఎన్ ఎస్ క్యు గా ట్రీట్ చేశారు. అదేవిధంగా హిందుస్తాన్ యాంటీ బయాటిక్స్, ముంబై కంపెనీ సర్.....

(అంతరాయం )

దయచేసి ఓపిక పట్టాలి సర్.......

MR. SPEAKER: Please complete. We have to go by the time.

శ్రీ పి. కేశవ్ః నేను ఇర్రెలెవెంట్‌గా మాట్లాడడం లేదు సర్. I am questioning the Government. దయచేసి కొంత టైం కావాలి సర్. ఇది రాష్ట్ర ప్రజల ప్రాణాలకు సంబంధిన విషయం సర్. ఈ రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాలను మేము తప్పు పడుతున్నాము సర్. హిందూస్తాన్ యాంటీ బయాటిక్స్ వారి మెడిసిన్స్ యొక్క క్వాలిటీ గురించి మాట్లాడుతున్నారు సర్. ఇదే ప్రభుత్వం వారిని ఎన్ ఎస్ క్యు మెడిసిన్స్ సప్లై చేసిందని కోట్ చేయడం జరిగింది సర్. దెన్ ఐ డి పి ఎల్ సర్. అది కూడా క్లోజ్ అయ్యింది. వారు టెట్రాసైక్లిన్‌లో కాని, హిడో గ్లోబిన్ ట్యాబ్‌లెట్స్ సప్లై చేసినప్పుడు ఎన్ ఎస్ క్యు అన్నారు సర్. నాన్ స్టాండర్డ్ క్వాలిటీ అనేది ప్రభుత్వ రంగ సంస్థల నుండి వస్తాయి అదేవిధంగా ప్రైవేట్ రంగ సంస్థల నుండి కూడా వస్తాయి. అలాంటి వాటిని

తీసుకోమని ఎవరూ చెప్పరు సర్. ఇంకా మీరు క్వాలిటీ స్టాండర్డ్స్ ఇంప్రూవ్ చేయండి. ఇప్పుడు త్రీ టైర్ సిస్టం వుంది. ఫైవ్ టైర్ సిస్టం పెట్టుకోండి. ఇంటర్నేషనల్ సంస్థలతో వెరిఫై చేయించుకోండి. ఆ పేరుతో మీరు మూడు రూపాయల మెడిసిన్ను ముప్పై రూపాయలకు కొంటామనేది సరియైన చర్య కాదు ప్లస్ ఐదు కేంద్ర ప్రభుత్వ సంస్థలకు గుత్తాధిపత్యం కట్టబెట్టడమనేది కూడా సరియైన చర్య కాదు. ఈ రోజు కర్నాటక యాంటీ బయాటిక్స్కు ఎందుకు ఫేవర్ చేయాలి? కర్నాటకలో వారికి ఎక్స్క్లూజివ్ రైట్ ఇచ్చారా? లేదు సర్. మనమెందుకు ఇవ్వాలి సర్ ఎక్స్క్లూజివ్ రైట్? కేంద్ర ప్రభుత్వ లేఖలు అంటున్నారు సర్. లేఖల్లో ఏమి రాశారు సర్? రాష్ట్ర ప్రభుత్వాలు ప్రిఫరెన్షియల్ అలాట్మెంట్ ఏమైనా వుంటే ఇవ్వమని లేఖ రాశారు సర్. రాసినంత మాత్రాన ఇవ్వాలని లేదు. ఫేర్గా ఓపెన్ టెండర్ పాలసీలో జరపాలి ఓపెన్ టెండర్ పాలసీలో పి ఎస్ యూస్కు మీ కన్సిడరేషన్స్ ఏమైనా వుంటే ఇవ్వండి. We are not against the PSUs. . పిఎస్ యూస్ బ్రతకాలి. వాటిని నమ్ముకున్న వారు బ్రతకాలి. ఈ స్మాల్ స్కేల్ ఇండస్ట్రీలో వున్న వారు బ్రతకాలి కాని కేవలం మధ్య దళారులకు డబ్బు కట్టపెట్టడానికి ఈ నిర్ణయం తీసుకుంటే దానిని సహించే పరిస్థితి లేదు సర్.

MR. SPEAKER: I am sorry. He has not taken your name. I am sorry.
ఉ.10.00

శ్రీ కె. రోశయ్య : అధ్యక్షా, కేశవ్గారు మాట్లాడుతూ ఐదు కంపెనీలకు కట్టబెడుతున్నారన్నారు. అసలు ఐదని దేవేందర్ గౌడు గారికి కూడా చెప్పలేదన్నారు, నాకు తెలిస్తే కదా చెప్పడానికి. 14 వ తారీఖున ఇచ్చిన జీ.ఓ. ను ఒకసారి చదివి వినిపిస్తాను. క్లియర్గా గవర్నమెంటు నుంచి లిస్ట్ తీసుకుని ఫంక్షనింగులో ఉన్న కంపెనీలకే ఇచ్చామని చెప్పడం జరిగింది. పబ్లిక్ సెక్టారు కంపెనీలు ఒకచోటుంటే ఒకలాగా, మరొక చోటుంటే మరొకలా కాదు. (ఈ దశలో టిటిడి సభ్యులు పి. కేశవ్ మైకు లేకుండా మాట్లాడుతూ – ఆ రాష్ట్ర ప్రభుత్వాలకు లేని ప్రేమ మీకెందుకు – అని అన్నారు. ) దేశంలో ఉన్న న్యాయస్థానాల తీర్పుల పట్ల గౌరవం గల ప్రభుత్వం మాది. కేంద్ర ప్రభుత్వ సూచనలను గౌరవించే ప్రభుత్వం ఇది. కేంద్ర ప్రభుత్వ సూచనలను తుంగలో తొక్కే ప్రభుత్వం కాదు ఇది. సుప్రీంకోర్టును తోసిసి, లోకాయుక్తలో చెప్పని మాటను చెప్పినట్లుగా చేసి లేదా మేము చేద్దామనే ప్రభుత్వం కాదు. సుప్రీంకోర్టు తీర్పు మా రాష్ట్ర ప్రభుత్వానికి శిరోధార్యం . ఇదే కాదు, ఏ సందర్భంలోనైనా ఒక వివాదం వస్తే, దానిపై సుప్రీంకోర్టు ఒక తీర్పు ఇచ్చిన తర్వాత దాన్ని ఔదలదాల్చి వ్యవహరిస్తున్న ప్రభుత్వం మాది. మీరు ఇగ్నోర్ చేశారు . కిషన్రెడ్డిగారు మొదట మాట్లాడినపుడు చెప్పాను. ఎస్ఎస్ఐ యూనిట్లకు సంబంధించి ఉత్తరం వ్రాశారు, మేము దాన్ని కూడా చెప్పాం . ఎస్ఎస్ఐ యూనిట్ గాని మరొకటి గాని ఉపాధి కల్పించడానికి మనం చేసే ప్రయత్నాలు మరొక రకంగా ఉండాలి, మేము వాటికి వ్యతిరేకం కాదు. అనేక రకాలైన ఉపాధి సౌకర్యాలు కల్పించడానికి నిరంతరం ప్రయత్నం చేస్తున్నాం . కొత్తకొత్త పథకాలు ఆలోచిస్తున్నాం . కాని ఆ పేరుతో డ్రగ్స్ విషయంలో కంప్రొమైజ్ కావడం సరైన పద్ధతి కాదు. చిరకాలంగా ఈ రాష్ట్రంలో అమలులో ఉన్న విధానాన్ని, మధ్య దళారీలున్న విధానాన్ని తొలగించి, దళారీలు లేకుండా ఉండేటట్లుగా, నేరుగా కంపనీయే డీల్ చేసే విధంగా చేసిన సవరణ ఉత్తమోత్తమైనది. దయచేసి అర్థం చేసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ పి. కేశవ్ : (మైకు లేకుండా) ఇది అమ్ముడుపోతున్న ప్రభుత్వం, అబద్ధాలు చెబుతున్నారు సార్.

స్పీకర్ : క్వశ్చన్ నెం . 4401.. మినిస్టర్ ఫర్ టూరిజం అండ్ షుగర్

## చింతపల్లి నియోజకవర్గంలో అల్లూరి సీతారామరాజు పార్కు అభివృద్ధి

ప్రశ్నసెం .15(4401)

**సర్వశ్రీ జి. దేముడు (చింతపల్లి), చాడ వెంకటరెడ్డి, పి. వెంకటరెడ్డి (మునుగోడు), ఆర్ . రవీంద్రకుమార్(దేవరకొండ) – గౌరవనీయులైన పర్యాటక, చక్కెర శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:**

అ) చింతపల్లి నియోజకవర్గంలో అల్లూరి సీతారామరాజు పార్కును అభివృద్ధి చేయాలని ప్రభుత్వం ఉద్దేశిస్తున్నదా?
ఆ) సదరు పార్కును పూర్తిగా అభివృద్ధి చేయాలని మునుపటి ప్రభుత్వం ప్రకటించినప్పటికీ పనులను నామమాత్రంగా చేపట్టిన విషయం ప్రభుత్వం దృష్టికి వచ్చిందా?
ఇ) అయితే, ఈ విషయంలో ప్రభుత్వం తీసుకున్న చర్య ఏమిటి?

**పర్యాటక, చక్కెర, భారీ పరిశ్రమల శాఖా మంత్రి( డా. జె. గీతారెడ్డి):**

అ) ఈ పార్కును ఇప్పటికే అభివృద్ధి చేయడమవుతున్నది.
ఆ) అవునండీ
ఇ) ఈ విషయం పరిశీలనలో ఉన్నది.

(ఈ దశలో టిడిపి సభ్యులు శ్రీ పి. కేశవ్ మైకు లేకుండా మాట్లాడుతూ తాము అడిగిన ప్రశ్నకు సరైన సమాధానం రాలేదంటున్నారు.)

MR. SPEAKER : I am sorry, that is enough. Any thing more you want to have, you can take up this under half an hour discussion. Kindly resume your seat. That has been adequately discussed. Demudu garu, kindly speak.

శ్రీ జి. దేముడు : అధ్యక్షా, మన దేశాన్ని బ్రిటిష్ వాళ్లు పరిపాలిస్తున్న సమయంలో వారు మన దేశాన్ని వదలి వెళ్లాలని ఎందరో మహానుభావులు వారి వారి పద్ధతుల్లో ఘనమైన పోరాటాలు చేశారు. అదే సమయంలో అల్లూరి సీతారామరాజుగారు విశాఖ మన్యంలో, అదే విధంగా తూర్పు గోదావరి జిల్లా ఏజన్సీలో గిరిజనులకు జరుగుతున్న అన్యాయాన్ని కళ్లారా చూసి, అక్కడున్న గిరిజనులను చైతన్యపరచి, బ్రిటిష్ వారి మీద ఘనమైన పోరాటం చేశారు. బ్రిటిష్ తెల్ల దొరలను మన్య ప్రాంతం నుంచి తరిమి కొట్టడానికి అల్లూరి సీతారామరాజుగారు గిరిజనులతో కలిసి పోరాటం చేసి చివరికి కొయ్యూరు మండలం మంపన్న గ్రామం వద్ద స్నానం చేస్తూ బ్రిటిష్ సైన్యానికి పట్టుబడ్డారు. తర్వాత ఆయనను ఒలిగొండ మండలం, ఏలుపూరుకు తీసుకొచ్చి చెట్టుకు కట్టేసి కాల్చి చంపారు. వారిని కొయ్యగూడెంలో సమాధి చేశారు . వారి అనుచరులైన ఘంటన్న ను ......

(ఇంటరప్షన్)

శ్రీ పి. కేశవ్ : స్పీకర్ సార్, మేము ప్రొటెస్ట్ చేస్తాం .

MR. SPEAKER : Please, register your protest.

శ్రీ పి. కేశవ్ : సార్, ఎంత టైము మాకు కేటాయించారన్నది అప్రస్తుతం, మంత్రిగారు ఎంత క్వాలిటీ సమాధానం ఇచ్చారన్నది తమరు కన్సిడరేషన్‌లోకి తీసుకోవాలని రిక్వెస్ట్ చేస్తున్నాం . రాష్ట్ర ప్రభుత్వ ధనం దుర్వినియోగం అవుతోందని ఎంత స్పెసిఫిక్‌గా చెప్పినా ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. ఈ శాసనసభలో మనమున్నది ఎందుకు సార్? వారు ఖర్చు పెట్టే డబ్బును

అప్రూవ్ చేయడానికే మనం ఇక్కడ కూర్చున్నాం, అందులో బడ్జెట్ సమావేశాలలో . దానికి సంబంధించి ప్రశ్నించడానికి తమరు అవకాశం ఇవ్వకపోతే ఎలా సార్? కోట్ల రూపాయలు దుర్వినియోగం అవుతున్నాయి .

మిస్టర్ స్పీకర్ : కేశవ్ గారూ, ఇక్కడ ఎఫైర్స్ ఎలా జరుగుతాయంటే, మీరు క్వశ్చన రెయిజ్ చేస్తే గవర్నమెంటు రిప్లై ఇస్తుంది. మీరు రెయిజ్ చేసిన సప్లిమెంటరీకి the Minister has reacted. మీకు అనుకూలంగా సమాధానం ఇవ్వాలంటే మాత్రం I cannot help you . It is their policy, they have replied to your question. I am giving you an opportunity to register your protest. Please, utilize that. If you are not satisfied with the reply, I am giving you opportunity to register your protest.

శ్రీ పి. కేశవ్ : సార్, మా రిక్వెస్ట్ ఏమంటే, ప్రభుత్వాన్ని ఒకటికి పదిసార్లు అడగడానికి మాకు తమరు అవకాశం ఇవ్వాలి . మేము చెప్పిన దాంట్లో ఏదైనా మీకు నచ్చకుంటే దాన్ని చర్చించండి. తమరికి కూడా బాధ్యత వుంది సార్. మీరు ఐదు పబ్లిక్ సెక్టారు కంపెనీలకు గుత్తాధిపత్యం కట్టబెట్టకండి. ఈ రాష్ట్రంలో తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో హైదరాబాదు ఫార్మా సిటీగా డెవలప్ చేయబడింది. ఈరోజు ఆ పరిశ్రమలు తరలిపోయే అవకాశం కల్పించకండి. Be magnanimous. మీరు తప్పు చేయడం లేదనుకుంటే మీరు ఆల్ పార్టీ మీటింగు పిలవండి. ఎందుకు అడుగుతున్నామంటే, ఈ మధ్యన పత్రికలలో 'మంత్రి గారి కూతురా, మజాకా ' అని వచ్చింది. ఆ మంత్రిగారి కూతురికి పబ్లిక్ సెక్టారు కంపెనీలకు సంబంధించి ఒక డిస్ట్రిబ్యూషన్ కంపెనీ ఉంది. అదే విధంగా ప్రభుత్వానికి ప్రధాన సలహాదారునిగా వున్న వ్యక్తి మిత్రునికి ఇందులో పార్టనర్‌షిప్ వుందని అంటు న్నారు. సార్, తమరు అరగంట సేపు టైము ఇచ్చినా నేను ఎక్కడా కూడా పేర్లు తీసుకోలేదు, ఎందుకంటే నాకు ఇష్యూ ముఖ్యం కాని కంట్రోవర్సీ కాదు. విధిలేని పరిస్థితుల్లో I am compelled. రాష్ట్ర ప్రజలందరికీ నిజాలు తెలియాలి కాబట్టి, మంత్రివర్గంలో ఉన్న సహచరులకు సంబంధాలున్నాయనే ఆరోపణలు వచ్చాయి కాబట్టి ఆల్ పార్టీ మీటింగు పిలవండి. ఫెయిర్‌గా రాష్ట్ర ప్రజల ప్రాణాలు కాపడడానికి best quality of equipment, best quality of medicines ను తీసుకొచ్చే ప్రయత్నం మనమంద రమూ చేద్దాం . మేము ఇచ్చే సలహాలు తీసుకోండి, ఇష్టం లేకుంటే వదలేయమంటున్నామే తప్ప ఒక ఐదు కంపెనీలకే కట్టబెట్టి లక్షలాది మంది ప్రాణాలు తీసే ప్రయత్నం చేయవద్దని రిక్వెస్ట్ చేస్తున్నాం మరొకసారి, దీన్ని కన్సిడర్ చేస్తున్నారా లేదా అనే విష యాన్ని రోశయ్యగారు చెప్పాలని కోరుతున్నాను.

MR. SPEAKER : You have registered your protest. You are again trying to convert it into something. Now. I need to enlighten you on the Rules. క్వశ్చన్ అవర్‌కు లిమిటెడ్ టైముంటుంది. In that limited time, you are supposed to raise supplementary questions on the particular issue. If you are not satisfied with the reply, you have the option to take up this under ½ hour discussion. I am giving you an option. But Question Hour cannot be converted into something else. You have registered your protest, kindly resume your seat.

SRI P. KESHAV : I have not protested. I have only requested the Government. నిన్న రెండు గంటల సేపు మాట్లాడితే ఏమీ లేదు గాని, మేము మాట్లాడితేనే సమయం గుర్తుకు వస్తుందా సార్.

శ్రీ జి. కిషన్ రెడ్డి : రాష్ట్ర ప్రయోజనాలకు భంగం కలిగిస్తున్నారు. ప్రపంచంలో పేరు పొందిన కంపెనీలు రాష్ట్రంలో ఉండగా బయటి కంపెనీలకు ఎందుకు ఇస్తున్నారు? ఇది అన్యాయం, మన రాష్ట్ర కంపెనీలకు ఇవ్వండి, బయటి వారికి ఇవ్వడం అన్యాయం .

(ఇంటరప్షన్)

మిస్టర్ స్పీకర్ : ప్రశ్న నెం.15(4401) కంటిన్యూడ్

శ్రీ జి. దేముడు : అధ్యక్షా, మన దేశాన్ని బ్రిటిష్ వాళ్లు పరిపాలిస్తున్న సమయంలో వారు మన దేశాన్ని వదలి వెళ్లాలని ఎందరో మహానుభావులు వారి వారి పద్ధతుల్లో ఘనమైన పోరాటాలు చేశారు. అదే సమయంలో అల్లూరి సీతారామరాజుగారు విశాఖ మన్యంలో, అదే విధంగా తూర్పు గోదావరి జిల్లా ఏజన్సీలో గిరిజనులకు జరుగుతున్న అన్యాయాన్ని కళ్లారా చూసి, అక్కడున్న గిరిజనులను చైతన్యపరచి, బ్రిటిష్ వారి మీద ఘనమైన పోరాటం చేశారు. బ్రిటిష్ తెల్ల దొరలను మన్య ప్రాంతం నుంచి తరిమి కొట్టడానికి అల్లూరి సీతారామరాజుగారు గిరిజనులతో కలిసి పోరాటం చేసి చివరికి కొయ్యూరు మండలం మంపన్న గ్రామం వద్ద స్నానం చేస్తూ బ్రిటిష్ సైన్యానికి పట్టుబడ్డారు. తర్వాత ఆయనను ఒలిగొండ మండలం, ఏలుపూరుకు తీసుకొచ్చి చెట్టుకు కట్టేసి కాల్చి చంపారు.

ఉ.10.10

వారికి సమాధి ఏలిపురములో కట్టారు. వారి అనుచరుడు గంటందొరగారికి కూడా అక్కడే సమాధి కట్టారు. ఇదే హౌస్‌లో అడిగితే అప్పటి ముఖ్యమంత్రిగారు ఎన్ని కోట్లు అయినా ఆ ఏరియా అంతా అభివృద్ధి చేస్తామన్నారు. రూమ్ నెం .3లో అల్లూరి సీతారామరాజు చిత్రపటాన్ని ఆవిష్కరించినప్పుడు, వారు మాట్లాడిన తరువాత నేనుఆ సభలో మాట్లాడినప్పుడు కూడా వీటిని అభివృద్ధి చేయమని అడగడం జరిగింది. ఎన్నో కోట్ల రూపాయలు ఇస్తామన్నారు. ఎన్‌టిఆర్‌గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు చూశారు. చంద్రబాబుగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు చూశారు. అల్లూరి సీతారామరాజుగారు పట్టుబడ్డచోట, ఆయన అనుచరులతో పోలీస్ స్టేషన్లో ఎన్నో ఆయుధాలు తీసుకువెళ్లి పోరాటం చేసిన విషయాలన్నీ రాజేంద్రపాలెంలో వ్రాశారు. అక్కడ ఒక పార్కు కూడా ఉంది. సమాధుల దగ్గర కూడా అభివృద్ధి చేస్తామన్నారు. కాని ప్రభుత్వం సైడ్ నుండి ఏమి చేయలేదు. గతంలో ఎమ్‌పిగా ఉన్న విజయ్‌కుమార్‌గారు నిధుల నుండి కొంత ఇచ్చారు. కొంత దాసరి నాగభూషణం రాజుగారు అల్లూరి సీతారామరాజుగారు పేరున ఒక భవనం కట్టించారు. అక్కడ వాచ్‌మెన్‌గా ఉన్న అతను రేపోమాపో చనిపోయేలా ఉన్నాడు. అతనికి ఒక్క పైసా జీతం కూడా ఇవ్వలేదు. అంత చరిత్ర కలిగిన ప్రాంతాన్ని ప్రభుత్వం అభివృద్ధి చేస్తానని చెప్పి ఆమాట మరిచి పోయింది. అక్కడ పార్కులు శిధిలావస్థలో ఉన్నాయి. దానిని పర్యాటక స్థలంగా అభివృద్ధి చేస్తారా? లేదా? అక్కడ వాచ్‌మెన్‌కు జీతభత్యాలు ఇస్తారా, లేదా? రాష్ట్ర సెక్రటరీ నారాయణగారు అక్కడి పరిస్థితి మీద ఒక లేఖ వ్రాశారు. అల్లూరి సీతారామరాజుగారు పోరాటం చేసిన ప్రాంతాన్ని , అతనిని సమాధి చేసిన ప్రాంతాన్ని , అతని చరిత్ర వ్రాసిన ప్రాంతాన్ని పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దాలని కోరుతున్నాను.

డా.జె.గీతారెడ్డి : అధ్యక్షా, దేముడుగారి భావనను మనందరం అర్థం చేసుకోవచ్చు. అల్లూరి సీతారామరాజుగారు ఒక మహనీయుడు. బ్రిటిషు వారితో పోరాటం చేసి ప్రాణాలు త్యాగం చేసిన చిరస్మరణీయమైన వ్యక్తి. మనకే కాదు, రాష్ట్రంలో అందరికీ తెలిసిన విషయం . ఈ ప్రభుత్వం డా.వై.ఎస్ .రాజశేఖర్ రెడ్డి గారి ఆధ్వర్యంలో మాట ఇస్తే , తప్పకుండా చేసి చూపించే ప్రభుత్వం మాది. వారు ఏమి డెవలప్‌మెంట్ కాలేదంటున్నారు. ఆరోజు ఉన్న సెక్రటరి, టూరిజమ్, డిస్ట్రిక్ట్ కలెక్టరుకు ఒక లెటర్ వ్రాశారు. టోటల్ ప్రాజెక్ట్ కాస్ట్ రు.3.5 కోట్లు అని అన్నారు. ఫేజ్డ్ మానర్‌లో చేస్తున్నారు. రు.30 లక్షల ఫండ్సు ఇవ్వడం జరిగింది. విజయ్‌కుమార్‌గారు ఎమ్‌పి లాడ్స్ నుండి రు.20 లక్షలు ఇచ్చారు. మరియు కలెక్టరేట్ నుండి వచ్చిన డబ్బుతో కొంత అభివృద్ధి చేయడం జరిగింది. I would like to bring to the notice of this august House that some development has definitely taken place. They have already carried out works with Rs.20 lakhs. వాటితో రెన్నోవేషన్ ఆఫ్ సమాధి, గంటం దొర సమాధులను బాగు చేయడం జరిగింది. నీటి సరఫరా పంపింగ్ ద్వారా 40 వేల లీటర్సుతో పెట్టడం జరిగింది. పార్కు కన్‌స్ట్రక్షన్ చేశారు. ల్యాండ్ స్కేపింగ్ చేశారు. పాత్‌వే టైల్సుతో వేయడం జరిగింది. కాంపౌండ్ వాల్ కట్టడం జరిగింది. This was executed through the Panchayat Raj Department in the district. డిస్ట్రిక్ట్ టూరిజమ్ ఛైర్మన్‌గా కలెక్టరుగారు ఉన్నారు. వారి ఆధ్వర్యంలో ఆ పనులు చేయడం జరిగింది. పంచాయితీరాజ్ డిపార్ట్‌మెంట్ రు.2.5 లక్షల గురించి వారు రెక్వెస్ట్ పెట్టారు. That request was also considered and administrative sanction was given.

రు.2.5 లక్షలతో రీమాడలింగ్ చేసి, అడ్మినిస్ట్రేషన్ శాంక్షన్ ఇచ్చారు. ఓల్డ్ స్టాచ్యూస్ మాడిఫికేషన్ చేసి బ్యూటిఫికేషన్ చేయాలని అన్నారు. I am sure that very shortly funds will be released. ఏజన్సీ ఏరియాలో వారు పట్టుబడ్డ ప్రాంతం, వారి చరిత్ర లిఖితంగా ఉన్న ప్రాంతం మొదలైన వాటి గురించి మా అధికారులతో చెప్పి ఆ ప్రాంతాన్ని ఏమి చేయాలో, ఎలా చేయాలో పర్యాటక శాఖ చర్యలు తీసుకుంటుంది. వాచ్‌మెన్ శాలరీ గురించి చెప్పారు. అది కూడా తీసుకుంటాము. I also invite the Hon'ble Member. వారు ఎప్పుడైనా వచ్చి దీనికి సంబంధించి డీటెయిల్డ్‌గా చెబితే రాష్ట్రానికి, పర్యాటక శాఖకు బాగుగా ఉంటుంది.

L.A.Q.No.(16)4772
L.A.Q.No.(17)4844
L.A.Q.No.(18)4451

MR. SPEAKER: Question Nos.4772, 4844 and 4451 are postponed at the request of the members.

## వైద్య కళాశాలలలో పదవీ విరమణ చేసిన ప్రొఫెసర్ల నియామకం

ప్రశ్న నెం.19(5124)

Sri Devineni Uma Maheswara Rao, Ch.Satyanarayana Murthy - Will the Minister for Finance, Small Savings and Lotteries, Health, Medical and Family Welfare be pleased to state:

a) whether it is a fact that Government has issued orders to appoint retired Professors in Medical Colleges;
b) If so, the number of such retired Professors appointed and
c) The steps taken to safeguard the interests of regular employees in promotions due to appointment of retired Professors?

**MINISTER FOR FINANCE(SRI K.ROSAIAH):**

a) Yes Sir.
b) 1 (one)
c) Re-appointment of retired Professors is contemplated only in specialities where there are no personnel available or there is a shortage. The career opportunities of regular employees will not therefore be affected.

శ్రీ దేవినేని ఉమామహేశ్వరరావు: అధ్యక్షా, రాష్ట్రంలో బోధన, బోధనేతర ఆసుపత్రులలో ప్రొఫెసర్స్, అసిస్టెంట్ ప్రొఫెసర్స్ ఎన్నో పోస్టులు ఖాళీలున్నాయి. వాటిని ఎప్పటిలోగా భర్తీ చేస్తారు? హైకోర్టు ఉన్నత న్యాయస్థానం చాలా కేసులలో డైరెక్షన్ ఇవ్వడం జరిగింది. అనంత పురం కాలేజీలలో ఎప్పటి లోగా ఖాళీ భర్తీ చేస్తారని కూడా అడగడం జరిగింది. గత అసెంబ్లీ సమావేశాలలో మీ ద్వారా మంత్రిగారి దృష్టికి తెచ్చాము. మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా కంప్లసరీగా ఎమ్‌బిబిఎస్ తరువాత రెండు సంవత్సరాలు పిహెచ్‌సిలలో పనిచేయాలని మంత్రిగారి దృష్టి తీసుకువెళ్లాము. వాటి మీద ఏమి చర్యలు తీసుకున్నారు?

శ్రీ కె.రోశయ్య: అధ్యక్షా, గౌరవసభ్యులు చెప్పినట్లుగా ఎమ్‌బిబిఎస్ పూర్తి అయిన తరువాత రెండు సంవత్సరాలు రూరల్ ఏరియాలలో పని చేసిన తరువాతనే కంప్లీట్ డిగ్రీగా చేశారు. రాష్ట్ర ప్రభుత్వం చాలా కాలం ఇలాగే చేసింది. దీని గురించి నేను, ముఖ్యమంత్రిగారు కూడా మాట్లాడడం జరిగింది. ఎమ్‌సిఐ నిబంధనలు అడ్డు వచ్చాయి. ముఖ్యమంత్రిగారు కేంద్ర ఆరోగ్యశాఖ

మంత్రి రామదాసుగారితో ఈ విషయమై మాట్లాడడం జరిగింది. ఎమ్‌సిఐ కండిషన్ రెండు సంవత్సరాలా, ఒక సంవత్సరమా అనేది చెప్పలేను. త్వరలో రూరల్ సర్వీసును కంపల్సరీగా చేయడానికి ఉత్తర్వులు జారీచేయబోతున్నామని ఒక ఆశాజనకమైన మాట చెప్పడం జరిగింది. దురదృష్ట వశాత్తు మన రాష్ట్రంలో టీచింగ్‌లైన్ చాలా వీక్‌గా ఉంది. నెంబర్ ఆఫ్ ప్రొఫెసర్స్ పోస్టులు ఖాళీలున్నాయి. క్వాలిఫైడ్ వారు లేరు. ప్రొఫెసర్లు ఉండవలసిన చోట వేరేవారు డెప్యుటేషన్ పేరుతో, మరొకరు పని చేస్తున్నారు. ఇది చాలాకాలంగా జరుగుతుంది. ప్రొఫెసర్సు కావాలంటే ఓవర్‌నైట్ బజారులో దొరికే పరిస్థితి లేదు. ప్రభుత్వం అన్ని పార్టీల వారితో మాట్లాడడం జరిగింది. సభ్యులుగా ఉన్న 22 మంది డాక్టర్సుతో ఒక రోజు నాలుగు గంటల వరకు మాట్లాడడం జరిగింది. టీచింగ్‌లైన్‌ను స్ట్రెంగ్తెన్ చేయాలి. రెడీగా లభ్యం కావడం లేదు. వారికి యుజిసి స్కేల్సును ఇస్తామని కూడా చెప్పాము. ఎమ్‌సిఐ రూల్సు ప్రకారం 65 సంవత్సరాల వరకు పనిచేయవచ్చున్నారు. 58 సంవత్సరాల తరువాత రిటైర్ అయి వేరే వ్యాపకాలున్న వారిని కొంతమందిని రెగ్యులర్‌గా ప్రొసిజరల్ ప్రమోషన్సుతో క్వాలిఫైడ్ పీపుల్ లభ్యం అయ్యేవరకు తాత్కాలికంగా గ్యాప్ ఫిలప్ చేయడానికి కేస్ బై కేస్ కొంతమందిని తీసుకుంటున్నాము.

ఉ. 10.20

అధ్యక్షా, ఇంతవరకూ చేసిన అపాయింట్‌మెంట్ ఒక్కటే, డా. ఇందిరా నారాయణ, అడిషనల్ డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ అండ్ ప్రిన్సిపాల్ కె.యం.సి, వరంగల్. He is appointed as Principal, Rajiv Gandhi Institute of Medical Sciences, Kadapa. అధ్యక్షా, ఎర్లియర్ ఈ నిర్ణయం తీసుకోనప్పటికీ 2000 సంవత్సరంలో మురళీ బాబూరావు అని ఒకరిని ఆఫ్టర్ రిటైర్‌మెంట్, రీ ఆపాయింట్ చేసుకోవడం జరిగింది. అయితే, టీచింగ్ లైన్‌ని స్ట్రెంగ్తెన్ చేయడానికి సకల ప్రయత్నాలు చేస్తున్నాము. It will take some time. మంచి టీచింగ్ ఉంటే తప్ప మంచి డాక్టర్లు ఉండరు. కాబట్టి, ఈ డిపార్ట్‌మెంట్‌ని స్ట్రెంగ్తెన్ చేయడానికి ప్రయత్నం చేస్తున్నాము.

శ్రీ దేవినేని ఉమామహేశ్వరరావు: అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు ఇక్కడే ఉన్నారు కాబట్టి వారి దృష్టికి ఒక విషయాన్ని తీసుకొస్తున్నాను. వైద్య ఆరోగ్య శాఖ చాలా ప్రయారిటీ ఉన్న శాఖ. గత రెండు రోజుల నుండి మేము ఈ శాఖకు సంబంధించి మూడు ప్రశ్నలు వేసాము. దగ్గర దగ్గర 15 మంది డాక్టర్ ఎం.ఎల్.ఏలు అటువైపు ఉన్నారు కాబట్టి డాక్టర్ మంత్రి గారిని వైద్యశాఖకు ఎప్పటిలోగా నియమిస్తారని తమరి ద్వారా అడుగుతున్నాను. నేను క్యాబినెట్ విస్తరణ గురించి మాట్లాడడం లేదు.

MR. SPEAKER: Q.No.20(4547) is postponed. All the papers are deemed to have been laid on the Table of the House.

## సభా సమక్షంలో ఉంచిన పత్రము

A copy of 32nd Annual Report of the Andhra Pradesh State Trading Corporation Limited for the year 2001-2002, in compliance with Section 619-A(3) of the Companies Act, 1956.

## ప్రభుత్వ తీర్మానము
## మతపరమైన విశ్వాసాలు దెబ్బతినేలా ప్రొఫెట్ మహమ్మద్ కేరికేచర్స్‌ను, డెన్మార్క్ పత్రికలో ప్రచురించడం గురించి

డా.వై.ఎస్. రాజశేఖర రెడ్డి: అధ్యక్షా, డెన్మార్క్‌లో ఒక పత్రికలో రెలిజియన్‌కి సంబంధించి ఒక కార్టూన్ పబ్లిష్ చేయడం జరిగింది. ప్రొఫెట్ మొహ్మద్ రెలిజియస్ సెంటిమెంట్స్ దెబ్బతినేలా, ఆయన క్యారికేచర్‌ని ఆ పత్రికలో పబ్లిష్ చేసారు. అది చాలా చిన్న పత్రిక. మరిన్ని ఇతర పత్రికలు కూడా ఆ వేసిన కార్టూన్‌ను రీపబ్లిష్ చెసారు. మొత్తం మీద ముస్లిం మతానికి సంబంధించిన వారు చాలా బాధపడ్డారు. అటువంటి పబ్లికేషన్ వల్ల చాలా దేశాలలో వాయిలెంట్ డెమాన్స్ట్రేషన్స్ జరిగాయి. ఇది చాలా బాధాకరం. ఏక్కడైనా సరే ఇటువంటి పబ్లికేషన్స్ విషయాలలో చాలా జాగ్రత్త వహించవలసిన అవసరం ఎంతైనా ఉంది. రెలిజియస్ సెంటిమెంట్స్ హర్ట్ అవ్వకుండా చూడాలి. మతపరమైన విషయాలలో చాలా జాగ్రత్తగా ప్రెస్ వ్యవహరించవలసి ఉంటుంది. కాబట్టి ఇటువంటి పరిస్థితి మళ్లీ పునరావృతం కాకుండా సభ్య సమాజం, ప్రపంచం అంతా కూడా తీవ్రంగా దీనిగురించి ఆలోచన చెయ్యాలి. గౌరవసభ్యులు అక్బరుద్దీన్ గారు కూడా ఈ విషయమై నాతో మాట్లాడడం జరిగింది. మనందరం కలిసి ఒక తీర్మానం ప్రవేశపెట్టి, సెంటిమెంట్స్ హర్ట్ కాకుండా చూడాలి. సెంటిమెంట్స్ హర్ట్ అయినప్పటికీ సరైన పద్ధతులలో వీటికి సంబంధించిన రియాక్షన్ ఉండాలి తప్ప ఏ ఒక్క చోట కూడా violent reaction ఉండకూడదని ఆయన అభిప్రాయంతో నేను ఏకీభవిస్తూ, దీనికి సంబంధించి ఒక చిన్న రిజల్యూషన్‌ని ప్రభుత్వం తరపున ప్రవేశపెడుతున్నాను. I will read out the resolution.

Sir, I beg to move:

"That this House unanimously resolves to strongly condemn the publication of cartoons and caricatures depicting the Prophet Mohammed by the Danish newspaper Jyllands-Posten and republication of the same in a section of European media in a derogatory manner and feels it highly blasphemous amounting to sacrilege of the religious personalities hurting the sentiments of the Muslims all over the world.

This House, while sympathising with the hurt feelings of the Muslims, also urges them not to be swayed away by such provocative publications. The media would also do well function with due diligence, prudence and in accordance with social conscience to see that such incidents do not recur in future.

This House requests the Government of India to convey its feelings to the Government of Denmark and other concerned countries."

MR.SPEAKER: Resolution moved.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు (కుప్పం ): అధ్యక్షా, ఈ తీర్మానాన్ని ప్రవేశపెట్టమని ఇంతకుముందు గవర్నమెంట్‌ని మేము రిక్వస్ట్ చేయడం జరిగింది. ఇరాన్ న్యూక్లియర్ పవర్ విషయమై కాంగ్రెస్ పార్టీ ఏ విధంగా సపోర్ట్ చేసిందో అది కూడా మరచిపోలేము. అది గుర్తుపెట్టుకోవలసిన అవసరం ఉంది.

(ట్రెజరీ బెంచెస్ నుండి అంతరాయం)

బిజెపి సపోర్ట్ చేస్తే కౌన్సిల్ బిల్ పాస్ అయ్యింది. అదే మాదిరిగా ఇరాన్ న్యూక్లియర్ పవర్ పైన ఈరోజు బిజెపిని సపోర్ట్ చేస్తున్నారు. అవన్నీ మరచిపోయి మాట్లాడుతున్నారు. అప్పుడే మరచిపోతే చాలా సమస్యలు వస్తాయి.

(తిరిగి అంతరాయం)

అధ్యక్షా, డానిష్ న్యూస్‌పేపర్‌లో హోలీ ప్రొఫెట్ మహ్మద్ క్యారికేచర్ రావడం, అది కూడా అగౌరపరిచే విధంగా ఒక ఇస్లాంని కించపరిచే విధంగా రావడం, దానిపైన ప్రపంచమంతా అన్ని దేశాలలో అజిటేషన్స్ చేయడం అంతేకాకుండా ఈ క్యారికేచర్‌ను చూసి మళ్లీ సుమారు నలభై న్యూస్‌పేపర్లు యురోపియన్ దేశాలలో పబ్లిష్ చేయడం, మతాల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టే విధంగా

ఇవి రావడం పట్ల ముస్లిం సోదరులు చాలా బాధపడ్డారు. వారి సెంటిమెంట్స్‌ని అవమానపరిచే విధంగా మతవిద్వేషాలను రెచ్చగొట్టే విధంగా ఇది జరిగింది. ప్రపంచంలోని ముస్లిమ్స్‌కి జరిగిన అవమానం పట్ల పెద్దఎత్తున ఆందోళన జరిగింది. ఇది ఘర్షణలకు తావుగా నిలిచింది. ఇది చాలా బాధాకరం. ఎప్పుడైనా సరే ఒక మతాన్ని ఇంకొక మతస్తులు గౌరవించుకోవాలి. అదే మాదిరిగా ఈ మతాల పట్ల టోలరెన్స్ పెరగవలసిన అవసరం ఉంది. ఆ విధంగా మతసామరస్యాన్ని కాపాడుకుంటే తప్ప మనం శాంతిగా బ్రతికే పరిస్థితి ఉండదు. మత ద్వేషాలు కక్షలుగా మారుతున్నాయి. అదే విధంగా శాంతికి కూడా సమస్య వస్తుంది. ఇది చాలా బాధాకరం. ఈ విషయమై మనం ఒకసారి ఆలోచన చెయ్యాలి. మనం స్పిరిచ్యుయాలిటీలో చాలా ముందు ఉన్నాము. మతం ఒక నమ్మకం, స్పిరిట్యుయాలిటీ ఒక రియాలిటీ, ఈ విషయం గుర్తుపెట్టుకోవాలి. ఈ మతాల పట్ల మనందరం అప్రమత్తంగా ఉండాలి, ఒకరిని ఒకరు గౌరవించుకోవాలి. ఇది రావాలంటే ఎక్కువగా చర్చ జరగాలి. చిన్న పిల్లలు ముఖ్యంగా కాలేజ్ స్టూడెంట్స్, కాలేజీలలో మత సామరస్యం తేగలిగితే మేలు జరిగే పరిస్థితి ఉంటుంది. ప్రపంచం మొత్తం ఆర్థిక సమస్యలతో ముందుకు పోవడం ఇంకొక పక్క టెక్నాలజీ పరంగా ముందుకు పోవడం, ఆ విధంగా సంపద వచ్చే సమయంలో ఇలాంటి విధ్వంసాలు, విభేధాలు సృష్టించుకోవడం చాలా బాధాకరం. దీనిని మేము ఖండిస్తున్నాము. ఇలాంటివి జరగకుండా గవర్నమెంట్ ఆఫ్ ఇండియా కూడా దీనిని పెద్దఎత్తున టేకప్ చేయవలసిన అవసరం ఉంది.

ఉ 10.30

ఆ విధంగా టేకప్ చేసి రాబోయే రోజులలో ప్రపంచంలో కూడా ఎక్కడా జరగకుండా మనం అందరమూ దీనిని ప్రమోట్ చేయవలసిన అవసరం ఉంది. ఈ తీర్మానాన్ని తెలుగు దేశం పార్టీ పూర్తిగా సమర్థిస్తున్నాము. ఇక్కడ చెప్పడమే కాదు గవర్నమెంట్ ఆఫ్ ఇండియాకు పంపించడమే కాకుండా గవర్నమెంట్ ఆఫ్ ఇండియా తీసుకునే ఫారెన్ పాలసీస్‌లో కూడా దీనిని దృష్టిలో పెట్టుకోవలసిన అవసరం ఉంది. ఈ సందర్భంగా ఒక విషయం మీ దృష్టికి తెస్తున్నాను. ఈరోజు ఇరాన్ న్యూక్లియర్ పవర్ ఉంది. ఇంతవరకు భారతదేశం నాన్ ఎలైన్‌మెంట్ పాలసీలో మనం ముందుకు పోయాము. ఫస్ట్ టైమ్ డీవియేట్ అయ్యే పరిస్థితి వస్తున్నది. దీనివల్ల రాబోయే రోజులలో సమస్యలు వచ్చే అవకాశం ఉంది. ఆ విధంగా కూడా గవర్నమెంట్ ఆఫ్ ఇండియా దీనిని ఆలోచించవలసిన అవసరం ఉంది. నాన్ ఎలైన్‌మెంట్ పాలసీ ఏదైతే మనం అవలంభించామో దానికి కట్టుబడి ఉంటే బాగుంటుందని మా అభిప్రాయం. దానిని కూడా గవర్నమెంట్ ఆఫ్ ఇండియా చేయవలసిన అవసరం ఉందని భావిస్తున్నాను.

శ్రీ తమ్మినేని వీరభద్రం (ఖమ్మం ):- అధ్యక్షా, ముఖ్యమంత్రి గారు ప్రవేశ పెట్టిన ఈ తీర్మానాన్ని సి.పి.ఎమ్ పార్టీ తరఫున సమర్థిస్తున్నాము. డెనిష్ న్యూస్ పేపర్లో ముస్లిమ్ మనోభావాలను దెబ్బ తీస్తూ క్యారికేచర్ ప్రకటించడం ఆ తరువాత ఆ విషయాన్ని పెద్దది చేస్తూ సుమారు 40 దేశాలలో అవన్నీ దాదాపుగా యూరోపియన్ దేశాలు వాటిలో కూడా కథనాలు రావడం చాలా విచారకరం. బాధా కరం. దీనిని మనం అందరమూ ఖండించాలి. సి.పి.ఎమ్ పార్టీ తరఫున ఈ విషయాలను తీవ్రంగా ఖండిస్తున్నాము. మతోన్మాదం చాలా ముఖ్యమైన సమస్యగా ప్రపంచంలో ఉన్న నేపథ్యంలో ఈ చర్చ జరుగుతోంది. ఈ పేపర్లలో వచ్చిన వ్యాఖ్యానాలు యాదృచ్ఛికంగా, యధాతథంగా వచ్చాయనో, వాటిని ప్రచారం చేశారనో మేము భావించడం లేదు. ఖచ్చితంగా దీని వెనుక కుట్రలు ఉన్నాయి. ఉద్దేశ్యాలు ఉన్నాయి. ప్రపంచ వ్యాప్తంగా ముస్లిమ్స్ అంటే ఉగ్రవాదులు, ఉగ్రవాదం అంటే ముస్లిమ్స్ అని చిత్రీకరించే ప్రయత్నం జరుగుతోంది. ప్రధానంగా అమెరికన్ సామ్రాజ్య వాదం అన్న విషయాన్ని గమనించవలసిన అవసరం ఉంది. కాబట్టి దానిని ఖండించకుండా, ప్రపంచంలో ఆ దేశాలు సాగిస్తున్న కార్యకలాపాలు గమనించకుండా మనం అప్రమత్తం కాలేము. దురదృష్టవశాత్తు మతాన్ని రాజకీయాలకు కల్పిస్తున్నారు. దీనిని సి.పి.ఎమ్ పార్టీ తీవ్రంగా ఖండిస్తున్నాము. నిరసిస్తున్నాము. రాజకీయాలకు అతీతంగా మత భావాలు ఉండాలి. సెక్యులరిజమ్ మీద చర్చ జరుగుతోంది. మేము సెక్యులరిజమ్ అంటే కొంతమంది భావిస్తారు. వీరు దేవుళ్లను వ్యతిరేకిస్తారు. పూజలను వ్యతిరేకిస్తారు. అందుకని సెక్యులరిస్టులు అని. సెక్యులరిజమ్ అంటే దేవుళ్లను వ్యతిరేకించడం కాదు. పూజలను వ్యతిరేకించడం కాదు. సెక్యులరిజమ్ అంటే ముఖ్యంగా మూడు విషయాలు పాటించడంగా మేము భావిస్తున్నాము. ఒకటి– రాజకీయాలలో మతాన్ని

తీసుకు రాకపోవడం. రెండు. విద్యా విషయాలలో మతాలను తీసుకురాకపోవడం. మూడవది. ప్రభుత్వ నిర్వహణలో మతాన్ని తీసుకురాకపోవడం. ఈ మూడు విషయాలను పాటిస్తే మతాన్నివ్యక్తిగతంగా చేస్తే ఎవరు ఎంత పూజించినా, ఎంత ఆరాధించినా ఎవరికీ అభ్యంతరం ఉండవలసిన అవసరం లేదు.. ఇప్పుడు జరుగుతున్నది ఇప్పుడే చంద్రబాబు నాయుడు గారు మాట్లాడారు. ఇరాన్ గురించి కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరి గురించి ---గతంలో ఇరాక్ ప్రభుత్వం గురించి --

MR. SPEAKER: You have extended your support. Now, we will go to the Government Resolution.

శ్రీ తమ్మినేని వీరభద్రం: బి.జె.పి లో ప్రభుత్వ వైఖరి గురించి ప్రజలకు తెలుసు. ఇవ్వాళ రాజకీయ పార్టీలు కూడా మతాన్ని ఈ దేశంలో మతోన్మాదానికి వ్యతిరేకంగా మాట్లాడి రాజకీయాలలో నిలబడుతున్నాయి. రాజకీయాలలో వోటు పొందడానికి రాజకీయంలో సీటు పొందడానికి మతోన్మాదాన్ని అంగీకరిస్తూ అదే సందర్భంలో ప్లేటు ఫిరాయిస్తున్నారు. కర్నాటకలో , ఆంధ్రప్రదేశ్‌లో, ఆల్ ఇండియాలో చూస్తున్నాము. మొన్న ఇక్కడ జరిగిన కాంగ్రెస్ ప్లీనరీలో తీర్మానం కూడా చూశాము. వీటి అన్నిటి సారాంశం చూస్తే అవసరం వచ్చినప్పుడు, అవకాశం వచ్చినప్పుడు వోటు గుర్తువచ్చినప్పుడు ముస్లిమ్స్ గుర్తు వచ్చినప్పుడు మతోన్మాదాన్ని గురించి మాట్లాడడం మళ్లీ అవకాశం అధికారం క లసి వస్తుంది అనుకుంటే అటువంటి మతోన్మాదంతో జోడీ కట్టడం రాజకీయాలలో పరిపాటి అయిపోయింది. కాబట్టి మతోన్మాదాన్ని మత భావాలను మత ఉద్రిక్తతలను పరిగణనలోకి తీసుకుని దేశాన్ని రక్షించే వైఖరి రాజకీయ పార్టీలు ఆలోచించాలి తప్ప మరో రాజకీయ ఉన్నతిని, మరో రాజకీయ మనుగడను మరో రాజకీయ అధికారాన్ని నిలుపుకునే దానికి ఆలోచనలు, ప్రకటనలు చర్యలు తీర్మానాలు చేయడం మంచివి కాదు. కాబట్టి రాబోయే రోజులలో రాజకీయాలకు అతీతంగా మతోన్మాదాన్ని వ్యతిరేకించే దృష్టి ప్రతి రాజకీయ పార్టీకి ఉండాలని మనస్ఫూర్తిగా కోరుతున్నాను. మా పార్టీ ఆ దృష్టితో పని చేస్తోందని మా పార్టీ తరఫున ఈ తీర్మానాన్ని సంపూర్ణంగా బలపరుస్తున్నాము. నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేస్తు సెలవు తీసుకుంటున్నాను.

MR. SPEAKER: Let us limit to the Government Resolution. There is unanimity in this House in respect of those caricatures.

శ్రీ చాడా వెంకట రెడ్డి:- అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రి గారు ప్రవేశ పెట్టిన తీర్మానాన్ని సిపిఐ పార్టీ బలపరుస్తున్నది. డెనిష్ వార్తా పత్రికలలో చిత్రీకరించిన మహ్మద్ కార్టూన్‌కు సంబంధించి చాలా బాధాకరమైన విషయం. ఆ తరువాత యూరోప్ దేశాలలో కూడా అక్కడ పత్రికలలో కార్టూన్ రావడంతో మరింత గందరగోళానికి దారి తీసింది. ఆవేదనా భరితమైన పరిస్థితి కలిగిందని భావిస్తున్నాను. ఏది ఏమై నప్పటికీ ఈ మతాలలో రాజకీయలను చొప్పించడం మూలంగా ఇదంతా ఈ మానవ సమాజం మరింత సమస్యల వలయంగా నిలబడుతుందని అభిప్రాయపడుతున్నాను. అందువల్ల మన రాజ్యాంగంలో చెప్పినట్లుగా రాజకీయాలకు అతీతంగా మతాలకు అతీతంగా కులాలకు అతీతంగా వ్యవస్థ ఉండాలని అభిప్రాయపడుతున్నాను. ఏదైతే మహ్మద్‌కు సంబంధించిన కార్టూన్ పత్రికలలో ప్రచురించిన తీరుతెన్నులు చాలా ఆవేదన ముస్లిమ్స్‌లో కలిగించింది. దానిని సిపిఐ పార్టీ పూర్తిగా ఖండిస్తున్నాము. ఈ రాజకీయ తీర్మానాన్ని బలపరుస్తున్నాము.

ఉ.10.40

SRI AKBARUDDIN OWAISI (Chandrayanagutta): Speaker sir, at the outset, I am very thankful to all the Floor Leaders and the political parties of this august House. Yesterday, I first met the Leader of Opposition and requested him to support me in moving resolution for condemning cartoons published by a Denmark newspaper, for which the Leader of the Opposition readily agreed. Then I had

requested my Communist friend Sri Nomula Narasimhaiah and Sri Chada Venkat Reddy and they have also expressed that they would support me. After that Sri K. Ramulu had also supported. Infact, on the very first day of this session he told me that we should give adjournment motion notice in this regard. I have also met Smt. D.K. Aruna of Samajwadi Party and she has also expressed her support for me. Finally, I went and met Sri Rosaiah Saheb and requested him for support to move this resolution. Sri Rosaiah Saheb and Hon'ble Chief Minister then spoke to me, they were kind enough in supporting me and Sri Rosaiah Saheb had asked me to prepare a draft resolution so that it could be read out by the Government. I thank all the political parties of this House. Sir, I have forgotten Sri G. Kishan Reddy of B.J.P., and I would like to thank him for extending his support for moving this resolution. After preparation of the draft resolution, which was signed by all the opposition parties was given to the Government to move the resolution by it. The Government duly acted upon it and moved the resolution. I thank all the political parties of this House for their support.

The cartoons are not only derogatory but also blasphemous because depiction of Mohammed Salallah-o-Aliye-o-Sallam in any manner is expressly prohibited in Islam. The cartoons published by the Danish Newspapers are highly provocative. The controversy grew when these cartoons are reprinted in the newspapers of forty other countries, mostly by European countries. The publication and republication of these cartoons is nothing but blasphemous and has lead to unrest among the Muslim community, resulting in violence, arrest and deaths in police firing. The Muslim brothern considered these cartoons not only as derogatory but also blasphemous since any depiction of Almighty Mohammed Salallah-o-Aliye-o-Sallam in any manner is expressly prohibited. The publication of these cartoons has caused concern for not only Muslims but also to the believers of all faiths including Christian and Hindu Community. At the same time, I would like to say that people from all the religions have condemned these cartoons. Many Muslim Organizations, other Organizations and many people in the city are agitating over these cartoons. As rightly mentioned in this resolution this should not turn into any violence because every body has got right to agitate on these cartoons.

Sir, I would like to say that cartoons or any policies should not create hatred between the religion and the people. My learned friend from Communist Party was saying that the policies of America are responsible for all these. They first started war in Afghanistan and then carried attack on Iraq and now they are turning against Iran. This will also create religious hatred among Muslims and others. I would also say that the Congress Government should be cautious in voting against Iran so that no hatred is developed. We have always maintained non-aligned status of India. I hope that the same status will be maintained. Once again I thank every body for supporting me for bringing this resolution.

Lastly, I would like to say that today our party, M.I.M., is planning to hold a religious meeting in Mecca Masjid, to which we have applied for permission one week ago but I am sorry to say that the permission is denied to us. I want to make it clear that it is not a political meeting but it is a religious

meeting to condemn these cartoons. I hope that the Chief Minister will look into it and see that we get permission for this religious meeting.

SRI M. SATYANARAYANA RAO: First of all, I fully support this resolution moved by the Hon'ble Chief Minister. We are with you and express our solidarity with you. Since you are seeking permission to hold meeting in Mecca Masjid, I would like to explain my own experience that happened in Lahore. Last week, my colleague Minister Sri Vinod and myself went to Pakistan. There was a large-scale violence in Lahore soon after the completion of religious meeting in a mosque. With great difficulty, we escaped from that violence, other wise you would have passed condolences for me and for Mr.Vinod. I am requesting you …

اکبرالدین صاحب نے چیف منسٹر صاحب سے خواہش کر رہے ہیں کہ مکہ مسجد میں احتجاجی جلسہ کی اجازت دی جائے۔ میں اکبر الدین صاحب کے علم میں یہ بات لانا چاہتا ہوں کہ میں اور مسٹر ونود صاحب کرکٹ میچ دیکھنے کیلئے لاہور گئے ہوئے تھے وہاں پر احتجاجی جلسہ میں شدید تشدد کے واقعات رونما ہوئے اور کئی کاروں اور دیگر املاک کو جلایا گیا یہاں تک کہ لاہور کی اسمبلی کو بھی نذر آتش کردیا گیا۔ میں ونود صاحب وہاں سے بہت ہی مشکل سے نکلے نہیں تو ہم آج اس قرارداد میں شریک بھی نہیں ہو سکتے تھے۔

SRI AKBARUDDIN OWAISI: I respect the feelings expressed by the Hon'ble Minister. But at the same time, the feelings of the community should also be respected and it all depends on the leadership. Probably, the people who organized the meeting in Lahore were not that strong but M.I.M., has strong leadership that is enough to take care of peace. If permission is given by the Government I would request the Hon'ble Minister also to come and join us and be with us. I can assure you that the meeting will end peacefully and he can see the Mecca Masjid and Charminar. We take full responsibility and nothing will happen after the completion of the meeting. We owe the responsibility, we are responsle people and we will condemn these cartoons in a peaceful manner. Once again, I request the Hon'ble Chief Minister to please look into it.

శ్రీ కొమిరెడ్డి రాములు (మెట్‌పల్లి): అధ్యక్షా, మొట్టమొదట గవర్నర్ గారి ప్రసంగం రోజునే ఈ రిజొల్యూషన్ ప్రవేశపెట్టవలసిందిగా తమను, గవర్నర్ గారిని రిక్వెస్ట్ చేశాను. అక్బరుద్దీన్ గారు కూడా ఈ రిజొల్యూషన్ పెట్టవలసిందిగా కోరారు. గౌరవనీయులు సత్యనారాయణరావు గారు చెప్పినట్లు ఈ కార్టూన్స్ ద్వారా హేట్రెడ్, వయొలెన్స్ క్రియేట్ చేయాలనే వుద్దేశం వున్నట్లు కనబడుతోంది. ఈ తీర్మానాన్ని నేను పూర్తిగా బలపరుస్తున్నాను. లండన్ నుండి ఇ – మెయిల్ యిచ్చి మా కొడుకు కూడా చెబుతున్నాడు " మసీదు, అసెంబ్లీ , ఏదయినా సరే కాలబెట్టండి, ఏదయినా చేయండి ' అని చెబుతున్నట్లుగా సత్యనారాయణ గారు కూడా చెప్పారు. మేము దీన్ని బలంగా ఖండిస్తున్నాము. ఇరాన్ యుద్ధం మొదలైన విషయాలను ఖండించవలసిందే. ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన తీర్మానానికి నా మద్దతు తెలుపుతున్నాను.

శ్రీ జి. కిషన్ రెడ్డి: అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన తీర్మానానికి భారతీయ జనతా పార్టీ తరఫున మద్దతును ప్రకటిస్తున్నాను. ఏ మతమైనప్పటికీ, మతపరంగా వారికున్న సెంటిమెంట్స్‌ను గౌరవించవలసిన బాధ్యత ప్రపంచంలో మనందరిపైన వుంది. సర్వమత సమానత్వం అనే భావన మానవ సమాజం ముందున్న ప్రధాన కర్తవ్యంగా ఈసందర్భంగా భావిస్తున్నాను. ఒక డేనిష్ న్యూస్ పేపర్‌లో మహమ్మద్ ప్రవక్త మీద వేసిన కార్టూన్స్ చాలా అవమానకరంగా, ముస్లి మతస్థుల సెంటిమెంట్స్ కించపరచే విధంగా , మత విశ్వాసాలను దెబ్బతీసే విధంగా వున్నాయనడంలో రెండవ భావానికి ఆస్కారం లేదు. మన దేశంలో సరస్వతీ దేవి , భారత మాత చిత్రపటాలను నగ్నంగా వేసి , పత్రికల్లో పబ్లిష్ చేసి , అవమానపరుస్తున్న సంఘటనలు జరుగుతున్నాయి. ఇటువంటి సంఘటనలు ఎక్కడ జరిగినా, ఏ మతానికి సంబంధించి జరిగినా మనమంతా ఖండించవలసిందే. అన్ని మతాల సెంటిమెంట్స్ మనం గౌరవించవలసిన అవసరం వుంది. మన దేశంలో జరిగిన సంఘటనలను కూడా దృష్టిలో పెట్టుకొని, మనదేశంలోని కోట్లాది ప్రజలు దేవతలుగా కొలుస్తున్న సరస్వతీ దేవి, భారతమాత చిత్రపటాలను నగ్నంగా వేసిన సంఘటనలను కూడా దృష్టిలో పెట్టుకొని, వాటిని కూడా జోడించి రిజొల్యూషన్‌లో పొందుపరిస్తే బాగుండేది. ఆ విధంగా యాడ్ చేయవలసిందిగా ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను. ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన ఈ తీర్మానాన్ని పూర్తిగా బలపరుస్తున్నాను. ఇటువంటి చర్యలు ఎక్కడ జరిగినా ఖండించవలసిందిగా కోరుతున్నా ను. ఈనాడు ప్రపంచంలో మతోన్మాదం పెరిగిపోయి హింసాయుత సంఘటనలు చోటుచేసుకుంటున్న నేపథ్యంలో , ఈ చర్యలకు వ్యతిరేకంగా ప్రపంచంలోని అన్ని మతాల పెద్దలు ఒక జాగృతిని, ఒక చైతన్యాన్ని ప్రజలలో తీసుకువచ్చే కార్యక్రమం చేపట్టవలసిన అవసరం వుందని తమ ద్వారా తెలియజేస్తూ, సెలవు తీసుకుంటున్నాను.

ఉ.10.50

డా.వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి : అధ్యక్షా, కిషన్‌రెడ్డిగారు చెప్పినట్లుగా సరస్వతీ దేవి బొమ్మలను గాని, భారతమాత బొమ్మలను గాని నగ్నంగా చూపించడాన్ని కూడా ఖండిస్తున్నాము. అటువంటి సంఘటనలు జరగకుండా ఎక్కడా జరగడానికి లేదు. దీనికి సంబంధించి కూడా ఈ రిజల్యూషన్‌కు చిన్న అమెండ్‌మెంట్‌ను తీసుకుని వస్తున్నాము.

MR. SPEAKER: Now, the question is:

"That this House Unanimously resolves to strongly condemn the publication of cartoons and caricatures depicting the Prophet Mohammed by the Danish newspaper Jyllands-Posten and republication of the same in a section of European media in a derogatory manner and feels it highly blasphemous amounting to sacrilege of the religious personalities hurting the sentiments of the Muslims all over the world.

This House while sympathising with the hurt feels of the Muslims also urges them not to be swayed away by such provocative publications. The media would also do well function with due diligence, prudence and in accordance with social conscience to see that such incidents not only with regard to Islam but also with regard to all other religions do not recur in future.

This House requests the Government of India to convey its feelings to the Government of Denmark and other concerned countries."

(PAUSE)

(The Resolution was adopted.)

MR. SPEAKER: Now, Condolence Motions.

## సంతాప ప్రతిపాదనలు

### 1. ఆంధ్రప్రదేశ్ శాసన సభ మాజీ సభ్యులు శ్రీ వి. ఆదాము గారి మృతిపట్ల

"This House places on record its deep sense of sorrow at the demise of Sri V. Adam, former Member of the Andhra Pradesh Legislative Assembly and conveys its deep sense of sympathy to the members of the bereaved family."

Sri V. Adam represented as M.L.A. to the Thiruvuru Constituency, Krishna district during 1978-83. He was as eminent social worker and strove for welfare of Dalits, development of his Constituency as well.

He died on 25th January, 2006. He was 68 years old.

### ఆంధ్రప్రదేశ్ శాసన సభ మాజీ సభ్యులు శ్రీ విజయ శిఖామణిగారి మృతిపట్ల

"This House places on record its deep sense of sorrow at the demise of Sri Vijaya Sikhamani, former Member of the Andhra Pradesh Legislative Assembly and conveys its deep sense of sympathy to the members of the bereaved family."

Sri Vijaya Sikhamani represented as M.L.A. to the Triupati Constituency, in Chittoor Ditrict during 1972-78. He served as Chairman to the Prakasam Institute of Studies, Chairman to Potti Sriramulu Trust, and Charman to Andhra Pradesh Christian Forum. He strove for the development of his Constituency.

He died on 30th January, 2006. He was 60 years old.

Let us observe silence for two minutes as a mark of respect to the departed soul.

(The House then observed silence for two minutes)

Now Tea Break for ten minutes.

(The House then adjourned for Tea at 10.52 AM)

(The House re-assembled at 11.02 AN with the Hon'ble Speaker in the Chair)

## గవర్నరు గారి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపేతీర్మానంపై చర్చ

MR. SPEAKER: Now Discussion on Motion of Thanks on Governor's Address. Before we begin discussion, I have to inform the Hon'ble Members that today working lunch has been arranged. It has been arranged to facilitate and ensure that all the Members complete their speeches today so that the reply can be given tomorrow.

To facilitate the Members to complete their speeches, time has been divided proportionately in this form which I would inform the House:

| | |
|---|---|
| Indian National Concress: | 120 Minutes |
| TDP: | 60 Minutes |
| TRS Under suspension | -- |
| CPI (M) | 20 Minutes |
| CPI | 20 Minutes |
| MIM | 20 Minutes |
| BJP, JP, SP, BSP each | |
| 20 Minutes | 80 Minutes |
| Others | 10 Minutes |

I request the Hon'ble Members to kindly adhere the time schedule.

SRI AKBARUDDIN OWAISI: Sir, today being Friday we have to go for prayers.

MR. SPEAKER: I will see that time is given to you as per your convenience.

SRI KOMIREDDI RAMULU: Sir, I would like to make an appeal through you to the Legislative Affairs Minister. The suspension imposed on TRS Members may be revoked.

MR. SPEAKER: You have made an appeal. Message would be sent to them to co-operate. Now, Dr. G. Chinna Reddy.

•డా. జి. చిన్నారెడ్డి (వనపర్తి) : అధ్యక్షా, బడ్జెట్ సమావేశాల మొదటి రోజున బడ్జెట్ సమావేశంలో గవర్నరు గారి ప్రసంగంతో మొదలు కావడం ఆనవాయితీ. అదే పద్ధతిలో ఈ సంవత్సరం మనం జరుపుకుంటున్న ఈ బడ్జెట్ సమావేశాలు కూడ తొలి రోజున 14వ తేదీన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నరు గారు చేసిన ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే అవకాశం తమరు నాకు కల్పించినందుకు మొట్టమొదటగా నా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. అదే ప్రకారంగా పార్టీ నాయకునిగా కాంగ్రెసు పార్టీ తరపున నాకు మాట్లాడటానికి అవకాశం కల్పించిన గౌరవ ముఖ్యమంత్రి గారికి నా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తూ, అధ్యక్షా, ఈ సంవత్సరం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చరిత్రలో ఎంతో ముఖ్యమైన సంవత్సరం. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పడి 50 సంవత్సరాలు పూర్తి కావస్తున్న సందర్భంలో స్వర్ణోత్సవాలు జరుపుకుంటున్న సందర్భంలో గవర్నరు గారి ప్రసంగం ఈనాడు ప్రభుత్వం యొక్క దిశ, దశ, ప్రభుత్వం యొక్క ఆలోచనా విధానాలకు అనుగుణంగా ఉందన్న మాట తమ ద్వారా సవినయంగా గౌరవ సభ్యులకు తెలియజేసుకుంటున్నాను. అధ్యక్షా, ఒకనాడు మదరాసు రాష్ట్రంలో భాగంగా ఉండే ఆంధ్ర ప్రాంతం మదరాసు రాష్ట్రం నుంచి విడిపోయి, 1953లో ప్రత్యేక రాష్ట్రంగాను, తర్వాత 1956లో ....

( శ్రీ యు. పురుషోత్తమ రెడ్డి అధ్యక్ష స్థానంలో ఉన్నారు.)

శ్రీ జి. కిషన్ రెడ్డి : అధ్యక్షా, సభలో ఒక్క మంత్రి కూడా లేరు.

శ్రీ కె. సుబ్బారాయుడు (నర్సాపురం ) : గవర్నరు ప్రసంగానికి ధన్యవాదాలు చెప్పే సమయంలో ఒక్క మంత్రి కూడా సభలో లేరు అధ్యక్షా.

ఛైర్మన్ : ముఖ్యమంత్రి గారున్నారు, ముగ్గురు మంత్రులు ఉన్నారు.

ఉ . 11 . 10

• An asterisk before bthe name indicates confermation by the Member.

1956 సంవత్సరంలో ఒకనాటి హైదరాబాద్ రాష్ట్రంగా ఉండి, హైదరాబాద్ రాష్ట్రంలో తెలుగు మాట్లాడుతుండే జిల్లాలను , తెలంగాణా ప్రాంతాన్ని ఆంధ్రరాష్ట్రంలో విలీనం చేసి 1956వ సంవత్సరంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణ జరిగింది . 1956 లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అవతరణ జరిగిన తరువాత 50 సంవత్సరాల కాలపరిధిలో ఎన్నో గొప్పమార్పులు వచ్చాయి . ఎంతో గణనీయమైన అభివృద్ధిని మనం చూడడం జరిగిందనే మాట నేను సవినియంగా మనవిచేస్తున్నాను . ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్‌లో మూడు ప్రాంతాలు ఉంటే తెలంగాణా, రాయలసీమ, కోస్తా ఆంధ్ర ప్రాంతంగా ఉంటే, ఆంధ్రప్రాంతంలో ఉండే కృష్ణా, గోదావరి నదులపైన దాదాపు 150 సంవత్సరాల క్రితమే, కాటన్ దొర చలువవలన బ్యారేజ్‌లు, ప్రాజెక్టులు కట్టడం వలన, 1960 దశకంలో శ్రీమతి ఇందిరాగాంధీగారు ప్రధానమంత్రి అయిన తరువాత ఈ దేశంలో మొదటి హరితవిప్లవం ఏదైతే వచ్చిందో దానిద్వారా ఎక్కువగా లాభపడింది ఆంధ్రప్రాంతం అని సవినయంగా మనవిచేస్తున్నాను . సాగునీటికి అవకాశం వచ్చింది కాబట్టి ఉభయ గోదావరి, కృష్ణా, గుంటూరు, ప్రకాశం జిల్లాలో వ్యవసాయిక హరిత విప్లవం ద్వారా ఎంతో లాభపడ్డారు . వ్యవసాయం ద్వారా వచ్చిన ఆదాయాన్ని వేరే రంగాలలో పరిశ్రమల రంగంలో ఇన్వెస్ట్ చేయడం జరిగిందనే మాట మనవి చేస్తున్నాను . సినిమారంగంలో, రియల్ ఎస్టేట్ రంగంలో పెట్టుబడులు పెట్టారు, ఆర్థికంగా బలంగా ఉన్నారు కాబట్టి రాజకీయంగా కూడా రాష్ట్రాన్ని శాశించే స్థితి ఆ నాయకులకు ఎక్కువగా కలిగిందనే మనవిచేస్తున్నాను . ఈనాడు కూడా ప్రాంతీయ అసమానతలు, విభేదాలు ఉండడానికి ప్రధానకారణం అయిన ఈ సాగునీటి వసతి తెలంగాణా ప్రాంతంలో కూడా కృష్ణా, గోదావరి నదులు అడుగిడి ముందుకు పోతున్నా, వీటిపై ప్రాజెక్టుల నిర్మాణం విషయంలో నిర్లక్ష్యానికి గురై, వ్యవసాయిక విప్లవం వలన లాభం పొందలేక, ఈ ప్రాంతం ఇంకా బీదప్రాంతంగా మిగిలిపోయిందని మనవిచేస్తున్నాను . రాయలసీమ ప్రాంతంలో కూడా సాగునీటి వసతి తక్కువగా ఉంది . రాష్ట్రంలో దాదాపు 65 శాతం వ్యవసాయం పైన ఆధారపడుతూ ప్రజలు గ్రామీణ ప్రాంతాలలో నివసించి, నూటికి 90 శాతం ప్రజలు ప్రత్యక్షంగా గానీ, పరోక్షంగా గానీ వ్యవసాయంపైన ఆధారపడుతున్నారు, రాష్ట్రంలో ప్రధానవృత్తి వ్యవసాయం . అలాంటి వ్యవసాయానికి అవసరమైన సాగునీటి వసతిలో కోస్తా ఆంధ్రప్రాంతం ముందుండడంతో ఆ ప్రాంతం ధనవంతమైనా, మిగిలిన రెండు ప్రాంతాలు సాగునీటి వసతిలో వెనుకబడడం, వ్యవసాయంలో వెనుకబడిన ప్రాంతాలుగా మిగిలి పోయినవని సవినయంగా మనవిచేస్తున్నాను . పారిశ్రామిక రంగం కానీ, మిగిలిన అన్ని రంగాలు వ్యవసాయంతో ముడిపడి ఉంది కాబట్టి ఈ ప్రాంతాలు వెనుకబడి పోయాయని మనవిచేస్తున్నాను . మనకు 1981 నుండి 91 వరకు ఈ రాష్ట్రంలో గ్రాస్ స్టేట్ డొమెస్టిక్ ప్రొడక్షన్ చూస్తే 6 . 26 శాతం ఉందని మనవిచేస్తున్నాను . అదే సమయలో దేశంయొక్క జాతీయ సగటు సమిళిత వార్షిక అభివృద్ధి రేటు చూస్తే 5 . 66 శాతంగానే ఉంది . దేశ అభివృద్ధి రేటుకంటే, ఈ దశకంలో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి రేటు ఎక్కువగా ఉందని మనవిచేస్తున్నాను . ఈ కాలంలో వ్యవసాయానికి సంబంధించి కార్యకలాపాలు విషయానికి వస్తే వార్షిక అభివృద్ధి రేటు 4 . 5 శాతం మేరకు ఉన్నది . 94-2004 సంవత్సరానికి వస్తే వార్షిక అభివృద్ధి రేటు ఒకప్పుడు 6 . 26 శాతం ఉండేది 5 . 5 శాతానికి పడిపోయిందని మీద్వారా సభదృష్టికి తెస్తున్నాను . అదే ప్రకారంగా 81-91 మధ్యలో దేశ సగటు సమ్మిళిత వార్షిక అభివృద్ధి 5 . 66 ఉంటే, 96 3004 లో 6 . 3 శాతానికి పెరిగిందనే మాట మనవిచేస్తున్నాను .

అది ఇప్పుడు పూర్తిగా రివర్స్ అయింది . 81-91 లో రాష్ట్రం అభివృద్ధి రేటు ఎక్కువగా ఉంది, దేశ అభివృద్ధి రేటు తక్కువగా ఉంది . 94 - 2004 లో రాష్ట్ర అభివృద్ధి రేటు పడిపోయింది, దేశ అభివృద్ధి రేటు పెరిగిందనే మాట చెప్పడానికి ప్రయత్నం చేస్తున్నాను . 94-2004 మధ్య వ్యవసాయానికి సంబంధించిన కార్యకలాపాలు గతంలో 4 .5 ఉంటే , వృద్ధి రేటు సగానికి సగం 2 . 3 శాతానికి పడిపోయిందనే మాట ఈ సభదృష్టికి తెస్తున్నాను . పది సంవత్సరాల కాలంలో వ్యవసాయానికి సంబంధించిన అభివృద్ధి రేటు ప్రతి సంవత్సరం చూస్తే నెగెటివ్ గ్రోత్ అంటే మైనస్ .5 శాతానికి పడిపోయిందని మనవిచేస్తున్నాను . దాదాపు 65 శాతం రాష్ట్రప్రజలకు ప్రధానవృత్తి అయిన వ్యవసాయం నెగెటివ్ గ్రోత్‌లో పడిందంటే గతంలో ఉన్న ప్రభుత్వం పట్టించుకున్న పాపాన పోలేదని మనవిచేస్తున్నాను . వ్యవసాయం శుద్ధదండుగ, వ్యవసాయ రంగం వదిలి సర్వీసు రంగంలోకి వస్తే బాగుంటుందని అనేమాట ఆనాటి ముఖ్యమంత్రిగారు చెప్పడానికి ప్రయత్నం చేశారనేది

ఇది చాలా శోచనీయమైన మాట అని మనవిచేస్తున్నాను . రాష్ట్రంలో ఏదైతే 1960 దశకంలో ఇందిరాగాంధీగారు ప్రధానమంత్రి అయిన తరువాత వ్యవసాయిక విప్లవం దేశం మొత్తం చూశామో, మన రాష్ట్రంలో ప్రధానంగా చూశామో, అలాంటిది పది సంవత్సరాల తెలుగుదేశం పార్టీ పరిపాలన 94-2004 మధ్యలో వ్యవసాయం నెగెటివ్ గ్రోత్ చూచింది . ప్రధానవృత్తి అయిన వ్యవసాయం పూర్తిగా దిగజారిపోతుంటే నిశ్చేష్టులై చూస్తూ ఉండిపోయారు . అంత అధ్వాన్నంగా వ్యవసాయం పరిస్థితి ఉంటే వ్యవసాయంపైన ఆధారపడిన రైతులు ఆత్మహత్యలు చేసుకుంటే ఒక నాయకుడు అంటారు మతి భ్రమించి ఆత్మహత్యలు చేసుకున్నారు అని . ఇంకొక నాయకుడు అంటారు తిన్నది అరగక ఆత్మహత్యలు చేసుకున్నారు అంటారు . వారి మనోధైర్యం పూర్తిగా దిగజారేవిధంగా ఆనాడు మాట్లాడడం జరిగిందనే మాట నవిచేస్తున్నాను . నేను అనేది ఏ ప్రభుత్వం అయినా ప్రజలు మనలను వోటువేసి గెలిపించింది వారి బాగోగులు చూడాలనే ఉద్దేశ్యంతో ప్రధానరంగం అయిన వ్యవసాయాన్ని ఈ ప్రభుత్వం తప్పకుండా కాపాడుతుంది మాకు అండగా నిలబడుతుంది , మాకు కావలసిన ఏర్పాట్లు చేస్తుంది అని వ్యవసాయంపైన ఆధారపడిన రైతులు , రైతు కూలీలు ప్రభుత్వం వైపు చూస్తారు . అలాంటి ప్రధానరంగమైన వ్యవసాయాన్ని పూర్తిగా గాలికి వదిలి, హై టెక్, టూరిజం వంటివి చేసుకుంటే సరిపోతుంది అన్నారు . ఆంధ్రప్రదేశ్ రాజధాని హైదరాబాద్‌ను పోకేసు మాదిరిగా చూపించి, వెలగిపోతుందని పెట్టుబడులు పెట్టండి అనేమాదిరిగా ఆంధ్రప్రదేశ్‌ను అమ్మడానికి ఆ పది సంవత్సరాలు ప్రయత్నం చేశారనే మాట మనవిచేస్తున్నాను . అలాంటి పరిస్థితులలో ఎంత పెద్దఎత్తున ప్రచారం చేసుకున్నా బయట నుండి వచ్చిన ఫారిన్ డైరెక్ట్ ఇన్వెస్ట్‌మెంట్ గానీ ఇతర ప్రాంతాల నుండి వచ్చిన పరిశ్రమలు చాలా తక్కువ అనే మాట నేను సవనయంగా మనిచేస్తున్నాను .

ఉ.11.20

అదే విధంగా 1994లో కాంగ్రెస్ పార్టీ అధికారాన్ని తెలుగుదేశం ప్రభుత్వానికి అప్పజెప్పినపుడు, తమరు గమనిస్తే, రు.234 కోట్ల సర్‌ప్లస్ బడ్జెట్‌తో అధికారాన్ని అప్పజెప్పడం జరిగింది. మరి 2004వ సంవత్సరంలో వారు మాకు రు.22,000 కోట్ల డెఫిసిట్ బడ్జెట్‌తో అధికారాన్ని అప్పజెప్పడం జరిగింది. వారి ఫిస్కల్ మేనేజ్‌మెంట్ ఏ విధంగా వుందో ఒకసారి ఆలోచించమని తమరి ద్వారా మనవి చేస్తున్నాను. వారికి వారే గొప్ప మేధావులమని చెప్పుకున్నారు. వారి కనుసన్నలలో కేంద్ర ప్రభుత్వం నడుస్తోందని చెప్పారు. మరి అటువంటివారు ఈ రాష్ట్రాన్ని పూర్తిగా అధోగతి పాలు చేయలేదా అని అడుగుతున్నాను.

అటువంటి దుస్థితిలో 2004వ సంవత్సరం ఏప్రిల్ నెలలో జరిగిన ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అధికారాన్ని చేపట్టిన తరువాత, మే 14వ తారీఖున మన వై.ఎస్.రాజశేఖర రెడ్డి గారు ముఖ్యమంత్రయిన తరువాత ఈ రాష్ట్ర ప్రభుత్వానికి వుండే ప్రాధాన్యతలను ఎంచుకోవడం పైన ప్రత్యేక శ్రద్ధ చూపించడం జరిగింది. ఈ రాష్ట్రం పూర్తిగా వ్యవసాయక రాష్ట్రం . వ్యవసాయానికి తగిన ప్రోత్సాహాన్ని ఇస్తేనే మనం నిలబడగలుగుతాము, మనగలుగుతాము, రాష్ట్రాభివృద్ధిని ముందుకు తీసుకువెళ్లగలుగుతామనే ఆలోచనతో చర్యలు తీసుకునే ప్రయత్నం చేయడం జరిగింది.

అందుకనే ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత, ముఖ్యంగా, డా. వై.ఎస్.రాజశేఖర రెడ్డిగారు ముఖ్యమంత్రయిన తరువాత, వారు తీసుకున్న మొట్టమొదటి నిర్ణయం, రైతాంగానికి ఉచిత విద్యుత్‌ను ఇచ్చే నిర్ణయం . దాదాపుగా రు.300 కోట్లు ప్రభుత్వం పైన భారం పడుతున్నా కూడా, గత 9 సంవత్సరాల పరిపాలనలో 7 సార్లు విద్యుత్ బిల్లులు పెంచిన ఘనత గత ప్రభుత్వానిదైతే, ఆ పెంచిన బిల్లులు రైతాంగం కట్టే పరిస్థితులలో లేరు కాబట్టి ఆ బిల్లులు వెనక్కి తీసుకోవాలని ఆనాడు ప్రతిపక్షంలో వున్న కాంగ్రెస్ పార్టీ కాని, కమ్యూనిస్ట్ పార్టీ వారు 11 రోజుల పాటు ఓల్డ్ ఎం.ఎల్.ఎ. క్వార్టర్స్‌లో నిరాహార దీక్ష చేస్తే, అప్పటి ముఖ్యమంత్రి గారు కనీసం తన సహచర శాసన సభ్యులను వచ్చి చూసిన పాపాన కూడా పోలేదు. తమరి స్థానంలో కూర్చున్న అప్పటి స్పీకర్ గారిని మా తల్లి అనుకున్నాము. అటువంటి తల్లి తన బిడ్డలను చూడడానికి కూడా రాలేదు. ఆనాడు హైదరాబాదులో ఒక సభ ఏర్పాటు

చేస్తే గ్రామీణ ప్రాంతాల నుంచి ప్రజలు తరలి వస్తే, విద్యుత్ ఛార్జీలు తగ్గించమని వ్తారందరూ కోరితే, తుపాకి గుళ్లను కురిపించి ముగ్గురు అమాయక వ్యక్తులను పొట్టన పెట్టుకుంది ఆనాటి ప్రభుత్వం.

ఆ విధంగా పోరాటాలు చేసిన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత మొట్టమొదటగా తీసుకున్న నిర్ణయం, రైతాంగానికి ఉచిత విద్యుత్‌ను ఇవ్వాలని. ఎన్నికల కంటే ముందు నుంచీ మేము ప్రతిపక్షంలో వున్నప్పటి నుంచీ అడుగుతూనే వున్నాము ఉచితంగా రైతులకు విద్యుత్‌ను ఇవ్వాలని. అయితే ఆనాటి ప్రభుత్వం ఆ విధంగా ఇవ్వకపోగా, కాంగ్రెస్ పార్టీ ఉచితంగా విద్యుత్‌ను ఇస్తానంటోంది, వారు ఉచితంగా విద్యుత్‌ను ఇచ్చినట్లయితే ఆ తీగలలో కరెంట్ వుండదు, వాటిపై బట్టలు ఆరేసుకోవాలని చెప్పారు. అయితే మా ప్రభుత్వం వచ్చిన గత 21 నెలలుగా ఉచిత విద్యుత్‌ను ఇస్తూనే వుంది, దాని వల్ల గ్రామీణ ప్రాంతాలలో వున్న రైతాంగం చాలా లాభపడుతున్నారు. వారి మన్ననలను మా కాంగ్రెస్ ప్రభుత్వం పొందుతోంది.

ఇటీవలి కాలంలో మన గౌరవ ప్రతిపక్షనేత, మాజీ ముఖ్యమంత్రి అయిన చంద్రబాబు నాయుడుగారు మాట్లాడుతూ, ఉచిత విద్యుత్‌ను ఇవ్వాలని నాకు కూడా మనసులో వుంది కాని ప్రపంచబ్యాంక్ షరతుల వల్ల ఇవ్వలేకపోయానని చెప్పడం జరిగింది. ఇది ఎంతవరకూ నమ్మాలి ? వారు అధికారంలో వుండగా మమ్మల్ని అవహేళన చేసి, ఇప్పుడు ప్రతిపక్షంలోకి వచ్చిన తరువాత, అప్పుడు ఇవ్వాలని ప్రయత్నం చేసాను, కాని ఇవ్వలేకపోయానని చెప్పడం ఎంతవరకూ సమంజసమో ఆలోచించాలని తమద్వారా గౌరవ సభ, సభ్యుల దృష్టికి తీసుకువస్తున్నాను.

( తెలుగుదేశం సబభ్యుల నుంచి తీవ్ర అంతరాయం )

అదే విధంగా రు.1200 కోట్ల మేరకు రైతులపై విద్యుత్ బకాయిల భారం వుంటే, ఆ పేద రైతు కట్టలేడనే ఉద్దేశ్యంతో ఉచిత విద్యుత్‌ను ఇచ్చి, రు.1200 కోట్ల బకాయిలను రద్దు చేసిన ఘనత ఈనాటి కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కింది.

( ట్రెజరీ బెంచెస్ నుంచి చప్పట్లు )

ఆనాడు విద్యుత్ బిల్లులు కట్టకపోతే పోలీసు కేసులు పెట్టారు, రైతులను తీసుకెళ్లి జైళ్లలో పెట్టారు. అటువంటి పార్టీ నాయకులు ఈనాడు రైతులే నా దేవుళ్లు వ్యవసాయమే మనకు ప్రధాన వృత్తి అని చెప్పడం ఎంతవరకూ సబబో ఆలోచించాలని కోరుతున్నాను. అధికారంలో వున్న 9 సంవత్సరాలూ వారికి వ్యవసాయం కాని, రైతులు కాని కనపడలేదు. వ్యవసాయం దండగ అన్నారు. అధికారం పోయిన తరువాత వ్యవసాయం, ప్రాజక్ట్‌లు, రైతులు వాళ్ల కళ్లకు కనపడుతున్నారు.

మరి మనకు ఒక వ్యవసాయదారుడు, రైతుల కష్టాలు తెలిసిన నాయకుడు మనకు ముఖ్యమంత్రిగా వచ్చారు. ఆయన రైతలకు వెన్నెముకగా నిలబడ్డాడు. ప్రజలు ప్రభుత్వం చేస్తున్న చర్యలను పొగుడుతున్నారు, హర్షిస్తున్నారు. కాని తెలుగుదేశం పార్టీ వారు మాత్రం ప్రభుత్వం నుంచి ఆ రైతులను వేరు చేయాలనే ఉద్దేశ్యంతో కొల్లబొల్లి మాటలను చెప్పి వారి మనస్సును మార్చే ప్రయత్నం చేస్తున్నారు. మన రాష్ట్రంలో సాగుకు అనుకూలంగా వుండే భూమిలో కేవలం 40 శాతం భూమికి మాత్రమే సాగునీరు అందుతోంది, మిగతా 60 శాతం భూమిలో వర్షాధారంగానే వ్యవసాయం చేస్తున్నాము. అటువంటి వర్షాధారమైన భూములలో బావులపైన, కరెంట్ మోటార్ల పైన ఆధారపడి వ్యవసాయం చేసుకుంటున్నారు రైతాంగం.

మన రాష్ట్రంలో దాదాపుగా 25 లక్షల విద్యుత్ కనెక్షన్లు వున్నాయి. పెరిగిన విద్యుత్ ఛార్జీల వల్ల ఒక్కొక్క రైతు రు.4000 నుంచి రు.5000 వరకూ వచ్చే బిల్లులను కట్టే పరిస్థితి లేదు. కాలువల క్రింద వున్న భూములలో రు.200 నీటి తీరువా కడితే సరిపోతుంది. మరి ఈ రకమైన వ్యత్యాసం వుండకూడదనే ఉదేశ్యంతో మన ముఖ్యమంత్రి వై.ఎస్.రాజశేఖర రెడ్డి గారు ఉచిత

విద్యుత్‌ను ఇవ్వడం, విద్యుత్ బకాయిలను రద్దు చేయడం వంటి చర్యలను చేపట్టం జరిగింది. అందువల్ల వ్యవసాయానికి ప్రోత్సాహం లభించింది.

ప్రాజక్టులు కావాలని మేము ఎంతో కాలంగా అడుగుతూ వచ్చాము. నారా చంద్రబాబు నాయుడు గారు ముఖ్యమంత్రి కావడానికి ముందు నుంచీ అడుగుతున్నాము. అయితే చంద్రబాబు నాయుడు గారు ముఖ్యమంత్రి అయ్యేనాటికి కేవలం మన విదేశీ రుణాలు రు.16000 కోట్లు మాత్రమే వుండేవి. వారు ముఖ్యమంత్రిగా దిగిపోయే నాటికి అవి రు.58000 కోట్లకు రుణాలు చేరుకున్నాయి. ఆ ప్రకారంగా రు.42000 కోట్ల విదేశీ రుణాలు తీసుకువచ్చినా అవి ఎక్కడకు పోయాయో కనబడకుండా పోయాయి. ఆ రోజు రు.22000 కోట్ల రెవిన్యూ డెఫిసిట్‌ను పూడ్చడానికి తెచ్చుకున్న విదేశీ రుణాన్ని వాడుకునే దుస్థితి దాపురించింది.

మనం ఒకసారి అసెట్ లయబిలిటీ రేషియో కనుక చూసినట్లయితే 1994వ సంవత్సరం నాటికి అసెట్ లయబిలిటీ రేషియో 101 : 100 గా వున్నాయి. అసెట్స్ ఎక్కువగా వున్నాయి, లయబిలిటీస్ తక్కువగా వున్నాయి. ఆనాడు ఆ విధంగా ఫిస్కల్ మేనేజ్‌మెంట్ వుండేది. రెవిన్యూ సర్‌ప్లస్ వుండేది. 2004వ సంవత్సరం వచ్చేసరికి అసెట్ లయబిలిటీ రేషియో 63 : 100 గా వుంది. అంటే మనకున్న అసెట్స్ 63 అయితే లయబిలిటీస్ 100 గా వున్నాయి. ఇది క్యూములేటివ్‌గా చూసుకుంటె, ఈ 10 సంవత్సరాల కాలంలో చూసుకుంటే అది 50 : 100 కంటే ఎక్కువగా లేదు.

ఆ ప్రకారంగా తీసుకొచ్చిన అప్పులు సగానికి సగం రెవిన్యూ డెఫిసిట్ పూడ్చుకోవడానికి సరిపోయింది. అన్‌ప్రొడక్టివ్ ఇన్‌వెస్ట్‌మెంట్‌కే పోయింది. ఒక కొత్త ప్రాజక్ట్ కట్టలేదు, ఒక కొత్త విద్యుత్ కేంద్రం కట్టలేదు, రైతాంగానికి ఉపయోగపడే ఏ కార్యక్రమమూ చేయలేదు. కేవలం ఓట్లు సంపాదించుకునే జన్మభూమి వంటి కార్యక్రమాలు చేపట్టడానికి, టోపీలు పెట్టడానికి, సైకిళ్లు ఇవ్వడానికి, నీరు-మీరు వంటి కార్యక్రమాలను చేపట్టడానికి మాత్రమే ఆ డబ్బును వినియోగించించారు తప్ప మరొకటి కాదని తమరి ద్వారా గౌరవ సభ్యులకు, సభకూ తెలియజేస్తున్నాను.

( తెలుగుదేశం సభ్యుల నుంచి అంతరాయం )

ఆ విధంగా ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాన్ని పూర్తిగా దివాళా తీసే పరిస్థితికి తీసుకుని రావడం జరిగింది. అటువంటి సందర్భంలో, నీటిపారుదల రంగానికి అత్యధిక ప్రాధాన్యతను ఇవ్వడం జరిగింది. ఏ రాష్ట్రాభివృద్ధియైనా, ఆ రాష్ట్రంలోని నీటి పారుదల రంగం అభివృద్ధిపై ఆధారపడి వుంటుందనే ఉద్దేశ్యంతో, ప్రాంతాల మధ్య వ్యత్యాసాలు లేకుండా, జిల్లాల మధ్య వ్యత్యాసం లేకుండా, ఈ 50 సంవత్సరాలలో ఎక్కడైతే ఒక పెండింగ్ ప్రాజక్ట్ వుందో, ఆ ప్రాజక్ట్‌లను అన్నిటినీ మొదలు పెట్టిన ఘనత మన ముఖ్యమంత్రి వై.ఎస్.రాజశేఖర రెడ్డి గారికే దక్కుతుంది. నేను మహబూబ్ నగర్ జిల్లా వాసిని. ఈ రాష్ట్రంలో అన్నిటికంటే ఎక్కువగా వెనుకడ్డ జిల్లా, కరువు జిల్లా, ఎక్కువగా వలసలు వుండే జిల్లా, చాలా తక్కువ నీటిపారుదల వుండే జిల్లా మహబూబ్‌నగర్ జిల్లా. మేము రాజకీయాలలోకి వచ్చినపుడు ఈ జిల్లాకు సాగునీరు ఇస్తే మా జీవితం ధన్యం అయినట్లేనని అనుకున్నాము. అది మా జీవిత కాలంలో చూస్తామో లేదో అనుకున్నాము. 1999 ఎన్నికల సందర్భంలో కాని, 2004 ఎన్నికల సందర్భంలో కాని వై.ఎస్.రాజశేఖర రెడ్డిగారు మా జిల్లాను పర్యటించినపుడు ప్రజలకు చెప్పడం జరిగింది. మా పార్టీకి అవకాశం ఇవ్వండి, 3 సంవత్సరాలలో మీ జిల్లాలో పెండింగ్ ప్రాజక్ట్‌లను పూర్తి చేస్తాము, మీకు నీరు ఇస్తామని చెబితే ప్రక్కనే వున్న మేము కూడా నమ్మలేదనే మాటను మనవి చేస్తున్నాను.

ఉ.11.30

కానీ ఈ రోజు అధికారంలోకి వచ్చిన తరువాత వెంటనే అన్ని ప్రాజెక్టుల శంఖుస్థాపనలు చేస్తూ పనులు మొదలు పెడుతూ ఉంటే, అక్కడున్న తెలుగుదేశం పార్టీ  నాయకులు  ఏమంటున్నారంటే, ''మా విధంగానే మీరు మాటలు చెబుతున్నారని అనుకున్నాము.  కానీ ఇంత పెద్ద కాలువలు, రిజర్వాయర్లు అవుతాయని అనుకోలేదని '' వారంతా చెప్పడం జరుగుతోంది.  ఆ ప్రకారంగా, ఈ రోజు మహబూబ్‌నగర్ మాదిరిగా, ఈ రాష్ట్రంలో ఉండే దాదాపు 26 పెండింగ్ ప్రాజెక్ట్‌లకు రు.46 వేల కోట్లు ఖర్చుఅయ్యేట్లు రూపొందించడం జరిగింది.  రెండు సంవత్సరాల్లో 8 ప్రాజెక్టులు పూర్తి చేస్తామని చెప్పి మొట్టమొదట జంజావతి ప్రాజెక్ట్, రబ్బర్ డ్యామ్‌తో ఈ సంవత్సరం జనవరి ఒకటవ తేదీన  ప్రారంభించడం జరిగింది.  8 ప్రాజెక్టులలో వంశధార రెండవ దశ మొదటి దశ, తాడిపూడి ఎత్తిపోతల సాగునీటి పథకం, పుష్కర పథకం, సోమశిల, తెలుగుగంగ ప్రాజెక్ట్, చొక్కారావు ఎత్తిపోతల నీటి పథకం, అలీసాగర్ ఎత్తిపోతల సాగునీటి పథకం, గుత్పా ఎత్తిపోతల పథకం రెండు సంవత్సరాల్లో పూర్తి చేయాలని ఉంది.  రేపు రాబోయే జూన్ ఖరీఫ్ నాటికి  10 లక్షల ఎకరాలకు అదనంగా సాగునీరు ఇస్తామని భారీ నీటిపారుదల శాఖా మాత్యులు, వ్యవసాయ శాఖామాత్యులు ఇద్దరు కూడా ప్రకటించడం జరిగింది.  రెండు సంవత్సరాల్లో  చేయడం అంటే, ఇది రికార్డ్‌అని మనవిచేస్తున్నాను.

ఇంకా 18 ప్రాజెక్టులు తోటపల్లి బ్యారేజ్, జంజావతి బ్యాలెన్సింగ్ రిజర్వాయరు, గుండ్లకమ్మ, రామతీర్థ ఎత్తిపోతల పథకం, గురు రాఘవేంద్ర సాగునీటి ఎత్తిపోతల పథకం, కర్నూలు కడప ఆధునికీకరణ ప్రాజెక్ట్, గాలేరు నగరి, పెన్నా అహోబిళం రెండవ దశ, హంద్రీనివ సుజల స్రవంతి, చిత్రావతి బ్యెలెన్సింగ్ రిజర్వాయరు, ఎలిమినేటి మాధవరెడ్డి ప్రాజెక్ట్, ఎస్.ఆర్.ఎస్.పి రెండవ దశ ఎస్.ఎర్.ఎస్.పి నుండి వరద ప్రవాహ కాలువ, రాజీవ్ భీమా ఎత్తిపోతల సాగునీటి పథకం, మహాత్మాగాంధి, కల్వకుర్తి ఎత్తిపోతల పథకం, వెలిగొండ ప్రాజెక్ట్, జవహర్ నెట్టెంపాడు ఎత్తిపోతల పథకం రాబోయే 5 సంవత్సరాల్లో పూర్తి చేస్తామని ఈ ప్రభుత్వం ఖచ్చితమైన తేదీ, సమయం చెప్పడం జరిగింది.  ఆ ప్రకారంగా, వారు 10 సంవత్సరాల్లో అంటే చంద్రబాబునాయుడుగారు తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉండగా, ఒక్క సంవత్సరం ఎన్.టి.రామారావుగారు ముఖ్యమంత్రిగా, చంద్రబాబునాయుడుగారు 9 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా ఉన్నారు.

9 సంవత్సరాలకు వారు ముఖ్యమంత్రిగా ఖర్చు పెట్టిన ఇరిగేషన్ బడ్జట్ రు.11,000 కోట్లన్నది  తమ ద్వారా సభకు గుర్తుచేస్తున్నాను.  అదే ఈ ప్రభుత్వం వచ్చిన ఈ రెండు సంవత్సరాల్లో ఖర్చు పెట్టిన ఇరిగేషన్ బడ్జట్ రు.11,000 కోట్లని మనవిచేస్తున్నాను.  గౌరవ ముఖ్యమంత్రిగారు, ఆర్థిక శాఖామాత్యులు  రు.10,000 కోట్లని నీటిపారుదల రంగానికి  బడ్జట్‌లో కేటాయిస్తున్నామని చెప్పారు.  రాబోయే మూడు, నాలుగు సంవత్సరాల్లో సంవత్సరానికి రు.10,000 కోట్లు కేటాయిస్తూపోతే రు.46,000 కోట్లతో 26 ప్రాజెక్టులు పూర్తి చేయాలనే ప్రయత్నం చేయడం జరుగుతోంది.  ఆ ప్రకారంగానే సఫలీకృతం అవుతుంది.  ఈనాడు భూభాగంలో 40 శాతం నీటి పారుదల సౌకర్యం ఉందో అది స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండి అంటే దాదాపు ఈ 50 సంవత్సరాల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పడిన తరువాత  70 లక్షల ఎకరాలకు సాగునీరు అందుతుంటే, రాబోయే 5 సంవత్సరాల కాలంలో అదనంగా 70 లక్షల ఎకరాలకు సాగునీరు తేవాలనీ, 25 లక్షల ఎకరాలను స్టెబిలైజేషన్ క్రింద తీసుకురావాలని కోటి ఎకరాలలో సాగునీరు అందించాలనే గొప్ప ప్రయత్నం జరుగుతోందని సవినయంగా మనవిచేస్తున్నాను.

ఆ ప్రకారంగా, గతంలో వచ్చిన సాగునీటి సౌకర్యం, రేపు 5 సంవత్సరాల్లో రాబోతున్న సాగునీటి పథకాలను కలిపితే ఈనాడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఈ గుంటూరు, కృష్ణాలలో మాదిరిగా 80 శాతం భూభాగానికి సాగునీరు అందుతున్నట్లు, ఆ విధంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పూర్తిగా దాదాపు 70 శాతం నీరు ఉండే విధంగా రూపొందుతుంది.  ఇది చాలా గొప్ప ప్రయత్నం.  ఈ ప్రకారంగా ఇంత కష్టపడి ఈ రోజు డబ్బు ఉందో లేదో ఆలోచన లేకుండా మనసు ఉంటే మార్గం ఉందని, ఎక్కడ వీలుంటే  అక్కడ కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పిస్తున్నారు.  ప్రధాన మంత్రి, కేంద్ర ఆర్థిక శాఖామంత్రిని కోరడం జరుగుతోంది.  ఆ ప్రకారంగా డబ్బు తెచ్చే ప్రయత్నం జరుగుతూ ఉంటే  మొన్నటివరకూ నీళ్లు ఎక్కడాలని తెలుగుదేశం పార్టీ ప్రతినిధులంతా అన్నారు, తరువాత డబ్బులు

ఎక్కడాలని అన్నారు. నీరు డబ్బు కనబడిన తరువాత ఇది కేవలం అవినీతి కొరకే తప్ప మరొకటి కాదని అన్నారు. ప్రాజెక్టుల పేరుతో జలయజ్ఞం కాదు, ధన యజ్ఞమని చెబుతున్నారు.

గడచిన బడ్జట్ సమావేశంలో కూడా ఎంతో పెద్ద ఎత్తున వీరంతా గొడవ పెట్టారు. ఆ రోజు ఈ ప్రాజెక్టుల మీద చర్చ కావాలనే నెపంతో రోజూ గొడవ చేయడం జరిగింది. బడ్జట్ సమావేశాల్లో చివరి రోజున ముఖ్యమంత్రిగారు అన్ని ప్రాజక్టులపైన చర్చించడానికి నా ప్రభుత్వం, నేనూ సిద్ధంగా ఉన్నామని చెప్పారు. అది కేవలం హైదరాబాదుకే పరిమితం కాకుండా ప్రతి ప్రాజెక్ట్ దగ్గర చర్చిద్దామని, మీ దగ్గర ఏ సమాచారం ఉందో దానిని ప్రభుత్వం దృష్టికి తప్పకుండా తీసుకురండనీ, చ ర్యలు తీసుకుంటామనీ, అవినీతి జరగకుండా చూస్తామనే మాట చెప్పినప్పుడు తెలుగుదేశం పార్టీ నాయకుల నోటిలో మాట లేదు. మొట్టమొదట ప్రాజెక్ట్ మీద చర్చ 10.4.05న మొదలయ్యింది. హైదరాబాద్‌లో మొట్టమొదట తోటపల్లి ప్రాజెక్ట్ మీద చర్చ మొదలయింది. ఆ ప్రకారంగా, 39 సమావేశాలు అయ్యాయి, 43 ప్రాజెక్ట్‌ల మీద చర్చ జరిగింది. చివరి చర్చ మొన్న 5.2.06న మహబూబ్‌నగర్ జిల్లా పెబ్బేరులో జరిగింది. అది కూడా భీమా, కల్వకుర్తి ప్రాజెక్ట్‌పై జరిగింది. ఆ విధంగా 39 సమావేశాలలో 43 ప్రాజెక్టుల మీద చర్చ జరిగితే ఏ ఒక్క చోటా స్పెసిఫిక్‌గా ఈ అవినీతి ఉందని నిరూపించలేకపోయారు. కేవలం జలయజ్ఞం పేరుతో ధన యజ్ఞంఅని ఈ ప్రాజెక్టుల పేరుతో ధనమంతా సంపాదించాలని చూస్తున్నారని తప్పుడు ప్రచారం చేయడానికి ప్రయత్నం చేశారు. ఏ మాత్రమూ ఆ విధంగా ఆధారాలు చూయించలేకపోయారు.

ప్రభుత్వం ఇంత పారదర్శకంగా ముందుకు వచ్చినా, చర్చ జరిపినా ఏ ఒక్క నిరూపణనూ నిరూపించలేదు. ఈ రోజు అదే మాట మాట్లాడుతున్నారు. రేపు ఈ ప్రాజెక్ట్ పూర్తి అయితే మాకు రాజకీయ మనుగడ ఉండదని, మా పార్టీకి పుట్టగతులు ఉండవని వాళ్లనుకుంటున్నారు. మొన్ననే ఈ రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికలు జరిగాయి. ఎన్ని మున్సిపాలిటీలు గెలుచుకున్నారో చెప్పవలసిన అవసరం లేదు. అందరికీ జ్ఞాపకమే. అయితే ఆ నాయకులు ప్రభుత్వ కార్యాలయాలలోకి వెళ్లినప్పుడు ఎన్నికలకి ముందుగా, ఇంకెన్నాళ్లీ ప్రభుత్వం, మరో నాలుగు సంవత్సరాల తరువాత మేమే పదవిలోకి వస్తాము, మీ పని పడతామని ఆ నాయకులు మాట్లాడిన మాటలు మనవిచేస్తున్నాను. కానీ మున్సిపల్ ఎన్నికల్లో ఈ ప్రభుత్వం మీద, ముఖ్యమంత్రిగారి మీద ఉన్న నమ్మకంతో నూటికి 95 శాతం మున్సిపాలిటీలుకాంగ్రెస్‌పార్టీకే దక్కడం జరిగింది. తెలుగుదేశం పార్టీ కేవలం సింగిల్ డిజిట్‌తో 7 మున్సిపాలిటీలకే పరిమితమయింది. 7 సీట్లకే పరిమితమయింది. మున్సిపల్ ఎన్నికల తరువాత మరో నాలుగు సంవత్సరాల తరువాత మేము అధికారంలోకి వస్తామని వారనేవారు. ఈ ప్రభుత్వం ఇంకా నాలుగు సంవత్సరాలు మాత్రమే ఉంటుంది, ఆ తరువాత మీ సంగతి చూస్తామని ఆ పార్టీ వారు ప్రబుత్వ కార్యాలయాల్లో అనేవారు. సహకార ఎన్నికలు, మున్సిపల్ ఎన్నికల తరువాత జరిగాయి. నూటికి 99 శాతం తెలుగుదేశం పార్టీకి చెందిన మెంబర్‌షిప్స్ ఆ రోజుల్లో ఉండేది. సహకార ఎన్నికల్లో రైతులు పాల్గొంటారు.

ఈ ప్రభుత్వం అనుసరిస్తున్న చర్యల మీద వారి అభిప్రాయం చెప్పడానికి కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టడం జరిగింది. నీటి తీరువ సంఘ ఎన్నికలు జరిగాయి. అందులో కూడా కాంగ్రెస్ పార్టీ పెద్ద ఎత్తున గెలవడం జరిగింది. ఆ విధంగా కాంగ్రెస్ పార్టీ మొన్న జరిగిన మూడు ఎన్నికల్లో హ్యాట్రిక్ సాధించింది. ఈ రోజు ప్రభుత్వం చేస్తున్న చర్యలకు ప్రజలలో గొప్ప స్పందన ఉందనే మాట మనవిచేస్తున్నాను.

ఉ.11.40

కేవలం వారు ఊహించుకొంటున్నారు. కొన్ని పత్రికల, టి.వి.ల్లోని వార్తలను చూసి ప్రజలు ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉన్నారని అనుకొంటున్నారు. కాని గ్రామాల్లో, ప్రభుత్వం పట్ల వ్యతిరేకత లేదని స్పష్టంగా తెలుస్తోంది. ప్రభుత్వం చేస్తున్న మంచి

చర్యలకు నీరు మద్దతు తెలియజేయండి. ప్రభుత్వం తప్పు చేస్తుంటే, ఆ తప్పులను ఈ సభా వేదిక ద్వారా ప్రభుత్వం దృష్టికి తప్పక తీసుకువచ్చే ప్రయత్నం చేయండని తెలియజేస్తున్నాను.

మునిసిపల్, కో-ఆపరేటివ్ మరియు నీటి తీరువ ఎన్నికల్లో ప్రతిపక్షం తన ఉనికిని పూర్తిగా కోల్పోయింది. దాని తరువాత, ప్రజలను తప్పుదోవ పట్టించడానికిఈ రోజు పాదయాత్రల పేరుతో జరుగుతున్న పనులను తప్పుగా చిత్రీకరిస్తున్నారు. రంగారెడ్డి జిల్లాలో ని ఇబ్రహింపట్నం దగ్గర గున్‌గల్ గ్రామంలో గౌరవ ముఖ్యమంత్రి గారు ఒక సంవత్సరం క్రితం శిలాఫలకం వేశారు. అక్కడ పనులు జరగడం లేదని గత ప్రభుత్వంలో ముఖ్యమైన శాఖను నిర్వహించిన శ్రీ దేవేందర్‌గౌడ్ గారు ఆ శిలాఫలకానికి సంవత్సరీకం చేసి పిండాలు పెట్టడం జరిగింది. వాస్తవంగా చూస్తే, కృష్ణా నది నుండి హైదరాబాద్‌కు త్రాగునీరు వస్తుంది. ఆ నీటిని ఫ్లోరైడ్ పీడిత ప్రాంతాలైన ఐదారు మండలాలకు అందించడానికి గాను రూ.70 కోట్లతో ఎస్టిమేషన్ వేయడం జరిగింది. ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత, ముఖ్యమంత్రి గారు శంకుస్థాపన చేసిన తరువాత రూ. 40 కోట్లను విడుదల చేసి పనులు జరుగుతుంటే, కాలువలు త్రవ్వుతుంటే, పైపులు వేస్తుంటే 'కళ్లు ఉండి చూడలేని కబోది' మాదిరిగా వారు వెళ్లి అక్కడ సంవత్సరీకం, పిండాలుపెట్టడం చేశారు. వారు ఆ విధంగా చేయడం ఎంతవరకు న్యాయం అని అడుగుతున్నాను. వారు ఆ విధంగా చేసిన తరువాత, ఆ జిల్లాకి సంబంధించిన మంత్రి శ్రీమతి సబితా ఇంద్రారెడ్డిగారు, ఇతర ఎమ్.ఎల్.ఏ.లు చీఫ్ విప్ కిరణ్‌కుమార్‌రెడ్డి గారు అక్కడకి వెళ్లి, అపవిత్రం జరిగిందని పాలతో క్షీరాభిషేకం చేయించడం జరిగింది. తెలుగుదేశం వారు మూడు ఎన్నికల్లో ఓడిపోయిన తరువాత వారికి ఏ దారి కనిపించడం లేదు. 'ఏ దారి లేని వాడికి గోదారే దిక్కు' అన్నట్లు వారు నేడు గోదావరి జల సాధన పేరుతో చేస్తున్నారు. ప్రాణహిత ద్వారా గోదావరి నీటిని మనం చేవెళ్ల వరకు తీసుకువచ్చే ప్రయత్నం చేస్తున్నాము. దీని సర్వే నిమిత్తం ఆదేశాలు ఇవ్వడం జరిగింది. నాలుగు నెలల్లో సర్వే పూర్తి అవుతోందని చెప్పారు. అటువంటి ప్రాజెక్టు నుండి వారు పాదయాత్ర మొదలు పెట్టి నేడు హైదరాబాద్ చేరుకొంటున్నారు. ఈ పాద యాత్ర చేసినందువల్లే ఈ ప్రాజెక్టు వచ్చిందని చెప్పుకోడానికి తప్ప మరొకటి కాదని నేను తెలియజేస్తున్నాను. వారికి చిత్తశుద్ధి ఉండి ఉంటే, ఇచ్చంపల్లి నుండి పాదయాత్ర మొదలు పెట్టాల్సింది. ఎందుకంటే, ఇచ్చంపల్లి ప్రాజెక్టు ఇంకా మొదలు కాలేదు. మరి అక్కడ నుండి ఎందుకు పాదయాత్ర మొదలు పెట్టలేదని అడుగుతున్నాను. అక్కడ ఎలాగూ పనులు మొదలు పెట్టారు కాబట్టి, మేము పాద యాత్ర చేశాము అందువల్లే ప్రాజెక్టు వచ్చిందని చెప్పుకోడానికి తప్ప మరొకటి కాదని తెలియజేస్తున్నాను. వీరికి ఏ దారి లేక గోదవరి ని పట్టుకొన్నారని కూడా మనవి చేస్తున్నాను. మీరు ప్రభుత్వం చేస్తున్న మంచి పనులను హర్షించండి. రైతాంగానికి మేలు జరిగే నిర్ణయాలను ప్రభుత్వం తీసుకొంటోంది. వాటి అమలుకి కృషి చేస్తోంది. అటువంటి నిర్ణయాలకు సంపూర్ణ మద్దతునివ్వాలని కోరుతున్నాను.

ఇందిరాగాంధీ గారు ప్రధాన మంత్రిగా ఉన్నప్పుడు విప్లవాత్మకమైన చట్టాలను అమలు చేయడం జరిగింది. కమ్యూనిస్టు నాయకులు కూడా ముక్కున వేలు వేసుకొనే విధంగా భూసంస్కరణలచట్టం, బ్యాంకుల జాతీయకరణ చట్టం, రాజభరణాల రద్దు వంటి చట్టాలను చేయడం జరిగింది. ఈనాడు రాజశేఖరరెడ్డి గారు మా ప్రభుత్వంలో మీరు ఇందిరమ్మ రాజ్యాన్ని మళ్లీ మీరు చూడబోతున్నారని పదే పదే చెప్పారు. ఇందిరమ్మ రాజ్యాన్ని రాష్ట్ర ప్రజలకు అందించాలని రాష్ట్రంలో ఉన్న ప్రభుత్వ పొలాలని, మిగులు పొలాలను బీద వారికి రెండు పర్యాయాలు దాదాపు మూడు లక్షల ఎకరాలకు పైగా రెండున్నర లక్షల బీదలకు పంచడం జరిగింది. ఇప్పుడు మూడవ విడత భూ పంపిణీ కార్యక్రమం ఏప్రియల్‌లో నిర్వహించాలని అనుకొంటున్నారు. ఇందిరా గాంధీ గారు ప్రధానిగా ఉన్నప్పుడు ఇచ్చిన పొలాలను ఇంకా కొంత మంది పట్టా సర్టిఫికెట్లను ఇళ్లలో పెట్టెలలో దాచుకొన్నారు. ఆ పొలాల్లో సాగుచేసుకొనే పరిస్థితి లేదు. పెట్టుబడి పెట్టే పరిస్థితి లేదు. ఆ పొలంలోఉండే రాళ్లు రప్పలు, తుప్పలు సరిచేసుకొనేందుకు శక్తి లేని బీదవారికి 'ఇందిరా ప్రభ' కార్యక్రమంతో ఆ పొలాల్ని బాగు చేసే కార్యక్రమం చేస్తున్నారు. రాబోవు ఖరీఫ్‌లో జూన్ మాసంలో తొలకరి వర్షాలకు ఆ బాగైన పొలాల్లో విత్తనాలు వేసుకొని దాని నుండి పంట తీసుకొని పట్టా ఉండి ఒక కూలీగా కాకుండా పట్టా ఉండి ఒక రైతుగా సగర్వంగా తలఎత్తుకొని తిరిగేలా చేస్తున్నామని మనవి చేస్తున్నాను. ఎంతో విప్లవాత్మకమైన జాతీయ ఉపాధి హామీ పథకాన్ని ఎంతో విప్లవాత్మకంగా తీసుకురావడం జరిగింది. ఇందిరమ్మ గారు గరీభీ హటావో కార్యక్రమాన్ని తీసుకురావడం

జరిగింది. దీనికి అనుగుణంగానే గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయంపైన ఆధారపడిన కూలీలకు తమకు కరువు ఉన్నప్పుడు వ్యవసాయ కూలీలకు పనులు దొరకవు కాబట్టి వేసవి కాలంలో కరువు ఉండకపోయినా కూలీ దొరకదు కాబట్టి అటువంటి వారు వారి వారి ఉళ్లను వదిలి పోకుండా వారి ఊళ్లలోనే ఉండే విధంగా వారు పనులుచేసుకొనే విధంగా గ్రామీణ ఉపాధి హామీ పథకం తీసుకురావడం జరిగింది. అటువంటి సందర్భంలో కాంగ్రెస్ ప్రభుత్వం గరీభీ హఠావో కార్యక్రమాన్ని తెచ్చింది. గత ప్రభుత్వం గరీభోంకో హఠావో అనే మాట వారు చెప్పడం జరిగిందని తెలియజేస్తున్నాను. హైదరాబాద్‌లో గానీ, ఆంధ్ర రాష్ట్రంలో గానీ క్లింటన్, బ్లేయర్ లు వస్తున్నారని బిక్షగాళ్లు కనిపించవద్దు బిక్షగాళ్లను తీసివేయమని అన్నారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం పేద వారి స్థాయిని పెంచాలని పనులు చేస్తోంది. వారు బ్రతకడానికి కూలీ చూపించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకొందని తెలియజేస్తున్నాను. ఈనాడు జాతీయ పనికి ఆహారం పథకం క్రింద, దేశం మొత్తం మీద రెండు వందల జిల్లాలను ఎంపిక చేస్తే మన రాష్ట్రంలో 13 జిల్లాలను ఎంపిక చేయడం జరిగింది. ఒక్కో జిల్లాకి వంద కోట్ల రూపాయల చొప్పున రూ.1300 కోట్లు ఈ సంవత్సరానికి కేంద్రప్రభుత్వం మన ప్రభుత్వానికి ఇవ్వడానికి సిద్ధంగా ఉందని తెలియజేస్తున్నాను. ఇటువంటి ఈ గొప్ప చట్టాన్ని యు.పి.ఏ. .................

ఛైర్మన్ :- పది నిమిషాల పాటు టీ బ్రేక్ ఇవ్వడం జరుగుతోంది. పది నిమిషాల తరువాత మళ్లీ సమావేశం జరుగుతుంది.

(సభ టి విరామం నిమిత్తం ఉదయం 11.48 ని.లకు వాయిదా పడింది.)

టి విరామానంతరము అసెంబ్లీ 12 గంటల 9 నిమిషాలకు సమావేశమైనది.
( శ్రీ యు.పురుషోత్తమరెడ్డి, ప్యానల్ చైర్మన్ అధ్యక్షస్థానంలో ఉన్నారు.)

డా.జి.చిన్నారెడ్డి : అధ్యక్షా, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం దేశంలో 200 జిల్లాల్లో అమలు చేయాలని ఎంపిక చేశారు. మన రాష్ట్రంలో 13 జిల్లాలను ఎంపిక చేశారు. దేశ వ్యాప్తంగా అమలు అయ్యేటటువంటి ఈచట్టాన్ని ప్రధానంగా మన రాష్ట్రాన్ని ఎంచుకొని యు.పి.ఎ. చైర్‌పర్సన్ శ్రీమతి సోనియాగాంధీగారు, ప్రధానమంత్రి శ్రీ మన్మోహన్‌సింగ్‌గారు, ముఖ్యమంత్రిగారు డా.వై.ఎస్.రాజశేఖరరెడ్డిగారు, దీనిని రాష్ట్రంలో అతి తక్కువ వర్షపాతం పడేటటువంటి అనంతపురం జిల్లాలోని బండ్లపల్లిలో మొదలు పెట్టడం జరిగింది.
మ.12.10

ఇది ఒక విప్లవాత్మకమైన చట్టం. ఒక సంవత్సరంలో 365 రోజులు ఉంటే అందులో 120 రోజులు వర్షాకాలం, 120 రోజులు చలికాలం అయితే మిగిలిన 125 రోజులు వేసవి కాలం. వ్యవసాయ పనులు, కూలి పనులు దొరకనివారికి ఉపాథికి చూపించటానికి ఉద్దేశించబడిన గొప్ప చట్టం ఇది. ఒక కుటుంబం తమకు పని దొరకలేదంటూ స్థానికంగా ఉండే గ్రామ సెక్రటరి, ఎమ్.ఆర్.ఓ. లేక కలెక్టర్‌లలో ఎవరికైనా దరఖాస్తు పెట్టుకుంటే వంద రోజులు పనిచూపించే చట్టం ఇది. అది కూడా దినానికి కనీస వేతనం రూ.80 ఇవ్వాలనే నిబంధన ఉన్నదనే మాట సవినయంగా మనవిచేస్తున్నాను. కుటుంబంలో పనికి ఇద్దరు రాగలిగితే భార్యకు 50 రోజులు, భర్తకు 50 రోజులు పని చూపించాలని, ఆవిధంగా రూ.8000 సంపాదించుకునే అవకాశం ఈనాడు ప్రభుత్వం కల్పించడం జరుగుచున్నది. ఇది కూడా బియ్యం రూపంలోనో, వస్తు రూపంలోనో కాకుండా పూర్తిగా నగదు రూపంలో ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించటం నిజంగా గొప్ప విషయం. గతంలో బియ్యం రూపంలో పనికి ఆహార పథకం చేపడితే ఏమాదిరిగా దుర్వినియోగం అయినదో మరొకసారి చెప్పవలసిన అవసరం లేదు. అటువంటి సంఘటనలు పునరావృతం కాకూడదని చెప్పటం జరిగింది. ఒక్కొక్క జిల్లాకు రూ.100 కోట్లు కేటాయిస్తూ మన రాష్ట్రానికి రూ.1300 కోట్లు ఈ సంవత్సరం ఇవ్వటం జరిగింది.

ఈనాడు ఇందిరమ్మ ఆదర్శ గ్రామాలపేరుతో ప్రభుత్వం ఒక వినూత్న కార్యక్రమాన్ని తీసుకోవటం జరిగింది. ఎన్నికల సమయంలో ఎక్కడా ఈ ఇందిరమ్మ ఆదర్శ గ్రామాలు తీసుకుంటామని చెప్పలేదు. ప్రజలు అధికారం ఇచ్చారు. గ్రామాలను పరిపూర్ణంగా అభివృద్ధిచేయాలనే ఉద్దేశ్యంతో గౌరవ ముఖ్యమంత్రిగారు ఎంతో డబ్బు ఖర్చవుతున్నప్పటికీ వెనుకాడకుండా దీనిని తీసుకున్నారు. దాదాపు రూ.25,000 కోట్లు ఖర్చయ్యే ఈ స్కీమ్‌కు రాష్ట్రవ్యాప్తంగా 22,000 గ్రామపంచాయితీలు, అదనంగా కార్పొరేషన్స్, పెద్ద కార్పొరేషన్స్ తప్పిస్తే మిగిలిన మునిసిపాలిటీలలో ప్రతి వార్డును మూడు సంవత్సరాల కాలపరిమితిలో పూర్తిస్థాయిలో అభివృద్ధిచేయాలనే కార్యక్రమం తీసుకోవటం చాలా గొప్ప విషయం. ఈ ఇందిరమ్మ గ్రామాలకు సంవత్సరానికి రూ.8,000 కోట్లు చొప్పున బడ్జెట్ కేటాయిస్తూ ఈ కార్యక్రమాన్ని చేపట్టాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం ఉంది. ఆ ప్రకారం మొదటి సంవత్సరం మొత్తం జనాభాలో 30% జనం కవర్ అయ్యేవిధంగా గ్రామపంచాయితీలను ఎంపికచేయటం జరిగింది. పనులు కూడా ఐడెంటిఫై చేయటం జరిగింది. ఏప్రెల్ 1 నుండి పనులు మొదలుకావటం జరుగుతుంది. ఇళ్లు లేనివారికి ఇళ్లు కట్టించాలనే ప్రధాన ఉద్దేశ్యం ఇందులో ఉన్నది. గతంలో 1999 నుండి 2004 వరకు అధికారంలో ఉన్న 5 సంవత్సరాలలో తెలుగుదేశ ప్రభుత్వం కట్టిన ఇళ్ల సంఖ్య 13 లక్షలు. పోయినసారి శాసనసభలో ప్రతిపక్ష శాసనసభ్యునిగా ఉన్న నాకు జ్ఞాపకం ఉన్నంతవరకు రెండు పర్యాయాలు ఇళ్లు ఇచ్చారు. ఒకటి స్థానిక సంస్థల ఎన్నికలకుముందు, దాని తరువాత ఎమ్.ఎల్.ఎ., ఎమ్.పి. ఎలక్షన్స్‌కు ముందు, మొత్తం రెండు పర్యాయాలు ఇళ్లు ఇచ్చారు. ఒక ఎమ్.ఎల్.ఎ.గా నాకు వచ్చిన ఇళ్లు 500 మాత్రమే. నా నియోజకవర్గంలోని 130 గ్రామాలు ఉండగా అందులో 500 ఇళ్లు పంచటానికి ప్రయత్నంచేస్తే గ్రామానికి 4 ఇళ్లు కూడా ఇవ్వలేకపోయాను. ఒక్కొక్కసారి అగ్నిప్రమాదాల మూలంగా ఇళ్లు కాలిపోతున్నాయి. పిల్లలు పెద్దవారై పెళ్లి చేసినప్పుడు,

కుటుంబం పెరిగినప్పుడు ఉన్న ఇళ్లు సరిపోవటంలేదు. ఈనాడు దాదాపు 50 లక్షల ఇళ్లు అవసరంకాగా రాబోయే మూడు సంవత్సరాలలో వాటిని కడతామని చెప్పటం జరిగింది. గతంలో 5 సంవత్సరాలలో 13 లక్షల ఇళ్లు కడితే కేవలం ఈ 2 సంవత్సరాలలో 13 లక్షల ఇళ్లు కట్టటం జరుగుతోంది. ఆ ప్రకారం ఇళ్లు కట్టే కార్యక్రమం పెద్దయెత్తున చేపట్టటం జరుగుతోంది. మూడు సంవత్సరాల తరువాత ఏ గ్రామానికి వెళ్లినా నాకు ఇళ్లు లేదనే కుటుంబం కనపడకూడదనేది గౌరవ ముఖ్యమంత్రిగారి కోరిక.

రేషన్ కార్డ్స్ విషయానికి వస్తే మొన్న మునిసిపల్ ఎలక్షన్స్‌కు ముందు ప్రతి పట్టణంలో రేషన్‌కార్డ్స్ పంపిణీచేయటం జరిగింది. ఐరిష్ సిస్టమ్ పెట్టి కుటుంబ సభ్యులందరి ఫోటోలుతీసి, కంటిపాప ఫోటో తీస్తూ ఆ వ్యక్తి రెండవసారి బోగస్‌కార్డ్ తీసుకోకుండా కంప్యూటరైజేషన్ చేయటం జరిగింది. బోగస్ కార్డ్స్ ఉండటానికి వీలులేకుండా అధునాతనమైన టెక్నాలజీ ఉపయోగించి రేషన్‌కార్డ్స్ ఇవ్వటానికి ప్రయత్నించటం జరిగింది. ఇందిరమ్మ గ్రామాలతో సంబంధంలేకుండా ఈ రాష్ట్రంలో ఉండే ప్రతి గ్రామంలో రేషన్‌కార్డ్స్ పంపిణీచేసే కార్యక్రమం ప్రభుత్వం పెద్దయెత్తున చేపట్టటం జరుగుతోంది.

పెన్షన్స్ విషయానికి వస్తే ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత దాదాపు 4,50,000 పెన్షన్స్ అదనంగా మంజూరుచేయడం జరిగింది. అదనంగా 50,000 పెన్షన్స్ చేనేత కార్మికులకు ఇవ్వటం జరిగింది. ఇట్టి పెన్షన్ గతంలో నెలకు రూ.75 ఉంటే ఈ సంవత్సరం రూ.100 కు పెంచాము. ఏప్రెల్ 1 నుండి రూ.125 అవుతుంది. ఆ ప్రకారం ఈ ప్రభుత్వం అధికారంలో ఉన్నంతకాలం ప్రతి సంవత్సరం రూ.25 పెంచుతామనే మాట ముఖ్యమంత్రిగారు పదేపదే చెప్పారు. గతంలో జన్మభూమి కార్యక్రమంలో చూశాము. 18, 19, 20 పర్యాయాలు దన్మభూమి కార్యక్రమం జరిగిందని చాలా గొప్పగా చెప్పుకున్నారు. ఇళ్లు, పెన్షన్స్, రేషన్ కార్డ్స్ మొదలైనవి కావాలంటూ దరఖాస్తులు కోకొల్లలుగా వచ్చాయి. జన్మభూమిలో అప్పటి ముఖ్యమంత్రిగారి సందేశం, నాయకుల ఉపన్యాసాలు అయిన తరువాత ఇచ్చిన కాగితాలను తీసుకుని సాయంత్రం మండల ఆఫీసులో లెక్కించి పైఅధికారులకు సంఖ్య చెప్పేవారు. ఇళ్లు, పెన్షన్స్, రేషన్‌కార్డ్స్ ఇచ్చిన పాపానపోలేదు. మొదట జన్మభూమిలో దరఖాస్తు పెట్టుకున్నవారు వారి సమస్యలు తీరనందున మరలా మూడు నెలల తరువాత జన్మభూమి పెట్టినప్పుడు వారే వచ్చి ఇళ్లు, పెన్షన్స్, రేషన్‌కార్డ్స్ కావాలంటూ దరఖాస్తులు ఇచ్చేవారు. ఈనాడు దరఖాస్తులు పెట్టుకున్నారా, లేదా అనేది చూడకుండా ప్రభుత్వమే సర్వే చేయిస్తోంది. ఎవరికి ఇళ్ల అవసరం ఉన్నది, ఎవరికి రేషన్‌కార్డ్స్ అవసరం ఉన్నది, ఎవరికి పెన్షన్స్ అవసరం ఉన్నది అనేది ప్రభుత్వమే సర్వే చేయించి ఎలాంటి అవినీతి జరగకుండా పార్టీ ప్రమేయం లేకుండా, ఏ పార్టీ వారైనప్పటికీ ఇళ్లు, పెన్షన్, రేషన్‌కార్డ్స్ వంటివి ఇచ్చే దిశలో ఈ ప్రభుత్వం ఆలోచిస్తోంది. గతంలో ఎన్నికలకు ముందు బియ్యం కార్డ్స్ ఇచ్చారు. ఏ ప్రకారం ఇచ్చారు? పార్టీ కార్యక్రమంగా తీసుకుని తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు మండల ఆఫీస్‌లో ఎన్ని కార్డులు దొరికితే అన్ని కార్డులు బయటకు తీసుకువచ్చి అనర్హులకు అమ్ముకున్నారు. ఇళ్లు కట్టించారు. మిత్తికి ఇవ్వటానికి ఉపయోగించుకున్నారు. ఎవరైనా ముసలమ్మ వచ్చి పెన్షన్ కావాలంటే మీ ఊరిలో పెన్షన్ వస్తున్న ముసలమ్మ చనిపోతే నీకు పెన్షన్ వస్తుందనే మాట చెప్పటం జరిగింది. ఆ ఊర్లో క్రొత్తగా పెన్షన్ రావాలంటే ఊర్లో పెన్షన్ వస్తున్న మరో ముసలమ్మ చనిపోతే ఆ పెన్షన్ వస్తోంది. ఆవిధంగా సెన్షన్ కావలసిన ముసలివారు పెన్షన్ వస్తున్న ముసలమ్మ ఎప్పుడు చనిపోతుందని ఎదురుచూసేవారు. కాంగ్రెస్‌పార్టీ ప్రభుత్వం, రాజశేఖరరెడ్డిగారి ప్రభుత్వం పెన్షన్స్ ఇస్తున్నది ముసలివారు బ్రతకటానికి. అవసరం ఉండేవారికి పెన్షన్స్ ఇచ్చే కార్యక్రమం ఈ ప్రభుత్వం చేపడుతోంది.

మ.12.20

ఈ ప్రభుత్వం ఇందిరమ్మ ఆదర్శ గ్రామాల కాన్సెప్ట్ పేరు మీద అర్హులైన వారు ఎంతమంది వుంటే అంతమందికి పెన్షన్ ఇవ్వాలని ప్రయత్నం చేయడం జరుగుతున్నది. ఆ ప్రకారం ఈ రోజు ఆదర్శ గ్రామాల కాన్సెప్ట్‌తో ఈ ప్రభుత్వం అమలు చేస్తున్నది పూర్తిగా ఒక కొత్త కాన్సెప్ట్ అని మనవిచేస్తున్నాను. ఇందరమ్మ గ్రామాల పేరుతో అమలు చేస్తున్న ఈ కార్యక్రమం పని

తీరును, ఈ కాన్సెప్ట్‌ను దేశంలోని మిగతా రాష్ట్రాల వారు మన రాష్ట్రంలో ఏ విధంగా అమలు చేస్తున్నారో, దాని వల్ల ప్రజలు ఏవిధంగా లబ్ది పొందుతున్నారో ఒక మోడల్‌గా పరిశీలించడానికి అనేక బృందాలు వచ్చి చూడటం జరుగుతున్నదని మనవి చేస్తున్నాను. ఇలాంటి మార్పును గతంలో మీరు తొమ్మిది సంవత్సరాలు అధికారంలో వున్నప్పుడు ఆలోచన చేసివుంటే ఈ రోజున ఏ వూరికి పోయినా నాకు ఇల్లు కావాలని, పెన్షన్ కావాలని, రేషన్ కార్డ్ కావాలని అడిగేవారు వుండేవారు కాదు. అదే పద్ధతిలో ఈ రోజు గ్రామానికి కావలసిన లింకు రోడ్డు, ప్రతి గ్రామ పంచాయతికి బి టి రోడ్డు ఇస్తున్నామనే మాట చెప్పడం జరుగుతున్నది. ప్రతి గ్రామ పంచాయతికి మంచినీటి వసతి ఏర్పాటు చేస్తామనే మాట కూడా ఈనాడు గవర్నర్ గారి ప్రసంగంలో చెప్పడం జరుగుతున్నది. ఈ రోజున వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ రెకమెండేషన్స్ ప్రకారం ప్రతి రోజూ ప్రతి వ్యక్తికి 80 లీటర్ల మంచి నీరు అవసరమౌతుందని, వాటిని సప్లై చేయాలని వుంది. అలాంటి సందర్భంలో మనం పోయిన సంవత్సరం 60 లీటర్లు ఇచ్చాం. ఈ సంవత్సరం 72 లీటర్ల చొప్పున ఇవ్వడానికి గాను కొత్త స్కీములు తీసుకురావడం కోసం రు. 380 కోట్లు ఖర్చు పెట్టడం జరిగింది. రాబోయే రెండు, మూడు సంవత్సరాల్లో 80 లీటర్ల చొప్పున ఇవ్వడానికి ప్రయత్నాలు చేపట్టడం గొప్ప విషయమని మనవి చేస్తున్నాను. ప్రతి గ్రామంలో ఒక రక్షిత మంచి నీటి పథకం ఉంటే ఆ గ్రామంలో సగానికి సగం రోగాలు మనం తగ్గించిన వారమవుతాము. ఆ ప్రకారంగా మిగతా రోగాలు మురుగునీరుపేరుకొని దానిపై దోమలు, ఈగలు వ్యాపించడం వలన వచ్చే అవకాశాన్ని మనం చూస్తున్నాము. ఈ విధంగా గ్రామంలో మంచినీటి పథకాలు ఏర్పాటు చేసినట్లయితే ఆ గ్రామంలోని ప్రజలకు ఆరోగ్యం చేకూరడానికి అవకాశం ఉంటుంది. అలాగే మురుగు నీటి పారుదల కోసం మరియు దోమలు, ఈగలు చేరకుండా డ్రైనేజి వ్యవస్థను ఏర్పాటు చెయ్యాలని ఇందిరమ్మ ఆదర్శ గ్రామాలలో ప్రయత్నం చేయడం ప్రధాన ఉద్దేశ్యం. ఈ మధ్యనే అనంతపురం, మహబూబ్‌నగర్ జిల్లాలలో ఒక కొత్త వైరెస్ వచ్చింది అది కూడా దోమల ద్వారా వ్యాపించింది. దాని వల్ల విష జ్వరాలు వస్తాయనే మాట మనం వింటున్నాము.ఆ ప్రకారంగా గ్రామీణ ప్రాంతాలలో రేపు రాబోయే కాలంలో డ్రైనేజి వ్యవస్థను ఏర్పాటు చేసి గ్రామాలలో మురుగునీరు లేకుండాచేసినట్లయితే దోమల నివారణ జరిగి రోగాలన్నీ మనం తగ్గించడానికి అవకాశం ఉంది. అదే ప్రకారంగా ఈరోజు ప్రాథమిక విద్య పైన ప్రత్యేక శ్రద్ధ పెట్టి గ్రామానికి కావలసిన స్కూల్ రూమ్స్ ఇవ్వడం కాని ఆ స్కూల్‌కి కావలసిన టీచర్స్‌ని నియమించడం కాని ఇవన్నీ పెద్దఎత్తున ప్రభుత్వం ఈ ఆదర్శ గ్రామాల పేరిట చేపట్టబోతుందని ఈ రోజు పేపర్‌లో మనం చదవడం జరిగింది. స్కూలుకు వెళ్లే పిల్లలకు ఇన్సూరెన్స్ స్కీమ్‌ను ఆరు కోట్ల రూపాయల మూలధనంతో వర్తింప చేస్తారని పేపర్లలో వచ్చింది. దాని ప్రకారం విద్యార్థి మరణిస్తే ఇరవై అయిదు వేల రూపాయలు తల్లిదండ్రులకు ఇవ్వాలని ఏదైనా అవయవం కోల్పోతే పన్నెండు వేల రూపాయలు ఇవ్వాలని వారి తల్లిదండ్రులు చనిపోతే అయిదు వేల రూపాయలు ఇవ్వాలని ఈ స్కీములో ఏర్పాటు చేయడం జరిగింది. విద్యార్థి తీవ్ర అస్వస్తతకు గురైతే వెయ్యి రూపాయలు ఇవ్వాలని సాధారణ అస్వస్తతకు గురైతే వంద రూపాయలు ఇవ్వాలని పుస్తకాలు పోగొట్టుకుంటే రెండు వందల యాభై రూపాయలు ఇవ్వాలని, ఆ ప్రకారం ఒక కోటి ముప్పై నాలుగు లక్షల మంది విద్యార్థులకు ఈ ఇన్సూరెన్స్ స్కీమ్‌ను ప్రభుత్వం వర్తింప చేస్తుందనే మాట మనవి చేస్తున్నాను. అదే ప్రకారంగా ఈరోజు గ్రామాలలో ఉండే అంగన్‌వాడీ సెంటర్స్‌లో గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు చిన్న పిల్లలకు వారి బాగోగులు చూస్తున్నారనే మాట మనవి చేస్తున్నాను. అలాంటి అంగన్‌వాడీ సెంటర్స్‌కు భవనాలు కట్టించే విషయం, అదేవిధంగా గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు పోషక పదార్థాలు ఇవ్వడం వంటి కార్యక్రమాలు చేయడం జరుగుతున్నది. అస్పత్రి ప్రసవాలను ఎంకరేజ్ చెయ్యాలనే ఉద్దేశ్యంతో గతంలో మూడు వందల రూపాయలిస్తే ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత దానిని వెయ్యి రూపాయలకు పెంచిన మాట మనవి చేస్తున్నాను. అట్లాగే ఈరోజు LEMNAL సెంటర్స్ పెట్టి అంబులెన్స్ సౌకర్యం కల్పించి గర్భిణీ స్త్రీలను వారి ఊరికి వచ్చి మండల హెడ్ క్వార్టర్స్‌లోని పిహెచ్‌సికి తీసుకుపోయేందుకు ఏర్పాటు చేయడం, పిల్లలకు విరేచనాలు, వాంతులు అయితే వారికి వెంటనే సెలైన్ ఎక్కించడానికి కూడా ఈ LEMNAL సెమినార్ సెంటర్స్ పనిచేస్తున్నాయనే మాట మనవి చేస్తున్నాను. అదే ప్రకారం గ్రామీణ ప్రాంతాలలోని కూలీనాలి చేసుకునే గర్భిణీ స్త్రీలు మండల హెడ్‌క్వార్టర్‌లోని పిహెచ్‌సికి వెళ్లడానికి అవసరమైన బస్సుచార్జీ ఖర్చులు భరించలేని స్థితిలో ఉంటారు కాబట్టి గ్రామీణ ప్రాంతం నుండి పిహెచ్‌సికి పోవడానికి ఉచితంగా బస్‌పాస్ ఇవ్వడానికి చర్య తీసుకోవడం జరిగింది. అదే ప్రకారంగా ఆరు మాసాల నుండి సంవత్సరం వయసు పిల్లలకు ఒకరకమైన పోషక పదార్థాలు ఇవ్వడం, ఒకటి నుండి మూడు సంవత్సరాల పిల్లలకు ఇంకొక రకమైన

పోషక పదార్థాలివ్వడంమూడు సవంవత్సంముల నుండి ఆరు సంవత్సరాల వయస్సు ఉండే పిల్లలకు పోషక పదార్దాలతో బాటు ఆట,పాట నేర్పిస్తూ బడికి వెళ్లే ఏర్పాటు చేసే కార్యక్రమాన్ని ఈ అంగన్‌వాడీ సెంటర్స్ ద్వారా చేయడం జరుగుతున్నది. ఆ ప్రకారం గ్రామాన్ని ఒక సంపూర్ణ అభివృద్ధి గ్రామంగా తీసుకురావడానికి ప్రయత్నం చేయడం చాలా హర్షించదగ్గ విషయం. తప్పకుండా దీనిలో పార్టీలకు అతీతంగా తారతమ్యాలు వదిలిపెట్టి అందరం కూడా భాగస్వాములం అయ్యి ఈ కార్యక్రమాన్ని విజయవంతం అయ్యే ప్రయత్నం చేస్తే మహాత్మా గాంధి గారు కలలు కన్న గ్రామస్వరాజ్యం మనకు వస్తుందని మనవిచేస్తున్నాను. అదే రకంగా మన రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ రంగానికి రైతుకు ఇస్తున్న ప్రాముఖ్యత గురించి మనవి చేస్తున్నాను. ఈ 21 మాసాల్లో ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలవల్ల ఖరీఫ్‌లో అత్యధికమైన ఉత్పత్తి మనం చూసాము. దాదాపుగా ఒక లక్షా 96 వేల ఏడువందల మెట్రిక్ టన్నుల ఉత్పత్తిని కేవలం ఖరీఫ్‌లో ఈ సంవత్సరం చూడగలిగాము. ఇది గత సంవత్సరం 83 వేల పై చిలుకు మెట్రిక్ టన్నులు ఉంది. ఈ సంవత్సరం మన అదృష్టం బాగుండి వర్షాలు బాగా పడ్డాయి. ఈరోజు గ్రామీణ ప్రాంతాలలో ప్రజలు గతంలో తెలుగుదేశం ప్రభుత్వం ఉన్నప్పుడు వర్షాలు పడలేదు, కాంగ్రెస్ పార్టీ వచ్చిన తరువాత బాగా వర్షాలు వస్తున్నాయనే మాట చెప్పడం జరిగింది. ఏదైనా మంచి చేస్తుంటే భగవంతుడు కూడా మనల్ని కరుణిస్తాడు.ఈ రోజు వర్షాలుఎంత బాగాపడ్డాయంటే కృష్ణా జలాల నీరు ఈ సంవత్సరం 1200 టి.యం.సిలు సముద్రంలో కలిసిపోయింది, గోదావరి నీరు మూడు నుండి నాలుగు వేలటి.యం.సిలు సముద్రంలో కలిసిపోయింది. వాన దేవుడు సహకరించడం వల్ల అత్యధికమైన ఉత్పత్తి మనం తీసుకోవడం జరిగింది. అదే ప్రకారంగా ప్రభుత్వం ఈరోజు రైతు చైతన్య యాత్రల పేరిట వ్యవసాయ శాఖ అధికారి కాని ఎనిమల్ హస్బెండ్రీ అధికారి, పండ్ల తోటల అధికారి అదే విధంగా కరెంట్ అధికారి గ్రామ గ్రామం పోయి రైతులను చైతన్యవంతం చేయడం జరిగింది. రైతుకు కావలసిన విత్తనాల ఉత్పత్తిని ప్రభుత్వం అందించడం జరిగింది. ఈ సంవత్సరం ఫెర్టిలైజర్ కన్సంప్షన్ కూడా చాలా ఎక్కువగా ఉంది. అదే ప్రకారంగా-ఈనాడు ఇంకొక గొప్ప విషయం ఏమిటంటే, పురుగుల మందు వినియోగం చాలా తగ్గిందని మనవి చేస్తున్నాను. ఇది ఎంతో హర్షించదగ్గ విషయం ఇది వ్యవసాయ శాఖ జరిపిన ప్రచారం వల్ల రైతు ఆ ప్రచారాన్ని నమ్మి తక్కువగా పురుగుల మందు వాడడ బాగుంటుందనే ఉద్దేశానికి ఈనాడు రైతులు రావడం జరిగింది. అదే ప్రకారంగా మనకు ఈ ఖరీఫ్‌లో దాదాపు ఎనిమిది వేల ఆరు వందల అరవై కోట్ల రూపాయలు రైతులకు పంట రుణాలుగా ఇవ్వడం జరిగింది. రేపు రాబోయే ఖరీఫ్‌కి దానికి రెండింతలు అనగా పదహారు వేల కోట్ల రూపాయలు ఇవ్వాలని ప్రభుత్వం ప్రయత్నం చేస్తుంది. మనం పోయిన ఖరీఫ్‌లో నాలుగు లక్షల మెట్రిక్ టన్నుల విత్తనాలు సప్లై చేస్తే రేపు రాబోయే ఖరీఫ్‌కి అయిదు లక్షల మెట్రిక్ టన్నుల విత్తనాలు సప్లై చెయ్యాలని ప్రభుత్వం ప్రయత్నం చేస్తున్నది. ఆ ప్రకారం ఈరోజు పొలంబాట కార్యక్రమం కాని , సీడ్ విలేజ్ ప్రోగ్రామ్ కాని వెర్మి కంపోస్ట్ కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నది. ముఖ్యంగా సీడ్ విలేజ్ ప్రోగ్రామ్ ఇంత బాగా సక్సెస్ అయ్యిందంటే ప్రతి రైతు తనకు కావలసిన విత్తనాలు తానే ఉత్పత్తి చేసుకోవాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఈ కార్యక్రమాన్ని మొదలుపెట్టడం జరిగింది. మరొక ముఖ్య విషయం ఏమిటంటే, భారతదేశం నుండి వ్యవసాయ శాఖ సెక్రటరీ రాధాసింగ్ ఈ కార్యక్రమాన్ని పరిశీలించడానికి ఈ రాష్ట్రంలో మూడు రోజులున్నారు. ఆవిడ చెప్పిందేమిటంటే, ఆంధ్రప్రదేశ్‌లో తీసుకున్న ఈ సీడ్ విలేజ్ ప్రోగ్రామ్ బాగున్నందున దేశంలోని ఇతర రాష్ట్రాలలో కూడా వర్తింపచేస్తామని చెప్పారు. ఇది గొప్ప అప్రిసియేషన్ అని మనవి చేస్తున్నాను.

మ.12.30

గత ప్రభుత్వ హయాంలో వ్యవసాయానికి సంబంధించి పూర్తిగా నెగెటివ్ గ్రోత్ ఉండేది. గతంలో వ్యవసాయానికి సంబంధించి 4.5 అభివృద్ధి రేటు వుంటే అంతకు మించి ఈ సంవత్సరం మనం 6 శాతం అభివృద్ధి రేటుకు చేరుకున్నామనే విషయాన్ని సవినయంగా మనవి చేస్తున్నాను. అదే మాదిరిగా శ్రీ వరి విషయంలో కూడా ప్రభుత్వం పెద్ద ఎత్తున ప్రచారం చేయడం వల్ల రైతులకు చాలా మేలు జరిగింది. శ్రీ వరి వల్ల నీటి వినియోగం తగ్గిపోవడమేగాకుండా రైతుకు అధిక దిగుబడి వస్తుంది. దీనికి సంబంధించి దాదాపు 12 వేల డెమోన్‌స్ట్రేషన్ ప్లాట్స్ ఏర్పాటు చేయడం జరిగింది. రాబోయే కాలంలో దీనికి సంబంధించి పెద్ద ఎత్తున ప్రచారం చేయాలని ప్రభుత్వం ప్రయత్నం చేస్తోంది. ఈరోజు వ్యవసాయ శాస్త్రవేత్తలు కేవలం వారి ప్రయోగశాలలు,

యూనివర్శిటీలకు మాత్రమే పరిమితం కావద్దనే ఉద్దేశ్యంతో శాస్త్రవేత్తలు రైతుల పొలాలకు వెళ్లే కార్యక్రమాన్ని ఈ ప్రభుత్వం మొదలు పెట్టింది. ఆ ప్రకారం ఒక రెవెన్యూ డివిజనుకు కనీసం ఇద్దరు, ముగ్గురు శాస్త్రవేత్తలుంటూ, వారు ఆ రెవెన్యూ డివిజన్‌ను ఎడాప్ట్ చేసుకుని వారికున్న పరిజ్ఞానాన్ని రైతులకు అందజేసే ప్రయత్నం ఈరోజు జరుగుతోందనే విషయాన్ని సవినయంగా మనవి చేస్తున్నాను.

వ్యవసాయం, వ్యవసాయ అనుబంధ పరిశ్రమల పట్ల శ్రద్ధ చూపిస్తూ, ఈ ప్రభుత్వం పారిశ్రామిక రంగంపై ఏమాత్రం అశ్రద్ధ చూపించడం లేదనే మాటను సవినయంగా మనవి చేస్తున్నాను. గతంలో ఐటి బిటి అని చెప్పుకున్న ప్రభుత్వం ఏమీ సాధించలేకపోయింది. కాని ఈరోజు మనం ఐటి కి సంబంధించిన సాఫ్ట్‌వేర్ ఎక్స్‌పోర్ట్స్‌లో రూ. 8వేల కోట్లు దాటి వెళ్లామనే మాట మనవి చేస్తున్నాను. భారతదేశంలో ఈరోజు అత్యధికంగా సాఫ్ట్‌వేర్ ఎక్స్‌పోర్ట్స్ విలువ బెంగుళూరులో రూ. 27వేల కోట్లుంటే, దాని తర్వాత నోయిడా, చెన్నై, ఆ తర్వాత ఈరోజు హైదరాబాదు ఉంది. ఈనాడు హైదరాబాదులో ఐటి పట్ల ఆదరణ పెరుగుతోంది, ప్రభుత్వం కూడా పెద్ద ఎత్తున దాన్ని ప్రోత్సహిస్తోంది. రాబోయే రోజుల్లో దేశంలో మనమే ఈ రంగంలో నెంబర్ వన్ అవుతామనే నమ్మకం నాకుంది. ఈరోజు ఫ్యాబ్ సిటీ హైదరాబాదుకు రావడం వల్ల దాదాపు రూ. 13500 కోట్ల విలువైన పెట్టుబడులు వాళ్లు మన దగ్గర పెట్టే అవకాశం వుంది. ఫ్యాబ్‌సిటి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి రావడమనేది మనకు గొప్ప గర్వకారణం . ఈరోజు ఇది రావడానికి మేమే కారణమని కొద్దిమంది చెప్పుకుంటున్నారు. ఈరోజు ఏమి జరిగినప్పటికీ కూడా గతంలో మేము పునాదులు వేశాం, దాని మీద మీరు ఈనాడు భవనాలు కడుతున్నారని చెబుతున్నారు. పునాదులు వేయడానికి, ఫౌండేషన్ వేయడానికి, శిలాఫలకాలు వేయడానికి మీకు తొమ్మిది సంవత్సరాలు పట్టిందా? మీరు తొమ్మిది నెలలే అధికారంలో ఉంటే మేము ఒప్పుకునేవారం, తొమ్మిది సంవత్సరాల నుంచీ ఫౌండేషన్స్ వేస్తూనే ఉన్నారు మీరు. మేము వచ్చిన 21 మాసాల్లోనే దేశంలో అందరితో పోటీపడి అన్నీ సాధించుకోవడం జరుగుతోందని మనవి చేస్తున్నాను. ఈరోజు వైజాగ్‌లో ఇంటిగ్రేటెడ్ అపారెల్ పార్కును ఏర్పాటు చేసి 60 వేల మంది మహిళలకు ఉపాధి కల్పించడానికి శ్రీలంకకు చెందిన బ్రాండిక్స్ కంపెనీ మన ప్రభుత్వంతో ఒప్పందం చేసుకుంటోంది. అడిడాస్ షూ కంపెనీ నెల్లూరు జిల్లా తడా లో నెలకు ఒక మిలియన్ షూస్ తయారు చేసే యూనిట్‌ను నెలకొల్పాలని, దీని ద్వారా సుమారు 27 వేల మంది మహిళలకు ఉపాధి కల్పించే నిమిత్తం మన రాష్ట్ర ప్రభుత్వంతో ఒప్పందం చేసుకోవడం జరుగుతోంది. రూ. 8692 కోట్ల మూలధనంతో 3.5 మిలియన్ టన్నుల నుంచి 6.5 మిలియన్ టన్నుల స్టీల్ ఉత్పత్తికి విశాఖ పట్నం స్టీల్ ప్లాంటును విస్తరించడం జరుగనున్నది. చమురు శుద్ధి చేసే గ్రీన్‌ఫీల్డ్ రిఫైనరి పెట్రో కెమికల్ కాంప్లెక్స్‌ను విశాఖపట్నం దగ్గర హిందుస్థాన్ పెట్రో కెమికల్స్ లిమిటెడ్ ఏర్పాటు చేయబోతోంది. అదే విధంగా ఈరోజు విశాఖ స్టీలు ప్లాంటు విస్తరణకు రూ. 8వేల కోట్లకు పైగా పెట్టుబడి పెట్టడానికి వారు ఏర్పాటు చేయడానికి కేంద్ర ప్రభుత్వం ముందుకు వస్తోందని సవినయంగా మనవి చేస్తున్నాను. సాఫ్ట్‌వేర్ ఎక్స్‌పోర్ట్స్ దేశ వ్యాప్తంగా ఈ సంవత్సరం 35 శాతం పెరుగుదల ఉంటే , మన ఒక్క రాష్ట్రంలోనే ఈ ఎక్స్‌పోర్ట్స్ 65 శాతం పెరుగుదల వుంది, ఇది మనకు గర్వకారణం . ఇన్ఫోసిస్ సంస్థ ఈరోజు బెంగుళూరు వదలిపెట్టి హైదరాబాదుకు వస్తోందనే విషయాన్ని సవినయంగా మనవి చేస్తున్నాను. ఈనాడు ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి గారి నాయకత్వంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం గ్రామాల గురించి, వ్యవసాయం గురించే మాట్లాడుతోంది, ఉచిత విద్యుత్ గురించే మాట్లాడుతోంది, ఇరిగేషన్ ప్రాజెక్టుల గురించి మాట్లాడుతోందనే మాట అనుకోవడానికి ఏమాత్రం వీలు లేకుండా ఈరోజు పారిశ్రామిక రంగానికి తగిన ప్రోత్సాహం ఇస్తూ పెద్ద ఎత్తున అనేక స్కీములు రాష్ట్రానికి తీసుకరావడానికి ప్రయత్నం చేయడం జరుగుతోంది. వోక్స్‌వ్యాగర్ ఫ్యాక్టరీ పోయిందనుకున్నాం, అటువంటిది ఈరోజు వాళ్లు విశాఖపట్నంలో తమ యూనిట్‌ను నెలకొల్పడానికి మన రాష్ట్ర ప్రభుత్వంతో ఒప్పందం చేసుకోబోతున్నారు. విశాఖపట్నం – కాకినాడ ల మధ్య పోర్ట్స్ కారిడార్ అభివృద్ధి అవుతోంది. విశాఖపట్నం, కాకినాడ, నెల్లూరు లలో ఈరోజు స్పెషల్ ఎకనామిక్ జోన్స్ వస్తున్నాయి. అదే మాదిరిగా మన రాష్ట్రంలో బయో టెక్నాలజీ పెద్ద ఎత్తున అభివృద్ధి జరుగుతోంది. కాకినాడలో ప్రత్యేక ఆర్థిక జోన్‌లో రూ. 7500 కోట్లతో 7.5 మిలియన్ టన్నుల రిఫైనరీని నెలకొల్పడానికి ఓఎన్‌జిసి ముందుకు వస్తోంది. గంగవరం, కృష్ణ పట్నం ఓడరేవుల పనులు మొదలవుతు

న్నాయి, అదే విధంగా నిజాంపట్నం లో కూడా మొదలవుతున్నాయి. అదే మాదిరిగా ఎంతో ప్రతిష్టాకరమైన హైదరాబాదు ఇంట ర్నేషనల్ ఎయిర్‌పోర్టులో కూడా పనులు మొదలవుతున్నాయని సవినయంగా మనవి చేస్తున్నాను. ఈరోజు హైదరాబాదు చుట్టూ అవుటర్ రింగు రోడ్డు వస్తోంది. హైదరాబాదుకు సంబంధించి ఈనాడు పెద్ద ఎత్తున అభివృద్ధి జరుగుతోంది.

అధ్యక్షా, మొన్న గవర్నర్‌గారి ప్రసంగంలో ఎఐసిసి ప్లీనరీ విషయం ప్రస్తావనకు వస్తే కొంతమంది దాన్ని తప్పుబట్టారు. ఎఐసిసి ప్లీనరీ సమావేశం ప్రభుత్వ కార్యక్రమం కాదు, దానికి నేను కూడా ఒప్పుకుంటాను. కాని ప్రస్తావించదలుచుకున్న విషయ మేమంటే, రాష్ట్రంలో 2006 జనవరి-ఫిబ్రవరి మాసాలలో ఎన్నో గొప్ప ఈవెంట్స్ జరిగాయి. మొట్టమొదటిసారిగా రాష్ట్రంలో 93వ ఇండియన్ సైన్స్ కాంగ్రెస్ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో జరిగింది. దానికి ప్రధానమంత్రి వచ్చారు, రాష్ట్రపతిగారు కూడా వచ్చారు. దాని తర్వాత ప్రవాస భారతీయ దివస్ జరిగింది. అది చాలా గొప్పగా జరిగింది, దానికి కూడా ప్రధానమంత్రి, రాష్ట్రపతి గారు వచ్చారు. ఆ తర్వాత కాల చక్ర గుంటూరు జిల్లా అమరావతిలో జరిగింది, దానికి భారతదేశమే కాదు, ప్రపంచ వ్యాప్తంగా ఉన్న బుద్ధిస్ట్స్ అందులో పాల్గొన్నారు . అది చాలా చక్కగా జరిగింది. అదే విధంగా విశాఖపట్నంలో నావెల్ ఫీట్ మూడు రోజులు జరిగితే, ఆ మూడు రోజులూ రాష్ట్రపతి గారు అక్కడే ఉండడం జరిగింది. గవర్నర్ ప్రసంగంలో ఎఐసిసి ప్లీనరీ విషయాన్ని ఎందుకు ప్రస్తావించడం జరిగిందంటే – ప్రవాస్ భారతీయ దివస్‌లో పాల్గొనడానికి గుజరాతు ముఖ్యమంత్రి నరేంద్ర మోడీ హైదరాబాదుకు రావడానికి మొదలు అనుమానపడ్డారు. హైదరాబాదు ఈరోజు ఐఎస్ఐ యాక్టివిటీస్‌కు ఒక గొప్ప కేంద్రంగా వుంది, ఇక్కడ నక్సలైట్ల యాక్టివిటీస్ ఎక్కువగా వున్నాయి, మేము పోతే మాకు రక్షణ ఉంటుందో లేదో అనే భయాందోళన వ్యక్తం చేయడం జరిగింది. అలాంటి సందర్భంలో కాంగ్రెస్ పార్టీ ప్లీనరీ సమావేశాలు మూడు రోజులు జరిగితే , సోనియా గాంధీగారు, ప్రధానమంత్రిగారు, తర్వాత దేశంలో ఉండే సగం రాష్ట్రాల ముఖ్యమంత్రులు అందరూ ఇంకా ఎంతో మంది గొప్ప నాయకులు ఈ సమావేశంలో పాల్గొన్న, ఎన్నో గొప్పగొప్ప ఈవెంట్స్ హైదరాబాదులో జరిగినా, ఒక చిన్న పొరపాటు గాని, ఒక అపశృతి గాని ఎక్కడా జరగలేదనే మాటను సవినయంగా మనవి చేస్తున్నాను. రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్‌కు ఇదే తార్కాణమని తెలియజేస్తున్నాను. ఆ ఉద్దేశ్యంతో గవర్నర్ ప్రసంగంలో ఎఐసిసి ప్లీనరీ అంశాన్ని ప్రస్తావించామే తప్ప మరొకటి కాదని మనవి చేస్తున్నాను.

అధ్యక్షా, ఈరోజు అవినీతి గురించి తెలుగుదేశం పార్టీ పెద్ద ఎత్తున మాట్లాడుతోంది. ఒకసారి వారి హయాంలో జరిగిన అవినీతిని చూడమని కోరుతున్నాను. పనికి ఆహార పథకం క్రింద మీరు దాదాపు రూ.5వేల కోట్ల విలువైన బియ్యం తీసు కొచ్చారు. అందులో ఎంత దుర్వినియోగం అయిందో ఒకసారి చెప్పమని కోరుతున్నాను. నీరు-మీరులో అవినీతి, పేద పిల్లలకు ఇచ్చే స్కాలర్‌షిప్స్‌లో పెద్ద ఎత్తున కుంభకోణం జరిగింది. ముఖ్యమంత్రి సహాయ నిధి లో కూడా కుంభకోణం జరిగింది, చివరికి అది కూడా అన్యాక్రాంతమైంది. రూ. 30వేలకోట్ల స్టాంపుల కుంభకోణంకు సంబంధించి తెలుగుదేశం పార్టీకి చెందిన ఒక మాజీ మంత్రి ఇప్పటికీ పూణె జైలులో వున్నారు, బయటకు రాలేదు. ఆయన బయటకు వస్తే ఏమి చెబుతారో తెలియదు. స్టాంపుల కుంభకోణం ఘనత మీదే. కృషి బ్యాంకు కు చెందిన వ్యక్తి ఎక్కడున్నాడని అడుగుతున్నాను. చార్మినార్ అర్బన్ బ్యాంకు కు చెందిన వ్యక్తి మీపార్టీలో సభ్యులుగా ఉన్నారు. ఈరోజు ఆ బ్యాంకు పూర్తిగా దివాళా తీసింది. యూరో లాటరీ కోలా మోహన్ మీపార్టీకి రూ. 10 లక్షలు విరాళంగా ఇచ్చారు. రామకృష్ణగౌడు గారి దొంగనోట్ల వ్యాపారం మీకు సంబంధించిందే. చివరికి ఇందిరా వికాస పత్రాలను ముద్రించి అమ్ముకున్నారు. నిజాం షుగర్ ఫ్యాక్టరీలను ఎంత అప్పనంగా ఇచ్చేశారంటే, ఒక నయాపైసా కూడా ప్రభుత్వానికి రాకుండా అప్పజెప్పారు, అందులో గొప్ప అవినీతి చోటుచేసుకుంది. మద్యం స్కాము, పవర్ పర్చేజ్ అగ్రి మెంట్లలో అవినీతి జరిగి పెద్ద ఎత్తున డబ్బు దుర్వినియోగం చేసి, మేము చక్కగా పరిపాలన చేశామని చెప్పుకుంటున్నారు. కాంగ్రెస్ వాళ్లు జల యజ్ఞం పేరుతో ధన యజ్ఞం చేస్తున్నారని ప్రజలకు చెప్పడానికి ప్రయత్నం చేస్తున్నారు కాని దాన్ని ప్రజలు మాత్రం నమ్మడానికి సిద్ధంగా లేరు. దీనికి మొన్న జరిగిన ఎన్నికలే తార్కాణం . రేపు జూన్, జూలై నెలల్లో సర్పంచు, ఎంపిటిసి, జడ్‌పిటిసి ఎన్నికలు వున్నాయి, తప్పకుండా మళ్లీ ఇంకొక హ్యాట్రిక్ ఈ ప్రభుత్వానికి ప్రజలు కట్టబెట్టబోతున్నారు. పెద్ద మెజారి టీతో కాంగ్రెస్‌పార్టీ నెగ్గుతుందని మనవి చేస్తున్నాను. ఈరోజు మీరు ప్రతిపక్షంలో ఉన్నారు, ప్రతిపక్ష పాత్ర పోషిస్తూ ప్రభుత్వానికి

అవసరమైన మంచి సలహాలు ఇవ్వాలని కోరుతున్నాను.  అలాంటి మంచి సలహాలు ఏమైనా వుంటే వాటిని స్వీకరించడానికి ముఖ్య మంత్రి రాజశేఖర్‌రెడ్డిగారు సిద్ధంగా వున్నారు.  అధ్యక్షా, నా ప్రక్కన వుండే టిఆర్‌ఎస్ సభ్యులను కోరుతున్నాను.  మనమంద రమూ మొన్న ఎన్నికలలో కలిసి పోటీ చేశాం . తెలంగాణా అంశాన్ని మనం సోనియాగాంధీగారికి అప్పజెప్పాం .  ఆవిడ దాని మీద ఏమి నిర్ణయం తీసుకుంటే దానికి కట్టుబడి ఉందాం . కాని అనవసరంగా ప్రతిరోజూ మీపై మీరే ఒత్తిడి తీసుకొచ్చుకుని , మీ ఉని కిని కాపాడుకోవడానికి  సభకు అంతరాయం కలిగించడం, ఇంకా ఏదైనా చేయడం గాని సరైన పద్ధతి కాదు.  గిర్‌గ్లాని కమిషన్ రిపోర్టును ఇన్‌టోటో ఈ ప్రభుత్వం ఆమోదం తెలిపినందులకు నాహృదయపూర్వక ధన్యవాదాలు డా.వై.ఎస్.రాజశేఖరరెడ్డి గారికి తెలియజేస్తునాను.  టైమ్ బౌండు కార్యక్రమం ఏర్పాటు చేసి ఈ రిపోర్ట్‌ను అమలు పరుచవలసిందిగా తెలంగాణ నిరుద్యోగ యువకులు కోరుతునానరు.

మ.12.40

మొన్న మున్సిపల్ ఎన్నికలలో కేవలం  రెండు మున్సిపాలిటీలలో గెలిచారు.  పోయిన ఎన్నికలలో కలసి పోటీ చేశాము. కాబట్టి మీకన్ని సీట్లు వచ్చాయి.  ఇప్పటి కైనా గమనించండి. తెలంగాణ అంశం ఒకసారి హైకమాండ్‌కు అప్పచెప్పాము.  వారి నిర్ణయానికి కట్టుబడి ఉందాము.  ఇప్పటికైనా తెలివితో పని చేసి ఈ ప్రభుత్వానికి అండగా నిలబడితే బాగుంటుంది. తెలంగాణా ప్రాంతం డెవలప్ కావాలని కోరాము.  నీటిపారుదల రంగంలో  అభివృద్ధి కావాలని కోరాము. ఆ విధంగానే జరుగుచున్నది. ఈ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేద్దామని  ప్రయత్నం చేద్దాము.  మీరు ఈ అవకాశాన్ని ఇచ్చినందుకు నా హృదయ పూర్వక ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను.

ఛైర్మన్ః చిన్నారెడ్డిగారు ప్రతిపాదించిన గవర్నర్ ప్రసంగతీర్మానాన్ని వరప్రసాద్‌గారు బలపరుస్తారు.

శ్రీ డి. మాణిక్య వరప్రసాద్‌రావు (తాడికొండ)ః అధ్యక్షా,  పెద్దలు సీనియర్  శాసనసభ్యులు చిన్నారెడ్డిగారి అభిప్రాయాన్ని పూర్తిగా ఏకీభవిస్తూ, మరికొన్ని విషయాలు జోడిస్తాను.  పెద్దలు గౌరవ ముఖ్యమంత్రిగారు మొన్న ప్లీనరీ సమావేశంలో  ఒక కొటేషన్ క్వోట్ చేశారు.

" To those people in the huts and villages across the globe struggling to break the bonds of mass misery, we pledge our best efforts to help themselves for whatever period is required - not because Communist may be doing it, not because we seek their vote but because it is right. If a free society cannot help the many; who are poor, we cannot save the few who are rich. "

జాన్ ఎఫ్. కెన్నడీ నుండి రాజశేఖర్ రెడ్డిగారు క్వోట్ చేశారు.   గత ప్రభుత్వం  పది సంవత్సరాల కాలంలో జరిగిన నిర్వాకాల వల్ల  ప్రభుత్వం నష్టపోయిన దానిని గురించి చిన్నారెడ్డిగారు చెప్పారు.  మన రాష్ట్రం యాభై సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా స్వర్ణోత్సవాలు జరుపుకున్నది.  అనేక అభివృద్ధి  కార్యక్రమాలు, ప్రాజెక్ట్సు  సాధించాము అని చెప్పినప్పటికీ ఇంకా కొంతమంది పేదరికంలో ఉన్నారు.  ఇంకా కొంతమంది  అవిజ్ఞానంతో, విద్యకు దూరంగా, ఆరోగ్యానికి దూరంగా ఉన్నారు. వారిని ఆదుకోవాలనే ఉద్దేశ్యం గత ప్రభుత్వానికి లేకపోవడం దురదృష్టకరం . రాజశేఖర్ రెడ్డిగారు ముఖ్యమంత్రి అయిన వెంటనే ప్రత్యేకమైన  కార్యక్రమాలు చేశారు.  ప్లీనరీ సమావేశంలో  చైనా గురించి చెప్పారు.  చైనా ఇంతగా అభివృద్ధి, గ్రోత్‌రేట్ సాధించగలిగిందంటే వారు అగ్రికల్చర్‌ను ప్రధానంగా తీసుకోవడం వల్ల  గ్రామీణాభివృద్ధి, పారిశ్రామికాభివృద్ధి జరిగి చైనా ప్రపంచాన్ని శాసిస్తుంది.  ఆ విధంగా మన దేశం కూడా  శాసించాలంటే మన దేశంలో కూడా అలాంటి చర్యలు  తీసుకోవాలి. ఆ దిశగా ఆయన పని చేస్తున్నారు.   ఈ రాష్ట్రం అంటే హద్దులు కాదు.  రాష్ట్రం అంటే ప్రజలు, రాష్ట్రం అంటే కామన్ మ్యాన్.

సామాన్యమానవుడు పడే బాధలను అర్థం చేసుకోవడం   అలాంటి కంపాషనేట్ హృదయం ఉండాలి.  అటువంటి హృదయం లేకపోతే పేద ప్రజలకు సేవ చేయలేము.  రాజశేఖర్ రెడ్డిగారికి పేద ప్రజల హృదయాలు తెలుసు.  వారు పాదయాత్రలో  పేద ప్రజల హృదయాలను తెలుసుకొని ముఖ్యమంత్రి అయిన వెంటనే అనేక కార్యక్రమాలు తీసుకోవడం జరిగింది.  దానిలో భాగంగా మొదటగా ఇరిగేషన్‌ను, అగ్రికల్చర్‌ను బాగుచేయాలని తీసుకున్నారు.  ఇరిగేషన్, అగ్రికల్చర్, ఇండస్ట్రీస్ అనే మూడు ప్రియారిటీస్ సెక్టార్లను తీసుకొని రాష్ట్రాన్ని  అభివృద్ధి పథం వైపు నడిపిస్తున్నారు.   దీనిని ఇంగ్లీషులో పారాడికల్ షిఫ్ట్ అంటారు.   మొత్తం యంత్రాంగం, ప్రభుత్వ ఆలోచనను, దేశం మొత్తం రాజశేఖర్ రెడ్డిగారు చేసే విధానాలను చూసే విధంగా ఆయన పని చేస్తున్నారు. మనందరం ఆయన ఆలోచనలను అర్థం చేసుకోవాలని గౌరవ ప్రతిపక్ష సభ్యులను సభా ముఖంగా మనవి చేస్తున్నాను.  రాజశేఖర్ రెడ్డిగారు గ్రామీణ ప్రాంతాల నుండి వచ్చిన మనిషి  కాబట్టి ప్రాజెక్టుల నిర్మాణం  జరిగి  అగ్రికల్చర్ అభివృద్ధి చెందితే గ్రామీణ ప్రాంతాలలోని రైతులు, రైతు కూలీలు అందరూ ఆహ్లాదంగా ఉండి గ్రామాలు  అభివృద్ధి చెందుతాయి.  అప్పుడే దేశం బాగుంటుంది.  గ్రామాలు దేశానికి పట్టుగొమ్మలు. రాజశేఖర్ రెడ్డిగారు గాంధేయ సిద్ధాంతాన్ని  నమ్మారు. రాజశేఖర్ రెడ్డిగారి ప్రభుత్వం రాకముందు బ్యాంకువారు వ్యవసాయదారునికి లోన్ ఇవ్వాలంటే  లోన్సు రాని దుస్థితి వ్యవసాయదారునికి ఉండేది. రాజశేఖర్ రెడ్డిగారి ప్రభుత్వ విధానంలో  రైతుల వద్దకు వెళ్లి లోన్సు ఇస్తామనే పరిస్థితి వచ్చింది.  వారు ఆ విధంగా రైతులను ఎంకరేజ్ చేస్తున్నారు.  రైతుల గురించి గత ప్రభుత్వం  ఆలోచన చేయకపోవడం దురదృష్టకరమని ఈ సభాముఖంగా తెలియచేస్తున్నాను. రాజశేఖర్ రెడ్డిగారు ఇరిగేషన్  ప్రాజెక్ట్సును  చేపడితే  తెలుగుదేశం వారు చాలా గందరగోళం చేశారు. కోర్టులకు వెళ్లారు చిన్నారెడ్డిగారు కూడా చెప్పారు.  కోర్టులో పబ్లిక్ ఇంట్రస్ట్ లిటిగేషన్ వేశారు.  కోర్టు వారిని చీవాట్లు పెట్టింది.  ఇది ప్రయివేటు ఇంట్రస్టు లిటిగేషన్ అని పబ్లిక్ ఇంట్రస్ట్  లిటిగేషన్ కాదని కోర్టు వారిని చీవాట్లు పెట్టడం జరిగింది.  ఇరిగేషన్ ప్రాజెక్ట్సు అంటే జవహర్‌లాల్ నెహ్రూ, కె.ఎల్.రావ్,  సర్ ఆర్థర్ కాటన్ లాంటి వారు గుర్తుకు వస్తారు.  మన భారత దేశానికి  అన్నం పెట్టిన వారు, వారే కాబట్టి వారి గురించి  చెప్పుకోవాలి.  ఈ దేశంలో ఇరిగేషన్ ప్రాజెక్ట్సును చేపట్టడంలో నెహ్రూలాంటి వారు  ఎంత ముఖ్యులో డా.  బాబా సాహెబ్ అంబేద్కర్ కూడా అంతే ముఖ్యులు.   ఆయన వైశ్రాయ్ కౌన్సిల్‌లో ఇరిగేషన్, పవర్ మంత్రిగా ఉండి ఈ దేశంలో అనేక ఇరిగేషన్ ప్రాజెక్ట్సుకు  అంకురార్పణ చేసిన విషయం చాలా మందికి తెలియదు.  భాక్రానంగల్ ప్రాజెక్టు, దామోదర్ వాలి ప్రాజెక్టు ఆయన సూపర్‌విజన్‌లోనే నిర్మించడం జరిగింది.  ఆయన ఈ దేశంలో  పవర్‌లో , అగ్రికల్చర్‌లో చాలా అభివృద్ధి జరగాలని ఆలోచించిన వ్యక్తి బి.ఆర్.అంబేద్కర్.  ఈ ఇరిగెషన్ ప్రాజెక్ట్సును చేపట్టి డా. వై.ఎస్. రాజశేఖర్ రెడ్డిగారు అంబేద్కర్‌గారి బాటలో పని చేస్తున్నారు.  గత ప్రభుత్వం పబ్లిక్ అసెట్సును మొత్తం అమ్మడం జరిగింది.   నిజాం షుగర్సు, పబ్లిక్ ఆస్తులను అమ్మివేశారు. రాజశేఖర్ రెడ్డిగారు  పబ్లిక్ ఆస్తులను క్రియేట్ చేస్తున్నారు.  ఇది కరెక్టా, అది కరెక్టా  అని  గత  ప్రభుత్వ అధినేతలను అడుగుతున్నాను.

చంద్రబాబుగారు ఇజం పనికిరాదని ఇప్పుడు ఓన్లీ టూరిజమ్ పనికి వస్తుందని అన్నారు.  ఆయనకు ఇజమ్స్ పట్ల పొలిటికల్ సైన్సు పట్ల ఎందుకు దురభిప్రాయం ఉందో నాకు తెలియదు.  మన పొలిటికల్ సొసైటీలో  ముగ్గురుంటారు. యాక్చువలిజమ్‌ను నమ్మే వారికి ఉదాహరణగా చంద్రబాబుగా, ఎల్.కె.అద్వానీ, జార్జి బుష్‌లు  చెప్పవచ్చు.  ఐడియలిజమ్‌ను నమ్మేవారికి ఎక్కువ ఆశలు పెట్టుకున్న వారుంటారు.  దానికి ఎగ్జాంపుల్  మహాత్మాగాంధీగారు.  ప్రాగ్మాటిస్టులకు ఎగ్జాంపుల్‌గా జవహర్‌లాల్ నెహ్రూ, మావో, ఇందిరాగాంధీ, వై.ఎస్. రాజశేఖర్ రెడ్డిగారు   అని నేను చెబుతున్నాను.   యాక్చువలిస్టులకు, ప్రాగ్మాటిస్టులకు చాలా తేడా ఉంది.  యాక్చువలిస్టులకు పేద ప్రజలను చూస్తే కోపం, ప్రజలను చూస్తే కోపం .   ఇందాకా చిన్నారెడ్డిగారు చెప్పారు – గరీభీ హటావో అని కాంగ్రెసు అంటే గరీభి వాళ్లను పంపించే కార్యక్రమం గత ప్రభుత్వం చేసింది.  వారికి హైటెక్ అన్నా, కంప్యూటర్ టెక్నాలజీ ఉన్నవారు, రిలయన్సు  వారిని చూస్తేనే వారికి చాలా ఆనందంగా ఉంటుంది.   వారి ఆలోచనలు ఆ విధంగా ఉంటాయి.   రాజశేఖర్ రెడ్డిగారికి పేదవారిని చూస్తే స్పందించడం, జనాన్ని చూస్తే, మహిళలను చూస్తే స్పందించడం,  అంతా ఆయన ప్రాగ్మాటిజమ్  ఆలోచనకు తార్కాణం .  వారు నెహ్రూ, ఇందిరాగాంధీగారి కోవకు నిదర్శనంగా ఉన్నారని తెలియచేస్తున్నాను.

మ. 12.50

అధ్యక్షా, గత ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేసింది. ఉచిత విద్యుత్ ఇస్తామని ముఖ్యమంత్రి గారు చెప్పారు, ఆ ప్రకారం ఇవ్వడం జరిగిందని ఇందాక చిన్నారెడ్డి గారు చెప్పారు. పన్నెండు వందల కోట్ల రూపాయల విద్యుత్ బకాయిలను డా.వై.ఎస్. రాజశేఖర రెడ్డి గారు మాఫీ చేసారు. ఆత్మహత్యలు చేసుకున్న రైతులకు అనేక స్కీమ్స్ ప్రవేశపెట్టారు. వ్యవసాయం పట్ల మన ప్రభుత్వానికి ఎలాంటి గౌరవం ఉందో దీనిని బట్టి అర్థం అవుతుంది. ఒకాయనేమో వ్యవసాయం దండగని అన్నారు ఇంకొకాయని ఆత్మహత్యలు తిన్నది అరక్క చేసుకుంటున్నారని అన్నారు. అలాంటి ఆలోచన ఉన్న వ్యక్తులు రైతులను ఏ విధంగా ఆదుకుంటారో తెలియదు. అలాంటి వ్యక్తులు ఈరోజు రైతులను గురించి మాట్లాడుతున్నారంటే చాలా హాస్యాస్పదంగా ఉంది. రాజశేఖర రెడ్డి గారు స్వయంగా వ్యవసాయదారులు. గ్రామాలు అభివృద్ధి చెందితేనే దేశం అభివృద్ధి చెందుతుందని, పేద వాడికి న్యాయం జరుగుతుందని, గ్రామాలు ఆహ్లాదకరంగా ఉంటాయని రాజశేఖర రెడ్డి గారు నమ్మారు కాబట్టి ఈరోజు ఆయన వ్యవసాయ రంగానికి అత్యధిక ప్రాధాన్యత ఇచ్చారు. అగ్రికల్చర్ టెక్నాలజీ మిషన్ అని ఒక మిషన్‌ని ఆయన ప్రారంభించారు. జయతి ఘోష్ వంటి మంచి ఎక్స్‌పర్ట్స్‌ను అపాయింట్ చేసి ఆ కమీషన్ ఇచ్చిన సిఫార్సులను వెంటనే అమలుపరచడం జరిగిందని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. ముప్పై ఇరిగేషన్ ప్రాజెక్టులను నలభై వేల కోట్ల రూపాయలతో నిర్మాణం చెయ్యాలని జల యజ్ఞం ద్వారా ప్రారంభించారు. ఎనిమిది ప్రాజెక్టులను రెండు సంవత్సరాలలో, 18 ప్రాజెక్టులను అయిదు సంవత్సరాలలో పూర్తి చెయ్యాలని ఆయన పనిచేస్తున్నారు. ప్రాజెక్టు వివరాలు చిన్నారెడ్డి గారు చెప్పారు. ముఖ్యంగా తెలంగాణావాసులకు నేను చెబుతున్నాను. ప్రాణహిత చేవెళ్ల అనే ప్రాజెక్టును ఎప్పుడైనా కలలోనైనా ఊహించారా అని వారిని అడుగుతున్నాను. పెద్దలు పుచ్చలపల్లి సుందరయ్య గారు రాసిన పుస్తకం నేను చదివాను. గ్రామీణ ప్రాంతాలలోని పేదరికాన్ని ఎట్లా నిర్మూలించాలని ఆయన ఒక పుస్తకం రాసారు. కమ్యూనిస్ట్ మిత్రులు ఈ విషయాన్ని అర్థం చేసుకోవాలి. ఇరిగేషన్ ప్రాజెక్టుల ద్వారా ఈ దేశాన్ని ఎట్లా అభివృద్ధి చెయ్యాలో సుందరయ్య గారు చెప్పారు. ఆ విధంగా రాజశేఖర రెడ్డి గారు చేస్తున్నారు. ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టు ద్వారా తెలంగాణా ప్రాంతంలో ఒక అద్భుతాన్ని సాధించవచ్చని తెలంగాణా మిత్రులందరూ అర్థం చేసుకోవాలని కోరుతున్నాను.

అధ్యక్షా, గ్రామీణప్రాంతాలలో జరిగిన ఆర్థిక వెసులుబాటు వలన, గ్రామీణ ప్రాంతాలలో మంచి పంటలు పండి వ్యవసాయం బాగా అభివృద్ధి చెందినదని మనవి చేస్తున్నాను. ఎస్.సి, ఎస్.టి, మైనారిటీ వర్గాలకు చెందిన వారు స్మాల్ ఫార్మర్స్ కౌలుదారులుగా మారారు. ఎస్.సి, ఎస్.టి ఫార్మర్స్‌ని ఆదుకోవడం కోసం ఒక ప్రణాళికను తీసుకురావాలని ఈ సభాముఖంగా కోరుతున్నాను. జల యజ్ఞం పేరుతో 65 లక్షల ఎకరాలకుకొత్త ఆయకట్టు వస్తుంది, 35 లక్షల ఎకరాలకు ప్రస్తుత ఆయకట్టును స్థిరీకరించడం జరుగుతుంది. 1.2 కోట్ల మంది జనానికి మంచినీళ్లు లభిస్తాయి. 2200 మెగావాట్ల విద్యుత్‌ని ఈ ప్రాజెక్టుల ద్వారా సాధించగలుగుతామని చెబుతున్నాను. వేలాది కోట్లరూపాయలు ఈరోజు ప్రాజెక్టులను సాధించడం కోసం రాజశేఖర రెడ్డి గారు కేటాయిస్తున్నారు. ఈ సంవత్సరం బడ్జెట్‌లో సుమారు పది వేల కోట్లరూపాయలు ఇరిగేషన్‌కు ఇవ్వాలని రోశయ్య గారు నిర్ణయించుకోవడం జరిగిందని అన్నారు. చిన్నారెడ్డి గారు చెప్పారు, నేను నమ్మలేనని, నేను కూడా నమ్మలేదు. I am confessing. ఆ రోజు రాజశేఖర రెడ్డి గారు జల యజ్ఞం ప్రారంభించి, ప్రాజెక్టుల నిర్మాణం చేబడుతున్నప్పుడు ఇవన్నీ సాధ్యం అవుతాయా అని నేను అనుకున్నాను. దీనికి ఆర్థిక వనరులు ఎట్లా అని అనుకున్నాను. ఆ రోజు సుందరయ్య గారు ప్రారంభించిన దానికి ప్రభుత్వం డబ్బులేదని రిజెక్ట్ చేసింది. రాజశేఖర రెడ్డి గారు ఆ కమిట్‌మెంట్ ఉంటే సాధించవచ్చని ప్రూవ్ చేసారు. ఇప్పుడు అన్నీ జరుగుతున్నాయి. ఈ రాష్ట్ర ప్రజానీకం రాజశేఖర రెడ్డి గారికి అండగా ఉండి, ఆ ప్రాజెక్టుల నిర్మాణానికి కృషి చెయ్యాలని చెబుతున్నాను. చెరువుల క్రింద చాలా వ్యవసాయం జరుగుతుంది. చెరువుల నిర్మాణానికి ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ప్రభుత్వానికి ఒక సూచన చేస్తున్నాను. హైదరాబాద్ నగరంలో అవుటర్ రింగ్ రోడ్ లాంటి రింగ్ రోడ్‌ను స్థాపించి హైదరాబాదును మంచి సుందర నగరంగా తీర్చిదిద్దాలని రాజశేఖర రెడ్డి గారు కృషి చేస్తున్నారు. నిమ్స్‌ని అప్‌గ్రేడ్ చేస్తూ మోడ్రనైజ్

చేయడానికి అనేక చర్యలు తీసుకోవాలని, కోట్లాది రూపాయలు శాంక్షన్ చేయడం జరిగింది. అదే విధంగా ఇంజనీరింగ్ చదివే విద్యార్థులకు హైదరాబాదులో బిట్స్ పిలానిని స్థాపించడం జరుగుతుందని ఈ సభ ద్వారా తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, నూట యాభై కోట్ల రూపాయలతో నల్లగొండలో ఫ్లోరైడ్ బాధితులను ఆదుకోవడానికి మా ప్రభుత్వం చర్య తీసుకుందని, గత ప్రభుత్వం వారి పై లాఠీ ఛార్జ్ చేసింది అదే విధంగా హైదరాబాద్‌లో 13,500 కోట్లాది రూపాయలతో ఫ్యాబ్ సిటీ రాబోతుంది, ఫ్యాబ్ సిటీ ద్వారా లక్షలాది మందికి ఐటీ రంగంలో ఉద్యోగాలు కల్పించబడతాయి. పన్నెండు వందల ఎకరాల్లో ఆ కార్యక్రమం జరుగుతుంది. ఐటి రంగం అరవై నాలుగు శాతం గ్రోత్ సాధిస్తుందని తెలుస్తుంది. వ్యవసాయ రంగం, ఐటి రంగం అన్నీ అభివృద్ధి చేస్తున్నారని తెలియజేస్తున్నాను. రాజీవ్ ఇంటర్నెట్ విలేజ్ అని విలేజెస్‌లో ఇంటర్నెట్ సౌకర్యాన్ని రాజశేఖర రెడ్డి గారు కల్పించారు. ప్రజల బాధలను ప్రత్యక్షంగా తెలుసుకోవాలని రాజీవ్ పల్లె బాట అని ఒక కార్యక్రమాన్ని ప్రారంభించారు. దాని ద్వారా ప్రజలలో మమేకమై వారి బాధలను తెలుసుకుంటున్నారు. అదే విధంగా రాజీవ్ నగర బాట కూడా ప్రారంభించారు. రాజీవ్ పల్లె బాట, రాజీవ్ నగర బాట ద్వారా అనేక వినూత్న కార్యక్రమాలను ఆయన తీసుకొచ్చిన సంగతి మనందరికీ తెలుసు. ఇందిర క్రాంతి పథకం అని మరొక పథకాన్ని కూడా తీసుకొచ్చారు. మహిళలను ఆదుకోడానికి పావలా వడ్డీకే రుణాలు ఇచ్చే కార్యక్రమాన్ని చేపట్టారు. గ్రామాలలో రెండు, మూడు, నాలుగు, పది రూపాయల వడ్డీలు ఉంటున్నాయి అలాంటి పరిస్థితిలో వారు బాధపడుతుంటే, పావాలా వడ్డీలకు రుణాలు ఇప్పించే కార్యక్రమాన్ని ఆయన చేపట్టారు. బ్యాంకులలో పన్నెండు, పదమూడు శాతం వడ్డీలకు ఇస్తుంటే, ఆ విధంగా కాదని పావలా వడ్డీకి రుణాలు ఇప్పించి మహిళను ఆదుకున్నారు. అలాంటి మంచి కార్యక్రమాన్ని ప్రతిపక్షం సపోర్ట్ చెయ్యాలని కోరుతున్నాను. రాజీవ్ గృహ కల్ప పేరుతో గృహాలను నిర్మించే కార్యక్రమం చేపట్టారు. రాజీవ్ యువశక్తి అనే మరో కార్యక్రమాన్ని కూడా తీసుకొచ్చారు. పేద విద్యార్థులను, నిరుద్యోగులను ఆదుకోవడానికి ఈ పథకాన్ని ప్రవేశపెట్టారు. వ్యవసాయ రంగంతోబాటు పరిశ్రమల రంగాన్ని ఆదుకోవాలని ఆయన చెప్పారు. నిన్న ఆంధ్రజ్యోతి పత్రికలో వచ్చింది. విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ ఆధునికీకరణకు 8692 కోట్ల రూపాయలు కేటాయించారు, జిందాల్ అల్యూమినియం ఫ్యాక్టరీ ఏడు వందల కోట్ల రూపాయలతో రాబోతుంది, విశాఖపట్నంలో 1500 ఎకరాల్లో కెమికల్ కాంప్లెక్స్ రాబోతుంది. అదే విధంగా హెచ్.పి.సి.ఎల్ పది వేల కోట్లతో కొత్త పెట్టుబడి పెట్టబోతుంది. ఓఎన్‌జిసి కాకినాడలో ఏడు వేల కోట్ల రూపాయలతో రిఫైనరీ స్థాపించబడుతుంది. శ్రీలంకతో కలసి ఎపరెల్ పార్క్ ఒకటి దాదాపు అరవై వేల మంది మహిళలకు ఎంప్లాయిమెంట్ వచ్చే విధంగా ప్రారంభించడం జరుగుతుంది.

మ 1.00

ఆడిదాస్ షూస్ కంపెనీ. 20 వేల మందికి ఎంప్లాయ్‌మెంట్ ఇచ్చే విధంగా కృషి చేస్తున్నారు. ఈ విధంగా పరిశ్రమల రంగాన్ని కూడా రాజుఖర రెడ్డి గారు అద్భుతంగా సాగిస్తున్నారు. ఇందిర ప్రభ కార్యక్రమం గ్రామీణ ప్రాంతాలలో ఉన్న పేదవారికి ముఖ్యంగా దళిత వర్గాలకు సంబంధించి వారి యొక్క వేస్ట్ ల్యాండ్ ఈ ప్రాజెక్టుల ద్వారా అభివృద్ధి పడేలా ఈ ప్రాజెక్టుల ద్వారా వారికి లబ్ధి కలిగేలా వేస్ట్ ల్యాండ్ డెవలప్‌మెంట్ ఇందిర ప్రభ ద్వారా సుమారు రు.5 కోట్లతో రెండు లక్షల కుటుంబాలు బాగు పడేలా ఇందిరప్రభ కార్యక్రమం తీసుకున్నారు. ఇందిరమ్మ గ్రామాల ద్వారా ఆ గ్రామాలలో ప్రత్యేకంగా 30 శాతం గ్రామాలు ఐడెంటిఫై చేసి ఆ గ్రామాల యొక్క అభివృద్ధి చేపట్టి ముఖ్యంగా వ్యవసాయాభివృద్ధి కాకుండా అక్కడ ఉండే గ్రామాలలో ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్ చేసి అక్కడ ఆహ్లాదకర వాతావరణంలో ఉంచాలని ఆయన ఈ రోజు ఇందిరమ్మ కార్యక్రమం తీసుకున్నారు. ఇందిరమ్మ రాజ్యం ఇస్తానని రాజశేఖర రెడ్డి గారు పదే పదే చెబుతున్నారు. ఇందిరమ్మ రాజ్యం అంటే గ్రామీణ ప్రాంతాలలో ఉండే పేదవారు గౌరవంగా

బ్రతకడం. ఇందిరమ్మ రాజ్యం అంటే గ్రామీణ ప్రాంతాలలో ఉండే మహిళలు గౌరవంగా బ్రతకడం. రాజశేఖర రెడ్డి గారు ఆ ఆలోచనతో ఈ రోజు ఇందిరమ్మ కార్యక్రమం ద్వారా రు.25 వేల కోట్లతో ఒక మంచి కార్యక్రమం తీసుకోబోతున్నారు. ప్రతి గ్రామంలో గతంలో పెన్షన్ కావాలన్నా, కార్డు కావాలన్నా, ఇల్లు కావాలన్నా ఇప్పుడు చిన్నారెడ్డి గారు చెప్పారు. ఆ పార్టీ కార్యకర్తలే రాసుకునే పరిస్థితి. నేను తెలియజేస్తున్నాను గ్రామంలో అర్హులైన వారందరికీ ఇందిరమ్మ కార్యక్రమం ద్వారా మీకు ఎవరికైనా సరే ఇల్లు కావాలంటే వారికి ఇల్లు ఇవ్వడానికి రాజశేఖర రెడ్డి గారు సిద్ధంగా ఉన్నారు. ఈవెన్ చంద్రబాబు నాయుడి గారి కాన్‌స్టిట్యుయన్సీలో కూడా అర్హులైన వారికి కావాలంటే ఈ ఇందిరమ్మ కార్యక్రమం ద్వారా అర్హులైన పేద వారికి కార్డులు ఇవ్వడం , పెన్షన్స్ ఇవ్వడం, ఇళ్లు ఇవ్వడం జరుగుతుంది. ఈ కార్యక్రమం ద్వారా పార్టీ రహితంగా అద్భుతంగా సక్సెస్ అయ్యే విధంగా చేసి ప్రతి పేద వాడికి ఇల్లు, వితంతు పెన్షన్, కార్డు ఇచ్చే విధంగా గవర్నమెంట్ యొక్క అభివృద్ధి కార్యక్రమం జరిగే విధంగా చర్య తీసుకుంటుందని వారికి విజ్ఞప్తి చేస్తున్నాను. గతంలో ఎన్‌డిఏ ప్రభుత్వం India is shining అని చెప్పి ఒక ప్రచారం చేసింది. India is shining అంటే వారి ఉద్దేశ్యంలో టాటాస్, బిర్లాస్, రిలయన్స్ షైన్ అయితే ఇండియా షైన్ అయినట్లు, హైటెక్ సిటీ నిర్మిస్తే అదే ఇండియా షైన్ అని వారు భావిస్తున్నారు. కానీ ఈ రోజు యు.పి.ఎ ప్రభుత్వం సోనియా గాంధీ గారి నాయకత్వంలో భారత్ నిర్మాణ్ అన్న ప్రాజెక్టు తీసుకుంది. భారత్ నిర్మాణ్ అంటే కామన్ మ్యాన్‌కు బెనిఫిట్ జరిగేలా అభివృద్ధి పొందాలని తీసుకోవడం జరిగింది. రెండు దృక్పథాలలో తేడా ఉంది. ఎన్‌డిఏ ప్రభుత్వం హైటెక్ విధానం గురించి ఆలోచిస్తే , యుపిఏ ప్రభుత్వం సోనియా ప్రభుత్వం క్రింది వర్గాలు , పేద వర్గాల అభివృద్ధిని కాంక్షిస్తూ ఉందని తెలియజేస్తున్నాను.

అదే విధంగా బిసి స్కాలర్‌షిప్స్ గురించి చాలా గందరగోళం చేస్తున్నారు. బిసి స్కాలర్‌షిప్స్ చంద్రబాబు నాయుడి గారి ప్రభుత్వంలో 2001-2002 లో రు.67 వేల కోట్లు, 2002-2003 లో రు.78 కోట్లు, 2003-2004 లో రు.77 కోట్లు రిలీజ్ అయ్యాయి. రాజశేఖర రెడ్డి గారు వచ్చాక 2004-2005 లో రు.84 కోట్లు బిసి స్కాలర్‌షిప్స్‌కు ఇచ్చారు. అదే విధంగా 2005-2006 లో రు.99 కోట్లు రిలీజ్ చేయడం జరిగింది. రాజశేఖర రెడ్డి గారి ప్రభుత్వం బిసి స్కాలర్‌షిప్స్ ఏ విధంగా పెంచిందో , ఎస్‌సి, ఎస్‌టి, బిసిలఅభ్యున్నతి కోసం ఏ విధంగా పని చేస్తున్నదో ఈ స్టాటిస్టిక్స్ చూస్తేనే అర్థం అవుతోంది. గత ప్రభుత్వం బిసిల అభివృద్ధి గురించి వల్లమాలిన కబుర్లు చెప్పింది. కానీ గ్రాంట్స్ రిలీజ్ చేయలేదు. ఈ సంవత్సరం రు.99 కోట్లు రిలీజ్ చేశారు. అంటే సుమారు నాలుగు లక్షల మంది బిసి విద్యార్థులకు బెనిఫిట్ జరిగే విధంగా చర్య తీసుకున్నారు. రాజశేఖర రెడ్డి గారు బిసి బాంధవుడు అని తెలియజేస్తున్నాను. ఈ సంవత్సరం ప్రస్తుతం ఇమీడియట్‌గా రు.24 కోట్లు రిలీజ్ చేశారు. ఎస్‌సి వెల్ఫేర్, సోషల్ వెల్ఫేర్ తీసుకోవాలని 2004-2005 లో రు.840 కోట్లు ఇస్తే 2005-2006 లో రు.1020 కోట్లు ఇవ్వడం జరిగింది. ఎస్‌సి బాలికల కోసం 44 కొత్త హాస్టల్స్ ఇవ్వడం జరిగింది. ఈ విధంగా ప్రతి దళిత వాడలో ప్రతి దళితుడికి మంచి నీళ్లు ఇవ్వాలని అంబేద్కర్ జీవన ధార ప్రోగ్రామ్‌లో రు.253 కోట్లతో తీసుకున్నారు. ఇదంతా కూడా ఎస్‌సి, ఎస్‌టి, బిసి మైనారిటీల కొరకు రాజశేఖర రెడ్డి గారు తీసుకున్న ఒక అద్భుతమైన కార్యక్రమం అని చెప్పి ఈ కార్యక్రమాన్ని ప్రతిపక్ష నాయకులు సమర్థించాలని చెప్పి కోరుతున్నాను. అదే విధంగా ఆర్థికాభివృద్ధి, మానవాభివృద్ధి రెండిటినీ కలిపి జోడించి పని చేయాలనే దృక్పథంతో పని చేస్తున్నామని తెలియజేసుకుంటున్నాను.

గృహ నిర్మాణం గురించి పెద్దలు చిన్నా రెడ్డి గారు చెప్పారు. 17 లక్షల గృహాలు నిర్మించాలని రాజశేఖర రెడ్డి గారి నిర్ణయం. 17 లక్షల గృహాలంటే మాటలు కాదు. గత ప్రభుత్వం కేవలం ఎన్నికల హయాములో ఇచ్చినట్లు తెలుస్తున్నది. గత ప్రభుత్వ హయాములో నాకు తెలిసి కేవలం ఒక పార్టీ కార్యకర్తలు వారి ఇళ్లల్లో కూర్చుని వారికి నచ్చిన కార్యకర్తలకు ఇళ్లు ఇవ్వడం జరిగింది. ఈ రోజు అర్హులైన పేద వారికి గృహాలు ఇవ్వడం కోసం సుమారు 17 లక్షల ఇళ్లు నిర్మించాలని తలుస్తున్నారు. ఇందిరమ్మ కార్యక్రమం ద్వారా పేద వాడికి ఇల్లు, పేదవాడికి రు.125 లకే కరెంటు బల్బు ఇచ్చే కార్యక్రమం చేపట్టారు. రు.125 లకు కరెంటు ఇవ్వడం అంటే మామూలు విషయం కాదు. ఈ విధంగా ప్రభుత్వం ఇందిరమ్మ పథకం ద్వారా లక్షలాది గృహాలను నిర్మించి, ప్రతి పేద వాడికి ఇల్లు, మంచినీళ్లు ఉండేట్లు, ఇంటికి మంచి దీపం ఉండేట్లు రాజశేఖర రెడ్డి గారు ఒక బృహత్తర పథకం

ఆలోచించారు. ఈ సంవత్సరం ఇళ్ల నిర్మాణం కోసం రు.400 కోట్లు లెవలింగ్ కోసం రు.100 కోట్లు భూసేకరణ కోసం ఇచ్చారని బడ్జెట్ ద్వారా తెలుస్తున్నది. ఈ విధంగా అభివృద్ధి కార్యక్రమాలతోబాటు యుపిఏ గవర్నమెంట్ సోనియా గాంధీ నాయకత్వంలో ఎంప్లాయ్‌మెంట్ గ్యారంటీ యాక్ట్ తెచ్చారు. చాలా మంచి యాక్ట్. అద్భుతమైన యాక్ట్. నాకు తెలిసి ప్రపంచంలో ఏ దేశంలో ఇలాంటి యాక్ట్ లేదు. వంద రోజుల పనికి గ్యారంటీ యాక్ట్ అన్నది వంద రోజులు వేతనం ఇస్తామని, పేదవారిని ఆదుకునే యాక్ట్ ఎక్కడా లేదు. అలాంటి యాక్ట్ తెచ్చి మన రాష్ట్రంలో 13 జిల్లాల్లో దానిని ఇంప్లిమెంట్ చేస్తున్నాము కాబట్టి ఆ యాక్ట్ వల్ల అనేక అద్భుతాలు జరుగుతాయి. గ్రామీణ ప్రాంతాలలో కూలి రేట్లు పెరుగుతాయి. గ్రామీణ ప్రాంతాలలో కౌలు రేట్లు తగ్గుతాయి. గ్రామీణ ప్రాంతాలలో అద్భుతమైన పరిణామాలు జరుగుతాయి. పేదవాడి ప్రమాణాలు పెరుగుతాయి. భూస్వాములకు లొంగకుండా గౌరవంగా బ్రతుకుతాడు. పేదవాడికి గ్యారంటీగా పని దొరికి గౌరవంగా బ్రతికే అవకాశం ఉంటుంద.. ఆకలి చావులు చావకుండా గౌరవంగా పని దొరికి ఎంప్లాయ్‌మెంట్ గ్యారంటీ ఉంటుంది. ఎంప్లాయ్‌మెంట్ గ్యారంటీ యాక్ట్ ఒక బ్రహత్తరమైన యాక్ట్ సోనియా గాంధీగారు తెచ్చారు. ప్రపంచంలో ఎక్కడా లేని యాక్ట్ వచ్చింది కాబట్టి ఇది సక్రమంగా అమలు జరగడానికి అన్ని పార్టీలు కృషి చేయాలని మనవి చేస్తున్నాను. యాక్ట్ ద్వారా పేద మహిళలు భూస్వాముల బారిన పడకుండా, యాక్ట్ ద్వారా వడ్డీ వ్యాపారుల బారిన పడకుండా కాపాడగలిగే అవకాశం ఉంది. దాని ఇంప్లిమెంటేషన్ కొరకు పార్టీ రహితంగా కృషి చేయాలని కోరుతున్నాను. రైట్ టు ఇన్‌ఫర్మేషన్ యాక్ట్ ఒక అధ్భుతమైన యాక్ట్. ఆ యాక్ట్ ద్వారా ప్రజలకు సమాచార హక్కు కల్పించే విధంగా రాజశేఖర రెడ్డి గారు ఈ ప్రభుత్వానికి కల్పించారు. రాజశేఖర రెడ్డి గారు ఒక వినూత్నమైన కార్యక్రమం తెచ్చి దాని ద్వారా గ్రామాలను అభివృద్ధి చేస్తున్నారు. చంద్రబాబు నాయుడు గారు గతంలో అధికారంలో ఉన్నప్పుడు కొన్ని విషయాలు చెప్పారు. చంద్రబాబు నాయుడు గారంటే నాకు చాలా గౌరవం ఉంది. వారు 10 సంవత్సరాలు రాష్ట్రాన్ని పరిపాలించారు. కాబట్టి ఆయన మీద నాకు చాలా గౌరవం ఉంది. కానీ కొన్ని విషయాలు మాత్రం ఆయన దృష్టికి తెస్తున్నాను. ఆయన కార్మిక సంఘాలు వద్దని చెప్పారు. అధికారంలో ఉన్న కార్మిక సంఘాలు అభివృద్ధికి ఆటంకాలు అని చెప్పారు. ఈరోజు తెలుగునాడు కార్మిక సంఘాలు రివైవ్ చేశారు. విద్యార్థి సంఘాలు వద్దని చెప్పారు. మళ్లీ ఇప్పుడు విద్యార్థి సంఘాలు రివైవ్ చేశారు. చాలా అద్భుతమైన విషయం. నాకు కూడా చాలా ఆశ్చర్యం వేసింది. ఆయన మైండ్‌సెట్ అర్థం చేసుకోవలసిన అవసరం ఉంది. అసలు చైనాలోలాగా ఎన్నికలు లేకపోతే నేను చాలా అభివృద్ధి చేసేవాడిని అని చెబుతున్నారు. ఎన్నికలంటే భయమా? ప్రజాస్వామ్యం అంటే భయమా? ఎన్నికలంటే అంత భయం ఎందుకు? ప్రజాస్వామ్యం పట్ల ఎందుకు అంత నిర్లక్ష్యం? ఈ భారత దేశంలో ఎన్నికల వ్యవస్థ అన్నది ఒక ప్రత్యేకమైన వ్యవస్థ. ఎన్నికల ద్వారా ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించడం అన్నది మన రాజ్యాంగం కలిగించిన హక్కు.. చంద్రబాబు నాయుడు ఏ ఉద్దేశ్యంతో అన్నారో ఆయన మైండ్‌సెట్ ఏమిటో అర్థం చేసుకోవాలి. ఎన్నికలు లేకపోతే చైనాలో లాగా చేస్తాను అన్నారు. అటువంటి ఆలోచన చాలా తప్పు అని సభాముఖంగా తెలియజేస్తున్నాను.

(అంతరాయం)

పార్లమెంట్ ఎలక్షన్స్‌లో మొన్న అసెంబ్లీ ఎలక్షన్స్‌లో మునిసిపల్ ఎలక్షన్స్‌లో, కో ఆపరేటివ్ ఎలక్షన్స్‌లో ప్రజలు రిజెక్ట్ చేశారు. ప్రజల అభిప్రాయాన్ని మనం గుర్తించవలసిన అవసరం ఉంది. రాజశేఖర రెడ్డి గారు అద్భుతమైన కార్యక్రమం తీసుకున్నారు. కొల్లేరు సరస్సు గురించి మనం అందరమూ పుస్తకాలలో చదువుకున్నాము. కానీ కొల్లేరు సరస్సు గురించి, దానిని రివైవ్ చేసే కార్యక్రమం గురించి రాజశేఖర రెడ్డి గారు ఒక అద్భుతమైన కార్యక్రమం తీసుకున్నారు. రాజకీయాలకు అతీతంగా ఉండాలి. ప్రపంచంలో కొల్లేరు సరస్సు మంచి సరస్సుగా ఉండే దానికి మనం అందరమూ కృషి చేయాలని నేను మనవి చేస్తున్నాను.

మ.1.10

అదే విధంగా 5 శాతం మైనారిటీ రిజర్వేషన్స్ విషయంలో కోర్టులో కొంత ఇబ్బంది కలిగినా , ఆ రిజర్వేషన్స్‌ను అమలుపరిచే విధంగా మనం ప్రభుత్వానికి అండగా నిలబడాలని తెలియజేస్తున్నాను.

సునామీ గురించి నా మిత్రుడు చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం యంత్రాంగం మొత్తం అక్కడే వుండి బాధితులను అన్ని విధాలా ఆదుకోవడం జరిగింది. ఇటువంటి మంచి పనులు చేస్తున్న ప్రభుత్వాన్ని మనం బలపరచాలి. నాకు సామెతల మీద పెద్దగా నమ్మకం లేదు. మా పలనాటి గ్రామాల్లో ' మతి కొద్ది గతి ' అంటూ వుంటారు. రాజశేఖర రెడ్డి గారి మతి బాగుంది కాబట్టి, వారి ఆలోచన బాగుంది కాబట్టి ఈ రాష్ట్రంలో చాలా మంచి పనులు జరుగుతున్నాయి. పాడిపంటలు కలుగుతున్నాయి. రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధి జరుగుతోంది.

( హత్యలు, దోపిడీలు జరుగుతున్నాయి అంటూ తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి కామెంట్స్)

అధ్యక్షా, మరొక్క విషయం . ' కాలచక్ర ' అనే అద్భుత కార్యక్రమం నా నియోజకవర్గంలోని అమరావతిలో జరిగింది. దలైలామా గారు, 40 వేల మంది భక్తులు ఆ కార్యక్రమానికి హాజరైనారు. ఒకప్పుడు ఆంధ్రదేశ ం మొత్తం ' బుద్ధం శరణం గచ్ఛామి' అని మారుమ్రోగింది. ప్రపంచం మొత్తం కూడా ' బుద్ధం శరణం గచ్ఛామి' అని మారు మ్రోగిన బౌద్ధ మత మహాసభలు అమరావతిలో జరిగాయి. ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొని దిగ్విజయం చేసింది. సభాముఖంగా ప్రతిపక్షానికి ఒక విజ్ఞప్తి చేస్తున్నాను. పది మంది చక్కగా వుండాలి. పేదవారు గౌరవంగా బ్రతకాలి. పేదవారిని ఆదుకునే విధంగా మంచి పరిపాలనను యిస్తున్న రాజశేఖర రెడ్డి గారికి మనమంతా అండగా వుండాలి. ' బహుజన హితయా, బహుజన సుఖయా ' అనే బుద్ధ ధర్మాన్ని మనమంతా చదువుకొని ఆచరించాలి. మంచి విధానాలను, మంచి ఆలోచనలను సపోర్ట్ చేయాలని, ఆనాడు గౌతమ బుద్ధుడు చెప్పిన ' బహుజన హితయా, బహుజన సుఖయా' అనే బౌద్ధ ధర్మాన్ని ఆచరణలో పెడుతూ రాజశేఖర రెడ్డి గారు పదిమంది బ్రతకాలని, పేదవారు కూడా గౌరవంగా బ్రతకాలని చేస్తున్న ప్రయత్నాన్ని అందరూ గౌరవించాలని కోరుతూ, ప్రతిపక్షాల వారు తమ మైండ్ సెట్ మార్చుకోవాలని విజ్ఞప్తి చేస్తూ , ఈ అవకాశం యిచ్చిన అధ్యక్షుల వారికి ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను.

చైర్మన్: ప్రతిపక్షనాయకులు చంద్రబాబు నాయుడు గారిని మాట్లాడవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ యన్. చంద్రబాబు నాయుడు: అధ్యక్షా,

( అధికార పక్షం నుండి యింటరప్షన్స్ )

అధ్యక్షా, హౌస్‌ను ఆర్డర్‌లో పెడితే మాట్లాడతాను.

చైర్మన్ : రన్నింగ్ కామెంటరీ మా వైపు నుండి కాదు, అటు వైపు నుండి వస్తోంది.

శ్రీ యన్. చంద్రబాబు నాయుడు: మీ వారు, మా వారు అని కాదు హౌస్‌ను ఆర్డర్‌లో పెట్టండి.

చైర్మన్: మీరు ప్రతిపక్ష నాయకుడు కదా. ఆ భావం నాకు లేదు, మీకు వుంటుంది కదా.

శ్రీ యన్. చంద్రబాబు నాయుడు: అధ్యక్షా, గవర్నర్స్ అడ్రెస్ చూసిన తరువాత నాకు ఒక అభిప్రాయం కలుగుతోంది. కాంగ్రెస్ పార్టీకి రెండేళ్ల అనుభవం వచ్చింది. ఈ రెండేళ్లలో ఒక స్పష్టమైన డైరెక్షన్ రాష్ట్రానికి యిస్తారని , అనేక విషయాలు ముందుకు తెస్తారని మేము ఆలోచించాము. కానీ వారి నుండి ఒక డైరెక్షన్ కనబడడం లేదు. అదే మాదిరిగా ఈరోజు తెలుగు జాతి చరిత్ర గురించి చాలా సుదీర్ఘంగా చెప్పారు. రాష్ట్రం మొత్తం మీద ఆందోళన జరుగుతోంది. తెలుగు భాషను ప్రాచీన భాషగా

భారత ప్రభుత్వం గుర్తించాలని రాష్ట్రంలో ఆందోళన జరుగుతూ వుంటే వీరికి అది గుర్తుకు రాలేదు. దీన్ని బట్టి చూస్తే ఈ భాష మీద, తెలుగు జాతి మీద వీరికి ఎంత గౌరవం వుందో అర్థం అవుతోంది.

( తొమ్మిదేళ్ల మీ పరిపాలనలో ఏమి చేశారు అంటూ అధికార పార్టీ సభ్యుల నుండి కామెంట్స్ )

మాట్లాడుతూ వుంటే అడ్డుపడితే ఎలా?

చైర్మన్: మధ్యలో కామెంట్స్ వద్దు, వారిని మాట్లాడనీయండి.

శ్రీ యస్. చంద్రబాబు నాయుడు: ఈనాడు మన నాగరికతను, సంస్కృతిని, మన సాంప్రదాయాలను గుర్తుకు తెచ్చుకోవాలంటే, కాపాడుకోవాలంటే భాష అనేది చాలా ముఖ్యం . ఈనాడు తమిళ భాషను ప్రాచీన భాషగా కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. తెలుగు భాషను ప్రాచీన భాషగా గుర్తించకపోవడం చాలా బాధాకరమైన విషయం . పార్టీలకు అతీతంగా దీనికై మన మందరం పోరాడవలసిన అవసరం వుంది. మరొకసారి ఈ సభ ద్వారా డిమాండ్ చేస్తున్నాను. తెలుగు భాషను ప్రాచీనభాషగా గుర్తించడం కోసం ప్రభుత్వం ఎలాంటి వత్తిడి కేంద్రంపై తెచ్చినా అన్ని విధాల సహకరించడానికి మేము సిద్ధంగా వున్నామని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను.

ప్రభుత్వం 1981 –1991 సంవత్సరాల మధ్య కాలంలో రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని , 1994– 2004 సంవత్సరాల మధ్య కాలంలో రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని కంపేర్ చేస్తూ 1981– 91 మధ్య కాలంలో రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగుందని, 1994–2004 మధ్య కాలంలో రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేదని చెప్పడం జరిగింది. ఒక విధంగా వారి పరిపాలనను వారు కంపేర్ చేసుకోలేక పోయారు. 10 సంవత్సరాల్లో ఏడున్నర సంవత్సరాలు అధికారంలో తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం వుంది. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం వారు, తెలుగుదేశం పార్టీ ప్రభుత్వ హయాంలో అభివృద్ధి జరిగిందని ఒప్పుకోవడం పట్ల మేము గర్వపడుతున్నాము, సంతోషిస్తున్నాము. వాస్తవాలను యిప్పటికైనా రికార్డ్ పరంగా ఒప్పుకున్నందుకు వారిని అభినందిస్తున్నాను. మరొక వైపు 1956లో ఆంధ్ర రాష్ట్రం ఏర్పడినప్పటి నుండి 1991 వరకు విద్యుత్తుకు సంబంధించి 200 మెగావాట్ల నుండి 5500 మెగావాట్ల వరకు విద్యుదుత్పాదన చేసినట్లుగా చెప్పారు. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో ఎంత విద్యుదుత్పత్తి చేశారో, మీరు ఎంత చేశారో ఫిగర్స్ చెబితే యింకా బాగుండేది. ఈనాడు 10,600 మెగావాట్ల విద్యుదుత్పాదన వున్నట్లు ఈ ప్రభుత్వం ఒప్పుకుంటోంది. అందులో సుమారు 5,000 మెగావాట్లు పైన తెలుగుదేశం పార్టీ హయాంలో ఉత్పత్తి చేసినట్లుగా ఒప్పుకున్నందుకు సంతోషం . ఆ విధంగా వాస్తవాలను ఒప్పుకున్నందుకు మేము వారిని అభినందిస్తున్నాము.

అదే విధంగా 1994 – 2004 సంవత్సరాల మధ్య కాలంలో దేశంలో ఎగ్రికల్చర్ కొంత వరకు దెబ్బతిన్నది. దానికి కారణం ప్రగాఢమైన కరువు రావడం . మన రాష్ట్రంలో కూడా కరువు వచ్చింది. అగ్రికల్చర్ అండ్ ఎలీడ్ ఇండస్ట్రీస్ గురించి మాట్లాడుతూ వ్యవసాయానికి అనుబంధంగా వున్న డైరీ, పౌల్ట్రీ, ఫిషరీస్ ఉత్పత్తి 8 శాతం పెరిగిందని ఒప్పుకున్నారు. రాబోయే రోజుల్లో యిదే విధంగా పని చేస్తాము అని చెప్పారు. అదే విధంగా మరొక పక్క గత సంవత్సరపు గవర్నర్స్ అడ్రెస్ చూశాము. బడ్జెట్ చూశాము. రెండేళ్లు, ఐదేళ్లు అంటూ వారు మాట్లాడుతున్నారు. రెండేళ్లు అయిపోయింది. ఇంకా రెండేళ్లలో పూర్తి చేస్తాము అంటూ గవర్నర్స్ అడ్రెస్‌లో మాట్లాడారంటే ఏ రెండు సంవత్సరాలు అని మేము భావించాలి? ప్రతి సారి రెండేళ్లు, ఐదేళ్లు అని కాకుండా ఒక నిర్దిష్ట కార్యక్రమాన్ని గురించి ఈ ప్రభుత్వం ఆలోచించవలసిన అవసరం వుంది.

2005-06 సంవత్సరంలో రు. 15 వేల కోట్ల బడ్జెట్‌తో ప్లాన్ వచ్చింది. ఆ ప్లాన్ హైయెస్ట్ యిన్ ది కంట్రీ అన్నారు. కానీ యింప్లిమెంటేషన్‌లో రు. 1500 కోట్లకు కోత పెట్టారు. సంక్షేమం అంతా కట్ చేసే పరిస్థితికి వచ్చారు. వేసిన ప్లాన్ సక్సెస్ కావడానికి ఏమి చేశారు?

( శ్రీ నాదెండ్ల మనోహర్ అధ్యక్ష స్థానంలో వున్నారు)

ఎంత రిసోర్సెస్ మొబిలైజ్ చేశారు? అది చెబితే బాగుంటుంది కానీ అది చెప్పే పరిస్థితి లేదు. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో జాతీయ స్థాయితో పోల్చినప్పుడు జియస్‌డిపి తగ్గిందని అన్నారు. ఈ సంవత్సరం ఆల్ ఇండియా లెవెల్‌తో మన రాష్ట్ర జియస్‌డిపి కంపేర్ చేస్తే , ఈసారి కూడా తక్కువే వచ్చింది. ఆల్ ఇండియా లెవెల్‌లో ఎస్టిమేట్ 8 శాతం కాగా, మన రాష్ట్ర జియస్‌డిపి 7.16 శాతం వుంది. ఇండస్ట్రీస్‌కి సంబంధించి ఆల్ ఇండియా లెవెల్‌లో వృద్ధి శాతం 8.8 కాగా మన రాష్ట్రంలో 7.25 శాతం వుంది. సేవా రంగంలో ఆల్ ఇండియా లెవెల్‌లో 10 శాతం కాగా మన రాష్ట్రంలో 9.5 శాతం వుంది. ఇవన్నీ మర్చిపోవడం కరెక్ట్ కాదు. అదే విధంగా వీరు అధికారంలో వున్నప్పుడు 1963-1983 మధ్య కాలంలో జియస్‌డిపి 3.23 శాతం వుంది. మరొక వైపు 1983-84, 1988-89 మధ్య కాలంలో తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలో వున్నప్పుడు జియస్‌డిపి 5.23 శాతం వుంది. మరలా మీరు అధికారంలోకి వచ్చిన తరువాత జియస్‌డిపి 4.76 శాతానికి పడిపోయింది. తిరిగి తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోనికి వచ్చిన తరువాత జియస్‌డిపి 5.72 శాతానికి పెరిగింది. ఈ వాస్తవాలన్నింటిని గుర్తు పెట్టుకోకుండా వుండడం సబబు కాదు. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో కరువులు వచ్చినా, వర్షాలు పడకపోయినా, చాలా నష్టపోయినా ఆనాడు గ్రోత్ రేట్ మేగ్జిమం పెరిగింది. మనం రాష్ట్ర భవిష్యత్తును గురించి ఆలోచించాలి. మీ సభ్యులే ఒప్పుకుంటున్నారు, డెవలప్‌మెంటల్ యాక్టివిటీస్ చూసినప్పుడు తెలుగుదేశం ప్రభుత్వంలో చేశారు కాబట్టే యివన్నీ ఈరోజు జరుగుతున్నాయని .
ఎక్కడ చూసినా ఒప్పుకునే పరిస్థితి వచ్చింది.
మ.1.20

పాపం, మీ కేంద్రమంత్రి ఒకరు ప్లీనరీ సమావేశాల కోసం స్టేడియం దగ్గరకు వెళ్లి, ఆ రోజున చంద్రబాబునాయుడుగారు బ్రహ్మాండమైన ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ క్రియేట్ చేయడం వల్ల ఈరోజున మనం ఇక్కడ మీటింగ్ పెట్టుకోగలిగామని అంటే, పాపం మీ మంత్రిగారు బాధపడిపోయి, ఆయన మీద కోప్పడిన విషయం కూడా చూశాము. మీరు ఔనన్నా, కాదన్నా, జమ్ము-కాశ్మీర్ రాష్ట్రానికి చెందిన కాంగ్రెస్ మహిళా ప్రెసిడెంటు అయితే నేను హైదరాబాద్‌కు ముఖ్యంగా రావడానికి ఇక్కడ బాగా అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయి, వాటిని చూడటానికే వచ్చాను అని చెప్పారు. అప్పుడు నేను ఊర్లో లేను. నేను కనుక ఉంటే నన్ను కలిసి స్వయంగా అభినందనలు చెప్పాలనుకొన్నాను అని కూడా ఆమె చెప్పిందట. ఆ విధంగా మీ కాంగ్రెస్ నాయకులు అనుకుంటుంటే, మీరు ఏ విధంగా మాట్లాడుతున్నారో నాకైతే అర్థం కావడం లేదు. ఒక విధంగా చెప్పాలంటే ప్లీనరీ సమావేశాలు పెట్టి తెలుగుదేశం ప్రభుత్వం చేసిన అభివృద్ధి కార్యక్రమాలను ఆల్ ఇండియా లెవల్‌లో కాంగ్రెస్ నాయకులందరికీ చూపించారు. ఒక విధంగా మీరు గవర్నమెంట్ మెషినరీని మిస్‌యూజ్ చేసినా కాని, డెవలప్‌మెంటల్ వర్క్స్‌ను మాత్రం చూపించడం చాలా సంతోషం.

రంగరాజన్ కమిటీ నివేదిక ప్రకారం తలసరి ఆదాయం 2003-04 సం.లో నేషనల్ యావరేజ్ కంటే ఎక్కువగా ఉందని ఒప్పుకున్నారు. దానికి అనేక కారణాలున్నాయి. జనాభా నియంత్రణ చేశాము. డెవలప్‌మెంట్ చేసుకున్నాము. ఓవరాల్‌గా అన్ని విషయాలు చేసుకున్నందు వల్ల ఈ మాదిరిగా వచ్చిందని మీకు తెలియచేసుకుంటున్నాను. వారు కూడా ఒప్పుకోవడం జరిగింది. 2004-05 సంవత్సరానికి బడ్జెట్ నుండి మీరు ఎంత రిలీజ్ చేశారని అడుగుతున్నాను. చివరికి ఇప్పుడు కోత పెట్టారు. ముఖ్యంగా గిరిజన సంక్షేమానికి, మహిళా సంక్షేమానికి బడ్జెట్ నిధుల్లో కోత పెట్టారు. బడ్జెట్‌లో అయితే ఫిగర్ చూపిస్తున్నారు కాని, సంవత్సరం చివరకు వచ్చేసరికి పెట్టేది తక్కువ. అది కూడా మీరు ఇంప్లిమెంట్ చేయడం లేదని తెలియచేసుకుంటున్నాను.

మీరు ఎలక్షన్ మ్యానిఫెస్టోలో ఏమి చెప్పారు? ఎలక్షన్ మ్యానిఫెస్టోను మీరు గుర్తు పెట్టుకున్నారా అని అడుగుతున్నాను. ఒకసారి ప్రజలకు హామీలు ఇచ్చినపుడు, వాటిని ఎంతవరకు అమలు చేశాము, ఎంత వరకు నిలబెట్టుకున్నామో ఆలోచించడం కూడా చాలా ముఖ్యము. మీరు ఆ రోజున చెప్పారు ఆరు నెలల్లో రెండున్నర లక్షల ఉద్యోగాలు ఇస్తామని. అదే మాదిరిగా, మేము అధికారంలోకి వస్తే, ఈ రాష్ట్రంలో ఒక్క రైతు కూడా ఆత్మహత్య చేసుకోడు అన్నారు. ప్రతి రైతును కాపాడతామన్నారు. ఉపన్యాసాలిచ్చారు. ఆత్మహత్యలు ఆగిపోయాయా అని అడుగుతున్నాను. ధరలు తగ్గిస్తామన్నారు. ఒక్కొక్క గ్యాస్ సిలిండర్‌కు రూ.100 సబ్సిడీ ఇస్తామన్నారు. మహిళలకు అయితే లేఖలు కూడా మీరు వ్రాశారు. కాని ఈ రోజు మీరు ఏమి చేశారని అడుగుతున్నాను. రెండుసార్లు ధరలు పెంచారు. ఈరోజు గ్యాస్ దొరికే పరిస్థితి లేదు. ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత ఒక్క అదనపు గ్యాస్ సిలిండర్ కూడా ఇచ్చే పరిస్థితిలో లేరు. పేదవాళ్లకు ఒక బల్బు ఉంటే కరెంట్ ఉచితంగా ఇస్తామని చెప్పారు. ఏమి చేశారు? రైతుకు గిట్టుబాటు ధర కల్పిస్తామన్నారు. ఇవ్వగల్గుతున్నారా అని అడుగుతున్నాను. ఎస్సీ, ఎస్టీ బ్యాక్‌లాగ్ వేకన్సీలన్నింటిని భర్తీ చేస్తామన్నారు. ఎక్కడ భర్తీ చేశారని అడుగుతున్నాను. మీరు ఆలోచించుకోవలసిన అవసరం ఉంది. ప్రతి ఒక్క సంవత్సరం డి.ఎస్.సి.ని విధిగా నిర్వహిస్తామని చెప్పారు. 1989-94 మధ్యలో డిఎస్‌సి ద్వారా ఒక్క ఉద్యోగం కూడా మీరు ఇవ్వలేదు. టిడిపి ప్రభుత్వం వచ్చిన తరువాత సుమారు లక్షా, అరవై వేల టీచర్ల ఉద్యోగాలు ఇచ్చాము. అన్ని ఉద్యోగాలు ఇచ్చిన తరువాత, 2003 డిసెంబరులో అనౌన్స్ చేసిన తరువాత డిఎస్‌సి నోటిఫికేషన్ ఇవ్వడం తప్ప, మీరు కొత్తగా ఎక్కడా ఒక్క ఉద్యోగం ఇవ్వలేదు. ఆ విధంగా డిఎస్‌సిలు కండక్టు చేసి, ఉద్యోగాలు ఇచ్చే పరిస్థితిలో మీరు లేరు. అంతేకాకుండా ఫించన్లు పెంచి, రూ. 225 ఇస్తామన్నారు. ఇప్పుడే మిత్రులు చెప్పారు అన్నీ చేసేశామని, ఇక ఏమీ మిగల్లేదు, గ్రామీణ ప్రాంతాల్లో అన్నీ అయిపోయాయి అని మాట్లాడారు. ఫించన్ల కోసం ఎవరూ ఎక్కడకు వెళ్లక్కర్లేదు, ఎం.ఓ.ల ద్వారా ఇంటికే పంపిస్తామన్నారు. ఇప్పుడు ఎక్కడ ఇస్తున్నారో తెలియని పరిస్థితి ఉందని మీకు తెలియచేసుకుంటున్నాను. ఒకవైపున పేదవాళ్లకు ఎన్నెన్నో హామీలు ఇచ్చారు. మరోవైపున పేద వాళ్లను పూర్తిగా విస్మరించారు. పేదవాడిని గుర్తుపెట్టుకున్న పాపాన పోలేదు. ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత మీరు తీసుకున్న నిర్ణయాలు వల్ల పేద వాళ్ల బ్రతుకు ఇంకా కష్టమయిపోయింది. ఈనాడు సమాజంలో 85 శాతం బడుగు, బలహీనవర్గాల వారే ఉన్నారు. అటువంటి వాళ్లను ఎఫెక్ట్ చేసే విధంగా కేంద్రం గాని, రాష్ట్రం గాని మీరిద్దరూ ఈ 21 నెలల్లో తీసుకున్న నిర్ణయాల వల్ల పేద వాళ్లు చాలా ఇబ్బందులు పడ్డారు. చాలా కష్టాలు పడ్డారు. అయిదు విడతలుగా మీరు పెట్రోలు, డీజిల్ ధరలు పెంచారు. రేపు మళ్లీ పెంచబోతున్నారు. పేదవాళ్ల ఆర్థిక పరిస్థితి అధ్వానం అయ్యే పరిస్థితి వస్తోంది. పెట్రోలు, డీజిల్ ధరలు పెంచడం వల్ల అన్ని విషయాల్లో కూడా వాటి ప్రభావం పడి, ధరలు విపరీతంగా పెరిగిపోయి, విపరీతమైన రీయాక్షన్ గాని, ఒక సైకిల్‌గా గాని అన్ని రంగాల మీద దాని ప్రభావం పడి, పేదవాడు మరింత దెబ్బతినే పరిస్థితి వస్తుంది అని మీకు తెలియచేసుకుంటున్నాను.

ఇంకొక ప్రక్కన చూస్తే, కేంద్రం పెంచిందని చెప్పి, రౌండ్ ఫిగర్ పేరుతో మీరు ఇంకొక రెండు శాతం పెంచి, మరో 200 కోట్ల రూ.ల అదనపు భారాన్ని పేద వాళ్ల మీద మోపారు. ఇటీవల కాలంలో ఆర్టీసి ధరలు పెంచారు. ఆ విధంగా పెంచడం వల్ల 200 కోట్ల రూ.ల భారం మళ్లీ పేద వాళ్ల మీద పడింది. రిజిస్ట్రేషన్ ఛార్జీలు పెంచారు. ఇళ్ల పన్ను పెంచారు. ఇళ్ల మీద తీసుకునే అప్పుల మీద గవర్నమెంట్ ఆఫ్ ఇండియా 0.5 శాతం స్టాంపు డ్యూటీ పెంచింది. ఇళ్ల కోసం అప్పు తీసుకునేది మ్యాగ్జిమమ్ పేద వాళ్లే. ఇక్కడ వ్యాట్ పెట్టారు, అక్కడ సర్వీసు ట్యాక్స్‌లు పెట్టారు. ఎంత దారుణం అంటే అధ్యక్షా, గతంలో సర్వీసు ట్యాక్స్ పేరుతో 8 శాతం పెట్టి, 3 సర్వీసులకే పరిమితం చేస్తే, ఇప్పుడు 120 సర్వీసులకు దానిని విస్తరింపచేశారు. అంటే మంగళిషాపుకు వెళ్లి క్షవరం చేసుకోవాలన్నా, దోభీకి బట్టాలు వేయాలన్నా, టెంట్ హౌజ్‌కు వెళ్లి టెంటు తెచ్చుకోవాలన్నా అన్నిటికి సర్వీసు ట్యాక్స్ విధించబోతున్నారు. దానిని కూడా 10 నుండి 16 శాతం చేయబోతున్నారు. ఆ విధంగా చేయడం వల్ల పేద వాళ్ల కష్టాలు మరింత పెరిగే ప్రమాదం ఉందని, పేదవాడి ఆర్థిక పరిస్థితి దెబ్బతినే పరిస్థితి ఏర్పడుతోందని మీకు తెలియచేసుకుంటున్నాను. ఆ విధంగా చాలా అన్యాయం జరిగే పరిస్థితి ఉందని మీకు తెలియచేసుకుంటున్నాను.

ఈరోజున ఆర్థిక సంస్కరణలు వచ్చాయి. ఆర్థిక సంస్కరణల వల్ల సంపద పెరిగే అవకాశం వచ్చింది. ఆ పెరిగిన సంపద బడుగు, బలహీన వర్గాల వారికి అందించవలసిన అవసరం ఉంది. ప్రతి సంవత్సరం రాష్ట్రంలో గాని, కేంద్రంలో గాని ఆదాయం పెరుగుతున్నది. రిఫామ్స్ వల్ల ఇన్‌ఫర్మేషన్ టెక్నాలజీ, కమ్యూనికేషన్స్, రోడ్లు, మోటారు వెహికల్స్ గాని విపరీతంగా పెరిగే అవకాశం వచ్చింది. ఎకనామిక్ యాక్టివిటీస్ పెరిగాయి. దాని వల్ల ఆదాయం మరింత ఎక్కువుగా వస్తుంది. కాని ఆ ఆదాయాన్ని తీసుకునిపోయి, మనం ఎక్కడ ఖర్చుపెడుతున్నాము? పేదరిక నిర్మూలన చేయడం కోసం, మనం తీసుకునే నిర్ణయాలవల్ల పేద వాళ్లకు ఇబ్బంది లేకుండా చేయడం కోసం మనం చేసిన కార్యక్రమాలు చాలా తక్కువ. కేంద్రం అయితే ఈ సంవత్సరం ఫుడ్ సబ్సిడీ లో నాలుగైదు వేల కోట్ల రూ.లు తగ్గించింది. ఆ విధంగా రాష్ట్రానికి రావలసిన బియ్యాన్ని వారు తగ్గిస్తే, యూనిఫామ్‌గా ఉండాలనే పేరుతో మీరు అయిదు కిలోల బియ్యం తగ్గించారు. ఈరోజున చక్కెర ఇచ్చే పరిసిత్థి లేదు. అదే మాదిరిగా, గ్యాస్ ధరలు పెరిగాయి. గ్యాస్ ధర పెరగడమే కాదు, ఆ గ్యాస్‌ను కూడా అందుబాటులోకి తెచ్చే పరిస్థితి లేదు. గ్యాస్‌కు బదులుగా కిరోసిన్ కొనుకొందామంటే, దానిని బ్లాక్‌మార్కెట్‌లో అమ్మేస్తున్నారు. Consumer కు దొరికే పరిస్థితి లేదు. ఆ విధంగా పేద వాళ్లు కిరోసిన్ ఆయిల్‌కు కూడా నోచుకోకుండా దెబ్బతినే పరిస్థితి వచ్చింది మీకు తెలియచేసుకుంటున్నాను.

ఇక రాష్ట్ర ప్రభుత్వ విషయానికి వస్తే, ఈ యొక్క ఆర్థిక సంస్కరణల సమయంలో పేద వాళ్ల పట్ల అందరం కూడా జాగ్రత్తగా ఉండవలసిన అవసరం ఉంది. మనం రూపొందించే పాలసీలు గాని, మనం ఖర్చు పెట్టే డబ్బు గాని పేద వాళ్లకు అందే పరిస్థితి ఉండాలి. ఆ విధంగా చేయకపోతే, ఆర్థిక సంస్కరణల యొక్క ఫలితాలు పేద వాళ్లకు అందవు. అందువల్ల పేదవాళ్లలో ఒక అసంతృప్తి, frustration వస్తుంది. అది మనకు మంచిది కాదని కూడా మీకు తెలియచేసుకుంటున్నాను.

అధ్యక్షా, ఈ రోజున షెడ్యూల్డు కులాల, జాతుల సంక్షేమానికి వస్తే, ఈనాడు మీరు గొప్పలు చెప్పుకుంటున్నారు. వారికి ఏమి చేశామో ఒకసారి ఆత్మ విమర్శ చేసుకోవలసిన అవసరం ఉంది. ప్లాన్ అలోకేషన్ విషయానికి వస్తే, సాంఘిక సంక్షేమ రంగానికి గత బడ్జెట్‌లో రూ. 371 కోట్లు పెట్టి, ఆర్.ఇ.లో రూ. 284 కోట్లు పెట్టారు. గిరిజన సంక్షేమానికి రూ. 405 కోట్లు పెట్టి, దానిని రూ. 376 కోట్లకు తగ్గించారు. ఆ విధంగా ఎస్సీలో రూ. 87 కోట్లు, గిరిజన సంక్షేమానికి రూ. 29 కోట్ల రూ.లు తగ్గింది. ఆ విధంగా రివైజ్డ్ ఎస్టిమేట్‌లో రూ116 కోట్లు తగ్గింది. అయితే చివరకు వచ్చేసరికి దానికి కూడా కోత పడుతుంది. ఫైనల్‌గా చూస్తే మీరు దానిని కూడా ఖర్చు పెట్టే పరిస్థితిలో లేరు.

పోస్టు మెట్రిక్ స్కాలర్‌షిప్పుల విషయానికి వస్తే, మనకు రూ. 143 కోట్లు రావలసి వస్తే, అది ఇతర రాష్ట్రాలకు తరలిపోయే పరిస్థితి వచ్చింది. 2005-06లో రూ. 309 కోట్లు కేటాయించి, ఇప్పటి వరకు 132 కోట్ల రూపాయలే రిలీజ్ అయింది. ఇంకా రూ. 176 కోట్లు విడుదల చేయవలసిన అవసరం ఉంది. ఆ విధంగా మీరు చూస్తే, పోస్టు మెట్రిక్ స్కాలర్‌షిప్పులకు మీరు ఇంకా రూ.176 కోట్లు రిలీజ్ చేయవలసి ఉండగా, దానిని ఎప్పటిలోగా రిలీజ్ చేస్తారని అడుగుతున్నాను.
మ.1.30

ఇది కూడా కావాలని ఇవ్వలేకపోతున్నారు. ఆ విధంగా పేద వాళ్లు చాలా ఇబ్బంది పడుతున్నారు.

ఇంకో పక్క సెంట్రల్లీ స్పాన్సర్డ్ ప్రోగ్రామ్స్‌కి రూ.175 కోట్లు రావలసి ఉండగా రూ.31 కోట్లు మాత్రమే వచ్చాయి. ఇవన్నీ న్యూస్‌పేపర్లలో వచ్చాయి. కాని ఇన్‌ఫర్మేషను చూస్తే, మనకు రావలసిన నిధులు వేరే రాష్ట్రాలకు తరలించారని చెబుతున్నారు. దాని మీద మీరు ఎలాంటి జాగ్రతలు తీసుకున్నారు?

ఇంకో పక్క 2005-06 ప్లాను గాని, నాన్ ప్లాను గాని రూ.111 కోట్లు రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వవలసి వస్తే ఇప్పటికి రిలీజు చేసింది రూ.16 కోట్ల 37 లక్షలు. ఇంకా రూ.96 కోట్ల 53 లక్షలు రిలీజు చేయాలి. లబ్ధిదారుల్ని చూస్తే రూ. 238 కోట్ల కి యాక్షను ప్లాను తయారు చేశారు, ఎస్సి కార్పొరేషను ద్వారా. ఒక లక్షా 54 వేల 650 మందికి లబ్ధి చేకూరవలసి వస్తే మీరు 73 వేల 111 మందికి ఖర్చు చేసింది రూ.99 కోట్లు.

ఆ రోజు లెదర్ పార్కు్స కోసం పేదలు, షెడ్యూల్డు కులాల వారి కోసం క్రియేట్ చేస్తే ఉపాధి అవకాశాలు వస్తాయని 94 లెదర్ పార్కుల్ని క్రియేట్ చేయడం జరిగింది. 73 మినీ, 15 మీడియం, 6 మెగా పార్కుల్ని క్రియేట్ చేస్తే ఈ రోజు ఫాలోఅప్ చేసే పరిస్థితిలో లేరు. దాని వల్ల 7 లక్షల 40 వేల మందికి ఉపాధి అవకాశాలు వచ్చే అవకాశం ఉంది. నేను అడుగుతున్నాను, నేను డెవలప్‌మెంటుకి అడ్డంకి కాదు, ఎవరైనా ప్రైవేటు వ్యక్తి వస్తే, ప్రభుత్వం ఆలోచించుకోవాలి. ఒక ఇన్ఫర్మేషను టెక్నాలజీ కంపెనీకో, సాఫ్ట్‌వేర్ ఇండస్ట్రీయో వస్తే వందల వేల కోట్ల రూపాయల రాయితీలు ఇస్తున్నారు. ఇవ్వాలి. పోటీ ప్రపంచంలో పోతున్నాము. ట్రాన్స్‌పరెంట్‌గా చేస్తే అబ్జెక్షను లేదు. షెడ్యూల్డు కులాలు, షెడ్యూల్డు తెగలు రూ.200 కోట్లు బకాయిలు ఉంటే, కరువులో అవస్థలు పడుతూవుంటే మాఫీ చేయడానికి క్యాబినెట్‌లో డెసిషన్ తీసుకుంటే, తిరిగి వాళ్ల ముక్కు పిండి వసూలు చేశారంటే, షెడ్యూల్డు కులాలు, తెగులు, పేదల పట్ల మీకు ఎంత అభిమానం ఉందో తెలుస్తోంది.

ఈ రోజు ఇందిరమ్మ పాలన తెస్తామంటున్నారు. అన్ని న్యూస్‌పేపర్లలో దారుణంగా ఆర్టికల్సు వస్తున్నాయి. సంక్షేమ పద్దుల్లో అన్నీ కోతలే. ఒక జీవో ఇష్యూ చేశారు ఇటీవల. ఆ జీవోలో ఎస్సి ఫైనాన్స్ కార్పొరేషనులో ఉండే డబ్బును ఎమ్మెల్యే కానిస్టిట్యూషన్ ఫండ్‌కి డైవర్టు చేశారు. అలా ఇవ్వాలనుకుంటే మేము అపోజ్ చేశాము. మీరు ఇవ్వాలనుకున్నారు. ఈ రోజు పార్లమెంటు మెంబర్సును చూశాము. ఎమ్మెల్యేలు పనులు ఇస్తున్నారు. వాటిలో అవకతవకల పాలై కొంతమందికి మెంబరుషిప్ పోయే పరిస్థితి వచ్చింది. మీరు కూడా అపోజిషన్లో ఉండి ఎన్నో సార్లు డిమాండు చేశారు. ఆ రోజు మేము ఇవ్వలేదు. చాలా స్పష్టంగా చెప్పాము. సిద్ధాంతపరంగా వ్యతిరేకిస్తున్నామని, మేము ఇవ్వలేమని చెప్పాము. మీరు ఇవ్వాలనుకున్నారు, ఇచ్చారు. ఎస్సి ఫైనాన్స్ కార్పొరేషన్ నుంచి మీరు డైవర్టు చేసి, సుమారు రూ.36 కోట్ల 87 లక్షలు డైవర్టు చేశారు. ఆ విధంగా చేసి, ఇక్కడా అక్కడా పూల్ చేసి, కానిస్టిట్యూషన్ డెవలప్‌మెంట్ ఫండ్‌కి ఇచ్చారు తప్ప ఇంకొకటి కాదు. దళితుల సొమ్ము ఎమ్మెల్యేలకు ఇచ్చారు. ఈ విధంగా చేసి ప్రజలకు ఏం సమాధానం చెబుతారు? ఎందుకు డైవర్టు చేయాల్సివచ్చింది? నేరుగా ఎందుకు ఇవ్వలేకపోయారు? అన్నీ ఆలోచించవలసిన అవసరం ఉందని డిమాండు చేస్తున్నాము.

ఈ రోజు విద్య పైన కాన్‌సెంట్రేషన్ పోయింది. 21వ శతాబ్దంలో మనం ఉన్నాం. రాబోయే రోజులలో చదువుకుంటే వారికి భవిష్యత్తు ఉంటుంది. డబ్బున్నవాళ్లే బాగా చదువుకుంటున్నారు. పేదవాళ్లు చదువుకోలేకపోతున్నారు. ప్రభుత్వం ఎడ్యుకేషను పైన శ్రద్ధ చూపించడం లేదు. ముఖ్యంగా షెడ్యూల్డు కులాలు గాని, తెగలు గాని, వెనుకబడిన వర్గాల వారి పిల్లల పైన పూర్తిగా అశ్రద్ధ చూపిస్తున్నారు. దీని వల్ల రాబోయే రోజులలో ఎప్పటికీ వారు పేదరికంలో ఉండే పరిస్థితి. ఈ రాష్ట్రంలో మొట్టమొదటిసారిగా రెసిడెన్షియల్ స్కూల్సు పెట్టింది, ఆ రోజు తెలుగుదేశం ప్రభుత్వమే. తర్వాత మీరు యాడ్ చేశారు. కాని కాన్సెప్ట్ ఎన్.టి.రామారావు గారు తీసుకువచ్చారు. వారొకటే ఆలోచించారు. ఈ దేశంలో పేద వాళ్లు చదువుకుంటే, సమాన అవకాశాలు వస్తే, డబ్బులు ఉంటే వాళ్లు బాగా చదువుకుంటారనే ఉద్దేశ్యంతో రెసిడెన్షియల్ స్కూల్సు పెట్టారు. ఎప్పటికప్పుడు ఎస్సి వెల్ఫేర్, ఎస్టి వెల్ఫేర్, బిసి వెల్ఫేర్ హాస్టలు, రెసిడెన్షియల్ స్కూల్సును మానిటర్ చేశాము. చాలా శ్రద్ధ చూపించాము. దాని వల్ల పర్సంటేజ్ బాగా పెరిగింది. ఈ సంవత్సరం చూస్తే, మళ్లీ డ్రాప్ అయింది. ఆ రోజు 2003-04లో రాష్ట్రం సగటు 80.4 శాతం ఉంటే 72 శాతానికి పడిపోయింది. ఎస్టి వెల్ఫేర్‌లో రెసిడెన్షియల్‌లో 20 శాతం పడిపోయింది. హాస్టల్సులో 15 శాతం పడిపోయింది. ఎస్సి వెల్ఫేర్ హాస్టల్సులో 11 శాతం పడిపోయింది. ట్యూషన్లు పెట్టించడం లేదు. స్పెషల్ కాన్సెంట్రేషన్ లేదు. చాలా దారుణంగా బాధలు పడే పరిస్థితి.

ఇటీవల ఎస్‌సి, ఎస్‌టి పిల్లల హాస్టల్సులో చాలామంది చనిపోవడం జరిగింది. 114 మంది చనిపోయారు. పేర్లున్నాయి. 6 మంది ఆత్మహత్యలు చేసుకున్నారు. వార్డెన్ల బాధలు పడలేక, తిండి సరిగా లేక చనిపోయారు. చదువుకుంటున్న పిల్లలు ఆత్మహత్యలు చేసుకుంటున్నారంటే ఎంత దారుణంగా ఉందో ఆలోచించుకోవాలి.

మొన్న నేనొకసారి ఆదిలాబాదు జిల్లాకు పోతే, అనాధ ట్రైబ్ పిల్లలు వచ్చి మాకు తల్లిదండ్రులు లేరని అంటే ఆ రోజు వాళ్లందరినీ బ్రిడ్జ్ స్కూలుకు పంపించి, చదువుకున్న తర్వాత రెసిడెన్షియల్ స్కూలుకు పంపించాలని 'మమత' ప్రోగ్రాం కింద కార్యక్రమం పెట్టి రూ.25 వేలు డిపాజిట్ చేసి, ఈ డబ్బును భవిష్యత్తులో ఖర్చు చేసుకోండి, ఎవరూ లేకపోయినా ఫరవాలేదు అని ధైర్యం చెబితే, మొన్న అక్కడి ప్రిన్సిపల్ చాలా అసభ్యంగా ప్రవర్తించారు. వాళ్లు అడిగినందుకు బయటకు పంపించారు. They are all on the roads. ఈ రోజు ఈ ప్రభుత్వంలో షెడ్యూల్డు కులాలు, జాతులకు తగిన న్యాయం జరిగే పరిస్థితి లేదు. బాధ పడే వారి మీద కాన్‌సెంట్రేషను చేయలేకపోతున్నారు. ఆ విధంగా చాలా ఇబ్బందులు వస్తున్నాయి.

ఈ రోజు వెనుకబడిన వర్గాలు చూస్తే ఈ ప్రభుత్వం వచ్చేక బడ్జెట్ పూర్తిగా తగ్గిపోయింది. 2003-04లో రూ.348 కోట్ల బడ్జెట్ కేటాయించగా 2004-05లో రూ.265కు తగ్గించారు. ఈ రోజుల్లో బడ్జెట్ పెరుగుతోంది. ఆ విధంగా ఎక్కువ డబ్బులు ఖర్చు చేసినపుడు ప్లాను గాని, నాన్ ప్లాను గాని ప్రపోర్షనేట్‌గా పేదవాళ్లపై ఖర్చు చేయాలి. ఆ విధంగా చేయాల్సిఉండగా బిసి, ఎస్‌సి, ఎస్‌టి వెల్ఫేర్‌ల మీద ఎలా తగ్గిస్తారు? ఈ రోజు ముఖ్యమంత్రి గారు ఒప్పుకున్నారు. నేను కూడా చూశాను, చాలా తగ్గిపోయింది, వచ్చే సంవత్సరం పెంచుతామని. ముఖ్యమంత్రి గారు, గవర్నమెంటు అనుకుంటే మీరు అనుకున్న ప్రకారం పద్దులు ఎక్కడ అవసరమైతే అక్కడ పెట్టే పరిస్థితి. 2005-06 లో రూ.300 కోట్లు పెట్టి, దానిలో ఇంతవరకూ ఎంత రిలీజ్ చేస్తారో తెలియదు. పేదవాళ్లు చదువులో పోస్టుమెట్రిక్ స్కాలర్‌షిప్పులు, ఫీజ్ రీయింబర్స్‌మెంటు, బిసి హాస్టల్స్ డైట్ చార్జెస్ కు రూ.113 కోట్లు కావాలి. ఈ రోజు వాళ్లు రోడ్డు మీద పడ్డారు. వెనుకబడిన తరగతుల విద్యార్థులు ఆందోళన చేసినా పట్టించుకునే పరిస్థితి లేదు. దీని పైన మీరు రూ.33 కోట్లు ఇచ్చారు. రూ.15 కోట్లు పోస్ట్‌మెట్రిక్ స్కాలర్‌షిప్పులు, ఫీజ్ రీయింబర్సుమెంటుకు రూ.18 కోట్లు ఇచ్చారు. నేను అడుగుతున్నాను, వీళ్లు ఎక్కడికి పోవాలి? సుమారు రూ.85 కోట్లు కావాలి. చాలా కాలేజీలలో ప్రిన్సిపాల్సు పిలిచి టి.సి.లు ఇచ్చి పంపేస్తున్నారు. కాని ఈ ప్రభుత్వానికి ఏ మాత్రం కనికరం వచ్చినట్లు లేదు. నేను డిమాండు చేస్తున్నాను, ఎన్నో కన్సెషన్సు ఇస్తున్నారు. సంవత్సరం మధ్యలో ఇస్తున్నారు. ఎప్పుడు కావాలంటే అప్పుడిస్తున్నారు. కాని కొన్ని ప్రభుత్వ భూములైతే కోట్ల రూపాయల విలువైన వాటిని కొంతమందికి ఇళ్లు కట్టుకోడానికి ఇస్తున్నారు. అటువంటివి ఒకటి రెండు చూసుకున్నా వాళ్లకు రావడం కష్టం కాదు. ఆలోచించుకోవలసిన అవసరం ఉంది. జీవోఎంఎస్ 23 ఇచ్చారు. దానిలో మళ్లీ అన్ని కులాలను సమీక్ష చేస్తున్నారు. సమీక్ష చేసి, ఒకళ్లు ఆర్థికంగా సామాజికంగా ముందుకు వస్తే, ఓ.సి.కులాల జాబితాలో తేవడానికి ఆలోచిస్తున్నారు.

మ . 1 . 40

ఈ విషయం చాలా స్పష్టంగా చెప్పాము . ఎన్నిసార్లు చెప్పినా అదే విధంగా ముందుకు పోతున్నారు తప్ప ఏ మాత్రం కన్సిడర్ చేయడంలేదు . ఆదరణ రద్దు చేసి రాజీవ్ అభ్యుదయ పథకం పెట్టారు . దానికి ఏమన్నా ఇచ్చారా ? పెద్దగా ఇవ్వలేదు . ఏదో మాట్లాడుతున్నారు . 767 జివో ఇచ్చారు . ట్యాడీ ట్యాపర్స్ గురించి గవర్నర్స్ అడ్రస్‌లో చెప్పారు . 50 కిలోమీటర్ల పరిదిలో తాడిచెట్లు లేకపోతే సొసైటీలు రద్దుచేయడానికి జివో ఇచ్చారు . దీనివలన హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల్లో 150 సొసైటీలు రద్దు అయ్యాయి . 11 వందల షాపులు మూత పడ్డాయి . మీరు ఎంతోమందికి కన్సెషన్స్ ఇస్తున్నారు . హోటల్స్‌కు, హౌసింగ్ కాలనీలకు, గవర్నమెంట్ భూమి ప్రైవేటు వారికి ఇచ్చి ఇండ్లు కట్టిస్తున్నారు పేదవారు, తరతరాలుగా చేతివృత్తి మీద ఆధారపడిన వారిని దెబ్బతీసేవిధంగా ఈ జివో ఇచ్చారు . దీనివలన ఒక్క హైదరాబాద్‌లోనే 15 మంది ఆత్మ

హత్య చేసుకున్నారు .దీనిని ప్రభుత్వం పట్టించుకునే పరిస్థితిలో లేదు . ఇది చాలా దారుణం . చేనేత కార్మికుల విషయం ఉదయం మాట్లాడాము . మీరు హై పవర్ కమిటీ వేసి మంత్రిగారి అబ్జర్వేషన్‌లో పెట్టారు . దానికి ఏమి చేశారు ? 2004 , ఆగస్టులో ఒక జివో ఇచ్చి అందులో ఎవరన్నా ఆత్మహత్యలు చేసుకున్న వారి కుటుంబాలకు 1 లక్ష 50 వేలు ఇస్తామని ఇవ్వకుండా చేసి నిన్న పేపర్లో వస్తే తిరిగి అప్పటి నుండి ఇప్పటివరకు అందరికీ 1 లక్ష 50 వేలు ఇస్తామని అన్నారు . దీనికి నిర్దిష్టమైన కార్యక్రమం తీసుకోలేదు . రాష్ట్రంలో చేనేత కార్మికులు చాలా అవస్థలలో ఉన్నారు . వారు ఉత్పత్తిచేసిన బట్టలు కొనే నాథుడు లేడు . ఇంకొక వైపు ఆప్కో సేల్స్ పడిపోయింది . కోపరేటివ్ గాని, అవుట్‌సైడ్ కోపరేటివ్ గానీ చాలామంది ఉండే పరిస్థితి వస్తుంది . వీరిని ఆదుకోవలసిన అవసరం ఉంది . ఆ రోజు మీరు ఇచ్చిన ప్యాకేజ్ పైన కూడా చాలామంది అయిష్టంగా ఉన్నారు . మీరు ఇచ్చిన దాంట్లో డైరెక్ట్‌గా చేనేత కార్మికులకు లాభం జరగదు . చేనేత కార్మికులను ఆదుకోడానికి, వారి వృత్తిని కాపాడడానికి శాఖాపరమైన 16 సంస్కరణలు వచ్చాయి . వాటివలన చేనేత కార్మికులకు అభివృద్ధి జరుగుతుందని అనుకొంటాము . కానీ మారుమూల ప్రాంతాలలో ఉండే చేనేత కార్మికులు అర్థాకలితో, ఆకలి చావులు, ఆత్మహత్యలు చేసుకోవడం, ఆ ఫిగర్స్ కూడా వచ్చాయి . ఇప్పుడు కూడా ఆకలిచావులు చావడం చాలా దారుణం అని మనవిచేస్తున్నాను . ఎన్నికలకు ముందు చాలా ఉపన్యాసాలు ఇచ్చారు . కాని అవి ఇంకా ఎక్కువ అయ్యాయి . అదేవిధంగా హామీలు ఇచ్చారు . పూరూరా చెప్పారు . ఎక్కడా చేనేత కార్మికులకు ఏ సమస్య ఉండదు అన్ని సమస్యలు పరిష్కారం చేస్తాము మీరు వోటు వేస్తే అన్ని పనులు ఐపోతాయని అన్నారు . వాళ్లకు ఏ పని కాలేదుగానీ మీకు మాత్రం అన్ని పనులు ఐపోతున్నాయి, అందరూ ఆనందంగా ఉన్నారు . ఆ రోజు నేత బజార్లు పెట్టాము . ప్రభుత్వాన్ని నేను కావాలని విమర్శించడంలేదు . దీనిపై మనం అంతా ఆలోచించాల్సిన అవసరం ఉంది . సమాజంలో ఆర్థిక సంస్కరణల ఫలితాలు పేదవారికి వెళ్లవలసిన అవసరం ఉంది . రైతులకు వెళ్లవలసిన అవసరం ఉంది . దీనిపై మనమంతా ఆలోచించాల్సిన అవసరం ఉంది . వారికి వెళ్లకుండా మనం మాట్లాడితే " రిఫాంస్ ఈజ్ హ్యూమన్ ఫేస్ " అని చాలావరకు సబ్సిడీలు పెట్టాము . మీరు వచ్చిన తరువాత వాటిని గురించి ప్రస్తావించారా ? ఇది కరక్టు కాదు . ఆలోచించాల్సిన అవసరం ఉంది . చేనేత కార్మికులకు నేత బజార్లు పెడితే ఆదరణ లేకుండా పోయిన పరిస్థితి ఉంది .

గొర్రెల కాపరుల విషయం ఈ ప్రభుత్వానికి పట్టదా ? ఇటీవల వర్షాలు పడ్డాయి . పచ్చిక బాగా వచ్చిన దానివలన గొర్రెలకు కొన్ని వ్యాధులు వచ్చే అవకాశం ఉంది . వెంటనే వాటికి వ్యాక్సినేషన్ ఇస్తే చాలావరకు కాపాడుకునే వాళ్లు . 12 లక్షల గొర్రెలు ఈ వ్యాధివలన చనిపోయాయి అంటే ప్రభుత్వం ఏ మాత్రం శ్రద్ధ చూపించింది ? వారికి కనీసం కొంతైనా రిలీఫ్ ఇచ్చి ఉంటే వారు బాగుపడే వారు . గొర్రెలు చనిపోయిన తరువాత ఆత్మహత్యలు చేసుకున్న పరిస్థితి ఉంది . చేతివృత్తుల వారు వృత్తిపరంగా ట్రేడిషనల్‌గా వస్తున్నారు . వాటిని గౌరవించడమే కాకుండా వారికి ఏమి చేయగలుగుతారో ఆలోచించాల్సిన అవసరం ఉంది . మేము మూడు నెలలకు ఒకసారి డీ వామింగ్ ఇచ్చాము . ఆధునిక పరికరాలు పంపిణీ చేశాము . ఆస్థి కొనాలంటే ఆర్థిక సహాయం చేసే పద్ధతి పెట్టాము . వీటిని ఇంకా ఇంప్రూవ్ చేయండి . బాగా చేయండి గానీ ఉన్నదానిని తీసివేసి, ఏదీ చేయకుండా ఉండే పద్ధతి మంచిది కాదని తెలియజేస్తున్నాను .

మత్స్యకారుల విషయం చూస్తే మొన్న సునామీ వచ్చింది . మీరు రెవ్యూ చేశారా ? వచ్చిన తరువాత మనకు డొనేషన్స్ బాగానే వచ్చాయి . భారతప్రభుత్వం నుండి కూడా డబ్బులు వచ్చాయి . వాటిని ఉపయోగించి రిహాబిలిటేట్ చేయాలి కానీ ప్రాపర్‌గా చేయలేకపోయారు . వడ్డెర, ఉప్పరి కులాల వారు మట్టిపని చేసకుంటారు . అలాంటి వారికి పని కల్పించామా ? రజకులు, వడ్రంగులు చాలామంది ఉనారు . వారికొరకు ఈ ప్రభుత్వం ఏదైనా నిర్దిష్టమైన కార్యక్రమం తీసుకున్నారా ? సమాజంలో 50 శాతం వెనుకబడిన వర్గాలు ఉన్నాయి . వారికి సామాజిక న్యాయం చేయాలి . ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా వెనుకబడ్డారు . బడుగు బలహీన వర్గాలను రాజకీయంగా పైకి తేవడానికి అధికారంలో

భాగస్వాములను చేయడం, ఆర్థిక కార్యక్రమాలు చేపడితే తప్ప ఇవన్నీ సాధ్యం కావు . ఈ ప్రభుత్వం వాటిని విస్మరిస్తున్నారు . అదే చెప్పాల్సిన అవసరం ఉందని రిమైండ్ చేస్తున్నాను .

మైనారిటీస్ విషయంలో చూస్తే, ఈ ప్రభుత్వం గవర్నర్స్ అడ్రస్‌లో కూడా ఎవరెవరిని ఎక్కడకు తెచ్చారో చూస్తే ఈ ప్రభుత్వానికి ఎవరిపైన ఎంత శ్రద్ధ వుందో దేనిపైన ఎక్కువ కాన్‌సన్‌ట్రేషన్ ఉందో అర్థం అవుతుంది . మైనారిటీ సంక్షేమానికి బడ్జెట్ ఒకసారి చూస్తే 2003-04 లో రు . 63 కోట్లు ఖర్చుచేస్తే, 2004-05 లో రు . 38 కోట్లకు తగ్గించారు . 2005-06 లో కూడా తగ్గించి కేవలం రు . 49 కోట్లు పెట్టారు . ఇది ఏ విధంగా ఇంప్లిమెంట్ అవుతుందో చూస్తే 4వ క్వార్టరులో ఖర్చుపెట్టారు, సరిగా ఇంప్లిమెంట్ కాలేదు . ఆ విధంగా మొత్తం బడ్జెట్ దెబ్బతీసే పరిస్థితి వచ్చింది . 5 శాతం రిజర్వేషన్ పెట్టారు . ఎట్టి పరిస్థితులలోను ఈ 5 శాతం అమలుచేస్తామని స్పష్టంగా చెప్పారు . మాదిగ దండోర కృష్ణ మాదిగగారు ఆందోళన చేసి ప్రభుత్వానికి అల్టిమేటం ఇచ్చారు . మీరు మా డిమాండ్స్‌కు ప్రాముఖ్యత ఇవ్వకపోతే మేము ప్లీనరీ జరగనివ్వము అంటే, దానిపై స్పందించి సోనియా గాంధీగారితో మాట్లాడి ఈ సమస్య పరిష్కారం చేస్తాము, కానిస్టిట్యూషనల్ ఎమెండ్‌మెంట్ చేస్తామని అన్నారు . ముస్లింలకు 5 శాతం రిజర్వేషన్ పెట్టి హైకోర్టు కొట్టివేసిన తరువాత కానిస్టిట్యూషనల్ ఎమెండ్‌మెంట్ తేవాలంటే ప్లీనరీలో ఎందుకు చర్చించలేదు . మీకు చిత్తశుద్ధి ఉంటే పాలసీ పెట్టి ఎందుకు ఆల్ ఇండియా లెవెల్లో ఇంప్లిమెంటేషన్ చేయలేకపోయారు ? కానిస్టిట్యూషనల్ ఎమెండ్‌మెంట్‌కు ఎందుకు ప్రయత్నం చేయలేకపోయారని అడుగుతున్నాను . ఇది మోసం కాదా ? ఇంత పెద్ద సమస్యను పెట్టుకుని జాతీయ , మీ నాయకత్వాన్ని కన్విన్స్ చేసి జాతీయ సమస్యగా తేలేకపోతే ఏ విధంగా చేస్తారో చెప్పాల్సిన అవసరం ఉంది . ఎలక్షన్ మా న్యానిఫెస్టోలో పెట్టారు . అక్కడ పదే పదే చెప్పారు . బయట చెప్పారు . ఇది ఒక ఆదర్శం అన్నారు . మేము కూడా సపోర్ట్ చేశాము . చేసిన తరువాత అమలు చేయాల్సిన బాధ్యత మీపైన ఉంది . మీరు ఎమెండ్‌మెంట్ తేవడానికి ఎందుకు ప్రయత్నం చేయలేదు, చెప్పాలని కోరుతున్నాను .

వక్ఫ్ ప్రాపర్టీస్ చాలా దారుణంగా అన్యాక్రాంతం అవుతున్నాయి . ప్రభుత్వం భాగస్వామి అవుతోంది . విజయవాడలో చూస్తే 40 ఎకరాల భూమి సుమారు రు . 40 కోట్ల విలువచేసేదానిని రు . 2 కోట్లకు అమ్మివేశారు . మీరు కనీసం డబ్బులు ఇవ్వకపోతే పోయారు . ఆస్థులను కాపాడితే డబ్బులు వచ్చే పరిస్థితి ఉంది . కొన్ని వనరులు దాని ద్వారా వస్తాయి . అది కూడా చేసే పరిస్థితి లేదు . ఆ విధంగా దారుణంగా జరుగుతోంది . హైకోర్టు కూడా ఆ విధంగా ఎందుకు చేశారని తప్పు పట్టింది . దీంటో ఎవరెవరి చేతులకు ముట్టాయో, దానిపై గవర్నమెంట్ ఏమి చేసిది అని హైకోర్టు మిమ్ములను ప్రశ్నించే పరిస్థితి చేశారంటే ఏ విధంగా ఉందో ఆలోచించుకోవాలి . మైనారిటీలకు పెట్టిన కార్యక్రమాలు అన్నీ డైల్యూట్ అయ్యే పరిస్థితి వస్తున్నది . ప్రభుత్వ ఎక్కువ పేదవాడి గురించి ఆలోచించడంతో పాటు రైతులపై ఎక్కువ కాన్‌సన్‌ట్రేట్ చేయాలి . మహిళలకు ఎన్ని చెప్పారు ? డ్వాక్రా సంఘాలు ఉంటే అవి టిడిపితో వున్నాయనే ఉద్దేశ్యంతో లెటర్లు రాశారు . రు.100 లు గ్యాస్ సిలెండరుకు కన్సెషన్, పావలా వడ్డీ రివాల్వింగ్ ఫండ్ , గ్యాస్ కనెక్షన్లు ఇస్తామని అన్నారు . మీరు ఎన్ని మాటలు చెప్పారు ? ఆ మాటలు ఏమయ్యాయి ? ఎక్కడ ఎవరికి ఇచ్చారో మీరు చెప్పాల్సిన అవసరం ఉంది .

మ.1.50

పావలా వడ్డీకి రుణాలను ఎన్ని లక్షల మందికి ఇచ్చారో, ఆర్థికంగా ఎంతమందిని పైకి తీసుకువచ్చారో రివాల్వింగ్ ఫండ్ ఎంతమందికి ఇచ్చారో, పెన్షన్లు ఎంతమందికి ఇచ్చారో చెప్పాలని కోరుతున్నారు. మీరు ఇవన్నీ చేయకుండా ఆల్‌రెడీ ఇస్తున్న బియ్యాన్ని కూడా 5 కె.జి.లు తగ్గించే పరిస్థితికి వచ్చారంటే, దానినిబట్టే అర్థమవుతోంది. ఆ విధంగా మాటలు చెప్పారు. ఆ రోజు ఊరూరా తిరిగి మద్య నిషేధం గురించి చెప్పారు. మద్య నిషేధం చాలా సమస్యాత్మకంగా వుంది, మహిళలు ఆర్థికంగా

చితికిపోతున్నారు, మగవారు బానిసలైపోతున్నారు, తెలుగుదేశం వారైతే పసి పిల్లలకు నోట్లో గొట్టాలు పెట్టి త్రాగించే సరిస్థితి వస్తుంది, ఆల్‌రెడీ వచ్చేసింది, ఇది చాలా దారుణమని మాట్లాడిన రోశయ్య గారు ఆర్థిక శాఖా మంత్రి అయిన తరువాత ఎంతెంత డబ్బులు కావాలో ఆలోచిస్తున్నారు. మీరు బెల్ట్ షాపులు ఇస్తారో, బార్లు ఇస్తారో తెలియదు, మాకు కావలసిందల్లా డబ్బులు మాత్రమే అనే పరిస్థితి వచ్చిందంటే చాలా దారుణమని మీకు తెలియజేసుకుంటున్నాను.

మద్యం షాపులు కూడా వేలం ద్వారా లైసెన్సులు ఇచ్చే పరిస్థితి వుంటే కోర్టు కూడా దానిని తప్పు పట్టే పరిస్థితి వచ్చింది. ధరలు విపరీతంగా పెంచడం జరిగింది. వీరికి కావలసింది డబ్బులు తప్ప మరొకటి కాదనే పరిస్థితిలో డబ్బుల కోసం ముందుకు పోవడం జరుగుతోంది. ఎక్కడ చూసినా సెకండ్స్ కూడా విపరీతంగా అమ్మే పరిస్థితి వస్తోంది. కనీసం కల్లు గీసుకునే గీత కార్మికులకు కూడా న్యాయం చేయకుండా వారిని కూడా దెబ్బ తీసారు. ఒక పద్ధతి ప్రకారం కార్యక్రమాలను చేసే పరిస్థితి లేదు. ఇది చాలా దారుణమైన విషయం.

ఇంకొక ప్రక్క నిరుద్యోగ సమస్య. ఆ రోజు ప్రతి ఒక్క ఊర్లో చెప్పారు, చాలా అన్యాయం జరిగిపోతోంది, ఉద్యోగాలు పోతున్నాయి, కొత్త ఉద్యోగాలు రావడం లేదు, నేను వస్తే అన్ని ఉద్యోగాలు ఇస్తానని చెప్పారు. ఇప్పుడు గవర్నమెంట్‌లో 1.67 లక్షల ఉద్యోగాలు వున్నాయి. మీరు ప్రభుత్వంలోకి వచ్చిన వెంటనే 2.50 లక్షల ఉద్యోగాలు ఇస్తామని అన్నారు. కాని నేటి వరకూ ఇవ్వలేదు. మీరు ఉన్న ఉద్యోగాలు తీసేసారే తప్ప కొత్తగా ఎవ్వరికీ ఇవ్వలేదు. ఎస్.సి.., ఎస్.టి.లకు సంబంధించిన 50,000 ఉద్యోగాలు, వెనుకబడిన తరగతుల వారికి సంబంధించినవి 70,000 ఉద్యోగాలు ఖాళీగా వుంటే మేము వచ్చిన 3 నెలల లోపల భర్తీ చేస్తామని చెప్పారు. కాని మీరు వచ్చి 21 నెలలు అయింది కాని ఎక్కడా ఆ పోస్టులను నింపిన పాపాన పోలేదు.

ఆ రోజున తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో అనేక విధాలుగా ఉద్యోగావకాశాలు కల్పిస్తూ వుంటే, మీరు దానిని విమర్శించారు. గవర్నమెంట్‌లో ఉద్యోగాలు ఇచ్చినప్పటికీ, దానిని సరిగా చెప్పకుండా, కావాలని విమర్శించిన మీరు ఈ రోజు ఉద్యోగాలు ఇచ్చే పరిస్థితి లేదు. గ్రూప్ 1, 2 ఉద్యోగాలు, జూనియర్ లెక్చరర్లు, టీచర్లు – ఇటువంటి అన్ని క్యాటగిరీలలోనూ మీరు నియామకాలు చేపట్టడం లేదు. యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే కార్యక్రమాలను మీరు చేపట్టడం లేదు. ఇవన్నీ కూడా చేయవలసిన అవసరం వుంది. మరి బలహీన వర్గాల హౌజింగ్ గురించి చెబుతున్నారు. ఎక్కడకు పోయినా, 50 లక్షలు, 60 లక్షలు అంటారు. ఎన్ని కట్టారో చెప్పరు, అవన్నీ తప్పుడు లెక్కలు చెబుతారు. మీ కార్యకర్తలకు మాత్రమే ఇళ్లు వస్తున్నాయి తప్ప రాష్ట్రంలో మరెవ్వరికీ రావడం లేదనే మాటను కూడా ఇక్కడ చెప్పాల్సిన అవసరం వుంది.

( ట్రెజరీ బెంచెస్ నుంచి తీవ్ర అంతరాయం )

ఇంతవరకూ ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత కట్టిన ఇళ్లు చూస్తే 6,46,700 ఇళ్లు మాత్రమే శాంక్షన్ చేసారు. 2003-04లో తెలుగుదేశం ప్రభుత్వంలో మంజూరు చేయబడి, వివిధ స్థాయిలలో, వివిధ దశలలో వున్న ఇళ్లను క్యాన్సిల్ చేసారు. జి.ఒ. 157, తేది 12-7-2004, హౌజింగ్ డిపార్ట్‌మెంట్ ద్వారా 2,26,145 ఇళ్లను క్యాన్సిల్ చేసారు. మళ్లీ ఆ ఇళ్లనే ఇచ్చారు తప్ప కొత్తగా ఇచ్చింది ఏమీ లేదు. 10,63,552 ఇళ్లను కడుతున్నామని అంటున్నారు, మీరు వచ్చి రెండేళ్లు అయింది. వాటి నిర్మాణానికి రు.2,592 కోట్లు కావాలి. మీరు రు.1400 కోట్లు మాత్రమే ఖర్చు పెట్టారు. మీరు చెప్పే లెక్కలకీ, పెట్టే ఖర్చుకీ ఎక్కడా పొంతన లేదు. పేపర్లో ఇళ్లు వున్నాయి తప్ప వాస్తవంగా ఎక్కడా కట్టే పరిస్థితి లేదు. 10 సార్లు అసత్యం చెబితే ప్రజలు నమ్ముతారని పబ్లిసిటీ కోసం చెబుతున్నారు తప్ప వాస్తవంగా కట్టే పరిస్థితి లేదు.

ఈ రోజు ఇళ్లు కట్టే కార్యక్రమం కొత్తగా రాలేదు. ఎప్పటినుంచో కడుతున్నాము. మొత్తం రాష్ట్రంలో కట్టిన ఇళ్లు 47,36,359 అయితే, కాంగ్రెస్ వారు 1989-94 మధ్య కాలంలోనూ, ఇప్పుడు అధికారంలోకి వచ్చిన తరువాత మీ హయాంలో

కేవలం 9 లక్షలు మాత్రమే కట్టారు. తెలుగుదేశం హయాంలో 30 లక్షలు ఇళ్లు కట్టాము. 1989కి ముందు మీరు గుడిసెలు మాత్రమే కట్టారు, అవన్నీ ఎప్పుడో పోయాయి. ఈ దేశంలో మొట్టమొదటిసారిగా పేద ప్రజలకు పక్కా ఇళ్లను కట్టిన ఘనత కేవలం తెలుగుదేశం ప్రభుత్వానికే దక్కిందని మీకు తెలియజేసుకుంటున్నాను. ఇది రికార్డ్. రికార్డులను ఎవరూ మార్చలేరు, ప్రతి సంవత్సరానికి సంబంధించిన ఫిగర్స్ వున్నాయి. ప్రతి రోజూ ఇళ్లు ఇచ్చేస్తామని చెబుతున్నారు. ఏ ఇల్లు ఇస్తారో తెలియదు కాని వుండే ఇళ్లు పీకెయ్యకుండా వుంటే చాలు. ఒక నిర్దిష్టమైన కార్యక్రమం తీసుకుని ముందుకు పోవలసిన అవసరం వుంది.

పేద వారికి ముఖ్యంగా విద్య కావాలి, ఆరోగ్యం కావాలి. మానవ వనరుల అభివృద్ధిలో ఈ రెండింటిపైనా ఎక్కువ శ్రద్ధ చూపించి, పేద వారికి సరియైన ఉపాధి అవకాశాలు కల్పించాలంటే, వారి విద్య విషయంలో కాన్‌సన్‌ట్రేట్ చేయాలి. ఇంకొక ప్రక్క ఆరోగ్యం కూడా వుంది. ఈ రోజు ప్రైవేటు ఆసుపత్రులు వస్తున్నాయి. డబ్బులు వుండే వారు ప్రైవేటు ఆసుపత్రులకు పోతున్నారు, పేద వారు అన్ని విధాలుగా దెబ్బ తినే పరిస్థితి వుంది. పేద వారికోసం గవర్నమెంట్ ఆసుపత్రులు ఏ ర్పాటు చేయవలసిన అవసరం వుంది. ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత విద్యపైన కాన్‌సన్‌ట్రేట్ చేసారా అని అడుగుతున్నాను. మీరు ఎన్ని కాలేజీలు పెట్టారు, ఎంత లిటరసీ ఇంప్రూవ్ చేసారు అనే విషయాలను ఒకసారి ఆలోచించాలని కోరుతున్నాను.

నేను ముఖ్యమంత్రిగా వున్నపుడు ప్రైవేటు ఇంజనీరింగ్, మెడికల్ కాలేజ్‌లు రావాలంటే మీరు అపోజ్ చేసారు. ఆ రోజు అతి కష్టం మీద నిర్ణయం తీసుకున్నాము. ఫాబ్ సిటీ కోసం మీరు కోట్ చేసిన కారణాలు చూస్తే, హైదరాబాదులో ఐ.ఐ.బి.ఎస్, ఐ.ఐ.ఐ.టి. వున్నాయి, 96000 మంది ఇంజనీరింగ్ గ్రాడ్యుయేట్లును తయారు చేస్తున్నాము, ఫాబ్ సిటీ రావాలని కోరారు. ఇవన్నీ ఎప్పుడు వచ్చాయి? ఆ రోజు మేము ఒకటే ఆలోచించాము. విద్య విషయంలో శ్రద్ధ చూపించాలని, 2007 నాటికి నూటికి నూరు శాతం విద్యాభివృద్ధి సాధించాలని అనుకున్నాము.

( ట్రెజరీ బెంచెస్ నుంచి అంతరాయం )

ఫ్యాబ్ సిటీ ఏర్పాటుకు సంబంధించి ఒకసారి మీరు టైమ్స్ ఆఫ్ ఇండియాలో రెవ్యూ చూస్తే, వారు ఏమి అడిగారు, వీరు ఏమి చెప్పారు, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల వారు ఏమి చెప్పారు అనేది చూస్తే, మనవారు చెప్పింది, హైదరాబాదులో అన్ని వసతులూ వున్నాయి, ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టు వచ్చింది, దాని పక్కన స్పెషల్ ఎకనామిక్ జోన్ పెట్టాము, దాని ప్రక్కనే హార్డ్‌వేర్ కోసం 5000 ఎకరాల ల్యాండ్ వుంది, 90,000 మంది ఇంజనీరింగ్ గ్రాడ్యుయేట్లు వస్తున్నారు, గ్రీనరీ బాగుంది, వాటర్ వుంది, పవర్ బాగుంది, రోడ్లు బాగున్నాయి అని చెప్పారు. ఇవన్నీ మీరు వచ్చిన తరువాత జరిగాయా ? మీరు వచ్చిన తరువాత ఏమేమి ఇంప్రూవ్ చేసారో చెప్పండి. ఏమీ చేయలేదు. చెట్లు నాటించి గ్రీనరీ ఏర్పాటు చేసారా, హైదరాబాదు ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టు మీరు తెచ్చారా, స్పెషల్ ఎకనామిక్ జోన్‌ను మీరు క్రియేట్ చేసారా ?

ఐ.ఎస్.బి. వస్తోందంటే అడ్డు పడింది వారు కాదా ? ఐ.ఐ.ఐ.టి. వస్తుంటే దానికీ ఏదో చెప్పారు. ఆఖరికి హైటెక్ సిటీ వస్తే, నేను ఎక్కడకు వెళ్లినా హైటెక్ సి.ఎం . అని వ్యంగ్యంగా, ఎగతాళి చేసి మాట్లాడడం జరిగింది. సోనియాగాంధీ గారూ, రాజశేఖర రెడ్డి గారూ ఎక్కడకు వెళ్లినా ఈయన సామాన్య ప్రజానీకాన్ని పట్టించుకోరు, ఆయనకు కంప్యూటర్ తప్ప మరొకటి కనపడదని చెప్పిన పెద్ద మనుషులు వారు.

మ.2.00

ఈ రోజు మేము చేసాము, ఇది కూడా మా ఘనతఅని చెప్పుకుంటే నాకేమీ బాధ లేదు. హైదరాబాదుకి రావడానికి నాకేమీ అబ్జక్షన్ లేదు. మొన్న ఢిల్లీలో కర్ణాటక ముఖ్యమంత్రిగారు ఒక మాట అన్నారు. హైదరాబాదులో నక్సలైట్స్ ఎక్కువగా ఉన్నారని అన్నారు. చెన్నైలో ఎల్.టి.టి.ఇ.,వారు ఉన్నారనీ, బెంగుళూరులో ఎవరూలేరని అంటే, నేను అది తప్పుఅని ఒక్కటే

అన్నాను. ఇలా అనడం తప్పు. నేను తీవ్రంగా ఖండిస్తున్నాను. హైదరాబాదులో ఉండే వసతులు బెంగుళూరులో, చెన్నైలోనూ కూడా లేదని అన్నాను. దూరదృష్టితో ఆలోచిస్తే, హైదరాబాదులో అన్ని వసతులు ఉన్నాయని చెప్పాను. ఇది హైదరాబాదుకే రావాలని గట్టిగా చెప్పాము. కానీ ఒకప్పుడు మీరు నన్ను ఎగతాళి చేసారు. ఇన్‌ఫర్మేషన్ టెక్నాలజి అంటే ఏదో, పాములు, కప్పలు, జెర్రులను చూసిన మాదిరిగా ఎక్కడ చూసినా వెకిలిగా చేసిన మీరు ఈనాడు ఇన్‌ఫర్మేషన్ టెక్నాలజి ద్వారా ఉద్యోగాలను గుర్తించినందుకుగాను చాలా సంతోష ం. ఇప్పుడైనా జ్ఞానోదయం అయినందుకు చాలా గర్వపడుతున్నాను. ఇది ఈ రోజుది కాదు. 10 సంవత్సరాల ముందు విజులైజ్ చేసాము.

ఈనాడు ఇప్పుడు ముఖ్యమంత్రి సాఫ్ట్‌వేర్ 65 శాతానికి పెరిగిందని అన్నారు. ఒక స్ట్రాంగ్ ఫౌండేషన్ వేసిన తరువాత బేస్‌మెంట్ బాగా ఉంటే సూపర్ స్ట్రక్చర్స్ ఆటోమ్యాటిక్‌గా రావడం జరుగుతుంది. దానిని కాదనలేరు. ఫౌండేషన్ మేము వేసాము. 10 సంవత్సరాల క్రిందటే వ్యుజులైజ్ చేసాము. అది వాస్తవం. ఎవరిని అడిగినా ఈ రోజు అదే గర్వకారణం. మొన్ననే బయట నుండి నేను వస్తూ ఉంటే, విదేశాల నుండి పిల్లలు, ఎన్.ఆర్.ఐస్ కొందరు వచ్చారు. అమెరికాలో 50 శాతం సాఫ్ట్‌వేర్ ఇంజనీర్స్ ఇండియన్స్ ఉన్నారనీ, అందులోనూ 60 శాతం మంది తెలుగువారే ఉన్నారని వారంతా చెప్పారు. ఇది మనందరికి గర్వ కారణం. నేను కాదనడం లేదు. ఆ రోజు వ్యుజులైజ్ చేసినప్పుడు ఆంధ్రప్రదేశ్‌కి ఈ శక్తి ఉంది, మనకు అనుకూలమైన పరిస్థితులు ఉన్నాయని అనుకున్నాము.

( అంతరాయం )

శ్రీ ఎన్. కిరణ్‌కుమార్ రెడ్డిః చంద్రబాబునాయుడుగారు ఫ్యాబ్ సిటి ఆయన వల్ల వచ్చిందని అంటున్నారు. ఇంతకుముందు మేము రు.1200 కోట్లు రైతులకు ఉచితంగా రాజశేఖరరెడ్డిగారు కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తే, నేను కలెక్ట్ చేయలేదు కాబట్టి మీరు ఆ విధంగా ఇచ్చారని ఆయన అన్నారు. అప్పుడు నేను వేసిన ఫౌండేషన్ వల్ల ఎలక్ట్రిసిటికి సంబంధించి బాగా చేసాను కాబట్టి ఫ్రీగా ఇప్పుడు కరెంటు ఇచ్చారని అంటున్నారు. వెరీ గుడ్. ఇప్పుడు నీటికి సంబంధించి కూడా పూర్తిగా మేము చెక్ డ్యామ్‌లు, వాటర్‌షెడ్‌లు కట్టాము కాబట్టే నీళ్లు వచ్చాయని అంటున్నారు. వాస్తవం ఏమంటే, చంద్రబాబునాయుడిగారి పాలసీలవల్ల కాంగ్రెస్ ప్రభుత్వం ఇంత పెద్ద మెజారిటితో ముందుకు వచ్చింది. వారు అవలంభించిన రైతు వ్యతిరేక కార్యక్రమాలు, పేద ప్రజల వ్యతిరేక కార్యక్రమాల వల్ల మేము అధికారంలోకి వచ్చాము. అందుకుగాను మేము వారికి తమ ద్వారా కృతజ్ఞతలు తెలియచేస్తున్నాము. వారి వల్లే ప్రభుత్వానికి వచ్చాము. అందుకు వారికి కృతజ్ఞతలు తెలియచేస్తున్నాము.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడుః నేను రెండు విషయాలు అడుగుతున్నాను. నేను ఎక్కడికి వెళ్లినా నన్ను అడుగుతున్నారు. మీరు మంచి కార్యక్రమాలు చేస్తున్నారు. అయినా కూడా ఎన్నికల్లో ఓడిపోయారని అంటే, నేను ఒక్కటే చెప్పాను. గెలవడం, ఓడిపోవడం అనేదానికి ఎన్నికల్లో చాలా కారణాలు ఉన్నాయి. ఏదైనప్పటికీ, నాకు మనఃతృప్తి ఉంది. నా వల్ల ఈ రాష్ట్రానికి ఈ పనులు జరిగాయి, ఇది ఇప్పుడే కాదు, చరిత్రలో ఎవరు ముఖ్యమంత్రిగా ఉన్నా మనం చేసిన పని ముఖ్యం, అదే శాశ్వతం కానీ, ఎన్ని సంవత్సరాలు ముఖ్యమంత్రిగా అధికారంలో ఉన్నామనేది ముఖ్యం కాదు. ఈ రోజు మిత్రులు చెప్పినట్లు దీనికన్నా ఎక్కువ కోరడం లేదు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పడిన తరువాత ఎక్కువ కాలం ముఖ్యమంత్రిగా ఉండే అవకాశం ఈ ప్రజానీకం నాకు ఇచ్చింది. ఎంతో మంది పెద్దలు ఉన్నారు. మేధావులు ఉన్నారు. కానీ ఆ అవకాశం నాకు ఇచ్చారంటే, ఆ అవకాశాన్ని ప్రజల కోసం ప్రతీ క్షణం ఉపయోగించాలని అనుకున్నాను.

గెలుపు, ఓటమి అనేదానికి బాధ పడడం లేదు. ఇక్కడ గవర్నర్‌గా పని చేసిన సుశీల్ కుమార్ షిండేగారు ఢిల్లీకి వెళ్లిన తరువాత పవర్ పోర్ట్‌ఫోలియో వచ్చిన తరువాత నేను ఉచితంగా పవర్ ఇచ్చే విధానానికి వ్యతిరేకం అన్నారు. మళ్లీ వారు హైదరాబాదుకి వచ్చారు. ప్రెస్‌వారు అప్పుడు వారిని అడిగితే వారేమి అన్నారంటే, ఆంధ్రప్రదేశ్‌లో రిఫార్మ్స్ ముందుగా ప్రారంభించారు. సెక్టార్ వయబిలిటి వచ్చింది బాగా పని చేస్తోందని అన్నారు. ఆంధ్రప్రదేశ్‌లాగా అన్ని చోట్లా ఈ సెక్టార్ పని

చేస్తే ఉచితంగా కరెంటు ఇవ్వడానికి అవకాశం ఉందని వారన్నారు. ఇతర రాష్ట్రాలలో ఇవ్వలేమని అన్నారు. పంజాబ్‌లో ఉచితంగా కరెంటు ఇస్తామని వెనుకకు పోయారు. మహారాష్ట్రలో వెనుకకు పోయారు. ఒక్క ఆంధ్ర రాష్ట్రంలో ఇవ్వగలిగామని అంటే, ఆ రోజు మనం చేసిన పనులవల్లేనని చెబుతున్నాను. ఈ సెక్టార్ బాగా ఉండాలని కోరుతున్నాము. ఆ వివరాలన్నీ నా వద్ద ఉన్నాయి. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఎన్ని ట్రాన్స్‌ఫార్మర్స్, పవర్ స్టేషన్స్ పెట్టారో వివరాలన్నీ పవర్ గురించి మాట్లాడేటప్పుడు చెబుతాను. రాజకీయం కోసం, ఓట్ల కోసం ఏమైనా మాట్లాడవచ్చు. పదవి వచ్చిన తరువాత ఎవరు ఏ విధంగా పని చేస్తారో ప్రజలందరూ చెబుతారు.

మా జనార్ధనరెడ్డిగారు చెబుతున్నారు. చెట్టు నాటిన తరువాత కాయలు వచ్చే వరకూ దానిని పోషించాలి. చెట్టు పెట్టాక, నీరు పోయాలి, చెట్టును పెంచాలి, కాయలు, పండ్లు వచ్చేటప్పుడు ప్రజలకు అవకాశం వచ్చింది, కొందరు కాంగ్రెస్ నాయకులు దీనిని అవకాశంగా తీసుకొని మా గొప్పతనం అనుకున్నారుకానీ ఇది వారి గొప్పతనం కాదు. 7 సంవత్సరాల క్రిందట ఒక మాట చెప్పాను. సంస్కరణల వల్ల లాభాలు వస్తాయి. ఆ ఫలితాలు కన్జ్యూమర్‌కి వస్తాయి. మూడు నాలుగు సంవత్సరాలు ఓపిక పట్టాలని చెప్పాను. తరువాత వచ్చే ఫలితాలను కన్జ్యూమర్స్‌కి ఇచ్చే పరిస్థితిలో దీని గురించి పోరాడుతున్నాము తప్ప రిఫార్మ్స్ గురించి కాదని తెలియచేసుకుంటున్నాను.

( అంతరాయం )

కాంగ్రెస్ నాయకులు, ప్రధాన మంత్రిగారు ఏమి చెబుతున్నారో అన్నీ డిస్‌కస్ చేస్తే బాగుంటుంది. నాకేమి అబ్జక్షన్ లేదు. అధికారం ఉంటే ఒక మాట, అధికారంలో లేకుంటే ఒక మాట మాట్లాడడం లేదు. నేను ఆ రోజు కూడా రిఫార్మ్స్ గురించి, టెక్నాలజీ గురించి మాట్లాడాను. ఈ రోజు కూడా రిఫార్మ్స్‌ని సపోర్ట్ చేస్తున్నాను. గవర్నమెంట్ ఆఫ్ ఇండియా, వీరు చేసినా సపోర్ట్ చేస్తాను. వీరు కేంద్రంలో వీరికి అనుకూలంగా ఒకటి మాట్లాడతారు, ఇక్కడ ఒకటి మాట్లాడతారు.

ప్రధాన మంత్రి ఉచితంగా కరెంటు ఇవ్వడం కాదంటున్నారు. వీరేమో ఉచితంగా కరెంటు ఇస్తామని అంటున్నారు. ఇంతకుముందు గవర్నర్‌గా ఉన్న సుశీల్‌కుమార్ షిండేగారు ఇక్కడ ఉన్నప్పుడు ఊరికే ఉన్నారు. అక్కడకి వెళ్లిన తరువాత ఉచితంగా కరెంటు ఇవ్వడం సబబు కాదంటున్నారు. వారికి సిద్ధాంతం లేదు. అధికారం కావాలి. జిల్లాకు ఒక మాట మాట్లాడుతున్నారు. అది కరెక్ట్ కాదు. ఒక పాలసీ ప్రకారంగా ముందు పోవాలి.

ఈనాడు విద్య చూసినట్లయితే, టీచర్‌ని సమయానికి రిక్రూట్ చేయకపోతే పేదవారికి ఏ విధంగా ఎలిమెంటరీ ఎడ్యుకేషన్ ఇవ్వగలరు? ఏ విధంగా వారిని విద్యావంతులుగా చేస్తారనేది ఆలోచించవలసిన అవసరం ఉంది. డి.ఇ.ఓ., ఎక్కడికక్కడ సరిచేయకుండా, కౌన్సిలింగ్‌ని పెడితే అది కూడా సరిచేయకుండా, ఫెల్యూర్ చేసి రెకమెండేషన్ పరిస్థితికి వచ్చింది. విద్యా విషయంలో కాన్‌సన్‌ట్రేట్ చేయకపోతే రాబోయే రోజులలో పేద వారికి పూర్తిగా నష్టం జరుగుతుంది. ఆ విధంగా ఆలోచించవలసిన అవసరం ఉంది.

ఇక ఆరోగ్యం విషయానికి వస్తే, అది చాలా దారుణంగా ఉంది. ఈ రోజు మంచం పట్టిన ప్రాథమిక ఆరోగ్యమనీ, 1700 పి.హెచ్.సీలలో నిలిచిపోయిన అత్యవసర మందుల కొనుగోలని పత్రికలలో వచ్చి ంది.

మ.2.10

డాక్టర్లు లేరు, ప్యారామెడికల్ సిబ్బంది లేరు. అన్ని చోట్లా ఖాళీగా ఉన్నాయి. ఆ రోజు మేము యూజర్ ఛార్జీలు పెడితే మీరు ఎంతో పెద్ద ఎత్తున ఆందోళన చేశారు. మీరు అధికారంలోకి వచ్చి వాటిని తీసివేశారు. దొడ్డిదారిన మళ్లీ ప్రవేశ

పెడుతున్నారు. ప్రజల ఆరోగ్యం విషయంలో మీరు శ్రద్ధ వహించడం లేదు. మన్యంలో సుమారు 2500 మంది అనారోగ్యం బారిన పడి మలేరియాతో చనిపోయే పరిస్థితిలో ఉన్నారు. ఇది అతి దారుణం. 7 నెలల్లో 2200 మంది రైతులు చనిపోయారు. మేము ఈ విషయాలు మీ దృష్టికి తెస్తుంటే, చాలా దారుణంగా మీరు కొట్టి పారేశారు. ఇది చాలా సీరియస్ ఇష్యూ. దీన్ని నాన్ సీరియస్ ఇష్యూగా మీరు తీసుకోవడం సమంజసం కాదు. ఏజన్సీ ప్రాంతంలో చాలా దారుణమైన పరిస్థితులు ఉన్నాయి. ప్రభుత్వ ఆసుపత్రుల్లో మందులు, డాక్టర్లు లేరు. గర్భిణీ స్త్రీలు ఆసుపత్రి వరండాల్లోనే ప్రసవించే పరిస్థితులను మీరు కల్పిస్తున్నారు. డబ్బు ఇవ్వలేదన్న నెపంతో మీరు గర్భిణీ స్త్రీ అన్న కనికరం కూడా చూపకుండా, అడ్మిట్ చేసుకోకుండా బయటే డెలివరీ అయ్యే పరిస్థితులను కల్పించడం చాలా దారుణమని తెలియజేస్తున్నాను.

వ్యవసాయం విషయంలో ఎంతో చెప్పారు. ప్రాజెక్టులు కడతామని చెప్పి కాలయాపన చేస్తున్నారు. విత్తనాలు లేవు. నకిలీ విత్తనాలు, పెస్టిసైడ్స్ విచ్చల విడిగా చలామణి అవుతున్నాయి. మీ దుర్మార్గ పాలనను చూసి దేవుడు కరుణించి వర్షాలు కురిపించాడు. లేకపోతే గ్రామీణ ప్రాంతాల్లో నీరు కూడా లభించేది కాదు. మీ అడ్మినిస్ట్రేషన్ అం త దారుణంగా ఉంది. ఈ సంవత్సరం వర్షాలు ప్రపంచ మంతా పడ్డాయి. వీరు చెప్పేది చూస్తుంటే, ఏదో మీరు (రాజశేఖరరెడ్డి) ముఖ్యమంత్రి అయ్యారు కాబట్టి ప్రపంచమంతా వర్షాలు పడ్డాయి అనుకొంటున్నారు. పోయిన సంవత్సరం వర్షాలు పడలేదు. మహారాష్ట్రలో, మన రాష్ట్రంలో వరదలు వచ్చాయి. ప్రపంచ వ్యాప్తంగా అతివృష్టి వల్ల ఆ విధంగా వర్షాలు పడ్డాయి.

అగ్రికల్చర్ ఆఫీసులు ఖాళీగా ఉన్నాయి. వ్యవసాయ అభివృద్ధి నిమిత్తం మేము 7వేల మంది ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్స్ పోస్టులను క్రియేట్ చేస్తే వారిని మీరు తీసివేశారు. మేము నియమించిన వారు మీకు ఇష్టం లేకపోతే తీసివేయవచ్చు. ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయకుండా, వారందర్నీ తీసివేయడం చాలా దారుణం. దీని వల్ల కొన్ని చోట్ల పంటలకు దోమకాటు వచ్చింది. ప్యాడి ప్రొడక్టివిటీ పడిపోయింది. గ్రౌండ్‌నట్ పూర్తిగా పోయే పరిస్థితి వచ్చింది. మీరు కట్టిన ప్రాజెక్టులు ఎన్ని వచ్చాయి. ఎన్ని ఎకరాలకు మీరు అదనంగా నీరు ఇచ్చారు. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో 2000-01వ సంవత్సరంలో 160 లక్షల మెట్రిక్ టన్నుల ఆహార ధాన్యాలు వచ్చాయి. కరువు వచ్చినప్పుడు తగ్గాయి. పోయిన సంవత్సరం 130 లక్షల టన్నులు వచ్చింది. ఈ సంవత్సరం 175 లక్షల వరకు వస్తుంది. దీనికి కారణం .... ఆ రోజు ముఖ్యమంత్రి గారు కూడా ఒప్పుకొన్నారు. పది లక్షల ఎకరాల అదనపు ఆయకట్టు తీసుకొని వచ్చామని అన్నారు. 18 లక్షల ఎకరాలు స్టెబిలైజేషన్ చేశామని చెప్పారు. ఈ 28 లక్షల ఎకరాలు బాగా ఉపయోగపడింది. ఇది కంటిన్యువస్ ప్రాసెస్. ఈనాడు వీరు చేసిన తరువాత, రాబోయే రోజుల్లో మళ్లీ ఆ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ బాగా ఉపయోగపడుతుంది. మన రాష్ట్రంలో గ్రౌండ్ వాటర్ రీఛార్జీ బాగా పెరిగింది. చరిత్రలో మొదటిసారిగా 7 మీటర్లు పెరిగింది. ఇంతవరకు వరదలు వచ్చినా, వర్షాలు పడ్డా ఇంత ఎక్కువగా ఎప్పుడు పెరగలేదు. దీనికి కారణం ఆనాడు మేము గ్రౌండ్ వాటర్ నిమిత్తం చెరువులకు పూడికలు తీయించాము. ఎప్పటికప్పుడు రీఛార్జీ స్ట్రక్చర్స్ చేయించాము. వర్షాలు పడిన తరువాత భూ గర్భ జలాలుగా మారాయి. యూనిఫామ్‌గా రాష్ట్రమంతటా భూ గర్భ జలాలు పెరిగాయి. ఆ రోజు ఇంకుడు గుంటలు అంటూ ఎగతాళి చేసిన మీరు ఈనాడు ఎంప్లాయిమెంట్ జనరేషన్ స్కీమ్‌లో, గవర్నమెంట్ ఆఫ్ ఇండియా పెట్టిన గైడ్‌లైన్స్‌లో మొదటిది కూడా వాటర్ రీఛార్జీ స్ట్రక్చర్‌పై శ్రద్ధ వహించామని ఉందన్న విషయం మర్చేపోరాదని తెలియజేస్తున్నాను. ఈ సంవత్సరం ఎక్కడ చూసినా గ్రౌండ్ వాటర్ బాగా పెరిగింది. బావుల్లో, బోర్లలో మంచినీరు బాగా ఉంది. దీనిని ఉదాహరణగా తీసుకొని ఇంకా ముందుకు వెళ్లాల్సిన అవసరం ఉంది. రీ ఛార్జీ గురించి ముందుకు వెళ్లాల్సిన అవసరం ఉంది. ఎక్కడెక్కడైతే గ్యాప్స్ ఉంటే అవన్నీ చూసుకొని, వాటి విషయంలో శ్రద్ధ తీసుకొని ఒక పద్ధతి ప్రకారం చేస్తే బాగుంటుందని తెలియజేస్తున్నాను. ఇరిగేషన్ ప్రాజెక్టుల అవసరం ఎంతో ఉంది. దీని గురించి తరువాత చెపుతాను. మీరు హోలీస్టిక్ అప్రోచ్ తీసుకోవాలి. రెయిన్ వాటర్‌ని గ్రౌండ్ వాటర్‌గా రీఛార్జీ చేసుకొనే విషయంలో శ్రద్ధ తీసుకోవాలి.

వేరుశెనగ, ప్రత్తి వంటి పంటలను చాలా పెద్దఎత్తున ముందుకు తీసుకు వెళ్లే అవకాశం వచ్చింది. రెండు లక్షల 'రైతు మిత్ర' గ్రూప్స్‌ని ఏర్పాటు చేశాము. వాటిని నీరుగార్చే పరిస్థితికి మీరు తీసుకు వచ్చారు. వీరిని బాగుచేసుకొంటే ఆల్‌టర్‌నేటివ్‌గా ముందుకు వెళ్ల వచ్చు. మైక్రో క్రెడిట్ ని కూడా ముందుకు తీసుకువెళ్లే అవకాశం ఉంటుంది. ఆ విధంగా ఈ కార్యక్రమాలను చేశాము. మీరు వచ్చిన తరువాత ఇన్‌పుట్స్‌ని నిలిపి వేశారు. విత్తనాలు సరిగా ఇవ్వడం లేదు. ఋణాల కోసం ఎన్నో చెప్పారు. మారటోరియం అన్నారు. అది చేయలేదు. డబ్బు ఇప్పిస్తామని అన్నారు. కానీ ఇచ్చే పరిస్థితి లేదు. లోన్స్ సరిగా రాని పరిస్థితి ఉంది. పెస్టిసైడ్స్‌ని సరిగా కంట్రోల్స్ చేయలేకపోతున్నారు. మార్కెట్ ఇంటర్వెన్షన్ ఫండ్‌ని ఈ సంవత్సరం బడ్జెట్‌లో పెట్టారా అని అడుగుతున్నాను. మీకు ఇవేమీ అవసరం లేదు. మీరు ఇవ్వరు. కానీ మీరు మీ మ్యానిఫెస్టోలో మాత్రం పెడతారు. ఇక్కడ నీటి విషయం మాట్లాడరు. మీరు వచ్చిన తరువాత 40 శాతం ప్రొడక్టివిటీ పెంచుతామని అన్నారు. ఆరు శాతం అగ్రికల్చర్ గ్రోత్ రేటు తీసుకువస్తామని అన్నారు. బిందు, తుంపర సేద్యానికి 90శాతం సబ్సిడీ ఇస్తామని అన్నారు. మార్కెట్ పన్ను, అమ్మకం పన్నుని నాలుగు శాతం నుండి రెండు శాతం చేస్తామని అన్నారు. నాణ్యమైన విత్తనాలు, క్రిమి సంహారక మందులు ఇస్తామని అన్నారు. పావలా వడ్డీకే ఋణాలు ఇస్తామని చెప్పారు. ఎక్కడ ఇచ్చారని అడుగుతున్నాను. మీరు ఎందుకు ఇవ్వలేకపోతున్నారు. దానికి సమాధానం చెప్పాలంటే చెప్పే పరిస్థితి లేదని తెలియజేస్తున్నాను. విత్తనాలు సరిగా రావడం లేదు. నకిలి విత్తనాలు వస్తున్నాయి. దీని వల్ల చాలా ఇబ్బంది ఔతోంది. గిట్టుబాటు ధర రావడం లేదు. సుమారు 2200 రూపాయలు కాటన్ ధర ఉంటే రూ.16 వందలకు, 15 వందలకు కొన్న పరిస్థితులు ఉన్నాయి. ఈ సంవత్సరం రూ.19వందలు ఉంటే జనవరిలో రూ. 2200లు ఉంది. ఇప్పుడు రూ.1800లకు పడిపోయింది. వ్యవసాయంపైన ఒక్కోసారి కరువు వచ్చినప్పుడు, ఫుడ్ గ్రెయిన్‌షార్టేజీ వచ్చినప్పుడు తాత్కాలిక అడ్వాంటేజ్ రావచ్చు. కానీ, శాశ్వతంగా రైతుకి ఉపయోగపడాలంటే, ప్రొడక్టివిటీ పెంచాలి. నీటితోబాటు ఇన్‌పుట్స్ సహాయం చేయాలి. ఆగ్రో ప్రాసెసింగ్‌కి ఎక్కువగా ప్రాధాన్యత ఇవ్వాలి. ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌కి వెళ్లాలి. మీరు ఆ దిశగా వెళుతున్నారా అని అడుగుతున్నాను. ఈ రోజు డిసెంబరు నెలలో మూడు రూపాయలకు కిలో టమాట అమ్మితే, జనవరిలో 30పైసలకు పడిపోయింది. ఈ సీజనల్ ఫ్లక్చుయెషన్స్‌వల్ల రైతు నష్టపోయే పరిస్థితి వస్తోంది. ఈ విషయాన్ని గుర్తు పెట్టుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలియజేసుకొంటున్నాను. వ్యవసాయానికి ఇవ్వాల్సిన లోన్స్ చాలా తక్కువగా మీరు ఇస్తున్నారు. ఋణాలు చాలా తక్కువగా ఉన్నాయి. దీని వల్ల వారికి సరిగా డబ్బు వచ్చే పరిస్థితి లేదు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బాగుపడాలంటే అగ్రికల్చర్‌పైన ఎక్కువగా శ్రద్ధ పెట్టాలి.

(అంతరాయం)

రేట్లు అన్ని నా దగ్గర ఉన్నాయి. జనవరిలో ప్రత్తికి ఉన్న ధర ఈ రోజు ఉందా?
మ.2.20

జనవరిలో ఉండే పత్తి ధర ఈ రోజు ఉన్నాదా? స్ట్రైట్‌వే మీరు వస్తే మార్కెట్‌యార్డుకు నేను తీసుకొనిపోయి చూపిస్తాను. జనవరిలోని రేటు ఈ రోజు ఉన్నదా? తెలుగుదేశం ప్రభుత్వ హయంలో 3 వేల ఆత్మహత్యలు జరిగాయని చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా ఈ 21 నెలల పరిపాలనలో పాత వాళ్లు ఎవరైతే చనిపోయారో వాళ్లందరినీ అందరిని వెతికివెతికి 1100 మందికి ఆర్థిక సహాయం చేశారు. ఈ రోజు మేము 21 నెలలో 3 వేల మంది చనిపోతే క్లియర్‌గా నేమ్స్ అడ్రస్‌లు ఇచ్చాము. లక్షా 50 వేల రూపాయలు ఇస్తామని, ప్రధాన మంత్రిగారు 50 వేల రూపాయలు ఇస్తారని, ఇప్పుడు రెండు లక్షల రూపాయలు ఇస్తామని చెబుతున్నారు. ఎంతమందికి ఇచ్చారు? ఎవరికి ఇవ్వలేదు, ఏ కారణం వల్ల మీరు డిలేట్ చేశారు చెప్పవలసిందిగా నేను డిమాండ్ చేస్తున్నాను. ఈ యొక్క 21 నెలల కాలంలో 1946 మంది చనిపోతే ఇవాళ 1196 అంటే, మీ లెక్కల ప్రకారంగానీ మా లెక్కలు కాదు 1196 మందిగా నిర్ణయించారు. జనవరి 30 నుంచి ఫిబ్రవరి 7 వతేదీ వరకు 37 మంది ఆత్మహత్యలు చేసుకుంటే ఆత్మహత్యలు ఆగిపోయాయని మీరు మాట్లాడుతున్నారు. ఇది సబబా, మీరు వచ్చి 2 సంవత్సరాలు అయినది. ఆ రోజు మీకు జ్ఞాపకం వుంటుంది లాల్‌బహదూర్ స్టేడియంలో '' నేను ముఖ్యమంత్రి అయ్యాను ఈ రోజు నుంచి ఒక్క ఆత్మహత్య చేసుకోడానికి

నీలులేదు, ఇది జరగడానికి నీలులేదు '' అని మీరు చెప్పిన తరువాత మూడు వేల ఆత్మహత్యలు చేసుకుంటే మీ బాధ్యతా కాదా అని మిమ్ములను అడుగుతున్నాను. దానికి సమాధానం చెప్పవలసిన అవసరం వున్నది. తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో అనంతపురం జిల్లాలో 90 మంది చనిపోతే ఒక్కొక్కరికి 20, 22 వేల రూపాయలు చెక్ ఇచ్చారు. అదే కాంగ్రేస్ ప్రభుత్వం వచ్చిన తరువాత 25 మందికి మాత్రమే ఇచ్చారు. మిగిలిన వారికి ఎందుకు ఇవ్వలేదు? ఆ రోజు అడ్రస్‌లు వెతుక్కొని అందరికి ఇచ్చామని చెప్పుకొని మమ్ములను కావాలని డ్యామేజ్ చేయడం కోసం మీరు ఆలోచించారు తప్ప సిన్సియారిటి ఎక్కడ వున్నది? ఆ రోజు సోనియాగాంధీగారు వచ్చినప్పుడు ఎవరెవరికైతే ఇచ్చారో లిస్టు అంతా నిన్న మీరు ఇచ్చారా, ఇవ్వకపోతే లిస్టు ఇక్కడ పెడతారా అనిచెప్పి ప్రభుత్వాన్ని నేను అడుగుతున్నాను. సాక్షాత్తు ప్రధానమంత్రి 51 మందికి ఆయన చేతి కుండా లక్షా 50 వేల రూపాయలు ఇచ్చారు. ప్రధాన మంత్రిగారు 50 వేల రూపాయలు ఇస్తామని అన్నారు. అందులో 19మందికి ఇచ్చారు మిగిలిని 32 మందికిఎందుకు ఇవ్వలేదు. ఎందుకు అశ్రద్ధ చూపించారు, సాక్షాత్తు ప్రధాన మంత్రి వచ్చి ఇస్తేనే మీకు ఇది, లేకపోతే ఏ విధంగా వుంటుందో మీరు ఆలోచించవలసిన అవసరం వున్నది. ఆంధ్రప్రదేశ్‌లో వ్యవసాయం మీద కాన్‌సెంట్రేట్ చేయాలి, ఇక్కడే కాదు దేశం మొత్తం ఆలోచించి ఇంకా ఎక్కువ సబ్సిడీలు ఇవ్వవలసిన అవసరం వున్నది. డబ్ల్యుటిఒ వస్తావున్నది. గ్లోబల్ ఎకానమీ కాంపిటీషన్ పెరుగుతావున్నది. వ్యవసాయం గురించి మన అందరం మాట్లాడుతున్నాము ఇంకా ఎక్కువ డబ్బులు ఖర్చు పెట్టడం, మనందరం కనుక కాన్‌సెంట్రేట్ చేస్తే ఇన్‌ఫర్మేషన్ టెక్నాలజిలో ప్రపంచానికి లీడర్‌షిప్ ఇచ్చిన ఇండియా, వ్యవసాయానికి కూడా ప్రపంచానికి లీడర్‌షిప్ ఇచ్చే అవకాశం వున్నది. దానిని మనం ఆలోచించవలసిన అవసరం వున్నది. ఈ రోజు మాట్లాడితే కొంతమందికి తమాషాగా అనిపించవచ్చు కాని డెఫనెట్‌గా మనం చేయగల్గితే ఈ రోజు రైతుల దగ్గర ప్రపంచం మొత్తం పై బ్రహ్మాండంగా పనిచేయగల్గుతారు. ఆ విధంగా పనిచేసినప్పుడు మనందరం కూడా శ్రద్ధ చూపిస్తే రాబోయే రోజుల్లో తప్పకుండా వ్యవసాయం కూడా ప్రపంచంలో ఆదర్శంగా చేసే అవకాశాలు వస్తాయి. సహకార సంఘాల గురించి నేను చెప్పనక్కరలేదు. అంతా అస్తవ్యస్తం చేశారు. ఏ విధంగా చేశారు అంటే డై రక్టు ఎలక్షన్ ఇన్‌డైరక్టు ఎలక్షన్‌గా తీసుకొచ్చారు. ఇంకొక ప్రక్క ఎందుకు అంత అసూయ, ఆ రోజు మ్యాక్స్ చట్టం వచ్చింది. మ్యాక్స్ చట్టంవల్ల బారతదేశంలో సహకార రంగం ఆదర్శం అయినది. అధికారులు ఎవరు కూడా ఇంటర్‌ఫియర్ కాకుండా మ్యాక్స్ చట్టం ద్వారా రైతులకు మెరుగైన సేవలు అందించడం కోసం అన్ని రంగాలలో తీసుకొనిరావాలని అనుకున్నాము. ముందు డెయిరీలకు పోయాము, షుగర్ ఫ్యాక్టరీలకు పొమ్మన్నాము, కోఆపరేటివ్ రంగంలో ఉన్న అందరిని కూడా మ్యాక్స్ చట్టం క్రిందకు పొమ్మని చెప్పి ఆ రోజు ఆఫర్ చేశాము. ఈ ప్రభుత్వానికి ఎంత కోపం అంటే 1989-94లో కాంగ్రేస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నా రాష్ట్రంలోని డెయిరీలు అన్నీ శాఖలు కూడా తెలుగుదేశం పార్టీ దగ్గరనే ఉన్నాయి ఈ రోజు కూడా మ్యాక్స్ చట్టంలో తెలుగుదేశం పార్టీ హయంలో వుంటే చూసి ఓర్వలేక రాత్రికి రాత్రే ఒక చట్టాన్ని తీసుకొచ్చి మళ్లీ కోపరేటివ్ రంగంలోకి తీసుకొచ్చి మొత్తం డయిరీలు అన్నీ భ్రష్టుపట్టించాలని ప్రయత్నం చేస్తే ఇది సబబా అని నేను అడుగుతున్నాను. అన్ని కూడా లాభాలు గడిస్తున్నాయి ఈ రోజు కోర్టు స్టే చేసే పరిస్థితి వచ్చింది. ఆ మాదిరి చేయడం న్యాయమా మీరుఆలోచించాల్సిన అవసరం వున్నది. ఎవరైతే కోపరేటివ్ మంత్రులు ఉన్నారో ఆలాంటి వారు అంతా కూడా ఈ చట్టాన్ని తీసుకొచ్చి రాజకీయ కక్ష కోసం తప్ప ప్రజల బాగుకోసం, రైతులు సంక్షేమం కోసం కానే కాదు, అ విషయాన్ని కోర్టు తప్పుపట్టడం జరిగింది. నీటిపారుదల రంగం మీద నేను ఇంతకుమునుపే చెప్పాను. ఇదే హౌస్‌లో ముఖ్యమంత్రిగారు చెప్పారు. ఆ రోజు మేము 11 వేల కోట్ల రూపాయలు ఖర్చు పెట్టాము. అంతకు మునుపు 2,800 కోట్ల రూపాయలు 5 సంవత్సరాలలోఖర్చు పెడితే దానిని 11 వేల కోట్ల రూపాయలకు పెంచాము. 10 లక్షల ఎకరాలకు అదనంగా ఆయకట్టు తీసుకున్నాము. 18 లక్షల ఎకరాల గ్యాప్ ఆయకట్టు వున్నది అవి అన్నీ స్టెబులైజ్ చేశాము. దాని ఫలితాలు మనం ఈ సంవత్సరం చూస్తున్నాము. ఈ రోజు ప్రభుత్వం 2, 5 సంవత్సరాలని చెబుతున్నారు. దానిని మేము ప్రశ్నించడం లేదు. వచ్చింది కూడా ఒక ట్రాన్సుపరెన్సీ లేకుండా పోయింది. మనకు కృష్ణా, గోదావరి మనకు ముఖ్యనదులు. ఆ నదీ జలాలు మనం సద్వినియోగం చేసుకోవాలి. కృష్ణాలో కొన్ని సమస్యలు ఉన్నాయి. గోదావరిలో నీళ్లు ఉన్నాయి కాని ఎక్కడ చూసిన లిఫ్టు ఇరిగేషన్ తప్ప ఎక్కువ వచ్చే అవకాశం లేదు. ఈ హౌస్‌లో ఎన్నో సార్లు మనం డిస్‌కస్ చేశాము. తెలుగుదేశం ప్రభుత్వం హాయాంలో కృష్ణాలో ఉండే మిగులు జలాల్ని రాష్ట్ర ప్రయోజనాల కోసం, వెనుకబడిన ప్రాంతాల కోసం అది కూడా రాయలసీమ, తెలంగాణాలో

వెనుకబడిన ప్రాంతాలకు ఉపయోగించాలని మొట్టమొదట శ్రీ ఎన్.టి.రామారావుగారు ప్రారంభించారు. తెలుగుదేశం పార్టీ ప్రారంభించింది . మీరు ఎప్పటి నుంచే అధికారంలో ఉన్నారు అప్పుడు మీకు ఆలోచన రాలేదు. కాని ఎన్.టి.రామారావుగారికి ఆలోచన వచ్చింది బచావత్ అవార్డు వచ్చిన తరువాత మనకు మిగులు జలాలు ఉన్నాయి, ఈ జలాలను ఉపయోగించుకోవాలని ఆయన ఆలోచించారు. ఆ రోజు తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో చాలా స్పష్టంగా గోదావరి జలాలు ఏవిధంగా ఉపయోగించుకోవాలో మనకు ఉండే అస్యూర్డు వాటర్ అంతా పద్ధతి ప్రకారం యాలకేషన్ చేశాము. కృష్ణా నదిలో నీరు ఏ విధంగా ఉపయోగించుకోవాలి దానిపైన కూడా యాలకేషన్ జరిగిన తరువాత మిగులు జలాలు, వరద జలాలు ఏ విధంగా ఉపయోగించాలి, తెలుగుగంగ, ఎస్ఎల్బిసి, గాలేరు–నగరి-, హంద్రీ-నీవా ఇవి అన్నీ మనం ప్రారంబించాము. ఈరోజు మీరు ఏ విధంగా ముందుకు పోయారో మీరు ఆలోచించుకోవలసిన అవసరం వున్నది. దీని మీద మీరు ఎక్కువగా మాట్లాడారు, మాట్లాడమే కాదు కనఫ్యూజ్ చేశారు. నాగార్జునసాగర్ ఆయకట్టుకి వాళ్లకి గ్రావిటిలో నీరు వస్తావుంటే కాదు, కాదు నేనుదుమ్ముగూడెం ద్వారా నీరు తీసుకుపోయి నాగార్జునసాగర్లో వదిలిపెట్టి అక్కడ నుంచి నీరు శ్రీశైలం, అక్కడ నుంచి రాయలసీమకు, ఇంకోప్రాంతానికి తీసుకుపోతామని మాట్లాడారు. ఇంకొక ప్రక్క చూస్తే నికర జలాల్ని అస్యూర్డు వాటర్ వుంటే కాదు కాదు మీకు అంతా వరద జలాల్ని ఇస్తామని మాట్లాడారు. వరద జలాలు ఎన్ని వస్తున్నాయో ఒక పద్ధతి లేకుండా మీరు ప్రాజెక్టులు అన్ని ప్రారంభించారు. క్లారిటితో ఉండాలి. మనకు ఎంత వాటర్ వున్నది, ఏదైనా ప్రాజెక్టు కట్టాలనుకున్నప్పుడు మనకు కొన్ని ప్రాంతాలు వెనుకబడి వున్నాయి, నీటి అవసరం చాలా వున్నది . ప్రతి ఒక్కరికి సెంటిమెంటు వుంది. దీనిని స్పష్టంగా అన్ని రాజకీయ పార్టీలను పిలిపించి మీరు ఒకసారి చర్చచేసి కార్యక్రమాలు తీసుకోవాలి. ఈ విధంగా ఇంతకు మునుపు యాలకేషన్ అయినాయి. ఈ వాటర్ మిగులు వున్నది. ఈ వాటర్ని ఈవిధంగా తీసుకుపోవాలని అనుకుంటున్నాము. వాళ్లకి కూడా అనుమానం లేకుండా సేఫ్గార్డ్సు పెడదాము.

(అంతరాయం)

నేను ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు దూరదృష్టితో 800 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టి కృష్ణా జలాలను తీసుకొచ్చాము. నీరు మాదే, మీ నీరు కాదు. మీరు చెప్పిన మాటలు అన్నీ కాగితాలపైనే ఉన్నాయి, కాగితాలపైన వుండేవి కాగితాలపైనే వుంటాయెమో నీళ్లు వస్తాయో రావో దేవుడికే తెలియాలి.

మ.2.30

CHAIRMAN: The time allotted is one hour. Already 20 minutes crossed. Please, conclude.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు: మీరు స్పీకర్గారితో మాట్లాడండి. మీరు నిలిపివేయమంటే అప్పుడు కూర్చుంటాను.

CHAIRMAN: Business Advisory Committee has decided about the allocation of time for each party. ఇంకొక 5 మినిట్స్ తీసుకోండి.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు: ఇంకొక 45 నిమిషాలు తీసకుంటాను.

CHAIRMAN: It is not possible.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు: ఈ హౌస్లో కొన్ని సంప్రదాయాలు ఉన్నాయి. లాస్ట్ టైమ్ నేను 2 గంటలపైన మాట్లాడాను. గతంలో ప్రతిపక్ష నాయకునిగా ఉన్న రాజశేఖరరెడ్డిగారు 3 గంటలపైన మాట్లాడారు.

CHAIRMAN: You are setting a benchmark. Please conclude in 5 minutes.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు: స్పీకర్గారిని కనుక్కోండి. మీరు ఎక్కడ నిలిపేయమంటే అక్కడ నిలిపేస్తాను. టైమ్ లేదంటే నేను నిలిపేస్తాను, కూర్చుంటాను.

CHAIRMAN: Within 5 minutes you have to conclude.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు: ఈ ప్రభుత్వం వచ్చినప్పటినుండి చాలా అనుమానాలు, అదేమాదిరిగా కొన్ని ప్రాంతాలకు అపోహలు చాలా వచ్చాయి. తెలుగుదేశంపార్టీ చాలా స్పష్టంగా ఈ రాష్ట్రానికి ప్రాజెక్ట్‌లు కావాలంటున్నది. ప్రాజెక్ట్‌లు కట్టటాన్ని పూర్తిగా ఆహ్వానిస్తాము. ఆ ప్రాజెక్ట్‌లు కూడా వెనుకబడిన ప్రాంతాలకు ఎక్కువగా కావాలి. ఒక స్పష్టమైన అవగాహన ప్రజలకు ఉండేట్లుచూడాలి. మొన్న కూడా బి.ఎ.సి.లో ముఖ్యమంత్రిగారిని, గవర్నమెంట్‌ను అడిగిందేమంటే ప్రాజెక్ట్‌లవారీగా వాటర్ ఎలొకేషన్ తెలియచేస్తే ప్రజలకు ఉన్న అనుమానాలన్నీ పోతాయి. రెండు, మూడు నెలల్లో పెడతామని అన్నారు. వీరు ప్రారంభించిన ప్రాజెక్ట్‌లకు కొన్ని గైడ్‌లైన్స్, బెంచ్‌మార్క్‌లు లేవు. హంద్రీ-నీవా ప్రాజెక్ట్‌క్రింద 40 టి.ఎం.సి.లతో 6 లక్షల ఎకరాలు సాగవుతుందని పెట్టారు. ఎల్లంపల్లి క్రింద 1 టి.ఎం.సి.తో 20,000 ఎకరాలు సాగవుతుందని పెట్టారు. ఇందిరాసాగర్, దుమ్ముగూడెం ఎత్తిపోతల పథకాలద్వారానైతే 20 టి.ఎం.సి.లకు 4 లక్షల ఎకరాలని పెట్టారు. కల్వకుర్తి క్రింద 25 టి.ఎం.సి.లతో రెండున్నర, మూడున్నర, 6 లక్షల ఎకరాలకు పెరిగిపోయింది. ఎవరు అడిగినప్పటికీ ముఖ్యమంత్రిగారు చాలా స్పష్టంగా చెబుతున్నారు. మీకు నీరు కదా కావాల్సింది, మూడు లక్షలు కాకపోతే ఆరు లక్షలు చేస్తామని అక్కడికక్కడే శాంక్షన్‌చేసే పరిస్థితికి వస్తున్నారు. పోలవరంక్రింద 1 టి.ఎం.సి.కి 3,000 ఎకరాలని చెబుతున్నారు. ఇదేవిధంగా జరుగుతుందో నాకు అర్థంకావటంలేదు. పోలవరం ప్రాంతంలో ఎక్కువ వర్షపాతం పడుతుంది. మంచి ఫర్టైల్ ల్యాండ్ అక్కడ ఉన్నది. అటువంటిచోట తక్కువ నీటి అవసరం ఉంటుంది. తెలంగాణా, రాయలసీమలలో వరి వేయాలంటే ఎక్కువ వాటర్ అవసరం అవుతుంది.

ఒక్కొక్క ప్రాజెక్ట్‌కు ఒక్కొక్క రకంగా ఆయకట్టు చెప్పి అందరికీ అనుమానాలు వచ్చేట్లు చేస్తున్నారు. లిఫ్ట్ ఇరిగేషన్‌పై కమ్యూనిస్ట్ పార్టీ మిత్రులు పెద్ద గొడవ చేశారు. నేను ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు లెఫ్ట్‌గాని, రైట్‌గాని సమానంగా ఉండాలనే ఉద్దేశ్యంతో రిపెయిర్స్ అన్నీ చేసి గవర్నమెంటే రన్‌చేయటానికి ఇన్ ప్రిన్సిపల్‌గా యాక్సెప్ట్ చేయటం జరిగింది. ఈరోజు పెద్దయెత్తున లిఫ్ట్ పెడుతున్నారు.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ: అధ్యక్షా, .................. (అంతరాయం)

డా. ఎన్. జనార్ధనరెడ్డి (నాగర్‌కర్నూలు): కూర్చో.................. (అంతరాయం)

ఛైర్మన్: ప్లీజ్ కూర్చోండి. The Members are requested to show some restraint.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు: అధ్యక్షా, నేను constructive criticism చేస్తున్నాను. సమాధానం చెప్పమనండి, లేకపోతే కరెక్ట్ చేసుకోమనండి. ఇదే హౌస్‌లో మార్నింగ్ కమ్యూనిస్ట్ మిత్రులు చెప్పారు. ఒకప్పుడు చిన్నచిన్న లిఫ్ట్‌లు ఉండేవి. నీటి అవసరాలను గుర్తుచేసుకుని ఎస్.ఎల్.బి.సి. సక్సెస్ అయిన తరువాత, భారతదేశంలోనే ఎలిమినేటి మాధవరెడ్డి కెనాల్ బాగా సక్సెస్ అయినది. అది చూసిన తరువాత అందరికీ ఒక నమ్మకం వచ్చింది. దానితో కల్వకుర్తి స్టార్ట్ చేశాము. అదేమాదిరిగా దేవాదుల స్టార్ట్ చేశాము. ఇంత పెద్దయెత్తున లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్స్ కట్టేప్పుడు ఎగ్జిస్టింగ్ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్స్ రన్ చేయటం ప్రభుత్వ బాధ్యత అవునా, కాదా? రైతులకు టెక్నాలజీ ఉందా? రైతులు చేసుకోగలరా? మాకవన్నీ తెలియవు, మీకు అప్పచెబుతాము, మీరు అవన్నీ చేసుకోవాలంటే వారు ఏవిధంగా రన్‌చేసుకోగలరో ఆలోచించుకోవాలి. మీ పాలసీలో రేపు ఏవిధంగా పెట్టబోతున్నారు? వేల కోట్ల రూపాయలుపెట్టి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్‌లు కట్టిన తరువాత వాటిని రన్‌చేయలేని పరిస్థితిలో అవి ఏవిధంగా మూలనపడిపోతాయో ఆలోచించాలి.

మొబిలైజేషన్ అడ్వాన్సెస్ ఇచ్చారు. హైదరాబాద్‌లో భూముల రేట్లు ఆకాశాన్ని అంటుతున్నాయి. ఎవరికీ అర్థంకావటంలేదు. ఎప్పుడైతే మొబిలైజేషన్ అడ్వాన్సెస్ క్రింద ఫండ్స్ ఇచ్చారో, వారు అక్కడ పనులుచేయవలసిన పనిలేదు కాబట్టి రాజకీయ నాయకులు, కాంట్రాక్టర్స్ విపరీతంగా భూములమీద పెట్టారు. దానివలన భూముల ధరలు 5, 6 నుండి 10 కోట్లు అయ్యే పరిస్థితి వచ్చింది. దీనిపైన విజిలెన్స్ కమిషన్ కూడా తప్పుపట్టింది. పనికాకుండా విపరీతంగా ఎందుకు మొబిలైజేషన్ అడ్వాన్స్‌లు ఇచ్చారు? ఒక పద్ధతిలేకుండా ఎందుకు ఇచ్చారు? ఇప్పటికైనా వెరిఫై చేశారా? వెరిఫైచేస్తే ఏ యాక్షన్ తీసుకుంటారు? ఇంటర్నల్ బెంచ్ మార్క్‌లు పెట్టుకున్నారు. రోజుకు ఒకటి వేశారు. జనార్ధనరెడ్డిగారు ఇదే హౌస్‌లో పెద్ద డాక్యుమెంటరీ ఎవిడెన్స్‌తో కల్వకుర్తిలో ఏమేమి ఉన్నాయో మొత్తం తీసుకువచ్చి చెప్పారు. కనీసం ముఖ్యమంత్రిగారుగాని, డిపార్ట్‌మెంట్‌వారుగాని ఇదంతా వచ్చింది కాబట్టి ఒకసారి వెరిఫై చేద్దాము, ఎగ్జామిన్ చేద్దాము, దీనివలన కాంట్రాక్టర్‌కు భయం ఉంటుంది అనేవిధంగా కాకుండా పూర్తిగా వారిని సమర్ధించారు.

ఎల్లంపల్లికి రూ.1366 కోట్లు అన్నారు. దానిని రూ.1757 కోట్లు చేశారు. దుమ్ముగూడెం రూ.6624 కోట్లు అన్నారు. దానిని రూ.8,000 కోట్లు చేశారు. పోలవరం రూ.7900 కోట్లు అని చెప్పి దానిని రూ.16,000 కోట్లకు పెంచారు. ఈనాడు అందరూ అడుగుతున్నారు. పోలవరంలో పార్లల్‌గా రెండు కాలువలు త్రవ్వుతున్నారు. చరిత్రలో మిగిలిపోతాము. అక్కడ రెండు కాలువలు ఎందుకు? రాజేశ్వరరావుగారు చెప్పినట్లు ఒక కిలోమీటరుకు ల్యాండ్ ఎక్విజిషన్ పూర్తిచేశారు. అది ఫర్టైల్ ల్యాండ్. అంత ఫర్టైల్ ల్యాండ్‌లో ఎక్విజిషన్ చేయటంవలన వేలమంది రైతులు నిరాశ్రయులు అవుతున్నారు, అనాథలు అవుతున్నారు. అవసరమైతే ఉన్న ఒక్క కాలువను వెడల్పుచేసుకోవచ్చును. రెండు కాలువలు రావలసిన అవసరం ఏముంది? ఒక్కొక్క కాలువ రూపాయికో, రెండు రూపాయిలకో పూర్తికాదు. వెయ్యికోట్లు, రెండు వేల కోట్లు ఒక్కొక్క కాలువకు అవసరమవుతాయి. ఇంత పెద్దయెత్తున ఎందుకు కడుతున్నారో మీరే చెప్పాలి. పోలవరం లెఫ్ట్, రైట్ కెనాల్స్‌క్రింద మీరు చూపించింది 7 లక్షల ఎకరాలు. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో తాటిపూడి, పుష్కర ఎత్తిపోతల పథకాలద్వారా 4,000 ఎకరాలకు నీరు వస్తుంది. అదనంగా మీరు తీసుకువచ్చేది 3 లక్షల ఎకరాలు. అందుకోసం ఎన్ని వేల కోట్ల రూపాయలు ఖర్చుచేస్తున్నారో చెప్పాలి. 7 లక్షల ఎకరాలకు అంత కాలువలు ఎందుకు? అది కూడా చెప్పాలి.

మీరు నిమిషానికి ఒకటి చెబుతున్నారు. అసెంబ్లీలో ఒకటి, బయట ఒకటి, గవర్నమెంట్ ఆఫ్ ఇండియాకు క్లియరెన్స్ కోసం ఒకటి, కోర్టుల్లో ఒకటి మాట్లాడుతున్నారు. టోటల్‌గా కన్‌ఫ్యూజ్‌చేస్తున్నారు. దానివలన అందరికీ అనుమానాలు వస్తున్నాయి. ఈరోజు తెలుగుదేశంపార్టీ ప్రాణహిత, చేవెళ్ల కూడా కావాలని ఉద్యమం చేస్తున్నారు. అది కూడా మీరు ఆలోచించాలి. పోలవరం, ఇచ్చంపల్లి రెండూ కావాలని అనుకున్నాము. చాలా స్పష్టంగా ఆలోచించాము. పోలవరం ప్రాజెక్ట్ సక్సెస్ అవుతుందని అనుకున్నాము. పోలవరం ప్రాజెక్ట్‌తోపాటుగానే చేవెళ్ల ప్రాణహిత కూడా తీసుకురావాలి. ఇప్పటికీ మీరు ఆలోచించటంలేదు. మీరు చేసిన ప్రాజెక్ట్‌లకు వ్యతిరేకించటంలేదు. మీరు అంతా ఒక పద్ధతిలేకుండా చేస్తున్నారు.

డబ్బులు తెస్తామని చెప్పారు. రెండు ఏళ్లు అయినది. ఎక్కడనుండి తెస్తారో స్పష్టంగా చెప్పటంలేదు. సంక్షేమ కార్యక్రమాలను పూర్తిగా విస్మరిస్తున్నారు, బీదవారిని విస్మరిస్తున్నారు. తొందరపాటు నిర్ణయాలవలన డబ్బు డ్రైయిన్‌లో పోసినట్లుగా అయిపోతోంది. ఎస్.ఆర్.ఎస్.పి. వరద కాలువ విషయానికి వస్తే కేటగిరీ-2లో 7 ప్యాకేజెస్ ఇచ్చారు. 70 కిలోమీటర్స్‌నుండి 122 కిలోమీటర్లకు తెచ్చారు. రూ.528 కోట్ల ఎస్టిమేట్ చేయగా రూ.328 కోట్లకు టెండర్స్ వచ్చాయి. వాటిని కేన్సిల్‌చేసి కేటగిరీ-1కు మార్చి మూడు ప్యాకేజెస్‌చేసి రూ.532 కోట్లకు అగ్రిమెంట్ చేసుకున్నారు.
మ.2.40

ఆ విధంగా రు. 532 కోట్ల నుండి రు. 308కోట్లకి చేస్తూ ఒక్కదానిలోనే రు. 204 కోట్లు కేటగిరీ వన్‌కు చేశారు. మేము చేసినప్పుడు రు. ఐదు కోట్లకే చేశాము. నేను అది అడగడం లేదు. నేను అడుగుతున్నాను ముఖ్యమంత్రి గారిని ఈ రికార్డ్స్ మీవి. మేం చేసినవి కాదు. మీ ప్రభుత్వంలోనే ఇవన్నీ జరిగిన తరువాత మీరు రు. 5 కోట్లు వుంటే, దానిని కేటగిరీ-2లో కిలోమీటర్‌కి రు. 9 కోట్లు వస్తే దానిని కేన్సిల్ చేసి కేటగిరీ-1 వన్ క్రింద తీసుకొచ్చి రు. 14 కోట్లు ఇచ్చారంటే పేదవారి వెల్ఫేర్‌కు డబ్బులు లేకుండా పోతున్నాయి. ఈ ఫిగర్స్ వాస్తవం కాకపోతే ముఖ్యమంత్రి గారూ మీరు ఆలోచించండి మేము దేనికైనా సిద్ధంగా వున్నాము. రికార్డ్స్ అన్నీ స్పీకర్ దగ్గర పెట్టండి. లేకపోతే మీకు నమ్మకమున్న ఒక జడ్జిని పెట్టండి. చూడమనండి. ఇంకేమీ అవసరం లేదు మీ అధికార దుర్వినియోగానికి పరాకాష్ట వరద కాలువలో జరిగిన అవినీతి తప్ప మరొకటి కాదు. కేవలం ఫిగర్స్‌తో చెబుతున్నాను. దానిపైన చెప్పవలసిందిగా ముఖ్యమంత్రి గారిని కోరుతున్నాను.

ఛైర్మన్‌ః చంద్రబాబు నాయుడు గారూ, You have to conclude now.

శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడుః అదేమాదిరిగా అధ్యక్షా, ఎల్లంపల్లి స్టేజ్ టులో ఇంటర్నల్ బెంచ్ మార్క్ క్రింద రు. 1366 కోట్లు వచ్చింది ఇ. నెట్ ద్వారా. దాన్ని రాత్రికి రాత్రి మార్చివేశారు. ఇది ఎంత ఈజీ అయిపోయిందంటే ఇంజనీర్స్‌కి..... ఒక ఎస్ ఇ ఒక సి ఇ దీనికి సంబంధించిన ఫిగర్స్ మార్చివేసే పరిస్థితికి వచ్చారు. ఇ నెట్‌లో రు. 1366 కోట్లు వస్తే రాత్రికి రాత్రే రు. 1737 కోట్లు చేశారు. అంటే ఏ విధంగా ఎస్టిమేట్స్ టెక్నికల్‌గా మార్చివేస్తున్నారో ఇది ఒక ఉదాహరణ. అదేవిధంగా ఇంటర్నల్ బెంచ్ మార్కింగ్ ఏవిధంగా వుందో దీనిని బట్టి అర్థమవుతుంది. అదేమాదిరిగా గోదావరి లెఫ్ట్ స్కీమ్ స్టేజ్ టుకి దాదాపు రు. 1300 కోట్ల నుండి రు. 1870 కోట్లకి పెంచారు. ఇదే కాకుండా కేటగిరీ వన్ ప్రీ క్వాలిఫికేషన్‌లో ఎంపిక సక్రమంగా వుందో లేదో కూడా చూడకుండా కాంట్రాక్టర్స్ ఇచ్చిన సర్టిఫికెట్స్ అన్నీ వెరిఫై చేశారా, అన్నీ సరిగా వున్నాయా, బ్యాంకు గ్యారంటీ వెరిఫై చేశారా, అది సక్రమంగా వుందా ఇవన్నీ కూడా ఏమీ ఆలోచించలేదు. ఒక ఉదాహరణ మాత్రం చెబుతాను. స్కాన్‌స్కా వాళ్లు తప్పుడు సర్టిఫికెట్ ఇచ్చి సిమిలర్ వర్క్ ఎక్స్‌పీరియన్స్ అని ఇచ్చారు. కాని దానికి ఆ సిమిలర్ వర్క్ ఎక్స్‌పీరియన్స్ వుండే పరిస్థితి లేదు. అలాంటి వారికి రు. 600 కోట్ల విలువైన పనులను అప్పజెప్పే పరిస్థితికి వచ్చారు. ఇదే చెప్పాము. ఎందుకు మీరు ప్రిస్టేజియస్‌గా పోతున్నారు? ఇది జరిగిన తరువాత మనం ఆలోచించాల్సిన అవసరముంది. ఇది ప్రజా ధనం . పేదవారి వెల్ఫేర్‌కు డబ్బులు లేవు. మనం ప్రాజెక్టులు కట్టాలనుకున్న ప్పుడు ఎక్కడైతే తప్పు జరుగుతుందో అక్కడ యాక్షన్ తీసుకుంటేనే వారికి భయం వుండే అవకాశం వస్తుంది. కాని అది చేసే పరిస్థితిలో లేరు. అదేమాదిరిగా ఈ రోజు కేటగిరీ వన్‌కాని, కేటగిరీ టు కాని కాంట్రాక్టర్స్‌కు మీరు ఇచ్చినప్పుడు బ్యాంక్ గారంటీలు మీరు వెరిఫై చేశారా? ఇ ఎమ్ డి గాని, ఎఫ్ ఎస్ డి కాని, అదేమాదిరిగా మొబిలైజేషన్ అడ్వాన్స్ కాని, వాటన్నింటికి బ్యాంకు గ్యారంటీలు వున్నాయా? ప్రాతిపదిక వుందా? అవి కూడా చూడవలసిన అవసరముంది. అవి కూడా చెప్పాల్సిన అవసరముంది. అధ్యక్షా, నిన్న, మొన్న పేపర్లలో కూడా చూశాము. ఇది వాస్తవం కూడా. 300 మీటర్ల కాంక్రీట్ డ్యామ్‌ను ఎర్త్ డ్యామ్‌గా చేశారు. ఫౌండేషన్ డెప్త్‌ను తగ్గించి వేశారు. అదేమాదిరిగా ఎల్లంపల్లిలో 79 వస్తూంటే 62కి తగ్గించారు. కల్వకుర్తి టన్నెల్ వ్యాసాన్ని కాని, కాలువ సామర్థ్యాన్ని కాని సిఇ, సిడి ఒ పదే పదే డిజైన్స్ అన్నీ మార్చివేశారు.

ఛైర్మన్‌ః చంద్రబాబు నాయుడు గారూ, ప్లీజ్ కంక్లూడ్...........

శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడుః అవుకు గాని, గండికోట కాని, ఈ సోరంగం టెండర్స్ అన్నీ కూడా సి ఇ నే ఛార్జ్ తీసుకోవడం కోసం అక్కడ అనేకసార్లు మార్చివేశారు.

ఛైర్మన్‌ః చంద్రబాబు నాయుడు గారూ, ప్లీజ్ కంక్లూడ్.

శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడుః నేను ప్రభుత్వాన్ని అడిగేది అధ్యక్షా........ ఈ విధంగా అవినీతి జరిగినప్పుడు దానిపైన యాక్షన్ తీసుకోవడం ప్రభుత్వ బాధ్యత అవునా కాదా? తీసుకుంటే ఏవిధమైన యాక్షన్ తీసుకున్నారు? మీరు అవన్నీ కూడా ట్రాన్స్‌పరెంట్‌గా చేయవలసిన అవసరముందా లేదా? ఈ రోజున ప్రజా ప్రభుత్వం ఇన్‌ఫర్మేషన్ చట్టం తీసుకొచ్చారు. ఆ చట్టం దానికి పనికి వస్తుందా?కనీసం అందులో వున్న స్పిరిట్‌ను చూసుకుంటే ఇలాంటి విషయాలపై అందరికీ ఇన్‌ఫర్మేషన్ ఇవ్వాలి మీరు ఇరిగేషన్ విషయాలపై ఇన్‌ఫర్మేషన్ ఇవ్వకుండా దాపరికం పెడుతున్నారు. అందరికీ చూపకుండా అడ్డుపడుతున్నారు. దీనిని బట్టి చూస్తే ప్రజలకు కాని, అందరికి కాని అనుమానాలు పెరుగుతున్నాయి తప్ప మరొకటి కాదు. ఈ రోజు ఈ ప్రభుత్వం చేసే కార్యక్రమాల వల్ల ప్రాంతీయ విభేదాలు పెరిగే పరిస్థితి వస్తుంది. మా అనుమానాలు పెరిగేపరిస్థితి వస్తుంది. ఈ రోజు అన్ని రాజకీయ పార్టీలు, మేము అడుగుతున్నాము. మీరు నీటి అలొకేషన్ ఏ విధంగా చేస్తారో చెప్పకుండా కాలయాపన చేస్తున్నారు. ఇందులో అవినీతి జరిగిందని అందరూ చెబుతూంటే తిరిగి మా మీద దాడి చేసే పరిస్థితికి వస్తున్నారు తప్ప ఇది వాస్తవం కాదని ప్రూవ్ చేసుకునే పరిస్థితిలో లేరు. ఎక్కడికి పోయినా ముఖ్యమంత్రి గారు చెబుతున్నారు. నేను అంతా మీటింగ్స్ పెట్టినా ప్రూవ్ చేసుకోలేకపోయారని చెబుతున్నారు. మేము ప్రూవ్ చేసుకుంటామా అధ్యక్షా? మేం ఒక ఆరోపణ పెట్టిన తరువాత గవర్నమెంట్ దగ్గర రికార్డ్స్ వుంటాయి కాబట్టి ఆ రికార్డ్స్ చూపించి ప్రజలకు చెప్పాలి. ఇది జరగలేదు, ఈ డాక్యుమెంట్స్ వున్నాయి, మీరు చూడండి అని చెప్పేది పోయి ప్రతి రోజూ మా మీద ఎదురు దాడి చేయడం సబబు కాదు ఈ విషయం కూడా ప్రభుత్వం గుర్తు పెట్టుకోవాల్సిన అవసరముంది.

ఛైర్మన్ః చంద్రబాబు నాయుడు గారూ, we have to respect the Members of the House. The other legislature parties have also to be given time and we have to finish it. Please conclude.

( తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి ఇంటరప్షన్స్ )

శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడుః నేను చెప్పేది విన్న తరువాత మీరు ఏమి చేయమంటే అది చేస్తాను. ఇప్పుడు మీరు కూర్చోమంటే స్ట్రెయిట్ అవే ఐ విల్ సిట్ అండీ నాకు అబ్జెక్షన్ లేదు.

CHAIRMAN: The choice is yours.

శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడుః గతంలో మీరు లేరు ఇంతకుముందు ఒక పద్ధతి ప్రకారం రన్ చేసిన హౌస్ ఇది. నేను ఐదారు గంటలు మాట్లాడతానని చెప్పలేదు. ఇంకొక హాఫనవర్‌లో ముగిస్తాను. నేను ఇంతకుముందు కూడా చూశాను. కొంతమంది కొన్ని సందర్భాలలో రెండున్నర గంటలు, మూడు గంటలు కూడా మాట్లాడారు. ఎగ్జాక్ట్ లీ బై త్రీ ఫిఫ్టీన్ ఐ విల్ క్లోజ్ అండీ. మీరు కాదంటే ఐ విల్ సిట్ అండీ. నో ప్రాబ్లం.

CHAIRMAN: Half an hour is very difficult. You can take another 5-10 minutes and conclude your speech.

(Interruptions)

CHAIRMAN: It is my duty to remind you and you have to oblige.

(Interruptions)

You have crossed the time limit by forty-five minutes. Let other Members also get an opportunity. This allocation of time has been decided by B.A.C., and we have to honour it.

SRI PONNALA LAKSHMIAH: I have got lot of respect for the Leader of the Opposition. ఇరిగేషన్ ప్రాజెక్టుల గురించి ఆయన లేవనెత్తిన ప్రతి అంశానికి సమాధానం చెప్పాల్సిన బాధ్యత ఆ శాఖ మంత్రిగా నా పైన వున్నది. I have a right to reply and I have a right to clarify to this House.

(Interruptions from the Hon'ble Members belonging to T.D.P.)

CHAIRMAN: Please take your seats. Let me explain. The Leader of the Opposition has made certain remarks and as a Minister for Major Irrigation he wants to clarify on the points relating to the Irrigation and the rest will be replied tomorrow by Hon'ble Chief Minister.

(Interruptions from Dr. N. Janardhan Reddy)

Let the Minister explain his stand. I have to give him an opportunity because he wants to clarify on Irrigation.

మ.2.50

SRI PONNALA LAXMAIAH : This is not my intention at all. I want to clarify at least one point. గతంలో ముఖ్యమంత్రిగా పని చేసిన వారు, ప్రస్తుతం ప్రతిక్షనాయకుడిగా వున్న పెద్ద చంద్రబాబు నాయుడుగారు సాంకేతికపర మైన అంశాలపై ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారు, అసత్య ప్రచారం చేస్తున్నారు. దానిపై క్లారిఫికేషన్ ఇవ్వవలసిన అవసరం ఉంది. ముఖ్యంగా దీనిలో 12 పాయింట్స్ ఉన్నాయి. I am not going into details. I will just clarify them.

(INTERRUPTIONS)

CHAIRMAN : I had very clearly participated in the speech when Leader of Opposition had made certain statements on Irrigation Minister garu. He wants to clarify. He is not interrupting. Please co-operate with the Chair.

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు : అధ్యక్షా, I am on point of order. సమయాభావాన్ని దృష్టిలో పెట్టుకుని మనం సమ యాన్ని కేటాయించుకున్నాం . Chapter-V : Governor's Address and Messages to the Assembly. In Page 19 - Scope of discussion during the time allotted - The House at liberty to discuss the matters referred to any such address on Motion of Thanks moved by the Member and seconded by the other Member. ఇది దాని స్కోప్. ఈ స్కోప్‌లో గౌరవ గవర్నర్‌గారి అడ్రస్ పై Thanks giving motion అయింది. Second చేయడం కూడా అయింది. మిగతా సభ్యులు మాట్లాడుతారు. ఇది ఒక పాయింట్. రెండవ పాయింట్ ఏమంటే, ఎప్పుడైనా క్లారిఫికేషన్స్ ప్రతి పక్షం వాళ్లు అడిగితే దానికి ప్రభుత్వం తరపున మంత్రిగారు in prinicple జవాబు చెబుతారు. ఈరోజు ప్రతిపక్షనాయకులు ఉప న్యాసం చేస్తుంటే, మంత్రిగారు లేచి క్లారిఫికేషన్ అడగడం విడ్డూరంగా ఉంది. ఏమైనా ఈరోజు గవర్నర్‌గారి అడ్రస్‌కే పరిమితమై మాట్లాడాలి. తమరి అనుమతితో మన ప్రోగ్రాము ప్రకారం ఎవరెవరు ఎంత సమయం తీసుకుని మాట్లాడుతారో అంతకే పరిమి తంకండి. వారు క్లారిఫికేషన్స్ అడిగితే, మళ్లీ మేము అడగవచ్చు కదా. అలాగే పోతే అది డిబేట్ అవుతుంది. So, kindly let the Opposition Leader speak.

(INTERRUPTIONS)

CHAIRMAN: I request all the Members to show restraint. I am glad that you have raised the point on Governor's Address and the procedure to be followed in the House. Please look at rule 18. It says that the Speaker in consultation with the Business Advisory Committee allot time. Since 35 minutes, I have been requesting the Leader of Opposition to wind up his speech. I request the Leader of Opposition to bear in mind and conclude his speech.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు : అధ్యక్షా, ఇంకా రెండు, మూడు ఐటెమ్స్ మాత్రమే ఉన్నాయి. వీలైనంత త్వరగా పూర్తి చేస్తాను. అబ్‌రప్ట్‌గా కూర్చోవడం మంచిది కాదు కదా. అధ్యక్షా, మీరు లేరు గాని ఇదే హౌస్‌లో రాజశేఖర్‌రెడ్డిగారు ప్రతి పక్ష నాయకులుగా ఉన్నపుడు ఆయన మూడు నాలుగు గంటలు కంటిన్యుయస్‌గా మాట్లాడే వారు . హౌస్‌లో రాత్రి పన్నెండు గంటలు, రెండు గంటల వరకు కూర్చున్నాం . మేము ఎప్పుడూ కూడా మధ్యాహ్నం 1.30 అవుతోంది, ఆకలవుతోందని చెప్ప లేదు. 1.30 వరకే కూర్చోవాలని చెప్పలేదు. ఈరోజు ఏదో కనికరించి కొంత టైము పెట్టారు . నేను ఎక్కడా కూడా సంబంధం లేకుండా మాట్లాడడం లేదు. ఎక్కడైనా తప్పు మాట్లాడితే ఎక్స్‌పెల్ చేయండి. ఐ యామ్ వెరీ క్లియర్, సబ్జెక్ట్ మీదే మాట్లాడ తాను.

CHAIRMAN: I will appreciate your concern.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు : అధ్యక్షా, ఒకసారి మనం పవర్ సెక్టార్‌ను కంపేర్ చేసి చూసుకుంటే, కాంగ్రెస్ హయాంలో 1983 వరకు, మళ్లీ 1989 నుంచి 1995 వరకు 4041 మెగావాట్లు ఉత్పత్తి చేశారు. తెలుగుదేశం ప్రభుత్వం వచ్చిన తర్వాత 6655 మెగావాట్లు ఉత్పత్తి చేశాం . 1995-2004 వరకు 4575 మెగావాట్లు ఉత్పత్తి చేయడం జరిగింది. 400 కెవి సబ్‌స్టేషన్స్ అంతకు ముందు ఒక్కటి కూడా లేదు, తెలుగుదేశం ప్రభుత్వం వచ్చిన తర్వాత 9 సంవత్సరాలలో మూడు ఏర్పాటు చేశాం . మీరు 220 కెవి సబ్‌స్టేషన్స్ 39 పెడితే, మరో 37 ఈ పదేళ్లలో వచ్చాయి. 132 కెవి సబ్‌స్టేషన్స్ 90 వస్తే మా హయాంలో 120 వచ్చాయి. 33 కెవి సబ్‌స్టేషన్స్ 987 వస్తే తెలుగుదేశం హయాంలో 1343 వచ్చాయి. మొత్తం సబ్‌స్టేషన్స్ 1116 అయితే, 1502 సబ్‌స్టేషన్స్ తెలుగుదేశం ప్రభుత్వ హయాంలోనే ఏర్పాటు చేయడం జరిగింది. ఈ లెక్కలను ఎవ్వరూ మార్చలేరు. ట్రాన్స్‌ఫార్మర్స్ ఒక లక్ష వుంటే, మరో 1.92 లక్షలు యాడ్ చేసి 2,22,238 కు తీసుకొచ్చాం . మొత్తం క్రాస్ సబ్సిడీ రూ. 19వేల కోట్లు ఒక్క వ్యవసాయ రంగానికే ఇచ్చాం . మీ దగ్గర కూడా లెక్కలున్నాయి. తలసరి వినియోగం 1997లో 384 యూనిట్లుంటే 560 యూనిట్లకు పెంచడం జరిగింది. అదే మాదిరిగా ఈరోజు మీరు చెబుతున్నారు, ట్రాన్స్‌మిషన్, డిస్ట్రిబ్యూషన్ కంపెనీలు చాలా బాగున్నాయని. తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో ఉన్నవే కంటిన్యూ చేస్తున్నారే తప్ప ఈరోజు మీరు కొత్తగా ఎఫీషియన్సీ పెంచలేదు. ఆ స్టాండర్డ్స్ అలాగే కంటిన్యూ అవుతున్నాయి.
మ.3.00

అదే మాదిరిగా పిఎల్ఎఫ్ 83లో 52 శాతం ఉంటే 2004లో 89 శాతం తీసుకువచ్చాము. థెఫ్ట్ 38 శాతం నుండి 20 శాతమునకు తగ్గించారని అన్నారు.

విద్యుచ్ఛక్తికి సంబంధించి కరెంటు లేనప్పుడు మేము వేరే రాష్ట్రాల నుండి కరెంటు కొని పంటలు కాపాడాము. మేము చాలాసార్లు డిమాండ్ చేశాము. ఈ సంవత్సరం 2003-04లో 361 మిలియన్ యూనిట్సు వేరే రాష్ట్రాలకు అమ్మారు. ఈ సంవత్సరం 439 మిలియన్ యూనిట్సు అంటే మొత్తం 800 మిలియన్ యూనిట్సు అమ్మారు. ఈ విధంగా ఎప్పుడూ జరగలేదు. మీరు 9 గంటలు కరెంటు ఇస్తామని, 7 గంటలకు తగ్గించారు. రైతాంగానికి కరెంటు ఇవ్వకుండా చేస్తున్నారు. పన్నెండు గంటలు కరెంటు కాకపోయినా కనీసం 9 గంటలైనా కరెంటు ఇవ్వవలసిన అవసరం ఉంది. ఇప్పుడు మా అనుమానం మీరు వేరే రాష్ట్రాలకు అమ్ముతున్నారు. అలా చేయకుండా రైతాంగానికి ఇచ్చి పంటలు కాపాడాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాను. ఇప్పుడు పంటలన్నీ వస్తాయి. బోర్లలో, బావులలో నీళ్లు అన్నీ పైనే ఉన్నాయి. కరెంటు లేక పంటలు ఎండిపోయే పరిస్థితి వస్తుంది. సరిగ్గా మేనేజ్‌మెంట్ లేక చాలా మంది చనిపోయే పరిస్థితి ఉంది. ట్రాక్టర్లలో, ఊర్లలో కరెంటు తీగలు పడి చరిత్రలో ఎన్నడూ లేని విధంగా కరీంనగర్‌లో ఇద్దరు, రాష్ట్రం అంతా సుమారు పది , పన్నెండు మంది చనిపోయే పరిస్థితి వస్తుంది. దేనికైనా కరెంట్ కట్ చేసి రైతాంగాన్ని ఆదుకోవాలని కోరుతున్నాను. మనం సర్‌ప్లస్‌లోకి వచ్చాము. పంటలను ఎండపెట్టడం

మంచిది కాదని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాను. కాంగ్రెసు ప్రభుత్వం ఎప్పుడు వచ్చినా పంచాయితీ రాజ్‌కి ఎన్నికలు పెట్టే సంస్కృతి లేదు. ఈ సంవత్సరం మాకు ఎన్నికలంటే భయమని అంటున్నారు. తెలుగుదేశం ప్రభుత్వం ఎప్పుడూ ఎన్నికలంటే భయపడలేదు. అన్ని ఎన్నికలూ పెట్టాము. ఆ విధంగా ఎన్నికలు పెట్టి స్థానిక సంస్థలను ముందుకు తీసుకుపోయాము. ఎన్నికల ముందు ఏమన్నారంటే ఎన్నికలు అవ్వగానే మొదటి సంతకం స్థానిక సంస్థలకు అధికారం ఇవ్వడానికి మొదటి ఫైల్ సంతకం పెడతామని అన్నారు. ఆ విధంగా ముందుకు పోతామన్నారు. మీరు స్థానిక సంస్థల ఉనికి దెబ్బతీసే విధంగా, వాటి ఉనికి ప్రమాదంలో పడే విధంగా చేస్తున్నారు. ఆ రోజు 29 సబ్జక్ట్స్ అడిగారు. మేము ఇస్తామన్నాము. ఇదే హౌస్‌లో మేము 16 ఇచ్చాము. మిగిలిన వాటిని ఇన్ ప్రిన్సిపుల్ యాక్సెప్ట్ చేశాము. వాటిని మీరెందుకు మార్చారని అడుగుతున్నాము. మేము ఇచ్చిన అధికారాలు కాకుండా ఇచ్చిన అధికారాలు తీసుకోవడంలో మీ ఉద్దేశ్యమేమిటి? ఆ విధంగా ఎందుకు చేశారు? ఆ రోజు ఆందోళన చేశారు. అన్ని రాజకీయ పార్టీలు వెళ్లాము. సాయంత్రం ముఖ్యమంత్రిగారు రమ్మన్నారని అంటే సమస్య పరిష్కారమవుతుందని అనుకున్నాము. చెక్ పవర్ ఇస్తామన్నారు. తెల్లవారేసరికి మాట మార్చి సిఎమ్ ఆఫీసు నుండి ప్రెస్ రిలీజ్ చేస్తూ ఆ మాదిరిగా చెప్పలేదు, నేను చేస్తానంటే చెప్పినట్టు కాదు. నిన్న మరల ఇస్తున్నామని అన్నారు. ఆరోజు చాలా అధికారాలు ఇచ్చాము. ఆ రోజు మోడల్ ఆదర్శ గ్రామాల పేరుతో పెట్టినప్పుడు జన్మభూమిలో సర్పంచ్‌ని ప్రిసైడ్ చేయమంటే దానికి మీరు అబ్జక్ట్ చేశారు. మీరు ఇందిరమ్మ ఆదర్శ గ్రామాలంటున్నారు. ప్రజాపథం అన్నారు. అధికారాలన్నీ ఎమ్.ఎల్.ఎ.లకు ఇస్తున్నారు. వారిని పంపించి నిర్ణయించే పరిస్థితి వస్తే సర్పంచ్‌లు ఎందుకు? వారు నామ మాత్రం అయ్యారు. రేషన్ కార్డులు, పెన్షన్ సర్పంచ్‌లు ఇవ్వడం లేదు. గ్రామాలలో అభివృద్ధి కార్యక్రమాలు కూడా మీరే చేస్తున్నారు. ఈ రోజు ఎంప్లాయ్‌మెంట్ గ్యారంటీ స్కీమ్ కూడా మీరే చేయాలని అంటున్నారు. రిజిస్ట్రేషన్‌లో 5 శాతం స్థానిక సంస్థలకు వస్తాయి. దానిని మూడు శాతానికి తగ్గించే పరిస్థితి వచ్చింది. ఈ విధంగా చాలా వరకు పంచాయితీలను నిర్వీర్యం చేస్తున్నారు. అది మంచిది కాదు. ఆ విధంగా చేసి ఇందిరమ్మ ఆదర్శ గ్రామాలంటున్నారు. పెట్టిన గైడ్‌లైన్స్ ఏమిటి? ఎక్కడ ట్రాన్స్‌పరెన్సీ ఉంది? గ్రామ సభలను ఎందుకు ప్రిసైడ్ చేయలేకపోయారు? రాత్రికి రాత్రి వెళ్లి గెస్ట్ హౌస్‌లలో కూర్చుని ఇవన్నీ ఫైనలైజ్ చేయడం మంచిది కాదు. జన్మభూమి గ్రామ సభలను అపోజ్ చేసిన మీరు ఇలా చేయడం మంచిది కాదు. ఆ రోజు కూడా ముఖ్యమంత్రిగారు ఎన్నికల ముందు గవర్నమెంట్ అన్ని మున్సిపాలిటీలలో ఫౌండేషన్సు వేశారు. కార్డ్సు ఇచ్చారు. కాని రేషన్ ఇవ్వలేదు. రాష్ట్రం అంతా రేషన్ కట్ చేసే పరిస్థితి వచ్చింది. మీ దగ్గర రైస్ లేక 5 కే.జి.ల తగ్గించిన మాట వాస్తవమా, కాదా? ఆ విధంగా ఎందుకు తగ్గించారు? మీరు కిరోసిన్, షుగర్ ఇస్తున్నారా? నిత్యావసర సరుకులు ఇచ్చేనప్పుడు గవర్నమెంట్ ఆఫ్ ఇండియా తగ్గించమంటే తగ్గించినప్పుడు తగ్గించడం మంచిది కాదు. మీరు ప్రభుత్వం మీద ఒత్తిడి తేలేకపోతున్నారు. భూదానం ఎలా చేస్తున్నారు? అంటే కోట్ల రూపాయలు ఆస్తులను ఇష్ట ప్రకారం ఇస్తున్నారు. మంత్రిగారిని అడిగితే ఈ రోజు హైదరాబాదు సిటీలో ల్యాండ్స్ అన్నీ ప్రయివేటు వ్యక్తులకు ప్రభుత్వ ఆస్తులను ఇస్తున్నారు. ప్రభుత్వ ఆస్తులను ఇచ్చేటప్పుడు ఒక పద్ధతి ఉండాలి. ఆ రోజు మేమంతా ట్రాన్స్‌పరెన్సీగా కొన్ని ఇస్తే వాటి మీద 18 ఎంక్వైరీలు, 8 హౌస్ కమిటీలు వేశారు. ఐఎమ్‌జి గురించి మాట్లాడుతున్నారు. ఇంకొకటి మాట్లాడుతున్నారు. మీరు ఎమ్ఆర్ ప్రాపర్టీస్‌కు ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రాపర్టీస్‌కు ఇచ్చినవన్నీ బాగున్నాయి. కాని ఐఎమ్‌జికే తప్పు జరిగింది. మిగిలినవి చాలా బాగున్నాయి. దానికి కారణాలు దేవుడికి తెలియాలి. మొత్తం ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రాజెక్ట్సు అన్నీ మేము స్టార్ట్ చేసినవే. అవన్నీ ఏ కారణాల వల్ల సమర్థించారో ఈ హౌస్‌లో పెట్టండి. ప్రజలకు తెలుస్తుంది. ప్రజలే నిర్ణయిస్తారు. మీరు వచ్చిన తరువాత ఎంత ప్లాటెంట్‌గా రూల్సు మార్చారో మేము అన్నీ డీటెయిల్డ్‌గా వస్తాము. ప్రభుత్వానికి ఫ్లోర్ స్పేస్ ఇండెక్సు ఇవ్వడానికి అవకాశం లేదు. ఇదే హౌస్‌ల్పే జూబ్లీ హిల్స్‌లో ఒక అపార్ట్‌మెంట్‌కు సెక్రటరి పర్మిషన్ ఇచ్చారని పెద్ద ఆందోళన చేశారు. ఆ రోజు నాకు తెలియకుండా జరిగింది. హైదరాబాదు నగంలో ఫ్లోర్‌స్పేస్ రెగ్యులేట్ చేయాలని ప్రభుత్వానికి ఉంటే ఆ అధికారాన్ని తీసివేసి ఒక చట్టం తీసుకువచ్చి, ఒక చట్టం పాస్ చేశాము. హాజ్ హౌస్‌లో ఒక ఫ్లోర్ నాకు తెలవకుండా ఎక్కువ కడితే అది అసెంబ్లీకి రావాలని పెట్టాము. జూబ్లీహిల్స్ , బంజారా హిల్స్, హైదరాబాద్‌లో లెఫ్ట్, రైట్ పర్మిషన్సు ఇస్తున్నారు. ఈ హౌస్‌లో ఎప్పుడూ ఆ చట్టం తీసుకువచ్చారో మీరే చెప్పాలి. క్యాబినెట్ రాటిఫై చేశారు. ఆ విధంగా హైదరాబాదులో హౌసింగ్ బోర్డు స్థలాలు ఇచ్చారు. ఆ విధంగా ఫ్రాంక్ ఇంజనీరింగ్‌కు 18 ఎకరాలు, డిఎల్ఎఫ్‌కు 26 ఎకరాలు,

అంబియెన్సుకు 26 ఎకరాలు, హిందూకు 65 ఎకరాలు ఇచ్చారు. ఒకప్పుడు ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ రానప్పుడు ఒక పదత్ధి ప్రకారం ఇచ్చేవాళ్లము. ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ వచ్చిన తరువాత ఒక పద్ధతి ప్రకారం ఇవ్వాలి. మీరు ఆ విధంగా ఇవ్వలేకపోతున్నారు.
మ. 3.10

ఒక జి.ఒ ఆ రోజు ఇష్యూ చేసాము. ఆ జి.ఒ కాకుండా, ఎన్ని ఎకరాలున్నా స్ప్లిట్ చేసి పర్మిషన్ ఇస్తున్నారు. ఎట్లా ఇస్తున్నారని అడుగుతున్నాను. అవుటర్ రింగ్ రోడ్ మూడుసార్లు మార్చారు, ఎందుకు మార్చారని అడుగుతున్నాను. ఒకప్పుడు తక్కువ రేట్లున్న ల్యాండ్స్ ఇప్పుడు కాస్ట్లీ అయ్యాయి, కోట్లాది రూపాయలు ఉంటున్నాయి. ఏ రూల్స్ ఫాలో అయి ఈ విధంగా చేసారని అడుగుతున్నాను. ఫలానా లాభాల వల్ల చేసామని చెప్పండి. మేము రిఫార్మ్సుకి వ్యతిరేకం కాదు. మీరంతా ఇష్టానుసారంగా చేస్తున్నారు. నేను తొమ్మిది సంవత్సరాలలో ఒక్క సెంటు కూడా ఇవ్వలేదు. ఇప్పుడు ఒక్క సెంటు కూడా దొరకదు. ఆరోజు కలెక్టర్ గారు ఎక్కడ గవర్నమెంట్ ల్యాండ్ ఉన్నా 100 పర్సెంట్ ప్రొటెక్ట్ చేసారు. ఇప్పుడు గవర్నమెంట్ ల్యాండ్ కాదు, డిపార్ట్‌మెంట్ ల్యాండ్ కూడా ధారాదత్తం చేస్తున్నారు. పోలీస్ అకాడమీ one of the best institute, దానిని కూడా ఇస్తామంటున్నారు. విశాఖపట్నంలో నడిబొడ్డున మంచి ల్యాండ్ ఉంటే ఒక కంపెనీకి ఇస్తున్నారు. ఒక పక్క ఉంటే ఇవ్వొచ్చు కాని సెంటర్‌లో ఇస్తున్నారు. వీటికి కారణాలు చెప్పండి.

అధ్యక్షా, లా అండ్ ఆర్డర్ ఎంత దారుణంగా ఉందో! అధికారంలో రాజకీయ పార్టీలు వస్తూ ఉంటాయి. రాజకీయ పార్టీలు ప్రజాస్వామ్యంలో ఒకసారి అధకారంలో ఉంటాయి, ఒకసారి అపోజిషన్‌లో ఉంటాయి. లా అండ్ ఆర్డర్ చాలా ఇంపార్టెంట్. దీనిని కాపాడవలసిన బాధ్యత మన పైన ఉంది. రాష్ట్రంలో చూస్తే ఇప్పటికే 75 మంది తెలుగుదేశం కార్యకర్తలను రాజకీయ కక్షలతో చంపేసారు. ఇంతకుముందు ఎం.ఎల్.ఏకి ఇదే హౌస్‌లో ప్రొటెక్షన్ అడిగాము, ఇవ్వలేకపోయారు. అతనిని దారుణంగా చంపేసారు. ఈ ప్రభుత్వానికి చాలాసార్లు చెప్పాము. ముఖ్యమంత్రి గారి నియోజకవర్గం అందరికీ ఆదర్శంగా ఉండాలి. రాజకీయం, అధికారం మనకు శాశ్వతం కాదు. కొన్ని విలువలతో మనం ముందుకు పోవాలి. సతీష్ రెడ్డి కోపరేటివ్ ఎన్నికలలో పోయారని, ఆ ఎన్నికలను ఆసరాగా చేసుకొని, గన్‌మ్యాన్ అక్కడ కాల్పులు జరిపితే, మా వాళ్లు డెలిగేషన్‌కి పోతే, మీ గన్‌మ్యాన్ వచ్చింది మా గన్‌మ్యాన్‌ను చంపడానికని సాయంత్రానికి సతీష్‌రెడ్డి పై కేసు పెట్టించి ఆయనను శాశ్వతంగా జైలుకు పంపించాలనుకుంటే దాని వల్ల మీకు నష్టం జరుగుతుంది తప్ప లాభం జరగదని తెలుపుతున్నాను. ముఖ్యమంత్రిగా ఉండే వ్యక్తి హుందాగా ఉండాలి. అందులోను ఆయనతో పోటీ చేసిన వ్యక్తి పట్ల ఇంకా సానుకూలంగా ఉండి, హుందాగా ప్రవర్తించవలసిన అవసరం ఉంది. అదే విధంగా ఒక గ్రామంలో అతి దారుణంగా ఇద్దరిని చంపేసారు. అక్కడ అవతల వాళ్లకు పోలీస్ ప్రొటెక్షన్ ఇచ్చి ఇక్కడ ఇవ్వకపోతే దీనిని ఏమనాలో చెప్పవలసిన అవసరం ఉంది. ఇదే హౌస్‌లో మీరు చాలా ఫైట్ చేసారు. మీ పార్టీలో ఉండే సూర్యనారాయణ రెడ్డి బ్రథర్ కోసం సెక్యూరిటీ ఇప్పించాలని ఆ రోజు పోడియం వద్దకు వచ్చి ఫైట్ చేసి సెక్యూరిటీ ఇప్పించారు. అదే విధంగా ముఖ్యమంత్రి గారి నియోజకవర్గంలో ఉండే వ్యక్తులను కాపాడవలసిన బాధ్యత మీకు లేదా అని అడుగుతున్నాను. ఎందుకు ఇదంతా చేస్తున్నారని అడుగుతున్నాను. మనందరం లీడర్స్‌గా ఉన్నాము, నాయకులుగా ఉన్నాము. మన ఫాలోయర్స్‌ని కాని మన క్యాడర్‌ని కాని కంట్రోల్ చేసే శక్తి మనకుండవలసిన అవసరం ఉంది. ముఖ్యమంత్రి గారి నియోజకవర్గంలో ఇలాంటి అరాచకాలను అరికట్టకపోతే ఏం చెప్పాలో అర్థం కావడం లేదు. ఎన్నికలలో అక్రమాలు, అడ్డదారులు మనం చూస్తున్నాము. ఈరోజు రాష్ట్రంలో చూస్తే గౌరు వెంకటరెడ్డి కేసు. నేను ముఖ్యమంత్రి గారిని, అందరినీ అడుగుతున్నాను. నేను ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు మెర్సీ పిటీషన్ కూడా ఇవ్వలేదు. అలాంటిది గౌరు వెంకటరెడ్డి కేసులో తప్పుడు సర్టిఫికేట్లతో మీరు క్షమాభిక్ష పెట్టారంటే ఏమి చెప్పాలి. సుప్రీం కోర్టు చాలా సీరియస్‌గా తీసుకోవడం జరిగింది. సరైన కారణం లేకుండా వెంకటరెడ్డిని విడుదల చేసారని ఒక జడ్జి మాట్లాడితే అసాధారణ సందర్భాలలో ప్రయోజనం కలిగిన గవర్నర్‌కు ఈ అధికారం కూడా రాజకీయం అయిపోయిందని ఇంకొక జడ్జి మాట్లాడారు. ఇష్టంవచ్చినట్లుగా క్షమాభిక్ష పెట్టే సంస్కృతి ఇటీవల కాలంలో మరింత పెరిగిపోయింది, గవర్నలు కూడా ఆయా ప్రభుత్వాలు చెప్పినట్లు వింటున్నారని ఇంకొక జడ్జి అంటున్నారు. ఈ విషయంలో స్పష్టత

కావాలి. కాన్స్‌టిట్యూషనల్ హెడ్‌గా ఉండే ఒక ముఖ్యమంత్రి, ఇంకొక రాజ్యాంగాన్ని పరిరక్షించవలసిన గవర్నర్ వీళ్లిద్దరూ కలిసి ఇలాంటి కార్యక్రమాలు చేసారంటే గవర్నర్స్ పైన ఎవరికి నమ్మకం ఉంటుంది? మేమందరం చెబుతున్నాము గవర్నర్ వ్యవస్థ వద్దని. భూటాసింగ్ గారి వ్యవహారం మనందరం చూసాము. అదే మాదిరిగా రికార్డ్స్ అన్నీ వెరిఫై చేస్తున్నారు, ఇంకొక పక్క కరుడు కట్టిన పాకీస్తాన్ ఐఎస్ఐ ఏజెంట్ ముజీబ్ ఖాన్ క్షమాభిక్ష. ఎన్నికల కోసం చేస్తున్నారు. మీకు లా అండ్ ఆర్డర్ అవసరం లేదు, రాష్ట్రం అవసరం లేదు. ఏది పడితే అది చేస్తున్నారు. ఇవన్నీ చూస్తే ఈరోజు రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ ఎక్కడుందో ఎవరికీ తెలియడం లేదు. లా అండ్ ఆర్డర్‌ను ఏ విధంగా పరిరక్షిస్తారు, ఎలాంటి మెసేజ్ ఇస్తారు, ముఖ్యమంత్రిగా మీకు తెలియకుండా ఇదంతా జరిగిందా, తెలిసి జరిగితే ప్రజలకు క్షమాపణ చెప్పాలి. అదే మాదిరిగా పోలీస్ పోస్టింగ్స్ అన్నీ రాజకీయ ప్రమేయం అయిపోయాయి. నర్సరావు పేట డి.ఎస్.పిని ట్రాన్స్‌ఫర్ చెయ్యలేదు. పోలీస్ ఆఫీసర్లను ఏజెంట్స్‌గా ఉపయోగించుకునే పరిస్థితి వచ్చింది. ఇంత పోరాటం చేసిన తరువాత వాళ్లను ట్రాన్స్‌ఫర్ చేస్తే ఒక మెసేజ్ పోతుంది తప్ప రాజకీయ హత్యలతో, కక్షలతో సప్రెషన్‌తో అధికారంలో కొనసాగుతామంటే అది కల్ల అవుతుంది. ఆ విషయాన్ని గుర్తుపెట్టుకోవాలి.

ఛైర్మన్: కంక్లూడ్ చెయ్యండి.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు: అధ్యక్షా, జనరల్ అడ్మినిస్ట్రేషన్ ఏ విధంగా ఉందో తెలియడం లేదు. అడ్వైజర్లను పెట్టారు. వాళ్లు ఏమి చేస్తారో తెలియడం లేదు. క్లారిటీ ఉందా? మా వాళ్లు బిల్ కలెక్టర్స్ అంటున్నారు. ఏమి కలెక్ట్ చేస్తారో తెలియడం లేదు. వాళ్లు ఏమి పని చేస్తున్నారో ఆలోచించవలసిన అవసరం ఉంది. నేను ఒక బెస్ట్ ఎగ్జాంపుల్ చెబుతున్నాను. విశాఖపట్నం కలెక్టర్. ఆ కలెక్టర్ అక్కడికి వెళ్లినతరువాత అధికార దుర్వినియోగానికి పరాకాష్టకు తీసుకెళ్లారు. అక్కడ కొంతమంది చాకలీ వాళ్లుంటే, రాత్రికి రాత్రి అందరినీ వెకేట్ చేయించారు. ఒక ఎం.ఎల్.ఏ అక్కడ హోటల్ కట్టుకోవాలంటే వారిని వెకేట్ చేయించారు. వాళ్లు ఆందోళనకు దిగి హైకోర్టుకు పోతే, హైకోర్టు కలెక్టర్ పై స్ట్రిక్చర్స్ పాస్ చేసి, నిన్ను ఇప్పుడే జైలుకు పంపిస్తానని, ఇమ్మీడియేట్‌గా కట్టివ్వమంటే, తరువాత వెళ్లి ఇళ్లు కట్టే పరిస్థితి వచ్చింది. రెండవది, మలేరియాతో 2227 మంది చనిపోతే ఎవ్వరూ చనిపోలేదని, హ్యూమన్ రైట్స్ కమీషన్ చెప్పారు, రెవెన్యూ అసోషియన్ చెప్పింది, కలెక్టర్ కావాలని తగ్గించి చెప్పే పరిస్థితికి వచ్చారు. ఇంకొక అక్కడ హౌసింగ్ కాలనీ ఒకటి పెట్టి వి.ఐ.పిలందరికీ సైట్స్ ఇచ్చారు. ఇటీవల కాలంలో రెవెన్యూ అధికారులు ఆందోళన చేసారు. ఎన్నికల కమీషన్ మొన్న, రూల్స్ వయోలేట్ చేసి కలెక్టర్ ఇష్టంవచ్చినట్లుగా చేసారని, ఈ ప్రభుత్వాన్ని స్పష్టంగా ఆదేశించింది. ఇతనిని పనిష్ చెయ్యాలి, ట్రాన్స్‌ఫర్ చెయ్యాలంటే, విశాఖపట్నం నుండి ఈస్ట్ గోదావరికి వేసారు. ప్రమోషన్ ఇచ్చారు. ఈస్ట్‌గోదావరి చాలా పెద్ద జిల్లా. మీరు ఒక వ్యక్తిని ఏ విధంగా సపోర్ట్ చేస్తున్నారు? చెడు వ్యక్తులను ఏ విధంగా ప్రమోట్ చేస్తున్నారో, చెడును ఏ విధంగా ప్రమోట్ చేస్తున్నారో ఇది ఒక ఉదాహరణ అని తెలియజేస్తున్నాను. ఇలాంటివి చాలా ఉన్నాయి. మీరు గుర్తుపెట్టుకోవాలి. ..కం ...
మ 3.20

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు:- అదే మాదిరిగా కాంగ్రెస్ ప్లీనరీ సెషన్స్ బాలయోగి స్టేడియమ్‌లో పెట్టారు. పూర్తిగా దుర్వినియోగం చేశారు. కనీసం బాలయోగి పేరు పెట్టాలన్నా మీరు బాధపడి దాని పేరు కూడా మార్చేశారంటే ఏమిటి? ఒక దళితుడి పేరు మార్చారు. దేశంలో అత్యున్నతమైన వ్యక్తులలో జగ్‌జీవన్‌రామ్, కె.ఆర్. నారాయణన్ తరువాత అత్యున్నతమైన స్థానం అధిగమించిన వ్యక్తి. బాలయోగి గారి పేరు చెప్పడానికి మీకు ఇష్టం లేకుండా ఆయన పేరు మార్చేశారంటే మనం ఆలోచించవలసిన అవసరం ఉంది. అదే మాదిరిగా ప్లీనరీలో అధికారులు పని చేశారు. అది కరక్టు కాదు.

ఛైర్మన్:- చంద్రబాబు నాయుడు గారూ please conclude. You have mentioned so many points.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు:- అధ్యక్షా, ఇటీవల గవర్నరు గారి స్పీచ్‌లో కూడా మీరు చేసేది మీరు చేశారు కానీ---

(అంతరాయం)

శ్రీ జి. సూర్యారావు: బాలయోగి గారిని చంపింది చంద్రబాబు నాయుడు గారు. ఇక్కడ వారి గురించి చెబుతున్నారు.

ఛైర్మన్: ప్లీజ్ కూర్చోండి. I request all the Members to take your seats.

శ్రీ జి. సూర్యారావు: బాలయోగి గారి పేరు ఎత్తడానికి చంద్రబాబు నాయుడికి అర్హత లేదు.

(అంతరాయం)

శ్రీ పి. కేశవ్:- సర్. ఆయన ఏమి మాట్లాడుతున్నారు?

(తెలుగు దేశం పార్టీకి సంబంధించిన కొంత మంది శాసన సభ్యులు సూర్యారావు గారి మాటలకు అభ్యంతరం తెలియజేయ సాగారు)

శ్రీ జి. సూర్యారావు:- బాలయోగిని చంపలేదా? చంద్రబాబు నాయుడే చంపింది.

(అంతరాయం)

CHAIRMAN; I will give you opportunity. Please సూర్యారావు గారూ మీరు కూర్చోండి.

శ్రీ కొత్తపల్లి సుబ్బారాయుడు:- ఏమిటండీ? అయన మాట్లాడేది. వారికి సిగ్గు ఉండాలి. నోటికి హద్దు ఉండాలి. హద్దులు తెలుసుకుని మాట్లాడాలి.

శ్రీ జి. సూర్యారావు:- మా దళిత జాతిని సమాధి చేశారు. ఈ రాష్ట్రాన్ని ధ్వంసం చేసింది చంద్రబాబు.

(అంతరాయం)

నేను చంద్రబాబు ని అంటున్నాను.

ఛైర్మన్: ప్లీజ్ కూర్చోండి. మినిష్టర్ గారూ కూర్చోండి.

శ్రీ పి. కేశవ్:- ఆయన పిచ్చి పిచ్చిగా మాట్లాడుతున్నారు.

(శ్రీ జి. సూర్యారావు తమ సీటు వదిలి తేల్చుకుందాం రమ్మంటూ అవేశంగా ముందుకు వచ్చారు)
(ఈ దశలో ఛీఫ్ విప్ శ్రీ ఎన్. కిరణ్ కుమార్ రెడ్డి గారు వచ్చి సూర్యారావు గారిని ఆయన సీటు వద్దకు తీసుకు వెళ్లారు)
(తెలుగు దేశం పార్టీ శాసన సభ్యులు కొంత మంది తమ సీట్లు వదిలి ముందుకు వచ్చారు)

(అంతరాయం)

ఛైర్మన్:- ప్లీజ్ కూర్చోండి. Please take your seats. మినిష్టర్ గారూ this is not correct.

శ్రీ డి. సరేంద్ర కుమార్ (పొన్నూరు):– మాకు చేత కాదా? మాకు భాష రాదా? ఆయన కంటే ఎక్కువ భాష మాట్లాడగలము. ఒళ్లు దగ్గర పెట్టుకుని మాట్లాడాలి సర్ ఆయన.

శ్రీ పి. కేశవ్:– ఆయన మంత్రి పదవిలో కంటిన్యూ కావాలంటే ముఖ్యమంత్రి ఇంటి దగ్గరకు పోయి భజన చేసుకోమనండి.

చైర్మన్:– ప్లీజ్ దయచేసి అందరూ కూర్చోండి. చంద్రబాబు నాయుడు గారూ కన్‌క్లూడ్ చేయండి. Please observe restraint.

శ్రీ జి. కిషన్ రెడ్డి:– సర్. ఏమిటి ఈ వ్యవహారం? ఎవరిది పొరపాటు ఉన్నా చూసుకోవాలి తప్ప ఒక మంత్రిగా ఉండి వారు మాట్లాడే పద్దతి ఇదా?

(అంతరాయం)

మంత్రి గారు క్షమాపణ చెప్పాలి. ఈ సభకు క్షమాపణ చెప్పాలి.

చైర్మన్:– ఒక్క నిముషం కూర్చోండి. Let him conclude. చంద్రబాబు నాయుడు గారూ కన్‌క్లూడ్ చేయండి.

శ్రీ జి. కిషన్ రెడ్డి:– శాసన సభ కార్యక్రమాలు ప్రజలు చూస్తున్నారు. ఒక మంత్రిగా ఉండి వారు మాట్లాడే పద్ధతి, ప్రవర్తించే పద్ధతి ఇదేనా?

CHAIRMAN; Please I request the Members to observe restraint. Kindly cooperate with the Chair.

(అంతరాయం)

శ్రీ పి. కేశవ్:– •★★

(శ్రీ డి. వరప్రసాద రావు తమ సీటు వదిలి శ్రీ జి. సూర్యారావు గారి వెనుక సీటులో నిలబడి అంతరాయం కలిగించసాగారు)

శ్రీ పి. కేశవ్:– సిగ్గు చేటు సర్.

CHAIRMAN; This is not proper. దయచేసి కూర్చోండి. I request all the Members to take their seats. వరప్రసాద రావు గారూ మీరు మీ స్థానానికి వెళ్లి కూర్చోండి. చంద్రబాబు నాయుడు గారూ కన్‌క్లూడ్ చేయండి.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు:– అధ్యక్షా, ఇప్పుడు జరిగిన సంఘటనే ఉదాహరణ అధ్యక్షా, నేను ఎందుకు అంటున్నానంటే నేను బాలయోగి గారి విషయం మాట్లాడుతూ బాలయోగి గారి పేరు స్టేడియమ్‌కు పెట్టాము. పెట్టినప్పుడు కాంగ్రెస్ ప్లీనరీ పెట్టారు.

(అంతరాయం)

డెఫినెట్‌గా చెబుతున్నాను.

చైర్మన్:– వరప్రసాద రావు గారూ కూర్చోండి.

• Expunged as ordered by the Chair

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు:- వినండి. వారికి అబ్జెక్షన్ ఉంటే చెప్పమనండి. మేము వింటాము.

చైర్మన్: చంద్రబాబు నాయుడు గారు ప్లీజ్ కన్‌క్లూడ్.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు:- వినండి. ఈ రోజు బాలయోగి గురించి మాట్లాడారు. నేను ఎంతో గర్వ పడుతున్నాను. ఢిల్లీలో వారిని స్పీకర్‌గా చేసినప్పుడు చాలామందికి అనుమానం వచ్చింది. బాలయోగి గారు రాణిస్తారా అనుకుంటే అతి చిన్న వయస్సులో ఈ దేశంలో బ్రహ్మాండంగా రాణించిన వ్యక్తులలో బాలయోగి గారు ఒకరు. అంత బాగా చేశారు. రెండవది. ఇదే హౌస్‌లో ప్రతిభా భారతి గారు ఒక మహిళ. షెడ్యూల్డ్ కులానికి చెందిన మహిళను స్పీకర్‌గా పెట్టాము. మీరే చూశారు. నేను గర్వపడుతున్నాను. కె.ఆర్. నారాయణన్ గారిని నేను యునైటెడ్ ఫ్రంట్ కన్వీనర్‌గా ఉన్నప్పుడు నాకు అవకాశం వచ్చింది. వారిని ప్రెసిడెంట్ చేయడంలో నేను తోడ్పడ్డాను. అది నాకు ఎంతో గర్వకారణం. ఇక్కడ నేను ఒక్కటే చెప్పాను. మీరు బాలయోగి స్టేడియమ్‌లో మీటింగ్ పెట్టారు. నిజామ్ కాలేజీలో మీటింగ్ పెడితే నిజామ్ కాలేజ్‌లో మీటింగ్ అంటారు. లాల్ బహదూర్ స్టేడియంలో మీటింగ్ పెడితే లాల్‌బహదూర్ స్టేడియంలో మీటింగ్ అంటారు. మీరు బాలయోగి స్టేడియమ్‌లో మీటింగ్ పెడితే బాలయోగి గారి పేరు కనపడకుండా మీరు కావాలని పేరు మారిస్తే దానికి ఏమి చెప్పాలి? నేను మిమ్ములను అడుగుతున్నాను. నేను 9 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా పని చేశాను. నేను కూడా 1975 నుంచి రాజకీయాలలో ఉన్నాను. నేను ఒక మాట అడుగుతున్నాను. ఇక్కడ ఇంత జరిగింది అంటే ఒక మంత్రిగా ఉండి పరుగెత్తుకు వచ్చి తేల్చుకుందాము రా అంటే నా మీద ఏమి తేల్చుకుంటారు? నేను సిద్ధంగా లేను.

మ . 3.30

నేను దానికి సిద్ధంగా లేను.

( అధికార పార్టీ సభ్యుల నుండి ఇంటరప్షన్స్ )

శ్రీ జి. సూర్యారావు: అధ్యక్షా, నాకు అవకాశం యివ్వండి.

చైర్మన్: మంత్రిగారూ, మీరు దయచేసి కూర్చోండి. I will give you an opportunity . Please sit down.

SRI KANNA LAXMINARAYANA : He is misleading the House.

చైర్మన్: చంద్రబాబు నాయుడు గారూ, I request you to please come back to your subject and conclude.

శ్రీ యన్. చంద్రబాబు నాయుడు: జరిగిన సంఘటన గురించి చెప్పి కన్‌క్లూడ్ చేసే సమయంలో .....

( ఇంటరప్షన్స్ )

బాలయోగి స్టేడియంలో మీటింగ్ పెట్టినప్పుడు బాలయోగి గారి పేరు ఎందుకు పెట్టలేదు? ఆయన ఫోటో వుంటే దాన్ని ఎవరూ చూడకూడదని కవర్ చేసే పరిస్థితి ఎందుకు వచ్చింది? మీకు నామోషీ వుంటే వేరే స్టేడియంలో మీటింగ్ పెట్టుకోవచ్చు కదా. పేరే అంత అన్‌టచబుల్ అవుతే, అంత అంటరానితనం అయితే ఎందుకు అక్కడ మీటింగ్ పెట్టారు? ఆఫోటో పైన, ఆ పేరు పైన ఎందుకు బట్ట కప్పవలసి వచ్చిందో చెప్పాలి. ఎంతో బాధ వేస్తోంది అధ్యక్షా. వారు దళితుల పైన ప్రేమ అంటారు, అంటరాని తనం రూపుమాపాలని అంటారు. సూర్యారావు పరిగెడుతూ మా పైకి వస్తారు. ఇదంతా ఏమిటి అధ్యక్షా? ఇది ఎవరూ

ఆమోదించరు. దౌర్జన్యంతో ఎవరూ ఏమీ చేయలేరు. అది గుర్తుంచుకోవాలి. ప్రజాస్వామ్యంలో మాట్లాడే స్వేచ్ఛ నాకు వుంది. సమాధానం చెప్పవలసిన అవసరం ముఖ్యమంత్రికి వుంటుంది. అంతే కాని ఏదో ఒక మంత్రి పరిగెడుతూ వస్తే బెదిరిపోతారని అనుకోవడం మంచిది కాదు. ప్రజాస్వామ్య విలువలను మనం కాపాడుకోవలసిన అవసరం వుంది.

చైర్మన్: త్వరగా కన్‌క్లూడ్ చేయండి. You have to be brief. Now, it is more than 2 1/2 hours. Please conclude.

శ్రీ యన్. చంద్రబాబు నాయుడు: రాష్ట్రంలోని లా అండ్ ఆర్డర్ పరిస్థితిని గురించి చెప్పాను. మంత్రులు ఏవిధం గా మాట్లాడుతున్నారో యిప్పుడే చూశారు. ఇదే మంత్రులు అధికారులపైన విసుర్లు, తిట్లు, బెదిరింపులు చేశారు అధ్యక్షా. ఒకే ఒక ఎగ్జాంపుల్ చెబుతాను అధ్యక్షా.

చైర్మన్: ప్లీజ్ కన్‌క్లూడ్.

శ్రీ యన్. చంద్రబాబు నాయుడు: తెలుగుదేశం పార్టీ డెలిగేషన్‌లో యన్. జనార్దనరెడ్డిగారు వరంగల్‌లో ఒక ధర్నా చేశారు అధ్యక్షా. జిల్లా కలెక్టర్ గారికి మెమోరాండం యివ్వడానికి ఆయన వెళ్లారు. ఆయన అక్కడ కొంచెం గట్టిగా మాట్లాడారు. ఆయన ఎంతో అగౌరవంగా మాట్లాడారని , ' యూజ్‌లెస్ ఫెలో ' అన్నారు కాబట్టి కలెక్టర్ పై దౌర్జన్యం అని కేసు పెట్టి , యిమీడియేట్‌గా ఆ కేసును రిజిస్టర్ చేసి రాత్రికి రాత్రే అరెస్టు చేశారు. దేవేందర్ గౌడ్ ఎక్కడో మీటింగ్‌కు వెళ్లి వస్తూ వుంటే తీవ్రవాదులనో, కరుడుగట్టిన టెర్రరిస్టులనో తీసుకువచ్చినట్లు వందలమంది పోలీసులను వెంటబెట్టుకొని తీసుకువచ్చారు. నేను ఒక మాట అడుగుతున్నాను. ఇక్కడ ఒక మంత్రి వున్నారు. ఆయన ఒక మాట అన్నారు. ' మేము యిక్కడ ముగ్గురు గాడిద కొడుకులం వుంటే , మాకు చెప్పకుండా ఎవరు చేయమన్నారు? యూజ్‌లెస్ ఫెలో, రాస్కెల్, గెటౌట్' అన్నారు. అది నేరం కాదా అధ్యక్షా? కొంతమంది మంత్రులు ఆఫీసర్లను ఇంతకంటే పరుషమైన మాటలతో తిట్టారు.

CHAIRMAN: Please conclude.

శ్రీ యన్. చంద్రబాబు నాయుడు: అధ్యక్షా, యివన్నీ మీరు వినాలి. ముఖ్యమంత్రిగారు క్లారిఫికేషన్ యివ్వాలి. వారు మంత్రులను కంట్రోల్‌లో పెట్టుకోవాలి. " You bloody , మైండ్ పోయిందా " అంటూ'' ఐపియస్ అధికారుల పై వినోద్ చిందులు'' . '' ఏయ్ , నీకు బుద్ధి వుందా? నాకంటే పెద్ద నాయకుడివా నువ్వు? యూజ్‌లెస్ ఫెలోస్' అంటూ మరొక పక్క వచ్చింది. అదే విధంగా ' ఎఇపై చెయ్యి చేసుకున్న మంత్రి' అని వచ్చింది.

( అధికార పార్టీ సభ్యుల నుండి యింటరప్షన్స్ )

గురుకుల ప్రిన్సిపాల్‌పై ఇంకొక మంత్రి ' యూజ్‌లెస్ ఫెలో అంటూ చిందులు' అని వచ్చింది.

చైర్మన్: కన్‌క్లూడ్ చేయండి.

శ్రీ యన్. చంద్రబాబు నాయుడు: ఈ అసెంబ్లీలో ఎంఎల్ఏలకు గాని, మంత్రులకు గాని, ప్రజాప్రతినిధులు అందరికీ ఒకే రూల్ వుందా? అధికార పార్టీ వారు ఏమయినా చేయవచ్చు. అపోజిషన్ పార్టీ వారు మాట్లాడకపోయినా కేసు పెట్టాలని వుందా? పోలీస్ ఆఫీసర్ చొక్కా పట్టుకునే పరిస్థితి వచ్చిన తరువాత ఏవిధంగా లా అండ్ ఆర్డర్ వుంటుంది అధ్యక్షా?

CHAIRMAN : You have made your point.

శ్రీ యన్. చంద్రబాబు నాయుడు: ఒక విషయం ఆలోచించవలసిందిగా ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను. అధికారం శాశ్వతం కాదు. అధికారంలో వుండడం శాశ్వతం కాదు. రూలింగ్ పార్టీ వారమైనా, అపోజిషన్ పార్టీల వారమైనా అందరం ప్రజాస్వామ్యంలో వున్నాము.

( ఇంటరప్షన్స్ )

ప్రజాస్వామ్యంలో వున్నప్పుడు కక్షసాధింపు ధోరణి మంచిది కాదు. ఈరోజు మీరు ముఖ్యమంత్రిగా కక్ష సాధింపు ధోరణిలో ముందుకు పోతున్నారు. ఇది మంచిది కాదని మీకు విజ్ఞప్తి చేస్తున్నాను. ఒక్కసారి మీరు ఆలోచించండి. ఒక మంత్రి విలేకరులను తన్నండని అంటారు. నేను ఎగ్జాంపుల్‌గా మాత్రమే చెబుతున్నాను.

( ఇంటరప్షన్స్ )

రెండు, మూడు విషయాలు చెప్పి క్లోజ్ చేస్తాను.

చైర్మన్: చంద్రబాబు నాయుడు గారూ, రెండు నిముషాల్లో ముగించండి. You should conclude now.

శ్రీ యన్. చంద్రబాబు నాయుడు: ముఖ్యమంత్రిగారికి ఈ విషయాలు తెలుస్తే ప్రజల ఫీలింగ్స్, అపోజిషన్ ఫీలింగ్స్ తెలుస్తే బాగుంటుంది.

CHAIRMAN: Adequate time has been given to express your feelings. Time is running out. Please conclude.

శ్రీ యన్. చంద్రబాబు నాయుడు: నేను ముఖ్యమంత్రిగారిని ఒకటే కోరుతున్నాను. కోడెల శివప్రసాద్ పైన మీరు ఏవిధంగా కేసులు పెట్టారు? ఎందుకు కేసులు పెట్టవలసి వచ్చింది? ఆయన ఎప్పుడో ల్యాండ్ తీసుకుంటే, ప్రభుత్వ అడ్వయిజర్ రామచంద్రరావును క్రిటిసైజ్ చేసినందుకు ప్రభుత్వ ఖర్చుతో వ్యక్తిగత విషయాలపై కోర్టుకు పోతారు. మా ప్రభుత్వం వుంది కాబట్టి మేము ఏమయినా చేస్తాము అనే ధోరణి మంచిది కాదు. మరొక పక్క సిపియం కార్యదర్శి రాఘవులు ......

( ఇంటరప్షన్స్ )

ముఖ్యమంత్రిగారికి తెలియాలని చెబుతున్నాను. వారు ఏమి నిర్ణయం తీసుకున్నా నాకు అభ్యంతరం లేదు. అధ్యక్షా, అదే మాదిరిగా కోడెల శివప్రసాదరావు ఎప్పుడో ఒక ల్యాండ్ ఆక్షన్‌లో తీసుకుంటే , మరొక ప్రైవేట్ ల్యాండ్ తీసుకుంటే, ఆ ల్యాండ్ ఆక్విజిషన్ ల్యాండ్ అని చెప్పి అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ ద్వారా ఆక్షన్ పెట్టారంటే, మీరు ఎక్కడికి పోతున్నారు? మైసూరా రెడ్డిగారి యింటికి సంబంధించి అది ఒక యిస్యూనా అంటూ మీరు సమర్థించారు. మీకు ఎందుకు కక్ష? ఆయనను యింటిలోకి పోనీయకుండా వాటర్ ట్యాంక్ అడ్డుగా వుంటే , ఎప్పటికప్పుడు క్లోజ్ చేయిస్తే అడ్డుకున్నారు. రాజకీయంగా కక్ష లేదని ఏవిధంగా సమర్థించుకుంటారని అడుగుతున్నాను. మిమ్ములను వ్యక్తిగతంగా అపోజ్ చేయడం లేదు. మీరు ముఖ్యమంత్రిగా అధికారంలో వున్నారు కాబట్టి అపోజిషన్‌గా మేము వ్యతిరేకించినప్పుడు హుందాగా వుండవలసిన బాధ్యత మీ పైన వుంది. మాలో మాట్లాడిన వారందరి పైన కసి తీర్చుకోవడం అనేది మీరు చేయలేరు. సిపియం జనరల్ సెక్రటరీ రాఘవులు స్టేట్‌మెంట్ యిస్తే వారిపై లీగల్ నోటీసు యిస్తారు. నామా నాగేశ్వరరావు పార్లమెంట్ మెంబర్‌గా కాన్‌టెస్ట్ చేస్తే ట్యాక్స్ విషయం రెయిజ్ చేయిస్తారు. అదే విధంగా ఎకౌంట్స్ సీజ్ చేయిస్తారు. అన్ని ప్లేసెస్‌లో రెయిడ్స్ చేయిస్తారు. ఈ విధంగా అధికారంలో వుండే వారు ఆలోచిస్తే

మంచిది కాదు. అధికారం శాశ్వతం కాదు. అది మీరు గుర్తుంచుకోవాలి. నేను చాలా స్పష్టంగా ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను.

CHAIRMAN : Please conclude.

శ్రీ యన్. చంద్రబాబు నాయుడు: ఈ ప్రభుత్వం గమనించవలసిన అవసరం వుంది. రాజకీయ కక్షలు మంచివి కాదు. రాజకీయ దాడులు మంచివి కాదు. రాజకీయ హత్యలు మంచివి కాదు. సమాజంలో అందరం కలిసి మంచిని ప్రోత్సహించాలి. మనం రాజకీయంగా విభేదించుదాము. మీరు, మేము , మనందరి గురించి ప్రజలు నిర్ణయిస్తారు. మీకు అధికారం వుందని పోలీసులను అడ్డం పెట్టుకొని , రౌడీలను అడ్డం పెట్టుకొని , కొంతమంది అధికారులను అడ్డం పెట్టుకొని మా మీద కక్ష తీర్చుకోవడం మంచిది కాదని తెలియజేస్తున్నాను. ప్రభుత్వం ఆ పంథా మార్చుకుంటే మంచిది. ఆ విధంగా మార్చుకోకపోతే అనుభవిస్తారు.

మ.3.40

అధ్యక్షా, ఫైనల్‌గా ఈ రోజు గవర్నర్ అడ్రస్ చూసినట్లయితే, అందులో ఒకటి ఉంది. Economic reforms with human face తో ముందుకు పోవలసిన అవసరం ఉంది. ఎప్పుడు, ఎక్కడ రిఫామ్స్ తీసుకుని వచ్చినా మానవీయ కోణంలో ముందుకు పోవలసిన అవసరం ఉంది. ఆ రిఫామ్స్ యొక్క ఫలితాల్ని సమాజంలోని సామాన్య ప్రజానీకానికి అందుబాటులోకి తీసుకుని రావలసిన అవసరం ఉంది. రైతుల్ని, కూలీల్ని, వెనుకబడిన వర్గాలను, చేతి పనివారిని ఆదుకోవలసిన అవసరం ఉంది. ఈరోజున గవర్నర్ అడ్రస్ ద్వారా ఒక డైరక్షన్‌లో పోతున్నారు తప్ప చిన్న వాళ్లను ఆదుకునే పరిస్థితిలో లేరు. అదే మాదిరిగా పేద వాళ్లను ఆదుకునే పరిస్థితిలో లేరు. పేద వాళ్ల కష్టాలు పెరుగుతున్నాయో తప్ప తగ్గించే ప్రయత్నం చేయడం లేదు. అందుకే రేపు ప్రభుత్వం ప్రవేశపెట్టే బడ్జెట్‌లో అయినా సరే మీరు ఈ వర్గాలను గుర్తు పెట్టుకుని, కక్షతో పోకుండా, వెనుకబడిన తరగతుల సంక్షేమానికి ఎక్కువ డబ్బులు పెట్టండి. పేద వాళ్ల కోసం, రైతుల కోసం ఆలోచించండి. ఆ విధంగా ఆలోచించి ముందుకు పోవాలి. అయితే అవన్నీ గవర్నర్‌గారి ప్రసంగంలో లేకపోవడం పట్ల తెలుగుదేశం పార్టీ దానిని వ్యతిరేకిస్తూ, నిరశన తెలియచేస్తూ కూర్చొంటున్నాము.

శ్రీ జి. సూర్యారావు : అధ్యక్షా, నాకు ఒక అవకాశం ఇవ్వండి.

CHAIRMAN : I will come back to you. మీరు కూర్చోండి.

SRI K. RAMULU : I am on a Point of Order.

CHAIRMAN : Under what Rule?

SRI K.RAMULU : I would like to quote Rule 308. I only request with regard to the case filed by the Advisor to the Government against Sri Kodela Siva Prasad Rao. Since the Advisor is not in the House, we cannot make a mention.

CHAIRMAN : We are not going into a Debate. I will give you opportunity. Now please take your seat.

శ్రీ దుగ్యాల శ్రీనివాసరావు (చెన్నూరు) : అధ్యక్షా, ఈరోజున గవర్నర్‌గారి ప్రసంగానికి కృతజ్ఞతలు తెలిపే తీర్మానానికి సంపూర్ణమైన మద్ధతు తెలుపుతూ, మేము చేసే కొన్ని నిర్మాణాత్మకమైన సూచనల్ని ప్రభుత్వ దృష్టికి తీసుకుని వస్తున్నాను.

వాటిని విశాల హృదయంతో స్వీకరించి, తెలంగాణా ప్రజలకు ఉన్న సందేహాలను నివృత్తి చేసి, వారిలో విశ్వాసాన్ని పాదుకొల్పాలని టిఆర్ఎస్ పార్టీ తరఫున విజ్ఞప్తి చేస్తున్నాను. అదే విధంగా.......

శ్రీ పి. కేశవ్ : ఏ పార్టీ? టిఆర్ఎస్ (వైఎస్) పార్టీయా?

శ్రీ దుగ్యాల శ్రీనివాసరావు : నిజమైన టిఆర్ఎస్ పార్టీ కేశవ్‌గారు. కొత్త సభ్యులు మాట్లాడుతున్నప్పుడు సహకరించాలి కేశవ్‌గారు.

CHAIRMAN : I advise the Member to address the Chair and please continue.

•శ్రీ దుగ్యాల శ్రీనివాసరావు : అధ్యక్షా, ముఖ్యంగా తెలంగాణ ప్రజలు ప్రజాస్వామ్యబద్ధంగా ప్రత్యేక తెలంగాణ సాధనతోపాటు, తెలంగాణ ప్రాంతాభివృద్ధిని ఆకాంక్షి మమ్మల్నందరినీ శాసనసభ్యులుగా ఎన్నికల్లో గెలిపించి ఇక్కడకు పంపారు అన్న విషయాన్ని తెలియచేస్తున్నాను. ముఖ్యంగా మేము చేసే నిర్మాణాత్మకమైన సూచనల్ని ప్రభుత్వం సానుభూతితో పరిశీలించి సమస్యల పరిష్కారానికి నడుం బిగించి, తెలంగాణ ప్రజల్లో ప్రభుత్వంపై ఉన్న అనుమానాల్ని తొలగించి, తెలంగాణ ప్రజల విశ్వాసాన్ని పొందుతుందనే ఆశాభావాన్ని వ్యక్తం చేస్తున్నాను.

* సముద్రంలో వృధాగా పోతున్న నీటిని పోలవరం ప్రాజెక్టును నిర్మించి, ఉపయోగించుకోవాలనే దృఢ సంకల్పంతో ముందుకు వచ్చిన ఈ ప్రభుత్వాన్ని స్వాగతిస్తూ, కొన్ని నిర్మాణాత్మకమైన సూచనలు చేస్తున్నాను.

ముఖ్యంగా ముంపుకు గురయ్యే ప్రాంతాన్ని అవకాశం ఉన్నంత మేరకు తగ్గించాలని గౌ.ముఖ్యమంత్రి దృష్టికి మీ ద్వారా తీసుకుని వస్తున్నాను. అదే విధంగా ముంపు వల్ల భూముల్ని కోల్పోయే రైతులకు నష్టపరిహారం అనుకోండి, పునరావాస కార్యక్రమాలు అనుకోండి, ముఖ్యంగా అత్యధికంగా ఉండే ఆదివాసులకు, గిరిజనులకు ప్రభుత్వం అండగా ఉండాలి. ఆ విధంగా డబ్బులు ఉన్నా, లేకపోయినా, ఈ రాష్ట్రంలో నీటిపారుదల ప్రాజెక్టులు నిర్మించాలని చెప్పి గౌ.ముఖ్యమంత్రిగారు ఒక ఛాలెంజ్‌గా కృషి చేస్తున్నారు. కాబట్టి, పోలవరం వల్ల ముంపుకు గురయ్యే ఆదివాసులను, గిరిజనులను, రైతుల్ని, రైతు కూలీల్ని ఆదుకునేందుకు గాను, అధికారులపై ఆధారపడకుండా, వ్యక్తిగతంగా చొరవ చూపి, సమీక్షలు జరిపి, వారికి న్యాయం చేయాలని కోరుతున్నాను.

అదే విధంగా ఏ పార్టీని కూడా విమర్శించకుండా, కొన్ని నిర్మాణాత్మకమైన సూచనల్ని చేయదలచుకున్నాను. మొఖం బాగోలేకపోతే అద్దం పగులగొట్టుకున్నట్లుగా మా నాయకత్వం ముందు సరిగా లేదు. దానినే సాల్వ్ చేయలేకుండా ఉన్నాము. ఎవరినీ విమర్శించదలచుకోలేదు. కేంద్రంలో ఒక పద్ధతి, రాష్ట్రంలో ఒక పద్ధతి అంటారు. అక్కడ పదవిలో ఉంటే న్యాయమంటా, ఇక్కడ ఉంటే అన్యాయమంటా ! ఇది నా వ్యక్తిగత అభిప్రాయం కాదు. తెలంగాణ ప్రజల పక్షాన మీ ద్వారా తెలియచేస్తున్నాను. ఎంతో మంది మేధావులు చెప్పారు, శాసనసభ్యులు చెప్పారు, తెలంగాణ వాదులు చెప్పారు. చేస్తున్న ఉద్యమాన్ని బలోపేతం చేయడం ద్వారానే తెలంగాణ సాధ్యమవుతుందని అని చెప్పారు. రాష్ట్రంలో కయ్యం ఎందుకు, కేంద్రంలో వియ్యం ఎందుకుని తెలంగాణ ప్రజలు అడుగుతున్నారు. కేవలం పదవుల కోసమే కేంద్రంలో ఉంటున్నారా అని ప్రజలు అడిగి, అడిగి, చివరకు అవునని చెప్పుకుని వారే సమాధాన పడుతున్న విషయాన్ని మీకు తెలియచేస్తున్నాను.

---

• An asterisk before the name indicates confirmation by the Member

* Expunged as ordered by the Chair

ఎన్నికల ముందు కాంగ్రెస్, టిఆర్ఎస్ పార్టీలు, ప్రభుత్వంలోకి వచ్చినట్లయితే ఏయే సంక్షేమ కార్యక్రమాల్ని రాష్ట్ర ప్రజలకు అందిస్తామో చెప్పారు. వాటిని చిత్తశుద్ధితో నూటికి తొంభై శాతం దశల వారీగా ఒక దాని తరువాత ఒకటి చేపట్టాలని కోరుతున్నాను. ఉచిత విద్యుత్ అనుకోండి, విద్యుత్ బకాయిల మాఫీ అనుకోండి, డ్వాక్రా గ్రూపులకు చెందిన మహిళలకు పావలా వడ్డీ అనుకోండి.

మ.3.50

ఈ విధంగా చెప్పిన అన్ని కార్యక్రమాలు చేస్తూ ముందుకు పోతున్న దశలో ఈ రోజు భారతదేశంలో రైతు సంక్షేమ ప్రభుత్వంగా, జలయజ్ఞం ద్వారా ముద్ర పడిన మన ప్రభుత్వం ఈ విషయంలో తెలంగాణా ప్రాంతానికి గౌరవ ముఖ్యమంత్రి గారు, ఈ ప్రభుత్వం తెలంగాణా ప్రాంత ప్రజల విశ్వాసాన్ని ముందు పొందాలని విజ్ఞప్తి చేస్తున్నాను. ఎందుకంటే, తెలంగాణా ప్రాంతం నుంచి వచ్చిన వ్యక్తే భారీ నీటి పారుదల శాఖామంత్రిగా ఉన్నారు కాబట్టి, జలయజ్ఞం ద్వారా బాధ్యతాయుతంగా తెలంగాణా ప్రాజెక్టుల కోసం కృషి చేస్తున్నారని భావిస్తున్నాం. ముఖ్యంగా వరద కాల్వలు, దేవాదుల ఎస్ఆర్ఎస్పి స్టేజ్ 2, అదే విధంగా కల్వకుర్తి, నెట్టెంపాడు, గుత్ప, అలీసాగర్ ప్రాజెక్టులతో బాటు అతి ముఖ్యమైన ప్రాణహిత ఎల్లంపల్లి చేవెళ్ల లింక్ ప్రాజెక్టుల సెకండ్ స్టేజిని కూడా ముఖ్యమంత్రి గారు చొరవ తీసుకుని అత్యవసరంగా భావించి టెండర్లు పిలిపించి, తెలంగాణా ప్రాంతంలో పనులు ప్రారంభించి సుమారు 6 జిల్లాలలో ప్రజల, రైతుల విశ్వాసాన్ని పొంది, ప్రజలలో తెలంగాణా ప్రాంతానికి ఈ ప్రభుత్వంలో అన్యాయం జరగడం లేదని, ఇప్పటికే పనులు జరుగుతున్న క్రమంలో గతంలో ఉన్న చీకటి తొలగిపోయి, వెలుగులు నింపుకుని, ఆశలతో రైతులు ఉన్నారు. వారి కలలు పగటి కలలు కాదు, నిజమైన కలలు అని మేము భావిస్తున్నాం. ముఖ్యమంత్రి గారు చొరవ తీసుకుని ప్రజలలో ఆ విశ్వాసాన్ని కలగజేయాలని విజ్ఞప్తి చేస్తూ, అత్యవసరంగా భావించి ఎల్లంపల్లి చేవెళ్ల లింకు ప్రాజెక్టుల 2వ దశకు ఈ శాసనసభ సమావేశాలు ముగిసే లోపున ఒక విధాన నిర్ణయం చేసి, ప్రజలకు సందేశం ఇవ్వాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

అదే విధంగా స్వాతంత్ర్యం వచ్చి ఇన్నేళ్లు అయినప్పటికీ ఏ ప్రభుత్వం తెలంగాణా ప్రాంతంలోని మైనర్ ఇరిగేషనుకు సంబంధించి, గొలుసుకట్టు చెరువుల వ్యవస్థను అర్థం చేసుకోలేదని భావిస్తూ, గత అసెంబ్లీ సమావేశాలలో మీ ద్వారా ప్రభుత్వానికి తెలియజేశాము. నిధుల కేటాయింపు లో మైనర్ ఇరిగేషనుకు అత్యధిక ప్రాధాన్యత నిస్తున్నారు. పంచాయతీరాజ్ కుంటలు మైనర్ ఇరిగేషను డిపార్టుమెంటు వారు తీసుకున్నారు. వాటికి నిధులు కూడా కేటాయిస్తున్నారు. తద్వారా మరి కొన్ని నిధులు కేటాయించి, చెరువులు, కుంటలు అన్నిటికీ మరమ్మతులకు ప్రాధాన్యత నివ్వాలి. ఎక్కడైనా చెరువు తెగితే దానిని మాత్రమే కాకుండా, లింకు తెగితే మిగతా అన్నిటికీ మరమ్మతులు చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

అదే విధంగా ఇందిరమ్మ ఆదర్శ గ్రామాల పథకం. నేనైతే నూటికి నూరు శాతం ఈ పథకాన్ని స్వాగతిస్తున్నాను. ముఖ్యంగా ఇది ఎవరి సలహాతోనో, అధికారుల సూచనలతోనో పెట్టిన పథకం కాదని భావిస్తున్నాను. టి.ఆర్.ఎస్. పార్టీ కూడా అలాగే భావిస్తోంది. ప్రభుత్వంలో లేనపుడు ప్రతిపక్షనాయకుడిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సుమారు 1400 కిలోమీటర్లు పాదయాత్ర చేసిన క్రమంలో బడుగు బలహీన వర్గాల, పేద వర్గాల ప్రజల నుంచి ఒక అమ్మ వచ్చి పింఛను, ఒక తల్లి వచ్చి ఇల్లు, ఒక తండ్రి వచ్చి రేషను కార్డు కావాలని ప్రత్యక్షంగా అడిగితే వారిని ప్రత్యక్షంగా చూసిన తర్వాత, వారి మేధస్సుతో వచ్చినది ఈ ఇందిరమ్మ పథకం అని భావిస్తున్నాను. అయితే దీని ద్వారా కనీస మౌలిక సదుపాయాల కల్పన, మంచినీరు, డ్రైనేజి, శానిటేషను, ఇండివిడ్యువల్ లెట్రిన్సు వంటి సదుపాయాలు ఒకే పథకం ద్వారా అన్ని కార్యక్రమాలను చేపట్టడాన్ని స్వాగతిస్తున్నాము, హర్షిస్తున్నాము. కాని చిన్న అనుమానం ప్రజలలో ప్రజాప్రతినిధులలో రాజకీయ నాయకులలో, ప్రతిపక్షం వారిలో ఉంది. ఏ కారణం చేతనైనా ఈ పథకం నిర్వీర్యం అవుతుందేమోనని అనుమానం చెబుతున్నారు. కాని టి.ఆర్.ఎస్. పార్టీలో మాట్లాడే సభ్యులం మాత్రం ఒక రూపాయి డబ్బు కోసం చూడకుండా దృఢమైన సంకల్పంతో చిత్తశుద్ధితో డబ్బుకోసం చూడకుండా రూ.42 వేల కోట్లతో ప్రాజెక్టులు కట్టడానికి

ధైర్య సాహసాలు ఏ విధంగా ప్రదర్శించారో అదే విధంగా ఈ ఇందిరమ్మ పథకానికి కూడా నిధులు ఎక్కడ నుంచైనా తెచ్చి ఈ పథకాన్ని ఇంప్లిమెంటు చేయాలని మీ ద్వారా విజ్ఞప్తి చేస్తున్నాము.

అదే విధంగా జాతీయ గ్రామీణ ఉపాధి పథకం. దేశంలో సుమారు 200 జిల్లాలలో ముఖ్యంగా మన రాష్ట్రంలో 13 జిల్లాలలో రూ.1300 కోట్లతో, మా స్వంత జిల్లా వరంగల్లుతో సహా ఈ కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ 13 జిల్లాలలో 9 జిల్లాలు తెలంగాణావి అంటే తెలంగాణా ఎంత వెనకబడి ఉందో రాష్ట్ర ముఖ్యమంత్రి గారు గమనించాలని విజ్ఞప్తి చేస్తూ, ఈ పథకం ద్వారా లింకు రోడ్ల నిర్మాణం చేపట్టాలని కోరుతున్నాను. ముఖ్యంగా గిరిజన తండాలున్నాయి. ఉదాహరణకు, నా నియోజకవర్గంలో 168 గిరిజన తండాలున్నాయి. ప్రతి తండాలో వాటికి లింకు రోడ్ల నిర్మాణం ఈ పథకం ద్వారా చేసుకునే అవకాశం ఉంది. అదే విధంగా ముఖ్యంగా గత ప్రభుత్వ కాలంలో వర్షాలు లేక కావచ్చు, ప్రభుత్వం కారణం కాకపోవచ్చు, వలసల నిరోధానికి, ఆత్మహత్యల నిరోధానికి నూటికి నూరు శాతం పని చేయగలిగిన రైతులకు, రైతు కూలీలకు ప్రతి ఒక్కరికీ పని కల్పించే పథకం ఇది. ఈ పథకం ద్వారా నిజానికి చాలా చిత్తశుద్ధితో గతంలో ప్రభుత్వం చేపట్టిన జన్మభూమి, పనికి ఆహార పథకం, నీరు-మీరు వంటి కార్యక్రమాలలో ఉన్న లోపాలను దృష్టిలో ఉంచుకుని ఎలాంటి లోపం లేకుండా ప్రభుత్వం అందించే ప్రతి ఒక్క రూపాయిని పని చేసే వారికి అందేలా పొందుపరచడం జరిగింది. ఈ పథకాన్ని హర్షిస్తూ నిజంగా ఈ పథకం ద్వారా మారుమూల ప్రాంతాల అన్నిటి అభివృద్ధి కోసం ప్రణాళిక సిద్ధం చేసి, జిల్లా యంత్రాంగాలు సిద్ధం చేసి ఉంచాయి. రాబోయే 10-15 రోజులలో పనుల కేటాయింపు కూడా జరుగుతుంది. దీని ద్వారా నిజానికి రాబోయే ఎండా కాలంలో గ్రామాలలో పని చేసే ప్రతి ఒక్కరికీ పని కల్పించడం అనే ఉద్దేశ్యం నెరవేరుతుందని భావిస్తున్నాము. చిన్న గిరిజన తండాలున్నాయి. లిం కు రోడ్ల నిర్మాణం పూర్తి అవుతోంది. చెరువులు, కుంటలు, కాల్వల మరమ్మతులు పూర్తి అవుతాయి. ఈ పథకాన్ని మన రాష్ట్రంలోనే ప్రారంభోత్సవం చేసిన సందర్భంగా మన రాష్ట్ర ప్రభుత్వాన్ని అభినందించవలసి ఉంటుంది. ఈ ప్రభుత్వానికి ఇది గుర్తింపు కాదు. ఆంధ్రప్రదేశ్ ప్రజల పట్ల యు.పి.ఎ. ప్రభుత్వానికి ఉన్న మంచితనానికి ఇది ప్రతిబింబమే అని తెలియజేస్తూ, ఇంకా కొన్ని ముఖ్యమైన విషయాలున్నాయి.

సా . 4 .00

*గౌరవ ముఖ్యమంత్రికి మీద్వారా విజ్ఞప్తి చేసేది ఏమిటంటే, ప్రత్యేక శ్రద్ధ తీసుకుని ఆ జిల్లా అభివృద్ధికి నిధులు కేటాయించి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని చేతులెత్తి నమస్కరిస్తున్నాను . తెలంగాణా ఉద్యమానికి పునాది అయిన ఉద్యోగస్థులు, యువకులు, ప్రజల ముందు 610 జివో విషయం ముందు పెట్టి టి ఆర్ ఎస్ ఉద్యమాన్ని బలోపేతం చేసి మంత్రి పదవులకే పరిమితం కాబడి , 610 జివో విస్మరించి మంత్రిగా కొనసాగుతున్న నాయకత్వం మాది . శాసనసభ్యులుగా తెలంగాణా యువకులకు, ఉద్యోగస్థులకు, ప్రజలకు సమాధానం చెప్పలేక మేము ఈ విషయంలో సిగ్గుపడుతున్నాము . పెద్దలు సత్యనారాయణ రావుగారు అధ్యక్షతన క్యాబినెట్ కమిటీ ఏర్పాటుచేసి గిర్ గిలాని కమీషన్ రిపోర్టు తెప్పించి దానిని యథాతథంగా ఆమోదించడానికి కృషిచేసిన వారికి తెలంగాణా వాదిగా కృతజ్ఞతలు తెలియజేస్తూ, గౌరవ ముఖ్యమంత్రిగారికి ఈ సభద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను . ఈ 610 జివో అమలు మీ చిత్తశుద్ధికి నిదర్శనం అని భావిస్తున్నాను . ఈ సందర్భంగా నిర్మాణాత్మకమైన సూచనలు దీంట్లో చేయదలచుకున్నాము . గిగ్ గిలానీ కమీషన్ రిపోర్టు కు అన్ని డిపార్ట్‌మెంట్స్ నుండి సమాచారం గతంలో రాలేదు . ఆ రాని శాఖల నుండి సమాచారం తెప్పించుకోవాలని మీద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను . 610 జివో చిత్తశుద్ధితో టైం బౌండ్ ప్రోగ్రాం పెట్టి అమలుచేయడానికి ముఖ్యమంత్రిగారు చొరవ తీసుకోవాలని కోరుతున్నాను . ఈ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంది కాబట్టి దీనిని యథాతథంగా ఆమోదించడం జరిగిందని తెలంగాణా ప్రజలు అందరూ భావిస్తున్నారు . అదే విధంగా దానిని ఇంప్లిమెంటేషన్ కూడా చేయాలని కోరుతున్నాము . దేవుడు వరమిచ్చినా పూజారి

* Expunged as ordered by the Chair

వరం ఇవ్వనట్లు అధికారులలో గానీ, స్వంత పార్టీలో వున్న మంత్రుల అలసత్వం వలన గానీ అమలులో ఆలస్యం లేకుండా చేయాలని తెలంగాణా ప్రజలు, ఉద్యోగులు, యువకుల తరఫున గౌరవ ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను .

మరొక విషయం మనవి చేసేది ఏమిటంటే, గవర్నరుగారి ప్రసంగంలో విజయవాడ, విశాఖపట్టణంలలో సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్స్ పెడుతున్నాము అన్నారు . దానిని స్వాగతిస్తూ, ఉత్తర తెలంగాణా లోని వరంగల్‌లో ఎంజిఎం హాస్పిటల్ ఉంది . అందువలన దక్షిణ తెలంగాణాలోని ఏదో ఒక ప్రాంతంలో సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ పెట్టాలని మీద్వారా గౌరవ ముఖ్యమంత్రి గారి దృష్టికి తెస్తున్నాను . ప్రజల సమస్యలు, బడుగు, బలహీన వర్గాలకు చెందిన ప్రజా సమస్యలకు సంబంధించి గౌరవ ముఖ్యమంత్రిగారు ప్లీనరీ సమావేశాలకు ఒకరోజు ముందు మా జిల్లాకు చెందిన ఎంఆర్‌పిఎస్ నాయకుడు మంద కృష్ణ మాదిగ చర్చలలో ఒక సూచన చేశారు . కేంద్రప్రభుత్వంలో సోనియాగాంధీగారిని ఒప్పించి ఎ, బి,సి .డి వర్గీకరణ పూర్తిచేసి, పార్లమెంటులో బిల్లు ఆమోదింపజేసి యావత్ ఆంధ్రప్రదేశ్‌లోని హరిజనుల మనసులలో చిరస్థాయిగా నిలచి ఉండే విధంగా ఈ కీర్తి వారికి దక్కాలని కోరుకుంటూ ఆ విషయంలో గౌరవ ముఖ్యమంత్రిగారు చొరవతీసుకోవాలని కోరుతున్నాను .

చిన్న సమస్యలైనా మొన్న రెండుసార్లు వచ్చిన వరదలకు చిన్న చిన్న రోడ్లు కొట్టుకుపోవడం, మా ప్రాంతంలో, పొన్నాల లక్ష్మయ్యగారి ప్రాంతంలో కూడా కొన్ని బ్రిడ్జిలు కొట్టుకుపోయాయి . ఇది కాకుండా ఆంధ్రప్రదేశ్ మొత్తం మీద బ్రిడ్జిల నిర్మాణానికి పంచాయతీరాజ్ డిపార్ట్‌మెంట్‌కు మొదటి ప్రాధాన్యత ఇచ్చి నిధులు నాబార్డు ద్వారా మరెక్కడి నుండి గానీ తెచ్చి ఈ బ్రిడ్జిల నిర్మాణం చేపట్టాలని కోరుతున్నాను . అగ్రికల్చర్ డిపార్ట్‌మెంట్‌కు సంబంధించి ఇది రైతు సంక్షేమ ప్రభుత్వం, ఎన్నోరకాలుగా రైతులకు అందుబాటులో అధికారులు ఉంటున్నారు . మనం ఉంటున్నాము . మండల స్థాయిలో ఉన్న అగ్రికల్చర్ ఆఫీసర్స్ , స్టాఫ్ తక్కువగా ఉన్నారు . దయచేసి ఆ స్టాఫ్‌ను రిక్రూట్ చేస్తే సమస్య పరిష్కారం అయ్యే పరిస్థితి ఉంది . చివరగా ఆదివాసీలను మోసం చేయడానికి , రాజకీయ లబ్ధి కోసం పార్టీ మనుగడు కోసం రాజకీయ ప్రచారం కోసం, పత్రికలలో ప్రచారం, ఎలక్ట్రానిక్ మీడియా, మంత్రి పదవులకు పరిమితం కాబడి అభివృద్ధి కార్యక్రమాలు మా పార్టీ నాయకులు చేపట్టలేదు . గత సమ్మక్క, సారలమ్మ జాతరలో మా నాయకులు మేము కలిసి వెళ్లాము . వచ్చే సమ్మక్క సారలమ్మ జాతర తెలంగాణా రాష్ట్రంలో జరుపుతామని ఆనాడు పత్రికలకు చెప్పాము . తాత్కాలికమైన పనులు కాకుండా, శాశ్వతమైన అభివృద్ధి పనులు తెలంగాణాలో ఈ జాతరకు చేస్తామని చెప్పాము . కానీ ఈ రోజు రాష్ట్రప్రభుత్వం మేడారం జాతరకు రు.14 కోట్లు అభివృద్ధి పనులకు నిధులు కేటాయించడం, జిల్లా మంత్రి వర్యుల ద్వారా సహకారంతో పనులు చేపట్టారు. మా నాయకులు కేంద్రంలో 20 నెలల నుండి మంత్రులుగా ఉండి గిరిజనుల మీద, ఆదివాసీల మీద పత్రికలలో ప్రచారానికి పరిమితం అయ్యారు . అక్కడ గిరిజనులలో అభివృద్ధి లేదనేది ప్రజలలో ఉంది . సమ్మక్క జాతర ప్యాకేజ్‌గా నిధులు కేటాయించితే నిజమైన ప్రేమ గిరిజనుల మీద ఉందని భావించేవారము . చెప్పుకోడానికి సిగ్గు అనిపిస్తుంది గాని తప్పని పరిస్థితిలో చెప్పవలసి వస్తున్నది . జాతర అనే సందర్భంలో నిధుల కేటాయింపు కాకుండా ప్రతి సంవత్సరం కొంత నిధులు ఇస్తూ, శాశ్వతమైన అభివృద్ధి పనులు చేపట్టాల్సిన అవసరం ఉంది . జాతర పనులకు తరువాత ప్రత్యేక నిధులు కేటాయించితే సబబుగా ఉంటుంది . మూడు నాలుగు రాష్ట్రాల నుండి సుమారు ఈ సంవత్సరం ఒక కోటి మంది వచ్చారు . జాతరకు 10 రోజుల ముందు నుండే రోజుకు 1 లక్ష మంది చొప్పున వచ్చారు . జిల్లా యంత్రాంగం మొత్తం అక్కడనే ఉండి సేవలు అందిస్తునారు . రాష్ట్రప్రభుత్వానికి మంచిపేరు తేవడానికి వారు చేస్తున్న సేవలకు వారిని అభినందిస్తున్నాను . ప్రతి సంవత్సరం ప్రణాళికా బద్ధంగా, వ్యూహాత్మకంగా నిధులు కేటాయించి అభివృద్ధి పనులు చేయాలనీ, ఈ బడ్జెట్‌లో కూడా నిధలు కేటాయించాలని కోరుకుంటూ రైతుల సమస్యలతో ముగించబోతున్నాను . టిడిపి సోదరులు ఈరోజు, నిన్న కూడా అడిగారు రాష్ట్రప్రభుత్వం రైతులకు కరంటు విషయంలో ఒక నిర్ణయం తీసుకోవాలని కోరుతున్నాను .
సా.4.10

ఎలక్ట్రిసిటీ విషయంలో ఒక ఖచ్చితమైన నిర్ణయం తీసుకుని, ఆ నిర్ణయం ప్రకారం విద్యుత్ సరఫరాను రాష్ట్ర ప్రభుత్వం ఇంప్లిమెంట్ చేసి రైతులను ఆదుకొని వారి మనసులలో విశ్వాసం పొంది, వారి పంటలను ఎండిపోకుండా కాపాడాలని విజ్ఞప్తి చేస్తున్నాను. తెలంగాణా రాష్ట్ర సమితి పార్టీ ఆవిర్భావం తెలంగాణా రాష్ట్ర సాధనతోపాటు తెలంగాణా ప్రాంత అభివృద్ధితో కూడా కూడుకున్నది. తెలంగాణా ప్రాంత అభివృద్ధిలో బి.జె.పి. వారున్నారు, ఉభయ కమ్యూనిస్టులున్నారు, తెలుగుదేశం వారున్నారు, నక్సలైట్లున్నారు. అజండా ఏమిటంటే, తెలంగాణా సాధన, అభివృద్ధి . * దయచేసి ముఖ్యమంత్రి గారు చొరవ తీసుకుని, ఇదే మంచి అదునుగా భావించి, తెలంగాణా ప్రాంత ప్రజల విశ్వాసం పొందాలని కోరుతున్నాను.

రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణా ప్రాంత ప్రజలలో మంచి పేరు తెచ్చుకొని, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేసి, అమలు చేసే ముందు అట్టడుగు స్థాయి ప్రజలలో ప్రభుత్వం వారి పక్షాన వుందని వారికి నమ్మకం కలిగేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. మీకు చిత్తశుద్ధి వున్నా, దేవుడు వరమిచ్చినా పూజారి వరమివ్వనట్లుగా, అధికార యంత్రాగాన్ని అప్రమత్తం చేయాలని మీ ద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను. రాష్ట్ర స్థాయి అధికారులే అనుకోండి, జిల్లా స్థాయి అధికారులే అనుకోండి, వారిని ఎప్పటికప్పుడు నిధుల విషయంలో కాని, పనుల విషయంలో కాని, సమీక్ష చేయాలని విజ్ఞప్తి చేస్తూ, ఒక సుహృద్భావ వాతావరణంలో, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధే లక్ష్యంగా ప్రజలలో నమ్మిక కల్పించే దిశగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

ఆ రోజున ఉచిత కరెంటు ఇవ్వడం అసాధ్యమన్న పెద్దలు, గౌరవ చంద్రబాబు నాయుడు గారు, అధికారం కోల్పోయిన తరువాత మేమూ ఉచితంగా విద్యుత్‌ను ఇవ్వాలని అనుకున్నామని అన్నారు. దానిని మేము స్వాగతిస్తున్నాము. అదే విధంగా కేవలం ఐ.టి.కి మాత్రమే పరిమితమయ్యారని చెప్పిన ముఖ్యమంత్రి గారు ఐ.టి.ని కూడా ఇన్‌వైట్ చేస్తున్నామని అన్నారు. అభివృద్ధి కోసం రాజకీయ పార్టీలకు అతీతంగా అన్ని పార్టీలు ముందుకు నడుస్తున్నాయని అనుకుంటున్నాను. కమ్యూనిస్టులైతే, తెలంగాణా ప్రాంత అభివృద్ధికి ఒక ప్యాకేజ్ ఇవ్వమని అంటున్నారు. తెలంగాణా ప్రాంతాభివృద్ధికి ప్యాకేజ్ విషయంలో అన్ని రాజకీయ పార్టీల సహకారం వుంటుందని భావిస్తున్నాను.

తెలంగాణా రాష్ట్ర,సాధన ఎప్పుడైనా కానీయండి, దానిని పెద్దలు సోనియా గాంధీ గారి దగ్గర పెట్టారు. అప్పటి వరకూ ఈ ప్రాంతాభివృద్ధి కోసం ఇప్పుడు కొత్తగా తెలుగుదేశం పార్టీ వారు ఒక పాదయాత్ర కూడా చేపట్టారు. తెలంగాణా ప్రాంతాభివృద్ధి కోసం అన్ని రాజకీయ పార్టీల వారూ నడుం బిగించి వున్నారు. తెలంగాణా ప్రాంత ప్రజలు అధైర్య పడవలసిన అవసరం లేదు. మేము తెలంగాణా ప్రాంతాభివృద్ధికి సిద్ధంగా వున్నామని తెలంగాణా ప్రాంత ప్రజల పక్షాన ప్రభుత్వానికి తెలియజేస్తూ, మా విజ్ఞప్తులను ప్రభుత్వం సహృదయంతో, మనస్ఫూర్తిగా స్వీకరించాలని, మా తెలంగాణా ప్రాంత అభివృద్ధి కోసం కట్టుబడి వుండాలని కోరుతూ, తెలంగాణా ప్రజల తరుపున నమస్కారం చేస్తూ ముగిస్తున్నాను.

జై హింద్, జై తెలంగాణా.

శ్రీ ఎం . సత్యనారాయణ రావు : అధ్యక్షా, ఒక చిన్న క్లారిఫికేషన్. మిత్రులు శ్రీనివాసరావు గారు మాట్లాడుతూ 610 జి.ఒ. అమలు విషయంలో నేనేదో చేసానని చెప్పారు. ఆ చేసింది సత్యనారాయణ రావు కాదు, మా ముఖ్యమంత్రి గారి చిత్తశుద్ధి వుండడం వల్ల, వారి పుణ్యాన క్యాబినెట్‌లో యాజిటీజ్‌గా అప్రూవ్ అయింది. All the credit goes to our Hon'ble Chief Minister.

* Expunged as ordered by the Chair

శ్రీ తమ్మినేని వీరభద్రం : అధ్యక్షా, గవర్నరు గారి ప్రసంగంపై ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై మాట్లాడడానికి అవకాశం కల్పించినందుకు నా ధన్యవాదాలు. చాలా ఆసక్తికరమైన ప్రసంగం ఇంత వరకూ విన్నాము. సారాంశం, మాకు కూడా సంతోషమే. శ్రీనివాసరావు గారు నాకు కూడా మంచి స్నేహితుడే. ఇంకా కాస్త ప్రక్కకు వస్తే బాగుంటుందని అనుకుంటున్నాను. ఇంకా కొన్ని విషయాలు బాగా ప్రకటించి వుంటే బాగుండేదని భావిస్తున్నాను. సమైక్య ఆంధ్ర ప్రదేశ్‌లోనే తెలంగాణా అభివృద్ధి సాధ్యమవుతుందని ప్రకటిస్తే ఇంకా సంతోషించే వారం .

ఆయన ఒక మాట చెప్పారు. ముఖం బాగోలేదని అద్దం పగల కొట్టుకో కూడదని. అద్దం పగల కొట్టుకో కూడదనే మాట నిజమే. అదే సందర్భంలో అద్దం కూడా పగల కొట్టుకో కూడదు. భవిష్యత్తులో ఇంకా స్పష్టంగా చెబుతారని భావిస్తున్నాను. ఏమైనా కొన్ని విలువలు కూడా పాటించడం అవసరం . ఆయన స్పష్టంగా చెప్పారు. టి.ఆర్.ఎస్.లో వుంటూ, మాది నిజమైన టి.ఆర్.ఎస్. అని చర్చించుకునే కంటే, వారి నిజాయితీని నిరూపించుకునేందుకు అవసరమైన నిర్ణయాలను తీసుకుంటే బాగుంటుంది, మోరల్ వాల్యూస్ కూడా వుంటాయనేది కేవలం నా సలహాగా మాత్రమే వారికి చెప్పదలచుకున్నాను.

ఇక గవర్నరుగారి ప్రసంగం విషయానికి వస్తే, ఎవరైనా గవర్నరుగారి ప్రసంగం అంటే ప్రభుత్వం ఇప్పటి వరకూ తీసుకున్న కార్యకలాపాల పాలసీలకు సంబంధించిన సమీక్ష, వాటిలో మంచి చెడుల ఆధారంగా రాబోయే కాలంలో రాష్ట్రం ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి అనుసరించబోయే పాలసీని ప్రకటిస్తారని సాధారణంగా అనుకుంటాము. కాని దురదృష్టవశాత్తు నేను గమనించినంత వరకూ గవర్నరుగారి ప్రసంగంలో గత 2 సంవత్సరాలుగా నిర్వహించిన కొన్ని కార్యక్రమాలను ఏకరవు పెట్టడం తప్ప ఈ రాష్ట్రం ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం ఒక నిర్దుష్టమైన పాలసీని చెప్పడం కాని, రాష్ట్రంలో సాధారణ ప్రజలు చర్చించుకుంటున్న కొన్ని విషయాలు, వారి మనసులలో వున్న సందేహాలను తీర్చుకోడానికి అవకాశాన్ని ఉపయోగించుకోవడం కాని జరగలేదు. ఒక నిస్సారమైన, నిరాశాజనకమైన ప్రసంగంగా వుంది. ఒక దిశ, నిర్దేశం లేని ప్రసంగంగా వుందని మా పార్టీ భావిస్తోంది.

ప్రజలలో చర్చనీయాంశంగా వున్న తక్షణ సమస్యలను గురించి కూడా కనీస ప్రస్తావన చేయకపోవడం చాలా విచారించదగ్గ విషయం . రాష్ట్రంలో ఎలక్ట్రిసిటీ గురించి చాలా చర్చ జరుగుతోంది. ఎలక్ట్రిసిటీ సరిపోయినంత ఇవ్వాలని, ఇస్తారని ఆశిస్తున్నారు. 9 గంటలకు బదులు 7 గంటలకు చేయడం, 7 గంటలకు బదులుగా 3, 4 గంటలు చేయడం గురించి గవర్నరుగారి ప్రసంగంలో ఏ మాత్రం ప్రస్థావన లేకుండా వుండడం మనం చూస్తున్నాము.

అట్లాగే బి.సి. స్కాలర్ షిప్‌ల గురించి, బి.సి. వర్గాల వెల్ఫేర్ ఫండ్ గురించి అసెంబ్లీలో చాలా కాలంగా చర్చ జరుగుతోంది, ఆందోళన జరుగుతోంది, సభను స్టాల్ చేయడం జరుగుతోంది. గత రెండేళ్లుగా స్కాలర్‌షిప్పులు రావడం లేదని ఆందోళన చేస్తున్న విషయంపై కనీసం ఒక మెన్షన్ కూడా చేయకపోవడం చాలా విచారించదగ్గ విషయం . అట్లాసే చేనేత కార్మికులు చనిపోతుండడం గురించి రోజూ పత్రికలలో వస్తోంది, దీనిని కూడా గమనించలేకపోతున్నారు.

అట్లాసే ఖాళీ పోస్టుల భర్తీ చేస్తామని వై.ఎస్.రాజశేఖర రెడ్డి గారు ఎన్నికలకు ముందు చెప్పారు. ఎన్నికల తరువాత కూడా చెప్పారు. ఆ పోస్టులు ఇంతవరకూ భర్తీ కాని విషయం గురించి ఒక స్పష్టమైన మాట గవర్నరుగారి ప్రసంగంలో లేకపోవడం చాలా విచారించదగ్గ విషయం . అట్లాసే రేషన్ కార్డులను ఇస్తున్నారు, కాని రేషన్ కార్డులను తగ్గిస్తారని అన్నారు. రేషన్ కట్ అయిపోతుందని సెంట్రల్ గవర్నమెంట్ ప్రకటనలు వస్తున్నాయి, స్టేట్‌లో కూడా పత్రికలలో వార్తలు వస్తున్నాయి కాని దాని గురించి ప్రస్థావన లేదు. గిరిజనుల గురించి ప్రస్థావన లేదు. గిరిజన ప్రాంతాల రక్షణ గురించిన ప్రస్థావన లేదు. మల్టీ నేషనల్ కంపెనీలకు బాక్సైట్ నిక్షేపాలకు సంబంధించి గిరిజన ప్రాంతాలను లీజుకు ఇచ్చే ప్రయత్నాలు జరుగుతున్నాయి. దాని మీద జరిగే ఆందోళన,

అక్కడ వున్న చట్టాలు, సాంప్రదాయాలకు వచ్చిన ముప్పును ప్రభుత్వం గమనించినట్లుగా లేదు. అట్లాగే ల్యాండ్ రీఫార్మ్స్ గురించి ప్రస్థావన లేదు. వ్యవసాయ రంగం గురించి, రైతులను గురించి చాలా గొప్పగా చెప్పుకునే ప్రభుత్వం రైతు సంక్షేమం కోసం, రైతులు ఎందుకు దీనావస్థలో వున్నారో పరిశీలించమని జయతీ ఘోష్ కమిషన్ వేసారు, ఆ కమీషన్ సిఫార్సులను అమలు చేస్తామని, ఆమోదించామని చెప్పారు. కాని వాటి అమలు ఏమిటి, వాటి దిశ, నిర్దేశం ఏమిటి అనేది గవర్నరుగారి ప్రసంగంలో వుంటుందని ఎవరైనా ఆశిస్తారు కాని ముఖ్యమైన విషయాన్ని విస్మరించడం అంటే, ఆ ప్రసంగం తయారీ చాలా బాధ్యతారాహిత్యంగా కాని, భవిష్యత్ కార్యాచరణ పట్ల అంత ఆసక్తి లేకుండానే సాగినట్లుగా కనిపిస్తోంది.
సా.4.20

అయితే ప్రభుత్వం ప్రకటించిన ప్రస్తావించిన కొన్ని అంశాలపట్ల మా పాలసీని మేము ఆలోచిస్తున్న విధానాన్ని చెప్పదలచుకున్నాము. ఆ అవకాశాన్ని సభలో పూర్తిగా వినియోగించాలని అనుకుంటున్నాను. ముఖ్యంగా సి.పి.యం పార్టీ కార్యాచరణ కార్యక్రమాల గురించి ఇటీవల కాలంలో కొంత చర్చ జరుగుతోంది రాజకీయ వర్గాలలోను చర్చ జరుగుతోంది ప్రభుత్వానికి అపోహ, అనుమానం వస్తోంది. ముఖ్యమంత్రిగారు అప్పుడప్పుడు కోపాలు వచ్చి మాట్లాడిన సంధర్భాలు ఉన్నాయి. వాటన్నింటికి సంబంధించి మా వైఖరిని స్పష్టం చేయవలసిన బాధ్యత ఉందని భావిస్తున్నాను. జల యజ్ఞానికి సంబంధించి రాష్ట్రంలో ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన ఈ కార్యక్రమం గురించి మా పార్టీ ఈ రాష్ట్రానికి ఉపయోగపడుతుందని ఆశించింది. సమర్ధించింది ఈ జల యజ్ఞం కార్యక్రమానికి నీటిపారుదల ప్రాజెక్టుల నిర్మాణ కార్యక్రమానికి సంపూర్ణ సహకారాన్ని అందిస్తామని మొదట స్పష్టంగా మా పార్టీ ప్రకటించింది. ఈ సభలో నీటి పారుదల చర్చ వచ్చిన ప్రతీసారి సమర్ధిస్తూ మాట్లాడాము. అదే సమయంలో ఈ కార్యక్రమాన్ని అమలుచేస్తున్న సందర్భంలో స్పష్టమైన విధానం ఉండాలని భావిస్తున్నాము. ఏ కార్యక్రమాలకయినా స్పష్టమైన గైడ్‌లైన్స్ పెట్టకుంటే అమలుచేయడం కష్టం. ఇంత పెద్ద కార్యక్రమం చేస్తున్నప్పుడు ఎలా అమలు చేయాలి, దీనికి తీసుకోవలసిన జాగ్రత్తలుఅనే విషయాలు ప్రభుత్వానికి లేనట్లుంది. ప్రభుత్వం ప్రకటించిన ప్రకారంగా ఆన్‌గోయింగ్ ప్రాజెక్టులకి రు.40,000 కోట్లు ఖర్చు అవుతుందనీ, పెండింగ్ ప్రాజెక్టులకి రు.26,000 కోట్లు ఖర్చు అవుతుందని, ప్రపోజ్డ్ ప్రాజెక్ట్స్‌కి రు.27,000 కోట్లు ఖర్చు అవుతుందని, మొత్తం రు.93,000 కోట్లు ఖర్చు అవుతుందని ప్రభుత్వం అంచనా వేస్తుంది. కేంద్ర ప్రభుత్వాన్ని అడిగింది. దీని గురించి స్పష్టమైన విధానం ప్రభుత్వానికి లేదు. రు.93,000 కోట్లు ఏ విధంగా తీసుకువస్తారు? తీసుకువస్తారా, లేదా? దీనిని మొదట ప్రకటించారు. ప్రభుత్వం దుబారాని తగ్గించడం ద్వారా ఈ ప్రాజెక్ట్

( గౌ. సభాపతి అధ్యక్షస్థానం వహించారు )

నిధులు సమకూరుస్తామన్నారు. అటువంటి లక్షణంకానీ, ఆ అవకాశంకానీ కనబడడం లేదు. కేంద్రానికి ఇవ్వవలసిన చెల్లించవలసిన అప్పుల వాయిదాలకు రీ షెడ్యూల్ చేయడం ద్వారా ఆ వడ్డీని మిగిల్చి రు.25,000 కోట్లని సేవ్ చేసి దానిని జలయజ్ఞ కార్యక్రమానికి ఇస్తామని కొన్ని స్టేట్‌మెంట్స్ ఇచ్చారు. అది ఎంత ఊహాజనితమనేది ప్రభుత్వం మళ్లీ ఆ ప్రస్తావన తేకపోవడంపట్ల అర్ధమవుతుంది. ఒక్కో బ్యాంక్‌ని పిలుస్తాము, ఒక్కో ప్రాజెక్ట్‌ని అప్పచెబుతామని అన్నారు. అక్కడక్కడున్న బ్యాంకర్స్‌తో సమావేశం జరిగింది. తరువాత దాని గురించి ప్రభుత్వం ఎత్త లేదు. వాటర్ రిసోర్సెస్ ఇంప్లిమెంట్ అథారిటీఅని ఒక సంస్థని నెలకొల్పారు. వరల్డ్ బ్యాంక్, సెంట్రల్ గవర్నమెంట్ అప్పులు ఇవ్వాలంటే పరిమితులు, ఆంక్షలు కొన్ని ఉన్నాయి కాబట్టి వాటి నుండి బయట పడడం కోసం ప్రభుత్వం అప్పు తెచ్చినట్లు కాకుండా చెప్పడం కోసం అటువంటి ఏర్పాటు చేశారు. దానికి కూడా రు.3,000 కోట్ల కన్నా ఎక్కువ సేకరించినట్లు కనబడడం లేదు. దీని వల్ల భారత నిర్మాణ పథకం, ఆ పథకం, ఈ పథకం వల్ల ఇంత డబ్బు వస్తుందని అంచనా వేసినా ఏదీ సక్రమంగా అందుబాటులో లేని పరిస్థితిలో ఉంది. మన ఇంటర్నల్ సోర్సెస్‌నీ, మన బడ్జటరీ ఫండ్స్‌ని ఈ భారీ ప్రాజెక్ట్ కేటాయించిన పరిస్థితులో మన ప్రభుత్వం వచ్చింది, కేటాయిస్తున్నారు. మొదటి సంవత్సరం రు.4,000 కోట్లు, తరువాత 6,000 కోట్లు, ఈ సంవత్సరానికి రు.10,000 వచ్చే సంవత్సరం రు.17,000 కోట్లు

కేటాయిస్తున్నామంటున్నారు. ఈ విధంగా పెద్ద ఎత్తున కేటాయించడం సంతోషకరం. అదే సమయంలో ఇంత ఎక్కువ కేటాయించినప్పుడు ఎక్కువ డబ్బుకుగాను తప్పకుండా అదనంగా వనరులను సమీకరించుకోవాలి లేకుంటే వేరే పద్దులకు కోతలు తప్పవు. దీని ఫలితంగా మన ఎక్స్పీరియన్స్ ఏమి చెబుతుందో, ఎస్.సి., ఎస్.టి, బి.సి ఈవిధమైన వెల్ఫేర్ రంగాలకు నిధులు కోత పెట్టడం, ఆ రంగాల్లో విలవిలలాడడం మనకు కనబడుతోంది. బి.సి. స్కాలర్షిప్స్ లేకపోవడం ఇంత గొడవలకు అదే కారణం. అదే కారణమని ప్రభుత్వం అర్థం చేసుకోవాలి. ప్రభుత్వానికి నిధులు ఎక్కడి నుండి సమకూరుతాయో అనేది స్పష్టమైన ఆలోచన లేదు. దీని పట్ల ఒక విజన్ ఉండాలని కోరుతున్నాను. ఎందుకు ప్రస్తావిస్తున్నానంటే, నిధులు అన్నీ ప్రాజెక్టులకు సరిపోకుంటే, కొన్ని ప్రాజెక్టులనే ఎంచుకోవడం అవసరం తెలంగాణా, రాయలసీమ, ఆంధ్ర ఎక్కడైనా శంఖుస్థాపనలు చేస్తున్నారు. అన్నింటికి కేటాయిస్తున్నామని అంటున్నారు. అన్నింటికి కేటాయించాలనే పరిస్థితి ప్రాక్టికల్గా వాస్తవం. అందులో దెబ్బతినే ప్రాజెక్టులు ఏవి? పూర్తయ్యే ప్రాజెక్టులు ఏవి? ప్రభుత్వ ధోరణి చూస్తే వెనకబడిన ప్రాంతాల ప్రజలకు ప్రాధాన్యత ఇచ్చే విధంగా కనబడడం లేదు. వెనకబడిన తెలంగాణా, రాయలసీమ, ఉత్తరాంధ్రలో కొన్ని జిల్లాల్లో అంటే ప్రాంతాలవారీగా విభేదంతో మాట్లాడడం లేదు. వెనకబడిన ఏ ప్రాంతమయినా కావచ్చు. ఏ జిల్లా అయినా కావచ్చు. వాటికి కేటాయించాలన్న ఆలోచన ప్రభుత్వానికి కనబడడం లేదు. కొన్ని ప్రాజెక్టులు చాలా వేగంగా నడుస్తున్నాయి. పోలవరం ప్రాజెక్ట్ ఆగమేగాల మీద నడుస్తోంది. ఎన్ని అభ్య ంతరాలు పెట్టినా ఆగడం లేదు. పోలవరం మీ పాలసీఅని ఆ విషయాన్ని అందరూ ప్రస్తావించారు. పోలవరం ఆగమేగాల మీద నడుస్తోంది. దుమ్ముగూడెం ప్రాజెక్ట్ కావాలని ఒక రాయి అక్కడ వేశారు. ఇచ్చంపల్లి సాధ్యం కాదు. ఆల్ పార్టీస్ మీటింగ్లో చెబుతున్నారు. ఎల్లంపల్లి మెల్లగా నడుస్తోంది. దేవాదుల మంత్రిగారి సొంత జిల్లాలో ఉంది కాబట్టి నడుస్తోందని అనుకుంటున్నారు. వాస్తవంగా నడవడం లేదు. ఎలా ఉందంటే, శంఖుస్థాపన జరుగుతోంది. పోలవరం, దుమ్ముగూడానికి రాయి వేశారు. మామూలుగా పెళ్లి చేసేటప్పుడు పెళ్లి కొడుకు ప్రక్కన తోడి పెళ్లి కొడుకుని కూర్చోపెడతారు. ఇద్దరికి స్నానాలు చేయిస్తారు. కొత్త బట్టలు ఇద్దరికి వేస్తారు. ఇద్దరికి బాసికాలు పెడతారు, ఇద్దరికి తలంబ్రాలు పోస్తారు. కానీ పెళ్లి ఒకరికే జరుగుతుంది. తోడి పెళ్లి కొడుక్కి జరగదు.

( అంతరాయం )

తోడి పెళ్లి కొడుక్కి వయస్సు కాలేదు కాబట్టి పెళ్లి చేయముఅని జానారెడ్డిగారు అమాయకులు కాబట్టి అలా అంటున్నారు. వాస్తవం చెప్పినందుకు చాలా సంతోషం. ఆ ప్రాజక్ట్ పూర్తి చేయము, సమయం రాలేదు కాబట్టి ఆ ప్రాజెక్ట్ పూర్తి చేయమంటున్నారు. పోలవరం, పోతిరెడ్డిపాడు ఇవి త్వరగా నడుస్తున్నాయి. ఈ పాయింట్ మీద మాట్లాడుతున్నాము. రాష్ట్ర ప్రభుత్వం ఒక జల విధానాన్ని ప్రకటించాలి. ఏ జిల్లాకు ఎంత నీరు వెంటనే అంచనా వేయమనండి. మన దగ్గర ఆధారాలు ఉన్నాయి. ఇప్పుడు సాగు అవుతున్న వివరాలన్నీ కూడా రికార్డ్లో ఉన్నాయి. ఏ జిల్లాకు ఎంత నీరు వస్తుంది మనకు తెలుసు. ఏ జిల్లాలో సాగు భూములు ఎంత ఇరిగేటెడ్ ల్యాండ్ ఉంది తెలుసు. దానినిబట్టి తప్పకుండా మనం ప్రాధాన్యతను నిర్ణయించవచ్చు. ఆ జిల్లాకు ఎంత నీరు ఇస్తామో చెప్పవచ్చు. ఆల్ పార్టీస్ మీటింగ్లో కూడా చెప్పడం జరిగింది. పొన్నాల లక్ష్మయ్యగారు ఇంజనీర్. కానీ వారు లాయర్అని నేను అనుకున్నాను. ఎందుకంటే వారు అంత పర్ఫెక్ట్గా వాదనపెడుతూ ఉంటారు. ఆయన తెలంగాణా మనిషి, తెలంగాణాకి సగానికి పైగా ఖర్చు పెట్టామని అంటున్నారు. ఇన్ని లక్షల ఎకరాలకు నీరు ఇస్తామని అంటున్నారు. ఎన్ని లక్షల, కోట్లు ఖర్చు పెట్టారన్నది కాదు, ఎందువల్ల అంటున్నామంటే, ఎక్కడయితే బాగా లోతుగా బావిని తీస్తే నీరు పడుతుందో అక్కడ ఖర్చు ఎక్కువ, ఒక్క మీటర్కే బావి తీస్తే నీరు వస్తుంది. అయితే నీరు ఎంత ఇచ్చామనేది చర్చ. తెలంగాణాకి డబ్బు ఎంత పెట్టామని చర్చ కాదు. రాయలసీమకి ఎంత ఖర్చు పెట్టామని చర్చ కాదు. ఏ జిల్లాకి ఎంత నీరు ఇచ్చారో చర్చ కాదు. ఎకరాలు లెక్క చెబుతున్నారు. ఇంతకుముందు మాట్లాడిన పెద్దలు చెప్పారు. ఎకరాలలో వాస్తవాలు బయటకు రావు. ఎందుకంటే, పోలవరం దగ్గర ఒక టియంసి నీరు 3,000 ఎకరాలకు లెక్కవేశారు. దేవాదుల దగ్గర ఒక్క టియంసికి 24,000 ఎకరాలు, దుమ్ముగూడెంకి ఒక టియంసి నీరు ఇచ్చి 16,000 ఎకరాలు సాగు చేస్తున్నారని చెబుతున్నారు. అదే 16,000 ఎకరాలు సాగు చేయడానికి 5 టియంసి నీరు అక్కడ ఇస్తారు. ఇది సమ న్యాయం అనబడదు. ప్రభుత్వం ఆత్మ పరిశీలన చేసుకోవాలని

చెబుతున్నాను. ఆ విధంగా ప్రకటించడం కాదు. ఏ ప్రాంతానికి, ఏ జిల్లాకు ఎంత ఖర్చు పెట్టామని కాదు. ఆ లెక్కలు తప్పుడు లెక్కలు అవుతాయి. వాస్తవంగా న్యాయం జరగదు. న్యాయం జరగాలంటే ఏ జిల్లాకు ఎంత నీరు కేటాయించారనేది స్పష్టంగా ప్రకటించవలసిన అవసరం ఉంది.

సా.4.30

ఎన్ని ఎకరాలు సాగులోకి వచ్చేది చెప్పడంలో కూడా తప్పుడు లెక్కలు చెప్పారు. ఒక టి.ఎమ్.సి. నీరు దేవాదుల క్రింద ఇచ్చి 24వేల ఎకరాలు సాగు ఇచ్చామని చెపుతారు. ఒక టి.ఎమ్.సి. తో మూడు వేల ఎకరాలు అక్కడ, 24 వేల ఎకరాలు ఇక్కడ ఇచ్చి తెలంగాణా వెనుకబడిన ప్రాంతాలకు న్యాయం చేశామని చెపుతారు. జలయజ్ఞం అంటే నీళ్ల యజ్ఞం . నీటి వాటను తేల్చండి. ఎన్ని నాగార్జునసాగర్ జలాలు, ఎన్ని గోదావరి జలాలు, ఎన్ని కృష్ణా జలాలు, ఏ జిల్లాకి ఎంత కేటాయిస్తున్నారో స్పష్టంగా ప్రకటించండి. ప్రాజెక్టుల ద్వారా, కాల్వల ద్వారా ఏ జిల్లాకి ఎంత చేరుతుందో ప్లాన్ చేయండి. అప్పుడే రాష్ట్రంలో న్యాయం జరుగుతుంది. లేకపోతే ఈ జల యజ్ఞం ద్వారా సాగుతున్న ఈ కార్యక్రమం జలాందోళనలతో ప్రారంభమయ్యే అవకాశం ఉందని స్పష్టంగా చెపుతున్నాను. ఈ శాసనసభ సమావేశాల్లో ప్రభుత్వం తప్పనిసరిగా స్పష్టమైన విధానాన్ని ప్రకటించాలని నేను డిమాండ్ చేస్తున్నాను. వెనుకబడిన ప్రాంతాలను నిర్లక్ష్యం చేయడం, నిర్వాసితుల సమస్యల విషయంలో ప్రభుత్వం తప్పటడుగు వేస్తోంది. పోలవరం నిర్వాసితుల సమస్య లేకుండా చేయవచ్చని సి.పి.ఎమ్ చెప్పింది. పోలవరం పై సి.పి.ఎమ్. తీసుకొన్న వైఖరి ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి గారికి ఆగ్రహం తెప్పించింది. ఎందుకండి ఆగ్రహం. పోలవరం ప్రాజెక్టులో 7లక్షల 20వేల ఎకరాలు సాగౌతోందని చెపుతున్నారు. మేము దానికి వ్యతిరేకం కాదు. మాది ప్రాంతీయ పార్టీ కాదు. మాది జాతీయ పార్టీ. రాష్ట్రం దేశం అంతా సుభిక్షంగా ఉండాలని కోరుకొంటున్నాము. ఈ ఏడు లక్షల20వేల ఎకరాలు బాగా పండుతున్నాయని ప్రతిపాదిస్తున్నారు. అందులో ఒక్క ఎకరం కుడా మినహాయింపు లేకుండా, ఒక్క ఎకరం కూడా ముంపుకు గురి కాకుండా, ఒక్క గిరిజనుడు కుడా మునగకుండా అదే 7లక్షల 20వేల ఎకరాలు సాగు అయ్యే అవకాశాలు స్పష్టంగా ఉన్నాయి. టెక్నికల్ ఎక్స్‌పర్ట్స్‌తో సంప్రతించి, విధానపూర్వకరంగా చెప్పాము. ఏదో ఆషామాషిగా చెప్పడం లేదు. బాధ్యత తీసుకోడానికి కుడా సిద్ధంగా ఉన్నాము. ప్రూవ్ చేయడానికి సిద్ధంగా ఉన్నాము. పోలవరం డ్యామ్ దగ్గర నుండి లెఫ్ట్ బ్యాంకు కెనాల్ ని మీరు ప్రపోజ్ చేస్తున్నారు. సీలేరు నుండి నాలుగు వేల క్యూసెక్కుల నీరు నిరంతరాయంగా ఎండాకాలంతో సహా పారుతోంది. ఆ నీటిని తీసుకొంటే లెఫ్ట్ బ్యాంకు అవసరాలను తీర్చవచ్చు.. దుమ్ముగూడెం ప్రాజెక్టు ఇప్పుడు ఏదైతే ప్రపోజ్ చేశారో ఇక్కడ నుండి రైట్ బ్యాంకు కెనాల్ అవసరాలను తీర్చే అవకాశం ఉంది. అటువంటి వాటర్ సోర్సెస్ ఉంటే ఇంత స్పష్టంగా చెప్పినా మీరెందుకు రిజక్టు చేస్తున్నారు. ఇది మా సూటి ప్రశ్న. పోలవరం పై ఇంత మూర్ఖంగా ప్రభుత్వం వ్యవహరిస్తే ప్రజల నుండి దూరం కావడానికి దారి తీస్తుంది. అపోహలు ఆందోళనలు పెరగడానికి ఘర్షణలు పెరగడానికి దారి తీస్తుందే తప్ప మరొకటి కాదు. పోలవరం గురించి మాట్లాడితే మాకు శాపనార్థాలు పెడతారు. ప్రాజెక్టుల అడ్డుకొంటే ప్రజలు క్షమించరని శాపనార్థాలు పెడుతారా? పోలవరం ఒక్కటే కాదు. రాష్ట్రంలో 26 ప్రాజెక్టులు శంకుస్థాపనలు చేశారు. సి.పి.ఎమ్. పార్టీ ఎన్ని ప్రాజెక్టులను అడ్డుకొంది. మీరు చేపట్టిన జల యజ్ఞం కార్యక్రమాన్ని హర్షించాం. మీకు మద్దతు తెలియజేశాము. చంద్రబాబునాయుడు గారు ముఖ్యమంత్రిగా ఉన్న తెలుగుదేశం హయాంలో ప్రాజెక్టులను నిర్లక్ష్యం చేశారు. మీరు ప్రాజెక్టులకు ప్రాధాన్యత ఇస్తే మేము మెచ్చుకొన్నాము. పోలవరం ప్రాజెక్టుని ఆపడానికి కారణాలు చెప్పాము. దానికి ప్రత్యామ్నాయ మార్గాలు చెప్పాము. అయినా మీరు చర్చించడానికి సిద్ధంగా లేరు. అడ్డగోలు వాదనలతో, హూంకరింపులతో, బుకాయింపులతో ప్రాజెక్టులను అడ్డుకొన్నారని నిరసించడం, నిందించడం న్యాయమా? ఏ ప్రాజెక్టునైనా అడ్డుకొన్నామా? ప్రాజెక్టుల గురించి మేము మాట్లాడిన మాటలను వక్రీకరించడానికి ప్రయత్నం చేస్తున్నారు. రాఘవులు గార్కి నోటీసులు ఇచ్చారు. చంద్రబాబునాయుడు గారు కూడా దీన్ని నిరసించారు. ఏ ప్రభుత్వం ఏమి చేసిందో మాకు తెలుసు. వీరు నోటిసులు ఇచ్చారు. వారు గతంలో తూటాలు పేల్చారు. న్యాయం అనుకొని సమర్థిస్తే మంచిదే.. అనవసరంగా విమర్శిస్తే, ఆ విమర్శ కాదు అని చెప్పడానికి ప్రయత్నం చేస్తాము. చంద్రబాబునాయుడైనా మరెవరైనా అభ్యంతరం లేదు. కానీ ఇక్కడ సమస్య ఏమిటంటే నోటీసులు ఎందుకు ఇచ్చారు. ప్రభుత్వం పరువు పోయిందని. పరువు పోయే పని మేము

ఏమి చేశాము. ప్రాజెకుల్లో అవినీతి జరుగుతోందని చెప్పాము. అవినీతి ఆరోపణలు ఎప్పుడూ ఈ సభలో రాలేదా అధ్యక్షా. నేను ఈ సభకి కొత్తగా వచ్చాను. కాంగ్రెస్ వారు తెలుగుదేశంపై తెలుగుదేశం వారు కాంగ్రెస్‌పై పరస్పరం ఇక్కడ గంట మాట్లాడుకొంటే అందులో 59 నిమిషాలు నీవు లం ... అంటే నీవు లం...అని, నీవు తిన్నావంటే, నీవు తిన్నావని, నీవు వెదవ అంటే నీవు వెదవ అని అనుకోవడం, ఇప్పుడు మంత్రులు ప్రతిపక్షనాయకులు ఎలా మాట్లాడుకొంటున్నారో చూశాము. మీరు ఇందాకన బెల్ కొడుతే, నేను ఎక్కడ టైమ్ అయిపోయిందోనని సబ్జక్టుకే పరిమితమౌతున్నాను. వీరు ఒకరిపై ఒకరు విమర్శించుకొంటూ ఇచ్చిని స్టేట్‌మెంట్స్ ఈనాడు పేపర్‌లోను, ఆంధ్రజ్యోతి పేపర్‌లోనూ వచ్చిన హెడ్డింగులు నా దగ్గర ఉన్నాయి. ఇన్ని ఆరోపణలు చేసుకొన్నారు. ఆ పేపర్ కటింగ్స్ నాదగ్గర కట్టల కట్టలు ఉన్నాయి. మరి మీరు వారికి నోటీసులు ఇవ్వలేదేమి. కానీ మా రాఘవులు గార్కి నోటీసులు ఎందుకు ఇచ్చారు. రెండు కారణాలు ఉండి ఉండాలి. వారు చేసినవన్నీ కరెక్టు అయి ఉండాలి లేక మేము మాత్రమే తప్పు చేసి ఉండాలి. రెండవ కారణం వారు విమర్శ చేశారు. తరువాత వారు వారు ఒక్కటే అని ప్రక్కకు పోయి నవ్వు కొంటారు. మేము విమర్శ చేస్తే సూటిగా గుండెల్లో తగులుతుంది తప్ప మరొకటి కాదు. ఈ కారణంతో నోటిసు ఇచ్చారు అనుకొంటున్నాను. ఇది చట్ట సభ, మనం చట్టాన్ని కాపాడాల్సిన వారం. ఈ చట్టంలో ఎక్కడైనా ఉందా ఒక ప్రభుత్వం ఒక ఇండివిడ్యువల్‌కి పరువు నష్టం నోటీసు ఇచ్చిన సందర్భం ఈ రాష్ట్రంలో ప్రపంచంలో ఎక్కడైనా ఉందా. ఎవరు ఇచ్చారు ఒక వ్యక్తి ఇచ్చారా మా రాఘవులు గారికి నోటీసు. ముఖ్యమంత్రి గారు తన వ్యక్తి గతంగా పరువు పోయిందని నోటీసు ఇచ్చారా, సివిఎస్‌కె. శర్మ గారు తన పరువు పోయిందని నోటీసు ఇచ్చారా. ప్రభుత్వం తరపున ఇచ్చారు. ప్రభుత్వం తరఫున ఇవ్వవచ్చా. ఇవ్వవచ్చా లేదా టెక్నికాలిటీస్‌లోకి పోవడం లేదు. సి.పి.ఎమ్. రాష్ట్ర ప్రభుత్వం యొక్క ఏమి పరువు తీసింది. ఎవరైనా పెద్ద మనిషి పంచ పక్కకు తొలగితే పంచ సరి చేసుకోమని చెపితే నీవు ఈ మాట చెప్పి నా పరువు తీశావు అంటావా. నేను ఆ మాట చెప్పింది నీ పరువు తీయడానికా, లేక పరువు నిలపడానికా. ప్రేమతో నీ పరువు పోకూడదని, సరిగా కూర్చోమని చెపితే పరువు నిలపడానికి చెప్పిన పని. ఈ రాష్ట్రంలోని ప్రాజెక్టులో, టెండర్స్‌లో పారదర్శకంగా ఉండాలని ప్రజలను కాన్ఫిడెన్స్‌లో తీసుకోవాలని పొరపాటు ఎక్కడైనా జరిగితే ఆ పొరపాటు రెక్టిఫై చేసే పరిస్థితిలో ప్రభుత్వం –ఉండాలని కోరుతున్నాము. అలా కోరడం పరువు తీయడం అవుతుందా. ఇవి భయపడి చెప్పడం లేదు. దానిపై వైఖరి చెప్పమంటున్నాము. గతంలో తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు అప్పుడు ఉన్న ముఖ్యమంత్రి గారు కరెంటు ఛార్జీలను తగ్గించమని ర్యాలీ నిర్వహిస్తే బషీర్ బాగ్‌లో పేల్చిన తపాకీల గుళ్లకే చెదరని గుండెలు మావి . మీనోటిసులకు మా సి.పి.ఎమ్. పార్టీ బెదిరి పోతుందా. మేము నోటీసులకు బెదరము. మీరు నోటీసులు ఎందుకు ఇచ్చారు. మీరు న్యాయం అనుకొని ఇచ్చారా, తప్పు అనుకొని ఇచ్చారా. మీ ప్రభుత్వం వైఖరి ఏమిటి? కాంగ్రెస్ పార్టీ వైఖరి ఏమిటి? ముఖ్యమంత్రి గారు అంటే నాకు స్వయంగా ఎంతో గౌరవం ఉంది. వ్యక్తిగతంగా ఆయనలో ఉన్న కొన్ని లక్షణాలను నేను గౌరవిస్తాను. ఆయనంటే నాకు వ్యక్తిగతంగా ద్వేషం లేదు. విధాన పరంగా విమర్శిస్తున్నాము. కానీ వ్యక్తిగత విమర్శ కాదు. నేను బాగా ద్వేషించే మతోన్మాద బి.జే..పి. నాయకులయిన .... కిషన్‌రెడ్డి గారు నాకు మంచి స్నేహితులు. ఈ సభలొ చాలా స్మార్ట్‌గా ఉంటారు. వ్యక్తి గతంగా ఎవరిపైనా కోపం లేదు.. మతోన్మాద పార్టీలను వ్యతిరేకిస్తాను. రాజశేఖర రెడ్డి గారు ముఖ్యమంత్రి గారు. ''అసలు ఈ రాఘవులును చూస్తే నన్ను ఎంత తొందరగా ఈ పదవి నుండి దించి ముఖ్యమంత్రి పదవి చంద్రబాబునాయుడుని ఎక్కించాలా అని చూస్తున్నారు'' అన్నారు. పత్రికల్లో ఇటువంటి స్టేట్‌మెంట్స్ ఇస్తారని అనుకోలేదు.

సా.4.40

ఆయన ఇచ్చాడా లేదా? అనుమానం వచ్చింది. ఖండన రాలేదు కాబట్టి ఆయన ఇచ్చారని అనుకుంటున్నాము. సిపీఎం పార్టి పాలసీ కూడా స్పష్టం చేయదల్చుకున్నాను సభలో. సిపీఎం పార్టీ కాంగ్రేస్ పార్టికి మిత్ర పక్షం అని, క్రమంగా కాంగ్రేస్ పార్టీ నుంచి దూరం అయిపోయారు. తెలుగుదేశం పార్టీకి దగ్గర అయిపోతుందని అనే అంశాలతో మాట్లాడినారు. మేము ఎవ్వరికి మిత్ర పక్షంకాదండీ దాని ఆధారంగా కొన్ని చర్చలు కూడా జరుగుతున్నాయి. మీరు కాంగ్రేస్ పక్షమా, తెలుగుదేశం పక్షమా, వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలో ఎవరితో పొత్తుపెట్టుకుంటారు? నిన్న, మొన్న చంద్రబాబుగారు ఈ సభకు వచ్చిన తరువాత ఇంతవరకు

కలుసుకోలేదండి. ఇట్లాంటి వార్తలు రాస్తారనే నేను ఎక్కడ కూడా ఆయనను కలువను కూడా లేదు. ఆయన కూడా నాకు కలువ లేదు, పాపం కలిసినప్పుడు ఎప్పుడో పలకరించిన సందర్భాలు గతంలో ఉన్నాయి. వ్యక్తిగతంగా స్నేహం కూడా వున్నది. నేను ఎంపిగా ఉన్నప్పటి నుంచి కూ డా చాలా కాలంగా తెలుసు. కాని నేను ఎప్పుడు కూడా ఆయన్ను రూములోకివెళ్లి మాట్లాడలేదు. లాబీలోకూడా ఈ సారి కలుసుకోలేదు. కాని ఒక పత్రిక హెడ్డింగ్ పెట్టింది తమ్మినేని, చంద్రబాబు గుస, గుస లాడుకున్నారు ఇక దగ్గర అయిపోతున్నాము వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలప్పుడు అయిపోతున్నారని.

(అంతరాయం)

వెంకటరెడ్డిగారు ఒకటి చిన్న పార్టీ అయినా సైజ్‌లో చిన్న పార్టీ అయినా, ఎవరో ఐడియాలు ఇస్తే పాటించేటటువంటి స్థితిలో మేము లేము. ఎందువల్ల అంటే మాకు కొన్ని పాలసీలు ఉన్నాయి. ఇక్కడ రాజశేఖరరెడ్డిగారికి దూరం కావడం చంద్రబాబునాయుడిగారికి దగ్గర కావడం అనేది తమ్మినేని ఇష్టాన్ని బట్టి రాఘవులుగారి ఇష్టాఇష్టాలను బట్టి, ఒకరు ఇద్దరి ఆలోచనలు బట్టి ఫ్రండ్‌షిప్‌ను బట్టి నిర్ణయాలు వుండవు మీ అందరికి తెలుసు. పెద్దలు కాకపోతే నేను మాట్లాడిన కొంచెము బాధకల్గిస్తుంది కాబట్టి కౌంటర్ చేయాలనే ప్రయత్నంలో ఉన్నారేమో తప్ప లేకపోతే నేను మాట్లాడిన దాంట్లో తప్పు ఇసుమంత కూడా లేదు. సభకు మా వైఖరీ చెబుతున్నాను. కాంగ్రేస్, తెలుగుదేశం, విషయంలో స్పష్టమైన రాజకీయ వైఖరిని మేము కల్గివున్నాము. కాంగ్రేస్ పార్టీతో పొత్తు పెట్టుకున్నాము. పొత్తుపెట్టుకున్న రోజు కూడా మేము స్పష్టంగా చెప్పాము. కాంగ్రేస్ పార్టీతో రాజకీయ పొత్తు సిపిఎం పార్టీకి లేదు. అయితే 50 సంవత్సరాలుగా కాంగ్రేస్ పార్టీని వ్యతిరేకిస్తున్నాము. మమ్ములను కాంగ్రేస్ పార్టీ వ్యతిరేస్తున్నది. సిద్దాంతపరంగా, విధానాల పరంగా ఒకళ్లు గురించి ఒకరికి గౌరవం ఉండవచ్చు. ఎందుకు వ్యతిరేకిస్తున్నాము? ఆ వ్యతిరేకించిన కాంగ్రేస్ పార్టీ విధానం ఈ 50 సంవత్సరాల తరువాత మారి పోతుందా. ఆ వ్యతిరేకించిన సిపిఎం విధానం 50 సంవత్సరాల తరువాత మారిపోయిందా? ఏదోఒకటి మారకుండా ఇద్దరు ఎలా కలిశారు? ఎందుకు కలిశారు. మా విదానం స్పష్టం . కాంగ్రేస్ పార్టీ తన విధానం నుంచి మారలేదు. సిపిఎం పార్టీ తన విధానం నుంచి మారలేదు. మారడంవల్ల కాదు. మారకపోయినా సరే విపత్కర పరిస్థితులలో అంతకంటే డేంజర్ మాముందుకు వచ్చింది. కాబట్టి ఆ డేంజర్ తప్పించడాని కోసం మతోన్మాదం ఎదుర్కొనే దాని కోసం తాత్కాలికమైనటువంటి ఎన్నికల ఎత్తుగడలో ఒక సీట్ ఎడ్జెస్టుమెంటు తప్ప కాంగ్రేస్ రాజకీయ విధానంలో పొత్తులేదు. రాజకీయ విధానంలో మా పొత్తు వుంటే మేము చెప్పినట్టు మావిధానాల ప్రకారంగా మా ఆలోచనలు ప్రకారంగా కాంగ్రేస్ పార్టి పరిపాలిస్తుంది అనుకొంటే కేంద్ర ప్రభుత్వంలో చేరే వాళ్లం బయట ఉండాల్సిన అవసరం ఏమిటి? మాకు మంత్రి పదవులుఇస్తామన్నారు. సోనియాగాంధీగారు చెప్పారు, మన్మోహన్‌సింగ్‌గారు చెప్పారు, మంత్రి పదవులు వద్దు అనుకొని బయట ఉన్నాము. అంటే మేము సేవలు మాత్రమే చేస్తామా? మంత్రి పదవులు మాకు అవసరం లేదు అనే విధానం మాకు ఏమైనా ఉన్నదా? అది ఏమి లేదు. ప్రజలు అవకాశం ఇస్తే ఢిల్లీ ఎర్రకోటపైన ఎర్రజండా ఎగరు వేయాలనేది, రాజ్యాధికారం సాధించిలనేదే మా విధానం . కాని మాకు శక్తి లేదు. మాకు అంతమంది ఓట్లు వేయడం లేదు. ఎంపిలు గెలవడం లేదు. మాకు శక్తి లేకుండా ఎవరి దయాదాక్షిణ్యాలతోనో మంత్రి పదవులు తీసుకొని అందులో కూర్చొని మా విధానానికి భిన్నంగా పరిపాలన జరిగితే, ఆ చెడు మొదట మాకు ఇష్టం లేదు. కాబట్టి మేము మంత్రి పదవులలో చేరలేదు. ఇది స్పష్టం . అయితే కాంగ్రేస్ ప్రభుత్వం అంటే దానిని వెంటనే పడగొట్టాలనో దానిని బ్లాక్‌మెయిల్ చేయాలనో అట్లాంటి ఉద్దేశ్యాలు మాకు ఏమి లేవు. మా విషయాలు స్పష్టంగా చెబుతున్నాము. ఇరాన్ విషయంలో కూడా చెప్పాము. లేకపోతే పబ్లిక్ సెక్టారు కంపెనీలు అమ్మే సందర్భంలో చెప్పాము. అనేక సందర్భాలలో మా వైఖరి స్పష్టంగా చెప్పాము. కాని నేను చెప్పేది ఏమంటే కేంద్రంలో కాని ఇక్కడ కాని సిపిఎం పార్టీ చెప్పిన ట్లుగా పరిపాలన చేయమని కాంగ్రేస్ పార్టీని మేము కోరడం లేదు. సిపిఎం పార్టీ చెప్పినట్టుగా మా సిద్దాంతాల ప్రకారం మా ఆలోచనలు ప్రకారం మాకు శక్తి లేనప్పుడు, శక్తి వున్నవాళ్లను మా ఆలోచన ప్రకారం మిమ్ములను అమలు చేయమని చెప్పే పిచ్చి వాళ్లం కాదు. కేంద్రంలో కూడా ఆ పని చేయడం లేదు. అదే సందర్భంలో తన విధానాన్ని అమలు జరపకపోతే కూడా ఊరుకోము. వారి విధానం అక్కరలేదు. మనం అనుకున్న మాట ఒకటి ఉన్నది. కామన్ మినిమమ్ ప్రోగ్రామ్ ఉన్నది. దాని ప్రకారంగా అక్కడ పరిపాలన చేయండి ఇక్కడ కూడా మీరు చెప్పిన మాటలు ఉన్నాయి ఆ మాటల

ప్రకారం పరిపాలన చేయండి మీరు ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం పరిపాలన చేయండి మీరు సభలో చెప్పిన దానిని పాటించండి . ప్రజలకు ఇచ్చిన వాగ్దానం పాటించమని చెబుతున్నాము. సిపిఎం పార్టీ చెప్పినట్టు పరిపాలించమని చెప్పడం లేదు. సిపిఎం పార్టీకి కూడా కోసం రావలసిన అవసరం అంతకంటే లేదు. ఇది స్పష్టం ఇప్పుడైన రేపు అయినా సిపిఎం పార్టీ కాంగ్రేస్ పక్షం కాదు, తెలుగుదేశం పార్టీ పక్షం కాదు. మేము ప్రజల పక్షమే ఉంటాము తప్ప ఇంకొపక్షం వుండము. ప్రజల పక్షంలో మీరు ఉన్నప్పుడు మీకు సపోర్టు చేస్తాము. ప్రజల పక్షంలో వారు ఉన్నప్పుడు వాళ్లకి సపోర్టు చేస్తాము. ఎవరు ఎప్పుడు ప్రజల పక్షంలో ఉంటారో అనేది మీ మీ విధానాలను బట్టి మీ ఓపికను బట్టి, మీ చిత్తశుద్దిని బట్టి ఉంటుంది తప్ప అది మావల్ల జరిగే పని కాదని నేను స్పష్టంగా చెప్పదల్చుకున్నాను. కాని ప్రాజెక్టుల విషయంలో మీరు చెప్పిన మాటల్ని మేము కోరుతున్న డిమాండ్స్ స్పష్టంగా మీ ముందు ఉంచుతున్నాము. ప్రభుత్వం దానిని పరిశీలించాలని చెప్పి నేను మిమ్ములందరిని కోరుతున్నాను. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్నటువంటి ఇంకొక కార్యక్రమం ఇందిరమ్మ పథకం . దీని గురించి మా వైఖరి చెబుతున్నాను. ఇందిరమ్మ పథకం క్రింద కొన్ని గ్రామాలను సెలక్టు చేస్తున్నారు. కొన్ని వార్డులను సెలక్టు చేస్తున్నారు ఇది మంచి విషయమే, దీంట్లో మాకు ఏమి అభ్యంతరం లేదు. అన్నీ గ్రామాలను ఒకసారి బాగు చేయలేము కాబట్టి కొన్ని గ్రామాలను సెలక్టు చేసి వాటిని అభివృద్ధి చేయడానికి పూనుకున్నారు తప్పు లేదు. అయితే రెండు విషయాలు నేను స్పష్టంగా చెప్పదల్చుకున్నాను. ఆ రెండు లోపాలు జరగకూడదు. కొన్ని గ్రామాలు సెలక్టు చేస్తాము కాబట్టి మిగతా ఎక్కడెక్కడ ఉన్న నిధులు అన్నీ తీసుకొనిపోయి ఆ గ్రామాల్లో ఖర్చు పెట్టి మిగతా గ్రామాలో కనీస ఖర్చు లేకుండా పని చేస్తాము అంటే నష్టం వస్తుంది. ఆ పని చేయవద్దు. ఇంకా వార్డులను, గ్రామాలను ఎలా సెలక్టు చేస్తున్నారు అంటే సెలక్టు చేసే దానికి ప్రాతిపదిక ఏమిటి? వెనుకబడిన గ్రామం అంటే రోడ్డులేదో, మంచి నీరు లేదో ఎస్.సి.లు ఎక్కువ వున్నారనో, ఎస్.టి.లు ఎక్కువ ఉన్నారనో అక్కడ ఇళ్ల స్థలాలకు డిమాండ్ ఉన్నదనో, కాలనీలు ఇంకా ఎక్కువ కట్టాలనో ఏదో ఒక ప్రాతిపదిక తీసుకొని మీరు సెలక్టు చేస్తే నాకు అభ్యంతరం లేదు. ఖమ్మం మున్సిపాలిటి సిపిఎం పార్టీ. రెడ్యానాయక్‌గారు చెప్పేది ఎట్లా వుంది అంటే అన్నం అయితేనేమి సున్నం అయితే నేమి, అన్నం నేను సున్నం నీవు తిను అన్నట్లు వున్నది. నేను చెప్పేది అదే ఎలాగు మూడు సంవత్సరాలు అయిపోతుంది. వెనుకబడిన గ్రామాలు ముందుగా సెలక్టు చేసి ఆ తరువాత సంవత్స రం కొన్ని అబివృద్ధి అయిన వాటిని (3) ఇప్పటికే అభివృద్ధి అయిన వాటిని సెలక్టు చేయవచ్చు కదా? సిపిఎం పార్టీ గ్రామాలు సెలక్టు చేయమని నేను అడగడం లేదు. కాని మీరు చేసేది ఎట్లా వుంది , పొల్టికల్‌గా సెలక్టు చేస్తున్నారు. నా సొంత అనుభవం సర్, ఖమ్మం జిల్లాలో ఖమ్మం టౌన్, మున్సిపాలిటి సిపిఎం పార్టీ గెల్చింది. ఖమ్మ ం ఎంఎల్ఏ సిపిఎం . ఖమ్మం మున్సిపాలిటిలో ఒక్క సిపిఎం వారు కూడా సెలక్టు కాలేదు. ఖమ్మం పట్టణంలో సెలక్షన్ ఎట్లా జరిగిందో విచారణ చేయండి. నా దగ్గర ఉదాహరణలు ఉన్నాయి చెబుతాను. ఖమ్మం అంటే రెడ్యానాయక్‌గారికి కోపం. ఎంతో అయిష్టం వున్నది. ప్రేమ వుంటే అట్లా ఎందుకు చేశారు. నెల్లూరు కార్పొరేషన్‌లో చైర్మన్ సీటికి మేము సపోర్టు చేశాము. 16 డివిజన్‌లు ఎంపిక చేస్తే అన్నీ కాంగ్రేస్ పార్టీవే. ఆనం వివేకానందరెడ్డి నివాసం వుండే కాపు వీధి ఇందిరమ్మ పథకానికి ఎంపిక అయినది. గిరిజనులు వుండే గాంధీ గిరిజన కాలనీ మాత్రం ఎంపిక కాలేదు. తరువాత గూడూరు, కావలి, వెంకటగిరి మున్సిపాలిటీలలో ఎంపిక అయిన వార్డులు అన్ని కాంగ్రేస్‌వే. కడప నగరంలో 16 డివిజన్లు ఎంపిక చేస్తే అన్నీ కాంగ్రేస్ పార్టీవే. యానాదులు వుండే సాలిపేట డివిజన్ ఎంపిక కాలేదు. మేయర్ రవీంద్రనాద్‌రెడ్డిగారు ఇంకా కోటీశ్వర్లు వుండే...............................

MR. SPEAKER: Veerabhadram garu, you please address the Chair and please conclude now. వార్డ్సు సెలక్టు అయ్యే దాంట్లో అభ్యంతరాలు ఉన్నాయని చెప్పారు . Don't go too much into the details and please conclude now because you have already taken forty minutes. You have made your point.

శ్రీ తమ్మినేని వీరభద్రం: అధ్యక్షా, నేను మొత్తం టైమ్ ఎక్కువ వాడుకోవాలని ఉద్దేశ్యం లేదు. సాక్షాత్తు మంత్రులు, సీనియర్ కాంగ్రేస్ నాయకులు అబ్జెక్టు చేసి ఒక పాలసీ ప్రకారం ఎంపిక చేశామని చెప్పారు. అట్లా చేయలేదని రుజువు చేసే దాని కోసం నా దగ్గర ఉన్న ఆధారాలను వివరిస్తున్నాను.

సా4.50

అందువల్ల ఇందిరమ్మ పథకం లో సెలక్షన్స్ ఇప్పటికైనా కరెక్ట్‌గా చేయించండి. సిపిఎం కు ఇవ్వమని అడగడానికి కాదు నేను ఇదంతా చెప్పింది. పార్టీలు అక్కర్లేదు, రాజకీయాలు అవసరం లేదు. ప్రభుత్వం దగ్గర, అధికారుల దగ్గర అన్ని వివరాలున్నాయి. వెనుకబడిన గ్రామాలు, ప్రాంతాలు, వార్డులను లిస్ట్ చేసి వాటిని సెలెక్ట్ చేయడం కరెక్ట్ . ఆ విధంగా మార్పు చేయాలని కోరుతున్నాను.

ఈనాడు ఎలక్ట్రిసిటీ చాలా ముఖ్యమైన సమస్యగా వుంది. ఎలక్ట్రిసిటీకి సంబంధించి ఇటీవల వార్తలు వస్తున్నాయి. అదేమంటే, వ్యవసాయానికి ఎక్కువ విద్యుత్ ఇవ్వడం సాధ్యపడడం లేదని, గతంలో ఇచ్చినట్లుగా తొమ్మిది గంటలు కూడా ఇవ్వలేకపోతున్నారు, ఇప్పుడు ఏడు గంటలే ఇస్తున్నారని, ఇప్పుడు ఆ ఏడు గంటలు కూడా మూడు గంటలు ఒకసారి, నాలుగు గంటలు మరొకసారి ఇవ్వడానికి నిర్ణయం జరుగుతోందని. నేను ప్రత్యక్షంగా అనేక గ్రామాలు తిరిగి చూశానండీ. మీరు మూడు గంటలు ఇస్తే , మోటర్ స్టార్ట్ అయి కాల్వల్లోంచి నీరు మడుల్లోకి వెళ్లే సరికే మూడు గంటలు అయిపోతోంది, కరెంటు బంద్ అవుతోంది. మళ్లీ సాయంత్రం మరో టైములో నాలుగు గంటలు వస్తుంది. మళ్లీ మోటర్ స్టార్ట్ చేసి కాలువలు తడిపి మడుల్లోకి నీరు వెళ్లేసరికి కరెంటు పోతోంది. ఈ మూడు, నాలుగు గంటల సిస్టం వల్ల కాలువలు తడవడమే తప్ప మడులు తడవడం లేదు. గతంలో కంటె ఇప్పుడు ఎక్కువ నీరు లభ్యమవుతున్నందున, ఇంకా ఎక్కువ కరెంటు ఇవ్వాలని కోరుతున్న దశలో , గతంలో ఉన్న పరిస్థితులను కూడా నిలబెట్టలేకపోతున్నపుడు రైతులకు ఉచితంగా విద్యుత్‌ను ఇస్తున్నామని చెప్పుకునే ఘనత మనకు దక్కదు. వాస్తవంగా రైతులకు బెనిఫిట్ జరగడం లేదనే విషయాన్ని ప్రభుత్వం గమనించాలని కోరుతున్నాను.

మొత్తం 23 లక్షల పంపుసెట్లు ఉన్నాయి. అందరికీ ఉచితంగా విద్యుత్‌ను ఇస్తున్న మాట నిజం . అయితే ఇక్కడ ఒక విషయాన్ని గమనించాలి. ఈ గవర్నమెంటు కంటె ముందున్న గవర్నమెంట్లన్నీ కలిపి సుమారుగా 12వేల కోట్ల రూపాయలు ఖర్చు పెట్టి 50 లక్షల ఎకరాలకు సాగు నీరిచ్చారు. అయితే రైతులు సొంతంగా 8వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసి, సొంతంగా బావులు తవ్వుకుని, సొంతంగా మోటార్లు పెట్టుకున్నారు. రూ. 12వేల కోట్లు ఖర్చు పెట్టి కాలువలు తవ్వి నీరిచ్చినా, ప్రభుత్వం రైతుల నుంచి అంతో ఇంతో నీటి తీరువా వసూలు చేస్తోంది. రాజశేఖర్‌రెడ్డిగారి ప్రభుత్వంలోనే కాదు, గతంలో కూడా రైతులకు ఉచితంగా విద్యుత్ ఇవ్వవలసివుండె. భవిష్యత్తులో కూడా ఆర్థిక ఖర్చుతో నిమిత్తం లేకుండా ఇలాంటి సహాయమొకటి చేయాలి. కాని ఇక్కడ జరుగుతున్నదేమంటే, కెపాసిటర్స్, ఫుట్‌వాల్వ్‌లు పెట్టుకుంటేనే ఫ్రీ కరెంటని చెబుతున్నారు. ఇప్పటికే రూ. 8వేల కోట్లు సొంత ఖర్చు పెట్టుకున్న రైతులు మళ్లీ కెపాసిటర్స్, ఫుట్‌వాల్వ్‌ల పేరుతో రూ. 2వేల కోట్లు అదనంగా పెట్టుకునే పరిస్థితుల్లో లేరు. ఫుట్‌వాల్వ్ అంటే రూ. 500 ల ఖర్చు అవుతుంది, సింపుల్ అని చెబుతున్నారు, కాని సింపుల్ కాదు. ఐఎస్ఐ మార్క్ కెపాసిటర్ ఒక్కింటికి వెయ్యి నుంచి పదిహేను వందల రూపాయల వరకు అవుతుంది. ఈ రూ. 2వేల కోట్లు ప్రభుత్వమే ఖర్చు పెడితే ప్రభుత్వానికి 10 నుంచి 15 శాతం కరెంటు ఆదా అయ్యే అవకాశం వుంది, ఒక సిస్టమేటిక్‌గా రైతులందరికీ ఇచ్చినట్లవుతుంది. రైతుల కోసం ఇంత చేసిన ప్రభుత్వానికి ఇంకొక రూ. 2వేల కోట్లు ఖర్చు పెట్టి ఫుట్‌వాల్వ్‌లు, కెపాసిటర్లు ఏర్పాటు చేయడంలో పెద్ద ఇబ్బందేమీ లేదు. కాని మా పార్టీ సందేహం ఏమంటే, కెపాసిటర్స్, ఫుట్‌వాల్వ్‌ల పేరుతో , రబీలో శ్రీ వరి అని, ఆ వరి అనే పేరుతో ఏదో రకంగా పరిమితులు విధించి, ఫ్రీ కరెంటును మొత్తంగా వెనక్కి తీసుకోవడం సాధ్యం కాదు గనుక వీలైనంతంగా క్రమక్రమంగా తగ్గించాలనె ఆలోచనతో ప్రభుత్వం నడుస్తున్నట్లు మేము భావిస్తున్నాం . నేను ఈ మాటను ఆధారం లేకుండా మాట్లాడడం లేదు. నేను ఎవ్వరినీ నిందించడం లేదు, ఒక్క కవ్వింపు మాట కూడా అనడం లేదు. ఈ మధ్య కాలంలో వరల్డ్‌బ్యాంకు అధికారులు మన రాజధానికి వచ్చారు, మొత్తం డిపార్టుమెంట్స్‌ను రెవ్యూ చేశారు. మన ముఖ్యమంత్రి గారు ఢిల్లీ వెళ్లారు, అక్కడ వరల్డ్‌బ్యాంకు అధికారులను కలిశారు. రెండవ విడత రుణం విషయంలో చంద్రబాబు నాయుడు కుదుర్చుకున్న షరతులు ఏవైతే ఉన్నాయో వాటినే ఇప్పుడు కుదర్చుకున్నారు. ప్రభుత్వం మారినా షరతుల్లో మార్పు లేదు. మాట మాత్రం మార్పుంది. చంద్రబాబు గారు సూటిగా చెబుతారు, ఆయనగారు ఈమధ్యన ఒక ఇంటర్వ్యూలో కూడా చెప్పారు, నేను

ధైర్యస్తుణ్ణి అని. నేను సంస్కరణలను అమలు చేస్తానని చెప్పాను, నష్టమైనా కష్టమైనా అమలు చేస్తానని సూటిగా చెప్పానన్నారు. ఇది మాత్రం కరెక్ట్, నేను సమర్థిస్తున్నాను. ఆయన సూటిగా చెప్పారు. కాని రాజశేఖర్ రెడ్డిగారు సూటిగా చెప్పడం లేదు. తాము వరల్డ్‌బ్యాంకును వ్యతిరేకిస్తున్నట్లుగా చెప్పారు ఎన్నికల సమయంలో . కాని ఆ తర్వాత షరతులను యథాప్రకారం అమలు చేశారు . షరతులు బాగా అమలయ్యాయని సంతృప్తి చెందారు వరల్డ్‌బ్యాంకు వాళ్లు . మూడవ విడత రుణం కోసం చర్చలు జరుగుతున్నాయి . అందులో ఏమేమి షరతులు పెట్టాలని వరల్డ్‌బ్యాంకు వాళ్లు అడుగుతున్నారో, ఏమేమి పెట్టాలని గవర్న మెంటు భావిస్తోందో, వీటన్నింటిలో భాగంగానే ఈ ఫ్రీ కరెంటు పై ప్రభావాలు పడుతున్నాయని చెప్పదలుచుకున్నాను. వరల్డ్ బ్యాంకు గురించి గత అనేక సంవత్సరాలుగా రాష్ట్రంలో చర్చలు జరుగుతున్నాయి. కాని ఈ సభను కాన్ఫిడెన్స్‌లోకి తీసుకోవడం లేదు. ఇది ప్రజలెన్నుకున్న సభ, ఇందులో ప్రజలకు అవసరమైన, ప్రజలకు ఇబ్బంది కలిగించేవి, ప్రజలకు లాభం కలిగించేవి తది తర అన్ని విషయాల మీద ఓపెన్‌గా, పారదర్శకంగా చర్చ జరగాలి. అందువల్ల వరల్డ్‌బ్యాంకుకు సంబంధించిన డాక్యుమెంట్స్, కండీషనాలిటీస్ ఏమిటన్నది మొత్తం సభలో ప్రవేశపెట్టండి. ఈ రకమైన ఆలోచన మీరు చేయకపోతే వరల్డ్‌బ్యాంకు గురించి ఆనాడు చెప్పిన మాటలకు విలువ లేదని, మీరూ ఆ బాటలోనే ప్రయాణం చేస్తున్నారని ప్రజలు భావించే పరిస్థితి వస్తుంది. వరల్డ్ బ్యాంకు విషయాలను సభలో పెట్టాలని మాపార్టీ డిమాండ్ చేస్తోంది.

ఎస్.సి, ఎస్‌టి, బిసి ల సంక్షేమం గురించి చాలా తక్కువ ఫండ్స్ పెట్టారనే చర్చ వచ్చింది. ఇంతకు ముందు పెద్దలు అనేక విషయాలు చెప్పారు. వాటిని సమర్థిస్తూనే, ఈరోజు తక్షణమే వున్న సమస్యలను అడ్రస్ చేయకుండానే ఎస్‌సి, ఎస్‌టి లకు ఉప యోగం జరిగినట్లు గవర్నర్ ప్రసంగంలో మెన్షన్ చేశారు. కోళ్ల పెంపకంలో ఇంత అభివృద్ధి జరిగింది, గేదెల పెంపకంలో ఇంత అభి వృద్ధి జరిగింది, గొర్రెల పెంపకంలో 23 శాతం అభివృద్ధి సాధించగలిగామని లెక్కలు చెప్పారు. గొర్రెల పెంపకంలో 23 శాతం అభివృద్ధి సాధించడం కాదు, రాష్ట్రంలో సగం గొర్రెలు చచ్చిపోయాయి. కనీసం వాటికి మందు ఇచ్చే దిక్కే లేదు. This is open fact. అందరికీ తెలుసు . ఈ సభలో కూడా agitation జరిగింది. అయినా సరే వాటి గురించి మాట్లాడకుండా, బిసి లకు కేటా యించవలసిన డబ్బు కేటాయించకుండా ఏవిధంగా సమర్థించుకోవడానికి ప్రభుత్వం ప్రయత్నం చేస్తోందో అర్థం కావడం లేదు. బిసి, ఎస్‌సి, ఎస్‌టి ల పట్ల మీకున్న విధానం ఏమిటో స్పష్టంగా ప్రకటించాలి. వీరి సంక్షేమానికి కేటాయింపులు పెంచాలి, స్కాలర్ షిప్స్ తక్షణమే ఇచ్చేటట్లు చేయాలి, వారికి ఇతరత్రా వృత్తుల కోసం రక్షణ ఇవ్వాలి. ఇప్పుడు చేనేత కార్మికులు చనిపోతున్నారు. వారిగురించి పట్టించుకోవడం లేదు. గవర్నర్‌గారి ప్రసంగంలో ఒక మాట చెప్పారు. కల్లు గీత కార్మికుల్లో నష్టపోయిన వారికి రూ. 275 లక్షల సహాయం చేశామన్నారు. అసలు నష్టం చేసిందెవరు? గవర్నమెంటు కొత్త ఎక్సైజ్ పాలసీ వల్ల వాళ్లు నష్టపోయారు. సదరు ఎక్సైజ్ పాలసీని మార్చవలసిన అవసరం వుంది. ఐఎంఎఫ్‌ఎల్ ఎక్కువగా అమ్మాలని చెప్పి కల్లు గీత కార్మికులను నాశనం చేసే ప్రక్రియ చేపట్టవద్దని కోరుతున్నాను. రేషన్ తగ్గింపు విషయంలో వచ్చిన అపోహలను తొలగించాలని కోరుతున్నాను.

వెనుకబడిన ప్రాంతాలను అభివృద్ధి చేయడం ద్వారా ఉగ్రవాదాన్ని తగ్గిస్తామని ప్రభుత్వం గవర్నర్‌గారి ప్రసంగం ద్వారా చెప్పించింది, సంతోషం . ఉగ్రవాద సమస్య సామాజిక, ఆర్థిక సమస్య అని ఈ గవర్నమెంటు గట్టిగా నమ్ముతోందని చాలా గట్టిగా చెప్పారు. ఇది చాలా సంతోషకరమైన విషయం, కాని ప్రాక్టీసులో దానికి భిన్నంగా వుంది. ప్రాక్టీసులో మాత్రం నక్సలైట్ల విషయా న్ని శాంతిభద్రతల సమస్యగానే చూస్తున్నారే తప్ప సామాజిక, ఆర్థిక సమస్యగా చూడడం లేదు. ఎన్‌కౌంటర్స్ పెరిగాయి, కూంబింగులు పెరిగాయి . ఈ రకమైన నిర్బంధాల వల్ల సమస్యను పరిష్కారం చేయడానికి ప్రయత్నం చేస్తున్నారు. దీని వల్ల తాత్కాలికంగా కొంత ఉద్యమం తగ్గినట్లుగా, కొంతమంది వాళ్లు చనిపోయినట్లుగా కనిపించవచ్చు . కాని ఇది శాశ్వతమైన పరిష్కా రానికి దారి తీయదు. నక్సలైట్ల విధానం పట్ల నేను సానుభూతి చూపడం లేదు. వారి విధానాలకు మేము వ్యతిరేకం, వారి వ్యక్తి గత హింసా వాదానికి మేము వ్యతిరేకం . వారి విధానాల వల్ల ఈ దేశంలోని ప్రజలకు ఏమీ మేలు జరగదని మా గట్టి విశ్వాసం . వాళ్లు మాపట్ల కూడా శత్రుత్వం వహిస్తున్నారు. ఈ మధ్యనే ఖమ్మ జిల్లా, చర్లపల్లి మండలంలోని కూర్ణపల్లిలో వీరయ్య అనే మాజీ సర్పంచును దారుణంగా చంపేశారు. ఎందుకు చంపారంటే, ఆయన ఆ ఊరికి రోడ్డు వేస్తున్నారు. ఆ రోడ్డు వేయడానికి

నీలు లేదని చెప్పారు.  వాళ్లు ఓపెన్‌గా కరపత్రం వేశారు, ఏమనంటే  నీళ్లు రోడ్లు వేస్తున్నారు, మేము రోడ్లకు వ్యతిరేకమని. నక్సలై ట్లను కూంబింగ్ చేయడంకోసం, పోలీసుల పహారా పెంచడానికి మాత్రమే రోడ్లు వేస్తున్నారని వారి ఉద్దేశ్యం . అందుకే రోడ్లు వేస్తున్న వారిని  చంపుతున్నామని చెబుతున్నారు.   అందులో  నాపేరు కూడా మెన్షన్ చేసి  రీజినలిజానికి ఈయన నాయకుడని విమ ర్శించారు.   విమర్శించనీయండి, మమ్ములను ఏమి చేస్తారో చేయనీయండి, అంతకు ముందు చాలా మందిని చేశారు, ఇంకా చేయడానికి సిద్ధంగా వున్నారు.  ఆవిధంగా కావడానికి మేము కూడా సిద్ధంగా వున్నాం .   కాని పాయింట్ ఏమంటే,  ఈ రకమైన ఉగ్రవాద సమస్యను పరిష్కారం చేయాలంటే ప్రభుత్వం ఇప్పుడు ఎంచుకున్న  మార్గంలో పరిష్కారం అవుతుందని మేము భావించడం లేదు.   మీరు చెబుతున్న దానికి,  చేస్తున్న దానికి తేడా వుంది.  దాన్ని కూడా ఒకసారి ఈ సభలో చర్చనీయాంశం చేయండి.   ఉగ్రవాదమన్నది కేవలం ఆంధ్రప్రదేశ్‌లోనే లేదు, మొత్తం భారత దేశంలో, మొత్తం ప్రపంచంలోనే వుంది, దాన్ని డీల్ చేయడానికి మనం ఏ రకమైన పద్ధతి అడాప్ట్ చేస్తే మంచిదనే విషయంపై చర్చ చేసుకోవడం మంచిది.

సా.5.00

ఆ రకంగా నక్సలైట్ల సమస్యను డీల్ చేయాలని కోరుతున్నాను. గిరిజనుల అభివృద్ధి గురించి, దళితులభివృద్ధి గురించి ఏదైతే  చెబుతున్నారో ఆ చెబుతున్నదిఆచరణలోజరగడం లేదు. గిరిజన ప్రాంతాల పట్ల నిర్లక్ష్యం కనపడుతున్నది. ముఖ్యంగా వాళ్లను  రక్షించడానికి ఏ మాత్రం అవకాశమున్నా  రక్షించాలని విధానం చెబుతున్నది. కాని అట్లాంటి అవకాశాలను కల్పించడం లేదు. పోలవరం లాంటి ప్రాజెక్టుల వల్ల వాళ్లకు నష్టం జరుగుతుంది. అందువల్ల గిరిజనుల పట్ల స్పష్టమైన వైఖరితో ఈ ప్రభుత్వం వుండాలనికోరుతున్నాను. గిరిజన ప్రాంతాల అభివృద్ధి కోసం కాకుండా గిరిజనులకు నష్టం కలిగించే చర్యలను చేపట్టకుండా ముఖ్యంగా పోలవరం లాంటి ప్రాజెక్టులను గిరిజనులను దృష్టితో చూడాలని, తక్షణమే ఆ ప్రాజెక్టుపనులను  ఆపి ప్రత్యామ్నాయ పరిష్కారాల కోసం అధ్యయనం  జరిపించాలని ఈ ప్రభుత్వాన్ని గట్టిగా డిమాండ్ చేస్తూ, ఈ అంశాలపైన స్పష్టమైన వైఖరితో గవర్నర్ గారి ప్రసంగం లేదు కాబట్టి ధన్యవాదాలు తెలిపే తీర్మానాన్ని వ్యతిరేకిస్తూ నాకు అవకాశం కల్పించినందుకు ధన్యవాదాలు తెలుపుతున్నాను.

శ్రీ చాడా  వెంకటరెడ్డిః అధ్యక్షా, గవర్నర్ గారి ప్రసంగం ప్రత్యేకంగా ప్రభుత్వ పనితీరులో  కొన్ని కొత్త పథకాలకు రూపకల్పన చేసినట్లు, అదనపు సమాచారం అందించినట్లు, కొన్ని అద్భుతాలు ఈ రాష్ట్రంలో సృష్టించినట్లు చెప్పుకోవడం ఆశ్చర్యం కలిగించడంలో విశేషం లేదు. ఏ ప్రభుత్వమైనా తన డప్పు తాను కొట్టుకోవడం ఆనవాయితీ.  పాత, కొత్త పథకాల కలయికే ఈ ప్రసంగం. ఆంధ్రప్రదేశ్ గత చరిత్ర పుట్టుపూర్వోత్తరాలు, అలాగే ఘనకీర్తి, స్వర్ణోత్సవాలు జరుపుకుంటున్న ఈ తరుణంలోఇక్కడ మనం చూస్తున్నాము.  అలాంటి సందర్భంలో  మన రాష్ట్రంలో ఇంకా  అసమానతలు కొట్టొచ్చినట్లు కనపడుతున్నాయి.  ఈ స్వర్ణోత్సవాల సందర్భంగా గవర్నర్ గారి ప్రసంగంలో ప్రాంతీయ అసమానతలకు సంబంధించి  ప్రస్తావన  లేకపోవటం కొంత విచారాన్ని కలుగుచేస్తున్నది.  ఈ రాష్ట్రంలో స్వర్ణోత్సవాలు జరుపుకుంటున్న సందర్భంలో సగటు మనిషి, అట్టడుగు మనిషియొక్క జీవన ప్రమాణాలు, స్థితిగతులకు సంబంధించి ఇందులో పొందుపరచకపోవటం కొంత బాధ కలిగిస్తున్నది. స్వాతంత్ర్యం వచ్చి  50 సంవత్సరాలు  గడచినప్పటికీ ఇంకా ఈ రాష్ట్రంలో పెడధోరణులు ముంచుకొస్తున్నాయి.  ఇది కూడా చర్చించవలసిన అవసరం ఉందని నేను అభిప్రాయపడుతున్నాను.  అయితే క్రొత్త ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత సాగునీటి ప్రాజెక్ట్‌లకు సంబంధించి కొన్ని ప్రయత్నాలు జరుగుతున్నాయి.  దీనిపట్ల మేము హర్షం వ్యక్తంచేస్తున్నాము.  అయితే ఈ ప్రాజెక్ట్‌ల విషయంలో పారదర్శకత   ఉండవలసిన అవసరం ఉన్నది. కాని  అవినీతి తాండవిస్తున్నదని విమర్శలు వస్తున్నాయి.  అవినీతికి సంబంధించి అనేక సందర్భాలలో మేము కూడా స్పష్టమైన పద్ధతుల్లో మా ఆవేదన వ్యక్తంచేశాము.  ఈ భారీ ప్రాజెక్ట్‌లతోపాటు చిన్నతరహా నీటి వనరులు కూడా అభివృద్ధిపరచాలి.  కుంటలు, చెరువులలో పూడిక తీయటం, వాటికి మరమ్మత్తులు చేయటం మొదలైన వాటిపై కూడా  దృష్టి.సారించాలి.ముఖ్యంగా  లిఫ్ట్ ఇరిగేషన్ పథకాలను ప్రభుత్వం నిర్వహించే పద్ధతులను ఆచరణలో పెట్టవలసిన అవసరం ఉన్నది.  అలాగే జలయజ్ఞంపేరుతో ఈ ప్రభుత్వం భారీ ప్రాజెక్ట్‌లకు రూపకల్పన చేసింది.  వాటిగురించి మనం అనేక సందర్భాలలో

ఇక్కడ చర్చించుకున్నాము. వాటినే మరలా మరలా చర్చించుకోవలసిన అవసరం రావటం కొంత సమయాభావం అన్పించినా తప్పనిసరి పరిస్థితులలో మరలా మాట్లాడవలసిన పరిస్థితి ఏర్పడుతున్నది. అయితే ఒకేసారి రెండు సంవత్సరాలలో 8 ప్రాజెక్ట్‌లు, 5 సంవత్సరాలలో 18 ప్రాజెక్ట్‌లు, ఇంకా 4, 5 ప్రాజెక్ట్‌లు అదనంగా చేపట్టటానికి ప్రభుత్వం పూనుకున్నది. అయితే ఈ ప్రాజెక్ట్‌లకు సంబంధించి సహజంగానే కొన్ని అనుమానాలు, అపోహలు వస్తున్నాయి. ముఖ్యంగా పోలవరంవంటి ప్రాజెక్ట్‌ల విషయంలో అనేక విషయాలు చర్చకు వస్తున్నాయి. అలాగే పోతిరెడ్డిపాడుకు సంబంధించి ఆల్ పార్టీమీటింగ్‌లో కూడా అనేక చర్చలు జరిగాయి. ప్రభుత్వం పోలవరం, పోతిరెడ్డిపాడు ప్రాజెక్ట్‌లకు ఇచ్చిన ప్రాధాన్యత మిగతా ప్రాజెక్ట్‌లకు ఇవ్వటంలేదు.

అందులో ప్రధానంగా తెలంగాణా ప్రాజెక్ట్‌లకు ప్రాధాన్యం ఇవ్వటంలేదని చర్చకు వస్తున్నది. అందువలననే సి.పి.ఐ. పార్టీ తరపున మేము అనేక సందర్భాలలో ప్రాధాన్యతా క్రమంలో ప్రాజెక్ట్‌ల నిర్మాణం చేపట్టాలని నొక్కివక్కాణించాము. ఇప్పుడు కూడా ప్రత్యేకంగా చెప్పటం జరుగుతోంది. అలాగే గోదావరి జలాల మళ్లింపు ఎత్తిపోతల పథకాలకు సంబంధించి ప్రత్యేకంగా గోదావరి జలాల వినియోగ అథారిటి ఒకదానిని గతంలో ఏర్పాటుచేశారు. అయితే అది సరైన పద్ధతులలో పనిచేయనందున తీవ్రమైన విమర్శలకు గురైనది. ప్రభుత్వం ప్రత్యేకంగా ఈమధ్య ప్రాణహిత, చేవెళ్లకు సంబంధించి సర్వేచేయటం, ప్రత్యేకమైన అథారిటీని ఏర్పాటుచేయటం జరిగింది. అయితే మేము ఆల్ పార్టీ మీటింగ్‌లో ఈమధ్య ప్రత్యేకంగా కోరటం జరిగింది. ఏదిఏమైనా తెలంగాణా ప్రాంత ప్రజలలో నిరాశా, నిస్పృహలు అలముకుంటున్నాయి. ఈమధ్యనే దుమ్ముగూడెం ప్రాజెక్ట్‌కు ఫౌండేషన్ వేశారు. అలాగే ఇచ్చంపల్లి ప్రాజెక్ట్ విషయంలో అంతర్‌రాష్ట్ర వివాదం ఉన్నది. కాబట్టి ఈ విషయాలను దృష్టిలో పెట్టుకుని తగిన చర్య తీసుకోవలసిన అవసరం ఉన్నది. అందువలన ఈ పరిస్థితులలో ప్రాణహిత, చేవెళ్లకు సంబంధించి స్పష్టమైన పద్ధతులలో వీటిని చేపట్టటానికి తగిన చర్యలు తీసుకోవాలని మేము గతంలో చేసిన సూచనల మేరకు తెలంగాణా ప్రజలలో ఉన్న నిరాశా, నిస్పృహలు తొలగించటానికి ప్రయత్నించాలని కోరాము. ఈ సందర్భంగా కూడా మరలా ప్రత్యేకంగా కోరుతున్నాము. అలాగే కేటాయింపులకు సంబంధించి అనుమానాలు, అపోహలు ఉన్నాయి. ఇవి పోవటానికి జిల్లాలవారీగా, ప్రాజెక్ట్‌లవారీగా కేటాయింపులు చేసి ఏ జిల్లాకు ఎన్ని టి.ఎమ్.సి.ల నీరు కేటాయిస్తున్నారో ఆవివరాలు కూడా పొందుపరిస్తే బాగుంటుందని తెలియచేస్తున్నాను. మేము ఆల్ పార్టీ మీటింగ్‌లో కూడా ఈ విషయం చెబితే ముఖ్యమంత్రిగారు రెండు, మూడు మాసాలు పడుతుందని చెప్పారు. రెండు, మూడు మాసాలు కాదు ఎంత వీలైతే అంత తొందరగా జిల్లాలవారీగా జలవిధానాన్ని వివరిస్తే బాగుంటుందని ఈ సందర్భంగా తెలియచేస్తున్నాను. ఇదివరకు ప్రస్తావించినట్లుగా 50 సంవత్సరాలు గడచినప్పటికీ ఇంకా కొన్ని ప్రాంతాలమధ్య అభిప్రాయబేధాలు పొడచూపుతున్న పరిస్థితి ఉంది. ఇందాక టి.ఆర్.ఎస్. మిత్రులు మాట్లాడినప్పుడు కూడా తెలంగాణా ప్రాంతంలో, ఆంధ్రప్రదేశ్‌లోని మిగతా ప్రాంతాలలో కూడా ప్రాంతీయ విభేదాలు ఉన్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో భారత కమ్యూనిస్ట్ పార్టీ 2000 సంవత్సరంనుండి ఈ రాష్ట్రంలో ప్రాంతీయ అభివృద్ధి బోర్డుల పునరుద్ధరణ కోసం అనేక పద్ధతుల్లో ఆందోళనలు జరుపుతున్నది. ప్రాంతీయ బోర్డులను పునరుద్ధరించమని ప్రత్యేకమైన పద్ధతుల్లో మేము అనేకసార్లు కోరాము. గవర్నర్‌గారి ప్రసంగంలో కూడా ఈ ప్రాంతీయబోర్డ్‌లగురించిన సమాచారం ఉంటే బాగుండేదని నేను అభిప్రాయపడుతున్నాను. ముఖ్యమంత్రిగారు తెలంగాణా అభివృద్ధికి సంబంధించి ప్రత్యేక ప్యాకేజ్ విషయంలో రూ.20,000 కోట్లు కేంద్రప్రభుత్వాన్ని కోరతామని చెప్పారు. కాని గవర్నర్‌గారి ప్రసంగంలో ఇది పొందుపరచలేదు. కాబట్టి కనీసం రూ.10,000 కోట్ల ప్రత్యేక ప్యాకేజ్‌ను కేంద్రప్రభుత్వంనుండి కోరాలని ఈ సందర్భంగా మాపార్టీ తరపును నొక్కివక్కాణిస్తున్నాను. 610 జి.ఓ.కు సంబంధించి మంత్రివర్గం నిన్ననే ఒక నిర్ణయం తీసుకున్నది. ఇది తెలంగాణాప్రాంత యువకులకు నిరాశ, నిస్పృ లను తొలగించే మంచి అవకాశం. ప్రభుత్వం ఈ విషయంలో తన చిత్తశుద్ధిని, పట్టుదలను చాటుకొని ఆ ప్రాంత ప్రజల్లో విశ్వాసం చూరగొనవలసిన అవసరముందని నేను అభిప్రాయపడుతున్నాను. అందువలన దీనిని ప్రభుత్వానికే వదిలిపెడుతున్నాను. ఈ విషయంలో ఒక పరిష్కార మార్గం దొరుకుతుందని నేను నమ్ముతున్నాను. ఈ సమస్యకు ఒక పరిష్కార మార్గాన్ని కనుగొన్నప్పుడు ఈ ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందని నేను అభిప్రాయపడుతున్నాను. అందువల్ల దానిని తప్పకుండా తక్షణమే అమలు చేయమని ఈ సందర్భంగా ప్రత్యేకంగా కోరుతున్నాను.

సా.5.10

దానిద్వారా కొంత పరిష్కారమార్గం దొరుకుతుందని నేను నమ్ముతున్నాను. దానిని ఈ ప్రభుత్వానికే వదులుతున్నాను. ఈ ప్రభుత్వానికి మంచి గౌరవం వస్తుందని నేను భావిస్తున్నాను. అందువల్ల దానిని అమలుచేయమని ఈ సందర్భంగా ప్రత్యేకంగా కోరుతున్నాను. ఈనాడు 2005-06కు సంబంధించి కేంద్ర ప్రణాళికాసంఘం రూ.15,500 కోట్ల పెట్టుబడి ఆమోదించటం హర్షించదగిన విషయం. దానిని సమకూర్చటం ఎలా అనేది నేను అభిప్రాయపడుతున్నాను. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఆశించినంతమేరకు మంచిగా లేదని నేను అభిప్రాయపడుతున్నాను. ఈ సంవత్సరాంతానికి ఉండే అప్పులు రూ.86,000 కోట్లు. వడ్డీలు కూడా చెల్లించాలి. ఇప్పటికే అప్పుల ఊబిలో కూరుకుపోయాము. అయినప్పటికీ అప్పులకోసం ఎగబాకుతున్నాము. ప్రపంచబ్యాంక్ షరతులకు తలొగ్గుతోంది. ముఖ్యంగా సంస్థాగత సర్దుబాటు కార్యక్రమాలక్రింద అప్పు తీసుకుంటోంది. ఇది చాలా బాధాకరమైన విషయం. ప్రాథమిక వ్యవసాయ అభివృద్ధికి నిర్దిష్టమైన విధానాలు, కార్యక్రమాలు గవర్నర్ ప్రసంగంలో చెప్పలేదు. వ్యవసాయాభివృద్ధి జరగాలంటే ఆ అంశాలకు ప్రాధాన్యత ఇవ్వాలి.

ఇప్పటికీ రాష్ట్రంలో 60%పైగా భూమి వర్షాలపైనే ఆధారపడిన మెట్ట సేద్యం. మెట్ట సేద్యంపైన ఆధారపడిన రైతులు కష్టాలకు, నష్టాలకు గురవుతున్నారనే విషయం వేరే చెప్పవలసిన అవసరంలేదు. వరుస కరువుతో దెబ్బమీద దెబ్బ పడుతోంది. వ్యవసాయం గిట్టుబాటు కావటంలేదు. మెట్ట వ్యవసాయ అభివృద్ధి విధానంగురించి గవర్నర్ ప్రసంగంలో చోటులేకపోవటం చాలా విచారించదగిన విషయం. రాష్ట్ర రైతులలో 86% మంది సన్న, చిన్నకారు రైతులే. వారిని విస్మరించారు. రాష్ట్రంలో కౌలుదారి వ్యవసాయం పెరుగుతోంది. వారికి రక్షణ లేదు. కౌలు రేట్లు అధికంగా ఉన్నాయి. సంస్థాగత ఋణాలు వారికి అందటంలేదు. కౌలుదారుల ఋణాలకు సంబంధించిన విషయాలపై గతంలో అసెంబ్లీలోనే చర్చ జరిగింది. గ్రామసభలు నిర్వహించి వారికి బ్యాంకులద్వారా ఋణాలు ఇప్పించేందుకు చర్య తీసుకున్నప్పుడే వారి అభివృద్ధి జరుగుతుంది. కౌలుచట్టం ఖచ్చితంగా అమలుచేయాలి. కౌలు రైతులను గుర్తించాలి. వారి పేర్లు రికార్డ్‌చేయాలి. గ్రామసభలద్వారా ఈ పని చేయించాలి.

విత్తనరంగంలో ప్రభుత్వం పూర్తిగా విఫలం అయినది. కల్తీ, నకిలీ విత్తనాలవలన వేలాదిమంది రైతులు నష్టపోయారు. ప్రభుత్వ నియంత్రణ వ్యవస్థ పూర్తిగా నిర్వీర్యం అయిపోయింది. నిషేధించబడిన బి.టి. ప్రత్తి విత్తనాలైన మోన్‌శాంటో, మహికో కంపెనీల విత్తనాలు రైతుల పొలాలలోకి ఎలా వచ్చాయి? ప్రభుత్వం ఎందుకు అరికట్టలేకపోయింది? 1160 గ్రామాలలో సీడ్ విలేజ్‌ను అమలుచేశామని చెబుతున్నారు. ఇది ఎంతవరకు వాస్తవం? ఇది కాగితాలకే పరిమితం కాదా? క్రింది స్థాయిలో ఇది ఏవిధంగా అమలుచేయబడుతుందో అందరికీ తెలిసిన విషయమే. వ్యవసాయాభివృద్ధి కార్యక్రమాలకు అరకొర నిధులను కేటాయిస్తున్నారు. దీనివలన సాధించింది ఏమీలేదు. రాష్ట్రంలో రైతులకు సాంకేతిక పరిజ్ఞానం చేరటంలేదు. విస్తరణ పూర్తిగా విఫలం అయినది. వ్యవసాయాధికారుల పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఎమ్.పి.ఓ. దాదాపు 5,000 మంది పైబడి ఉండగా వారిని తొలగించి 272 ఎ.ఎ.ఓ.లు, 491 వ్యవసాయ విస్తరణ అధికారులను తీసుకుని ఏవిధంగా న్యాయం చేయగలరు? నిజంగా వ్యవసాయాధికారుల పోస్టులు ఇతర రాష్ట్రాల మాదిరిగా, ముఖ్యంగా మహారాష్ట్రలోవలే పెంచవలసిన అవసరం ఉన్నది. అదేవిధంగా ఎలక్ట్రానిక్ మీడియాద్వారా రైతులకు సాంకేతిక పద్ధతులను చేర్చవచ్చని చెబుతున్నారు. తేజ టి.వి.లో రైతుమిత్ర కార్యక్రమం ప్రతిరోజు గంటసేపు ఉండేది. దానిని ఈ ప్రభుత్వం నిలుపుదలచేసింది.

ప్రభుత్వం తీసుకున్న చర్యలవలన రైతుల ఆత్మహత్యల పరంపర ఆగలేదు. రైతులు, చేనేత కార్మికుల ఆత్మహత్యలగురించి ప్రస్తావనే లేదు. ఈ మధ్యకాలంలో రాష్ట్రవ్యాప్తంగా రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు. చేనేత కార్మికులకు సంబంధించి దాదాపు 300 మంది సిరిసిల్ల, చీరాల, నల్గొండ, పోచంపల్లిలలో ఆత్మహత్యలు చేసుకున్నటువంటి విషయం ప్రత్యేకంగా చెప్పవలసిన అవసరం లేదు.

రైతులకు సంబంధించి ఒకటి, రెండు విషయాలు ప్రస్తావించదలచుకున్నాను. శ్రీవరి సాగుకు సంబంధించి ఈమధ్య ప్రభుత్వం ప్రత్యేకంగా నొక్కి చెబుతోంది. ఖరీఫ్‌లో 2150, రబీలో 12,242 ప్రదర్శనలు ఇచ్చామని చెబుతున్నారు. ఇది అక్షరాల అబద్ధం. శ్రీవరికి సంబంధించి కాకిలెక్కలు చెబితే సరిపోదు. అందువలన దీనికి సంబంధించి మరింత లోతుగా ఈ ప్రదర్శనలను రైతులవద్దకు తీసుకెళ్లటం అత్యవసరం.

భూసంస్కరణలు, భూపంపిణీ జరగనిదే వ్యవసాయం జరగదు. ప్రధానంగా మీకందరకూ తెలుసు, కమ్యూనిస్ట్ పార్టీ 1946 నుండి దున్నేవాడికే భూమి అనే నినాదంతో భూపోరాటాలు నిర్వహించినది. ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత 3.25 లక్షల ఎకరాల భూమిని మొదటి దఫాగా, రెండవ దఫాగా పంచిన విషయం చెప్పవలసిన అవసరంలేదు. కోనేరు రంగారావు, మంత్రిగారి అధ్యక్షతన రాష్ట్రస్థాయిలో ఒక కమిటీని వేశారు. ఆ కమిటి ఒక్కసారి కూడా సమావేశం కాలేదు. మూడవ దఫా ఏప్రెల్‌లో పంచుతామని చెబుతున్నారు. దానికి సంబంధించి చాలా బాధాకరమైన విషయం ఏమంటే ఇప్పటివరకు పంపిణీ చేయటానికి చర్యలు చేపట్టలేదు. సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును అనుసరించి భూగరిష్ఠ పరిమితి చట్టానికి సవరణ చేసినట్లయితే 12 లక్షల ఎకరాల మిగులుభూమి లభిస్తుందని లెక్కలు చెబుతున్నాయి. ప్రభుత్వ బంజరు భూములు, బీడు భూములు ఉన్నాయి. దాదాపు 60 లక్షల ఎకరాలు పంచటానికి అవకాశం ఉన్నది. దీని విషయంలో శ్రద్ధ తీసుకుని ప్రత్యేకమైన పద్ధతుల్లో భూములు పంపిణీ కార్యక్రమం జరిపినప్పుడు ఈ రాష్ట్రంలో కొంత నిరుద్యోగ సమస్య పరిష్కారం అవుతుంది. అందువలన ఈ భూములకు సంబంధించి ఒక ప్రత్యేకమైన కార్యక్రమం రూపొందించి రెవెన్యూ అధికారులను దీనిపై ప్రత్యేకంగా కేంద్రీకరించే పనిచేయాలి. సర్వేయర్లు మొదలైన వారందరినీ కేంద్రీకరించి పనిచేసినప్పుడే భూపంపిణీ సరైన పద్ధతుల్లో జరుగుతుంది.

వ్యవసాయ పద్ధతులకు సంబంధించి బయో టెక్నాలజీ విధానాన్ని, మెరుగైన క్షేత్ర సాంకేతిక పరిజ్ఞాన పద్ధతులకు సంబంధించి గవర్నర్ ప్రసంగంలో నొక్కిచెప్పారు. దీనికి సంబంధించి సమూలంగా మార్పులు తీసుకువస్తామని బ్రహ్మాండంగా చెప్పారు. ప్రత్యేకంగా నేను ఒక విషయం చెప్పదలచుకున్నాను. జయతీఘోష్ కమిషన్ సిఫారసులను అమలుచేయటానికి ఎందుకు జంకుతున్నారు, ఎందుకు నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నారో అర్థంకావటంలేదు. నూనెగింజల ఉత్పత్తిని పెంచటానికి విశేషకృషిచేయాలి. దీనిగురించి పట్టించుకోవాలి.

ఈనాడు రైతు వ్యవసాయ మార్కెట్‌లో ఏరకమైన దోపిడీకి గురవుతున్నాడో అందరికీ తెలుసు. అమ్మబోతే అడవి, కొనబోతే కొరివి అన్నట్లు తయారైనది. తప్పనిసరిగా మార్కెట్ కమిటీలకు ప్రత్యేకమైన గుర్తింపు ఇవ్వవలసిన అవసరం ఉన్నది. మార్కెట్ కమిటీలలో రైతాంగానికి న్యాయం జరిగే వ్యవస్థను నెలకొల్పాలి.

ఉద్యానవన పంటల ధరలు ఆశించినంతగా లేవు. కిలో టమోటా ధర ఇరవై, ముప్పై పైసలు పడుతోందంటే ఇంక రైతుకు దిక్కు ఎవరు? ఉద్యానవన పంటలకు న్యాయమైన ధర రావాలి. అప్పుడే ఉద్యానవన పంటల అభివృద్ధి సాధ్యం. ప్రభుత్వం ఆ దిశలో అడుగులు వేయటంలేదు.

పశుగణ సంపదలో అభివృద్ధి బాగా జరిగింది, మొత్తం మీద 11.2% మేరకు పెరిగిందని మీరు చెబుతున్నారు. కాని దురదృష్టవశాత్తు గొర్రెల విషయంలో ఘోరవిపత్తు సంభవించింది. నీలినాలుక వ్యాధితో దాదాపు 11 లక్షల గొర్రెలు చనిపోయాయి. చనిపోయిన గొర్రెలకు నష్టపరిహారం ఇవ్వలేదు. వారి కుటుంబాలకు బ్యాంకుద్వారాగాని లేక మరేవిధంగానైనా సబ్సిడీలు ఇచ్చి ఆదుకోవాలి. ఇది చాలా అన్యాయం కాబట్టి వారికి నష్టపరిహారం ఇచ్చేట్లు చూడాలి. పశుసంపద పెరిగింది కాబట్టి పశువైద్యశాలలు, వెటర్నరీ డాక్టర్స్‌ను పెంచటానికి చర్యలు తీసుకోవాలి.

అగ్రికల్చర్ టెక్నాలజి మిషన్ ఏర్పాటుచేయటం సంతోషకరం. కాని కమిషన్ సభ్యులుగా అధికారులనే నియమించారు. ఇందులో నిపుణులు లేరు. ఇది మరొక నిరుపయోగమైన కమిషన్ కాకూడదు. నాతిని చేయబోయి కోతిని చేసినట్లుగా ఈ కమిషన్ వ్యవహారం కాకూడదు.

పరిశ్రమలకు సంబంధించి బ్రహ్మాండంగా చెప్పారు. అనేక పరిశ్రమలు ఖాయిలాపడ్డాయి, మూతపడ్డాయి. కార్మికుల జీవితాలు దయనీయంగా మారిపోయాయి. ప్రైవేటు పరిశ్రమలు కూడా మూతపడుతున్నాయి. వాటిని తెరిపించటానికి ప్రభుత్వం ఏ చర్యలు చేపడుతుందనేది ఈ రోజు చర్చించలేదు. అదేవిధంగా సాంఘిక సంక్షేమాన్ని నిర్లక్ష్యం చేస్తున్న పరిస్థితి ఈనాడు మనం చూస్తున్నాము. నేను ఎస్.సి., ఎస్.టి., బి.సి.ల సంక్షేమానికి సంబంధించి కేటాయింపులను చూశాను.
సా.5.20

ఇప్పటి వరకు జూనియర్ కాలేజి చదివే వారికి ఉపకార వేతనాలు రాలేదు. ఇప్పుడు ఫిబ్రవరి ఆఖరులో ఉన్నాము. వారి పరిస్థితి ఏమిటి? సంక్షేమ పథకాలకు మళ్లింపు చేస్తున్నారని విద్యార్థులు ఆందోళన చెందుతున్నారు. ఈ రకమైన సంక్షేమ పథకాలను మళ్లించడం వల్ల వారు నిరాశా నిస్పృహలు వ్యక్తం చేస్తున్నారు. వాటి గురించి పరిశీలన చేయాలి. చేతి వృత్తుల వారు, మత్స్యకారులు ఇంకా అనేకమంది పరిస్థితి దయనీయంగా ఉంది. మత్స్యకారులకు ఈ కమాండ్ ఏరియాలలో చేపల పిల్లలకు సంబంధించి సరైన పెట్టుబడి లేక కాంట్రాక్టర్లకు చెరువులు అమ్ముకుని వేరే మార్గం లేక పెట్టుబడి దొరకక, వేరే గత్యంతరం లేక చెరువులను అమ్ముకుని నామ మాత్రపు డబ్బు తీసుకుని బ్రతుకు వెళ్లబుచ్చుతున్నారు. నాన్ కమాండ్ ఏరియాలలో అన్నమో రామచంద్రా అని బ్రతుకు వెళ్లదీస్తున్నారు. మిగతా చేతి వృత్తులన్నీ ప్రపంచీకరణ, సరళీకరణ వచ్చిన తరువాత నానా ఇబ్బందులకు గురైన విషయం వేరే చెప్పక్కరలేదు. ఈ రోజు ఇందిరా క్రాంతి పథకంలో మొక్కజొన్న సేకరణ ఒక మలుపు. ఇది మహిళలో చైతన్యాన్ని తీసుకురావడంలో బాగా ఉపయోగపడింది. ఇది ఒక మంచి పథకం . దీనిలో స్వయంగా పాల్గొన్నాను. మార్క్‌ఫెడ్ ద్వారా చేపట్టబడింది. బి–క్యాటగిరి మొక్కలు కొనలేకపోయారు. వారు కొంత నిరుత్సాహ పడినా ఇదొక మంచి పరిణామమని నేను అభిప్రాయపడ్డాను. ఈ రాష్ట్రంలో 40 లక్షల మంది ఎంప్లాయ్‌మెంట్ ఎక్స్ఛేంజిలలో నమోదు చేసుకుని ఉన్నారు. లక్షా డెబ్బై వేల ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయి. ఎస్‌సి, ఎస్‌టి బ్యాక్‌లాగ్ పోస్టులు భర్తీ చేసే పరిస్థితి లేదు. ఇవి భర్తీ చేస్తారా? లేదా? పనులు సాగడం లేదు. నిరుద్యోగ సమస్య పెనుబూతంగా మారుతుంది . ఈ పరిస్థితులలో ప్రభుత్వం ఏమి చేస్తుందనేది గవర్నర్ ప్రసంగంలో పొందుపరచలేదు. ప్రత్యేకంగా ఈ ప్రాథమిక విద్యకు సంబంధించి 2003 సంవత్సరం డిఎస్‌సి తరువాత మరల డిఎస్‌సి జరగలేదు. విద్యావాలంటీర్లతో ప్రాథమిక విద్యను నడిపిస్తున్నాము. ఈ మధ్య కాలంలో కౌన్సిలింగ్ జరిగి పదకొండు మంది డిఇఒలు అవినీతికి పాల్పడితే వారిని బదిలీ చేయడం జరిగింది. ప్రాథమిక విద్య అవినీతి మయం అవుతుంది. జూనియర్ కాలేజికి, డిగ్రీ కాలేజిలకు సంబంధించి అందులో పనిచేసే లెక్చరర్సు సగం మంది రెగ్యులర్ వారున్నారు. మిగతా సగం మంది కాంట్రాక్ట్ లెక్చరర్సు, ఎయిడెడ్ లెక్చరర్సు , ఒకేషనల్ లెక్చరర్సు , పార్ట్ టైమ్ లెక్చరర్సు ఉన్నారు. విద్యా విధానం ఈ విధంగా ఉంటే జూనియర్ కాలేజీలలో ఉత్తీర్ణతా శాతం 21 మాత్రమే ఉంటే ఎంతో బాధ కలిగిస్తుంది. ఉన్నత విద్యను పూర్తిగా బజారుపాలు చేసినట్టు కనపడుతుంది. ప్రభుత్వం ఉన్నత విద్యను నిర్లక్ష్యం చేయడం బాగాలేదు. కాంట్రాక్టు ఉద్యోగులను మినిమమ్ స్కేల్, పార్ట్ టైమ్ వారిని రెగ్యులరైజ్ చేసి, ఉన్నత విద్యను పట్టించుకోవాలని ప్రభుత్వాన్ని తమ ద్వారా కోరుతున్నాను. ఇందిరమ్మ ఆదర్శ గ్రామాలకు సంబంధించి కొన్ని విషయాలు చెబుతాను. ప్రభుత్వ ఆలోచనా విధానాన్ని వ్యతిరేకించడం లేదు. గత ప్రభుత్వంలో కూడా అనేక పథకాలు పెట్టాయి. ఏ ప్రభుత్వం వచ్చినా, ఏ పాలకులు వచ్చినా కొత్త పథకాలు పెట్టడం మనకు అనుభవం అయింది. ఈ పథకాలు గృహ నిర్మాణం, త్రాగునీటి సరఫరా, పారిశుధ్యం, లింకురోడ్లు, నైవాసిక ప్రాంతాలు, కుటుంబాల విద్యుత్ కనెక్షన్సు, ప్రాథమిక విద్య, పింఛన్సు, చేనేత వితంతువుల, వికలాంగుల పెన్షన్సుకు సంబంధించి కొంతమందికి సెలక్షన్ చేసే విధానం లేకపోవడం ఆశాజనకంగా లేదు. లిమిటెడ్ పర్సన్సుకు

లేదు. అందరిని సెలక్షన్సు చేసే పరిస్థితి ఉంది. హౌస్ అంటే ఎంతమంది ఉన్నారో అంతమందికి సెలెక్ట్ చేసే పరిస్థితి ఉంది . విలేజెస్ సెలక్షన్సులో రాజకీయాలు చోటు చేసుకున్నాయి. మాజీ ప్రధాని స్వంత గ్రామమైన వంగర అనేక రకాలుగా అభివృద్ధి అయింది. దానిగురించి నన్ను అడగడం జరిగింది. అది కాంగ్రెసు పార్టీకి సంబంధించింది. నన్ను అడిగితే నేను ఎలా చెబుతానని అన్నాను. సెలక్షన్సు రాజకీయ నీలి నీడలలో జరిగాయి. లాభోక్తుల సెలక్షన్సులో గ్రామ సభలు పెట్టి జరుపుతున్న మాట వాస్తవం మూడు సంవత్సరాలలో అనుకున్న విధంగా గృహ నిర్మాణం జరిగితే ఇది మంచి స్కీము. రు.28 వేలు అంటే రు.15 వేలు సబ్సిడీ, రు.13 వేల లోను మూడు సంవత్సరాలలో వారికి ఇళ్లు కట్టించే బృహత్తరమైన, మహత్తరమైన కార్యక్రమం జరిపితే గుడిసెలలో ఉండేవారు ఎవరూ ఉండరని నేను చెబుతున్నాను. ఇది మంచి కార్యక్రమం . ఇది అమలు చేయడం ఎలా? ముఖ్యమంత్రిగారు స్టేట్మెంట్ ఒకటి చూశాను. సంవత్సరానికి 17 లక్షల ఇళ్లను మూడు సంవత్సరాలలో 50 లక్షల ఇళ్లను కట్టిస్తామన్నారు. మన దగ్గర అంత సిబ్బంది ఎక్కడ ఉంది? ఇప్పుడు ఉన్న సిబ్బంది ఎలా సరిపోతారు? ఇళ్ల రికార్డులకు సంబంధించి మూడు, నాలుగు నెలలు పడుతుంది. మార్గదర్శకత ఎలా సరిపోతుంది? ప్రాక్టికల్‌గా నాకున్న అనుమానాలు . నేను సర్పంచ్‌గా, మండలాధ్యక్షుడిగా చేసి ఈ స్థాయికి వచ్చాను. కాబట్టి ప్రాక్టికల్‌గా ఉన్న విషయాన్ని చెప్పదలచుకున్నాను. ఈ పథకం సక్రమంగా అమలు కావాలంటే ఎక్సైర్‌సైజ్ చేయవలసిన అవసరం ఉంది. ప్రతిపక్ష పార్టీల సలహాలు తీసుకొని మరింత లోతుగా అధ్యయనం చేయాలి. మనకున్న యంత్రాంగాన్ని సానపట్టి మరింత లోతుగా పరిశీలన చేస్తే బాగుంటుంది. వైద్యానికి సంబంధించి గ్రామీణ ప్రాంతాలలో ఉన్న వైద్యం పరిస్థితి ఏమిటి? పెద్దలు రోశయ్యగారు ఆరోగ్య శాఖా మంత్రిగా బాధ్యతలు తీసుకున్న తరువాత గ్రామీణ వైద్యంలో ఖాళీలు చాలా ఉన్నాయి. దానికి సంబంధించి ఇంకా పోస్టులు ఎన్ని ఉన్నాయో, గ్రామీణ వైద్యానికి సంబంధించి మానసికమైన పద్ధతిలో సిద్ధం చేయాలి. పేద వాడికి వైద్యం అందడం లేదు. సంవత్సరానికి రు.1857 కోట్లు మనం ఖర్చు పెడుతున్నాము. టీచింగ్ స్టాఫ్, కాలేజీలు పెట్టాము. పెద్దయెత్తున డాక్టర్సును తయారు చేస్తున్నాము. పారామెడికల్ సిబ్బందిని తయారు చేస్తున్నాము. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో జిల్లా స్థాయిలలో ఆసుపత్రులలో పెట్టాము. పేద వాడికి మామూలు ఎస్‌సి, ఎస్‌టి, బిసి వారికి అందే పరిస్థితి లేకుండా పోయింది.

సా. 5.30

ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు సక్రమంగా నడవడం లేదు. ఎప్పటివరకు వైద్యం సరైన పద్ధతిలో నిర్వహించే పరిస్థితులు ఉండవో అప్పటి దాకా సర్కార్ వైద్యం పేదవాడికి అందుబాటులోకి రాదు. దాని గురించి సీరియస్‌గా ఆలోచించాలని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్: వెంకటరెడ్డి గారు కంప్లీట్ చెయ్యండి. అందరినీ అకామొడేట్ చెయ్యాలి.

శ్రీ చాడా వెంకటరెడ్డి: అధ్యక్షా, ఇప్పుడు సమస్య ఏమిటంటే, దాదాపు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో వైద్యుల పోస్టులు ఇంకా 507 ఉన్నాయి. వాటిని వెంటనే భర్తీ చెయ్యాలని కోరుతున్నాను. టీచింగ్‌లో 600 పోస్టులు, వీటన్నింటినీ భర్తీ చేయడం ద్వారా దారిద్ర్యరేఖ దిగువున ఉన్న పేదలకు వైద్యం అందుబాటులోకి వస్తుందని మనవి చేస్తున్నాను. అదే విధంగా బయో డీజిల్ ఉత్పత్తి చేయడానికి జెట్రోప మొక్కలను పెంచడానికి చేసే ప్రయత్నం మంచిదే. హైదరాబాదులో 140 లిక్కర్ దుకాణాలు మూసివేసి, దాదాపు రెండు కోట్ల 70 లక్షల మేము సాయం చేసామని గవర్నర్ గారి ప్రసంగంలో చెప్పారు. ఇక్కడ సమస్య ఏమిటంటే, లిక్కర్ లాబీలతో కుమ్మక్కై 140 దుకాణాలను మూసివేస్తే 11 మంది హైదరాబాదులో ఆత్మహత్యలు చేసుకున్నారు. అనంతపురం, కర్నూలు, మెదక్, ఖమ్మం, కరీంనగర్, రంగారెడ్డి, హైదరాబాద్, మహబూబ్‌నగర్‌లలో గీత కార్మికులు విచ్ఛిన్నమైపోయారు. దాదాపు వెయ్యి మంది గీత కార్మికులను ఆదుకోడం పెద్ద సమస్య కాదు. మాజీ ఎం.పి ధర్మభిక్షం అనేక మార్లు అనేక సందర్భాలలో ఈ విషయమై ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసారు. అదే విధంగా ఎక్స్‌గ్రేషియా కూడా చాలావరకు పెండింగ్‌లో ఉంది. వృద్ధాప్య పింఛన్లు చాలా మందికి అందడం లేదు. దీనికి నిధులు మంజూరు కావడం లేదు. గీత కార్మికుల సమస్యలు

పరిష్కారం కాకుండా ఇంకా అనేక పద్ధతులలో పెండింగ్‌లో ఉన్నటువంటి విషయాన్ని ఈ సందర్భంగా సభ దృష్టికి తీసుకొస్తున్నాను. విద్యుత్‌కి సంబంధించిన విషయం ప్రత్యేకంగా చెప్పవలసిన అవసరం ఉంది. విద్యుత్ అనేది పెద్ద సమస్యగా వచ్చి కూర్చుంది. నిన్న మేము అడ్జర్న్‌మెంట్ మోషన్ కూడా ఇచ్చాము. విద్యుత్ సమస్య మీద ఆందోళన చేసాము. మెట్ట ప్రాంతాలలో ప్రధానంగా విద్యుత్ పై ఆధారపడే తెలంగాణా ప్రాంతాలలో రాత్రి వేళలో విద్యుత్ ఇచ్చినందువల్ల మొక్కజొన్న, వేరుశెనగ వేసుకునే వాళ్ళు బిల్లు కట్టలేనటువంటి పరిస్థితులలో ఉన్నారు. సబ్‌స్టేషన్స్ ముట్టడి వంటి సమస్యలు కూడా ఉన్నాయి. దానికి సంబంధించి గౌరవ ముఖ్యమంత్రి గారికి మెమొరాండం ఇచ్చాము. వారు కూడా మీటింగ్స్ పెట్టి చర్యలు తీసుకోమని చెప్పారు. సత్వరమే ఎస్.ఇ లతో ఇతర అధికారులతో మీటింగ్స్ పెట్టి సమస్యను పరిష్కరించాలని కోరుతున్నాను. ఇచ్చేది ఏడు గంటలే, ఇవాళ ప్రాజెక్టులన్నీ నిండాయి, జల విద్యుత్ కూడా తయారవుతుంది. ఇలాంటి దశలో లో ఓల్టేజ్ లేకుండా, కరెంట్ మోటర్లు కాలిపోకుండా కరెంట్ ఇస్తే బాగుంటుందని మనవి చేస్తున్నాను. రైతులు ఈనాడు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. గవర్నర్ ప్రసంగంలో ఒక మాట చెప్పారు. ట్రాన్స్‌మిషన్ నష్టాలను రెండు శాతానికి తగ్గించామని చెప్పారు. ఇరవై మూడు శాతం నుండి రెండు శాతం తగ్గించడం అంటే గొప్పవిషయం కాదు. లూస్ లైన్స్ ఉన్నాయి. ఓల్డ్ ట్రాన్స్‌ఫార్మర్స్ విపరీతంగా కాలిపోతున్నాయి, అక్కడ సిబ్బంది సరిగ్గా పనిచేయడం లేదు. పత్రికలలో స్వయంగా చూసాము. నల్గొండ, కరీంనగర్, మెదక్‌లో రైతులే స్వయంగా ట్రాన్స్‌ఫార్మర్స్ పైకి ఎక్కుతున్నారు. అందువల్ల రైతులు అపాయకరమైన పరిస్థితులను ఎదుర్కొంటున్నారు. కాబట్టి సిబ్బంది సరిగ్గా పనిచెయ్యాలి. ఉచిత విద్యుత్‌ను మేము కూడా సమర్థించాము. సన్నకారు, చిన్నకారు రైతులకు ఇవ్వమని మేము మొదటే చెప్పాము. తరువాత ప్రభుత్వం మార్పు చేసింది. ఇప్పుడు కెపాసిటర్స్, ఫుట్‌వాల్వ్స్ పెట్టుకోవాలని చెబుతున్నారు. దీని వల్ల రైతాంగం మానసికంగా కృంగిపోతున్నారు. ఇదేమి పరిస్థితని అడుగుతున్నాను. ఉచిత విద్యుత్ ఇచ్చేటప్పుడు ఎలాంటి నిబంధనలు పెట్టలేదు. ఇలాంటి నిబంధనలు ఇప్పుడు ఎందుకు పెడుతున్నారని అడుగుతున్నాను. కెపాసిటర్స్, ఫుట్ వాల్స్ ఎవరు పెట్టమన్నారని అడుగుతున్నాను. ఎవరు ఈ విధంగా చేయమని చెబుతున్నారని అడుగుతున్నాను.

మిస్టర్ స్పీకర్: కంక్లూడ్ చెయ్యండి.

శ్రీ చాడా వెంకటరెడ్డి: అధ్యక్షా, ఈ నిబంధనలు పెట్టడం వల్ల న్యాయం జరగదని తెలియపరుస్తున్నాను. అలాగే 2005-06 బడ్జెట్ లోటు వెయ్యి కోట్ల రూపాయలు రాష్ట్రం సాధించగలిగిందని గవర్నర్ ప్రసంగంలో చెప్పారు. ఆర్థిక మంత్రి గారు ఇక్కడే ఉన్నారు. గత ఏప్రిల్‌లో ప్రజాపథం ఎం.ఎల్.ఏల ఆధ్వర్యంలో నిర్వహించబడింది. గ్రామాలలో మంచినీటి కొరత ఉందంటే, ఆ రోజున మేమంతా గ్రామాలకు వెళ్లాము. ఎనభై కోట్ల రూపాయల బిల్లులు ఇవ్వలేదు. మళ్లీ ఇప్పుడు ప్రజాపథం ఏప్రిల్ నెలలో ఉంటుందని నిన్న పత్రికలో చదివాము. ఆ రోజు బిల్లులు ఇంకా ఇవ్వకుండా works done, bills not paid అందువల్ల ప్రజాపథంలో బిల్స్ పెండింగ్ బిల్స్ ఇవ్వకుండా వెయ్యి కోట్లు ఆదా చేసామని చెప్పుకుంటే ఎట్లా? ఎస్.సి లకు సంబంధించి దాదాపు కరీంనగర్ జిల్లాలోనే 95 లక్షల రూపాయలు ఎస్.సి కార్పొరేషన్ శాంక్షన్ ఇచ్చారు. పనులు అయిపోయాయి, బావులు త్రవ్వుకున్నారు, బోర్లు వేసుకున్నారు బడ్జెట్ విడుదల కాలేదు. అలాగే బి.సి కార్పొరేషన్, ఎస్.టి కార్పొరేషన్‌లో కూడా ఇదే పరిస్థితి. ఆర్.డబ్ల్యు.ఎస్‌లో యం.ఎన్.పి, ఆర్.ఆర్.ఎం ఈ రకంగా అనేక పద్ధతులలో బిల్స్ ఇవ్వకుండా పెండింగ్‌లో ఉన్నందు వల్ల ఆదాయం మిగిలిందని మీ దృష్టికి తీసుకొస్తున్నాను. బిల్స్ ఇవ్వకపోతే ఆదా అవుతుంది. ఇదా వాస్తవం కాదా? డెయిరీల విషయంలో 1995 మాక్స్ చట్టానికి సంబంధించి రాత్రికి రాత్రే దానిని రద్దు చేసి, 1964 సహకార సంఘాల చట్టానికి తీసుకొచ్చారు. అర్థరాత్రి తీసుకురావలసిన అవసరం ఏముందని అడుగుతున్నాను. మ్యాక్స్ చట్టంలో లోపాలుంటే సవరించాలి. ఇది ఇంట్లో ఎలకలున్నాయని ఇళ్లు తగలబెట్టినట్లుంది. మాక్స్ చట్టంలో లోపాలుంటే సవరించాలని, ఎందుకు రద్దు చేయవలసి వచ్చిందో నేను తమరి ద్వారా ప్రభుత్వాన్ని అడుగుతున్నాను.

సా 5.40

అందువల్ల దానికి సంబంధించి ---

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ:- మ్యాక్స్ యాక్ట్ రద్దు చేయలేదు.

శ్రీ చాడా వెంకట రెడ్డి:- డైరీలకు సంబంధించిన చట్టానికి సవరణ తీసుకు వస్తే బాగుంటుందన్న విషయాన్ని మనవి చేస్తున్నాను. రాత్రికి రాత్రి పాలక వర్గాలన్నింటిని రద్దు చేయడం చాలా బాధాకరమైన విషయం.

MR. SPEAKER; You have to conclude. I am sorry. Ohterwise I have to withdraw the mike.

శ్రీ చాడా వెంకట రెడ్డి:- ఆగస్టు 2005 లో కేంద్రంలో జాతీయ గ్రామీణ ఉపాధి చట్టం వస్తే, ఈ జాతీయ గ్రామీణ ఉపాధి పథకం 2006 లో మొన్న రెండవ తారీఖున అనంతపూర్‌లో లాంచ్ చేశారు. ఈ చట్టానికి సంబంధించి పత్రికలలో చూశాము. చట్టానికి సంబంధించి కాంగ్రెస్ పార్టీ వైపు నుంచి కమిటీ వేసి దీనిని అందులో చొప్పించాలని ప్రయత్నం చేస్తున్నట్లుగా పత్రికలలో చూశాను. నేను అభిప్రాయపడుతున్నాను. పార్టీల ప్రమేయం ఉన్నందువల్ల గతంలో పనికి ఆహార పథకం తెలుగు దేశం పార్టీ హయాములో పచ్చ చొక్కాల మయం అయిందని మనమే సభలలో మాట్లాడుకున్నాము. పార్టీల ప్రమేయం ఉన్నందువల్ల పేద వారి బతుకులతో వారి జీవితాలతో చెలగాటమాడే విధంగా ఉండకూడదు. ఈ ప్రభుత్వం పార్టీల కమిటీలు వేసి చట్టం అమలు చేసే పద్ధతి ఉంటే బాగుంటుంది. పనికి ఆహారం అనేది ఒక పథకం. ఇది చట్టం. అందువల్ల చట్టాలు అమలు చేసే దానికి వామ పక్షాలు అనేక సంవత్సరాలు పోరాటం చేస్తే వచ్చిన చట్టం. ఆ చట్టాన్ని సక్రమంగా అమలు చేయడానికి సీరియస్‌గా ప్రయత్నం చేయవలసిన అవసరం ఉంది. చట్టాలు అమలుపరచే దానికి ప్రభుత్వం చిత్తశుద్ధి కనపరచాలి. ఏప్రిల్ నుంచి అమలు పరచాలని నా అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నాను. ఈ రోజున అనేక సమస్యలకు సంబంధించి గవర్నరు గారి ప్రసంగంలో అనేక విషయాలు మేము ఇక్కడ మీ దృష్టికి తీసుకు వచ్చాము. వీటి అన్నిటికీ ప్రభుత్వం ద్వారా సమాధానం ఇప్పించాలని తమరి ద్వారా కోరుతున్నాను. ఈ అవకాశం ఇచ్చినందుకు తమకు అభినందనలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

*శ్రీ పి. శశిధర రెడ్డి (మెదక్):- స్పీకర్ సర్ 50 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ముఖ్యంగా స్వర్ణోత్సవాలు జరుపుకుంటున్న సందర్భంగా ప్రభుత్వం యొక్క వైఖరి స్పష్టంగానూ పూర్తిగానూ గవర్నరుగారి ప్రసంగంలో కనిపించిందన్న విషయాన్ని తెలియజేస్తున్నాను. ప్రధానంగా రైతు సంక్షేమం రైతుల జీవితాలలో వెలుగు నింపాలన్నది ఈ ప్రభుత్వం యొక్క లక్ష్యం, ధ్యేయం, దృఢ సంకల్పం. ముఖ్యమంత్రి గారు అపోజిషన్ లీడర్‌గా ఉన్నప్పుడు దాదాపుగా 1600 కి. మీ మంటుటెండలో కాళ్లకు బొబ్బలు వ చ్చే విధంగా పాదయాత్ర చేసినప్పుడు తెలంగాణా ప్రాంతంలో చాలామంది యువకులు ముఖ్యంగా రైతులందరినీ కూడా వారు ప్రత్యక్షంగా కళ్లతో చూసి చలించినందు వల్ల రు.26 వేల కోట్లతో మొత్తం ఎంటెర్ తెలంగాణా కు జలయజ్ఞం చేపట్టారు అని మీ ద్వారా రాష్ట్ర ప్రజలకు తెలియజేస్తున్నాను. అందుకొరకు పూర్తిగా వారిని అభివందిస్తున్నాను. దిక్కుతోచని స్థితిలో ఉన్నటువంటి అనేకమంది రైతులకు సహాయం అందించాలనే లక్ష్యంతో ఈ ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతోంది అన్నది ప్రజలందరూ గమనించాలి.

ముఖ్యంగా సాగునీటి సామర్థ్యం పెంచడానికి ఈ ప్రభుత్వం ముందు ఉన్న ప్రథమ కర్తవ్యం. గత ప్రభుత్వం రైతుకు సంబంధించి ఈ ప్రాజెక్టులు నిర్మించలేదన్న విషయం ప్రజలందరికీ తెలుసు. ముఖ్యంగా దేశంలో ఏ రాష్ట్రం కూడా ఇంతవరకు ఎన్నడూ తీసుకోని అతి పెద్ద చర్య ఈ ప్రాజెక్టుల నిర్మాణం. రైతు సంక్షేమం కొరకు ముఖ్యంగా సాగునీటి గురించి మెదక్ జిల్లాలో

* An asterisk before the name indicates confirmation by the Member

దాదాపు 40 సంవత్సరాలుగా ఈ యొక్క మెదక్ జిల్లాలో మంజీరా నది ప్రవహిస్తున్నది. సింగూరు ప్రాజెక్టుకు సంబంధించి దాదాపు రు.90 కోట్లు ఈ ప్రభుత్వం కేటాయించి దాని ద్వారా 40 వేల ఎకరాలు సాగులోనికి తెచ్చె విషయం మీకు గుర్తు చేస్తున్నాను. గతంలో ఇదే విషయంలో సింగూరుకు సంబంధించి గత ప్రభుత్వం అయితే కేవలం కమిటీలు వేసి కాలయాపన చేసింది. స్థానిక ఎమ్.ఎల్.ఏ. దామోదరం రాజనరసింహం, సునీతాలక్ష్మారెడ్డి, సురేష్ షెట్కార్ మేమందరం కలిసి ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకుని వెళ్లాము. మా పేర్ల మీద ముఖ్యమంత్రిగారు ఒక జి.ఓ. ఇష్యూ చేయడం మా ప్రాంతంలో ఉన్న రైట్ కెనాల్, లెఫ్ట్ కెనాల్ దాదాపు అరవై కి.మీ. కాలువ వేసి, 40 వేల ఎకరాల కొత్త భూమిని సాగులోకి తీసుకుని వస్తుంది. విషయాన్ని మీ ద్వారా ప్రజలకు తెలియచేస్తున్నాను. అదే విధంగా, మంజీరా నది పరివాహాక ప్రాంతంలో దాదాపు 600 సంవత్సరాల క్రితం వెలసిన ఏడుపాయల వన దుర్గా భవానీ టెంపుల్ ఉంది.1905వ సం .లో ఘన్‌పూర్ ఆనకట్టకట్టి దాదాపు 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంలో నేను పదమూడవో శాసనసభ్యుడిగా మెదక్ నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్నాను. గతంలో ఏ ప్రభుత్వం కూడా ఏ శాసనసభ్యుడు కూడా దాదాపు 982 లక్షల రూ.లు ఘనపూర్ ఆనకట్టకు సంబంధించి, మహబూబ్‌నగర్, ఫతేనగర్ కాల్వలకు సంబంధించి ఎవరూ ఇంత పెద్ద ఎత్తున నిధులు తీసుకుని రాలేదని మనవి చేస్తున్నాను. ఈ ముఖ్యమంత్రి రాజశేఖర్‌రెడ్డిగారు ఆ ప్రాంతంలో రైతుల సంక్షేమం గురించి బాగా దృష్టిలో పెట్టుకున్నారు. రైతే రాజు, రైతు లేనిదే రాజ్యం లేదు రైతు కన్నెర్ర చేస్తే రాజులు పడిపోతారు. 2004లో ఈ విషయం ప్రజలందరూ కళ్లకు కట్టినట్లు చూపించారు. ఇదే విషయం మరొకసారి గుర్తు చేస్తూన్నాను. మా ప్రాంతంలో ఉన్న రైతులకు సంబంధించి రబీ సీజనులో సింగూరు ప్రాజెక్టు నుండి 1.5 టిఎంసిల నీరు మూడు విడతలుగా విడుదల చేసే చరిత్ర సృష్టించిన విధానం మా ముఖ్యమంత్రిగారిదేనని వారికి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియచేస్తున్నాను. ఈ ప్రభుత్వం ముఖ్యంగా తెలంగాణ ప్రాంతంలో ఉన్నటువంటి 27 వేల కోట్ల రూ.లు కేటాయించడం ద్వారా రాష్ట్ర చరిత్రలో నిలిచిపోయే విధంగా ఈ యొక్కజలయజ్ఞం జరిగిన విషయం ప్రజలకు తెలియచేస్తున్నాను.

( శ్రీ బి. వేదవ్యాస్ అధ్యక్షస్థానంలో ఉన్నారు )

తొమ్మిది సంవత్సరాలు పరిపాలించిన గత ప్రభుత్వం వ్యవసాయం దండుగ అన్నది. వ్యవసాయం చేయకుండా, వేరే ఇతర పనులకు వెళ్లాలని రైతుల గురించి మాట్లాడిన విషయాలు మీకు చెప్పక తప్పదు. మరీ ముఖ్యంగా రైతులు ఆత్మహత్యలు చేసుకుంటూ ఉంటే, తిన్నది అరగక, ఆత్మహత్యలు చేసుకున్నారని ఒకాయన అన్నారు. రైతు సంక్షేమం గురించి ఏ మాత్రం పట్టించుకోకుండా, రైతులకు సంబంధించిన విషయంపై అవగాహన లేకుండా ఆ విధంగా అప్పటి ప్రభుత్వం వ్యవహరించింది. ఆ ప్రభుత్వానికి, ఈ ప్రభుత్వానికి ఉన్న వ్యత్యాసం ఇప్పుడు క్రిస్టల్ క్లియర్‌గా మనకు కనిపిస్తోందన్న విషయాన్ని మీ దృష్టికి తీసుకుని వస్తున్నాను. ముఖ్యంగా ఈ ప్రభుత్వం దాదాపుగా 3500 కోట్ల రూ.ల పైన భారం పడుతున్నప్పటికీ, రైతుకు సంబంధించి ఖర్చు పెడుతున్నది. రాజశేఖర్‌రెడ్డిగారి నాయకత్వంలో నడుస్తున్న ఈ కాంగ్రెస్ ప్రభుత్వం 12 వందల కోట్ల రూ.ల విద్యుత్ బకాయిలను మాఫీ చేయడం వాస్తవం కాదా అన్నది గుర్తు చేస్తూ మీ ద్వారా ప్రభుత్వానికి ఒక సూచన చేస్తున్నాను. జలాశయాల్లో నీళ్లు పూర్తి సమృద్ధిగా చేరుకున్నాయి. ఇప్పుడు ఇస్తున్న ఏడు గంటల ఫ్రీ కరెంట్‌తోపాటు అదనంగా రెండు గంటలు ఏప్రియల్ వరకు ఇస్తే, రబీ పంటకు ఉపయోగపడి, రైతులకు ప్రయోజనకరంగా ఉంటుంది అని ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నాను. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరను ఇందిరా క్రాంతి పథకం ద్వారా వరి ధాన్యానికి క్వింటాల్‌కు రూ.540 చొప్పున కొనుగోలు చేసి, రైతులకు సహాయం అందించాలని ఈ సందర్భంగా తెలియచేస్తున్నాను. మూడు సంవత్సరాల కాలంలో టోటల్ విలేజెస్‌కు సంబంధించిన ఇందిరమ్మ పథకాన్ని నేను స్వాగతిస్తున్నాను. ఈ యొక్క సంక్షేమ కార్యక్రమాలు అన్ని గ్రామాలకు బాగా విస్తరింప చేసి, ఇందిరమ్మ పథకం ప్రవేశపెట్టి రాష్ట్ర చరిత్రలోనే ప్రప్రథమంగా ముఖ్యంగా గుడిసెలు లేని గ్రామాలు ఉండాలని ఈ ప్రభుత్వం యొక్క ప్రధాన సంకల్పము. సా. 550

ఈనాడు రాష్ట్రంలోని మూడు ప్రాంతాలలో వున్న మూడు యూనివర్సిటీలే కాకుండా ఆయా విద్యార్థుల అవసరాలను తీర్చడం కోసం , ముఖ్యంగా తెలంగాణా ప్రాంతంలో మరొక మూడు యూనివర్సిటీలను నెలకొల్పితే బాగుంటుంది. గతంలో స్వర్గీయ ఇందిరా గాంధీ ప్రాతినిధ్యం వహించిన మెదక్ జిల్లాలో ఒక యూనివర్సిటీని నెలకొల్పవలసిందిగా కోరుతున్నాను. వెనుకబడిన తరగతుల ప్రత్యేకాభివృద్ధి కొరకు ప్రస్థుతం బడ్జెట్‌లో పెట్టిన రు. 300 కోట్లకు అదనంగా మరొక రు. 200 కోట్లు కేటాయిస్తే బాగుంటుందని తమ ద్వారా ఈ ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

సుమారు 3 లక్షల 52 వేల ఎకరాల భూమిని ఈ ప్రభుత్వం అతి పెద్ద ఎత్తున పంపిణీ చేసింది. ' ఇందిర ప్రభ ' అనే పథకం ద్వారా పెద్ద ఎత్తున బంజరు భూముల్లో బంగారం పండించాలనేది ఈ పథకం ప్రధాన లక్ష్యం . ముఖ్యంగా జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా యిప్పటికే ఈ రాష్ట్రానికి రు. 13 కోట్లు కేటాయించడం జరిగింది. ముఖ్యంగా ప్రపంచ చరిత్రలోనే మొట్టమొదటిసారిగా రైతులకు, రైతు కూలీలకు సంబంధించి యిది ఒక వరం . ముఖ్యంగా తెలంగాణాలోని తొమ్మిది జిల్లాలను ఈ పథకం పరిధిలోకి చేర్చడం వల్ల ఈ రాష్ట్ర ముఖ్యమంత్రిగారికి తెలంగాణా పట్ల వున్న పూర్తి అవగాహన స్పష్టంగా అర్థం అవుతోంది. ఈవిధంగా సర్వతోముఖాభివృద్ధి సాధించడం , చక్కటి పరిపాలన అందించడం ప్రభుత్వం ముందున్న ప్రధాన లక్ష్యం . ముఖ్యంగా తెలంగాణాలోని 9 జిల్లాల యువకులం అందరం వారి ధైర్యసాహసాలకు సదా, సదా, సదా కృతజ్ఞులం . 1985లో యన్. టి. రామారావు గారు 610 జీవో తెచ్చినా, అది అమలు కావడానికి 20 సంవత్సరాలు పట్టింది. మరీ ముఖ్యంగా తెలంగాణా ప్రాంతంలోని 60 వేల మంది ఉద్యోగస్థులు వేరే ప్రాంతాలకు వెడితే అక్కడ వారికి సూపర్‌న్యూమరరీ పోస్టులు క్రియేట్ చేస్తూ గిర్‌గ్లానీ గారు యిచ్చిన రిపోర్టును యధాతథంగా అమలుచేయడానికి ముఖ్యమంత్రిగారు, సబ్ కమిటీ చైర్మన్ సత్యనారాయణ గారు తీసుకున్న నిర్ణయానికి తెలంగాణా యువకులం ఎల్లప్పుడు కృతజ్ఞులం . రాష్ట్ర వ్యాప్తంగా ఒక లక్షా 70 వేల ఉద్యోగాలు ఖాళీగా వున్నాయి. వీటిని త్వరలో భర్తీ చేయవలసిందిగా ఈ ప్రభుత్వాన్ని తమ ద్వారా కోరుతున్నాము.

ఈ ప్రభుత్వం మైనారిటీల సంక్షేమానికి గట్టిగా కృషి చేస్తోంది. గతంలో ఎన్నడూ లేని విధంగా రు. 49 కోట్లు మైనారిటీల సంక్షేమం కొరకు కేటాయించడం చాలా హర్షదాయకం అయిన విషయం . ఇదివరకెన్నడూ మైనారిటీ విభాగం నుండి మసీదుల నిర్మాణం కొరకు , గ్రేవ్ యార్డ్స్‌కు కాంపౌండ్ వాల్ కట్టడానికి ఇంతపెద్ద ఎత్తున నిధులు యిస్తారని ఎప్పుడూ అనుకోలేదు. మైనారిటీ శాఖామంత్రి ఫరీదుద్దీన్ గారికి, ముఖ్యమంత్రి గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము. అవసరమైతే యింకా అదనంగా కేటాయింపులు చేస్తే బాగుంటుందని తమ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. రాష్ట్రంలోని ఎనిమిది అతి పెద్ద దేవాలయాలలో ఒకటి, తెలంగాణాలోని మొదటి పెద్ద దేవాలయం సమ్మక్క – సారక్క జాతర . దీని తరువాత మొత్తం తెలంగాణాలో రెండవ అతి పెద్ద జాతర శ్రీ ఏడుపాయల వన దుర్గా భవాని జాతర . కర్నాటక, మహరాష్ట్ర నుండి కూడా యిక్కడికి భక్తులు వస్తూ వుంటారు. ఈ దేవాలయం నా కాన్‌స్టిట్యుయెన్సీలో మెదక్ జిల్లాలో వుంది. ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం ఏర్పడినప్పటి నుండి యిప్పటివరకు దీన్ని స్టేట్ ఫెస్టివల్‌గా ఎప్పుడూ డిక్లేర్ చేయలేదు. ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి, టూరిజం శాఖా మంత్రి గీతారెడ్డి దీన్ని స్టేట్ ఫెస్టివల్‌గా డిక్లేర్ చేసినందుకు వారికి మా ధన్యవాదాలు తెలియజేస్తున్నాము. ఘనపూర్ ఆనకట్ట కట్టి యిప్పటికి 100 సంవత్సరాలు పూర్తయింది. 1905లో నిజాం సర్కార్ మంజీరా నది మీద కట్టిన ఆనకట్ట యిది. దాని కొరకు రు. 9 కోట్ల 80 లక్షలు యివ్వడమే కాకుండా , స్టేట్ ఫెస్టివల్‌గా గుర్తించడం అనేది ప్రభుత్వ చిత్తశుద్ధికి, ముఖ్యంగా తెలంగాణా రైతాంగం పట్ల ఈ ప్రభుత్వానికి చిత్తశుద్ధి వుందనడానికి నిదర్శనం అని తెలియజేస్తున్నాను.

పెన్షన్స్ విషయంలో దాదాపు 4 లక్షల 50 వేల పెన్షన్స్ యిస్తున్నారు. ముఖ్యంగా చేనేత కార్మికుల కొరకు 50 వేలు పూర్తిగా యివ్వడం చేనేత కార్మికుల యొక్క జీవితాలకు వెలుగు నింపే కార్యక్రమంగా నేను భావిస్తున్నాను.

రేషన్ కార్డుల విషయంలో ఏప్రిల్ నుండి ఉగాది కానుకగా అదనంగా యివ్వడం సంతోషదాయకం . సక్రమంగా అమలు జరిగే విధంగా చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాను.

విద్య విషయంలో ఈ ప్రభుత్వం చిత్తశుద్ధిని శంకించవలసిన అవసరం లేదు. ముఖ్యంగా బాలికల విద్య విషయంలో ఈ ప్రభుత్వం చక్కటి కృషి చేస్తున్నది. జనాభాలో 53 శాతం మహిళలు వున్నారు. చాలా ప్రాంతాలలో ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలను నెలకొల్పవలసిన అవసరం వుంది. గత అనేక సంవత్సరాలుగా మెదక్ పట్టణంలో మహిళా డిగ్రీ కళాశాల లేనందున ప్రభుత్వ పరంగా నెలకొల్పవలసిందిగా సూచన చేస్తున్నాను.

వైద్యం విషయం మాట్లాడదలచాను. మన స్టేట్ వెల్ఫేర్ స్టేట్. వైద్యం అనేది పేదలందరికీ ఉచితంగా అందే విధంగా ప్రభుత్వం కృషి చేయాలి. అన్ని మండలాల్లో , ముఖ్యంగా పెద్ద పెద్ద పట్టణాలలో ప్రైమరీ హెల్త్ సెంటర్స్ నెలకొల్పే అవకాశం వుంది. నేను ఐదారు పిహెచ్‌సిలు నెలకొల్ప వలసిందిగా ప్రభుత్వానికి సూచన చేశాను. దాన్ని దృష్టిలో పెట్టుకొని వెంటనే అమలుచేయవలసిందిగా కోరుతున్నాను.

అధ్యక్షా, మరీ ముఖ్యంగా సింగూరు జలాలను మెదక్ జిల్లాకే పరిమితం చేయవలసిందిగా కోరుతున్నాను. సింగూరు జలాల ద్వారా మెదక్ జిల్లాకు సాగునీరు అందించడానికి ముఖ్యమంత్రిగారు చేపడుతున్న చర్యలు సర్వదా ప్రశంసనీయం . వారు సర్వదా అభినందనీయులు. తెలంగాణా ప్రాంతంలో వున్న చిన్న చిన్న చెరువులు, కుంటలు, వాటికి సంబంధించిన మరమ్మత్తుల విషయంలో చివరగా ఒక సూచన చేయదలచుకున్నాను. తెలంగాణా ప్రాంతంలో వున్న న్ని చెరువులు, కుంటలు దేశం మొత్తంలో ఎక్కడా లేవు. దాదాపు 13,657 చెరువులు, కుంటలు తెలంగాణాలో వున్నాయి. తెలంగాణా ప్రాంతంలోని చెరువులు, కుంటలు, వీటినన్నింటిని అనుసంధానం చేస్తూ తెలంగాణా ట్యాంక్స్ డెవలప్‌మెంట్ బోర్డ్ ఏర్పాటు చేసి, తద్వారా చెరువులు, కుంటల మరమ్మత్తులు జరిగే విధంగా నిధులు కేటాయించాలని, కనీసం ప్రతి చెరువు, కుంట మరమ్మత్తు కోసం రు.10 లక్షల నిధులు కేటాయించబడే విధంగా ఈ ప్రభుత్వం చర్యలు చేపట్టాలని కోరుతున్నాను. ఈ ప్రభుత్వం ముఖ్యంగా రైతు సంక్షేమ ప్రభుత్వం . రాజశేఖర రెడ్డి గారు పాదయాత్ర చేస్తున్న సందర్భంగా కానివ్వండి, ముఖ్యమంత్రి అయిన సందర్భంగా కానివ్వండి, వారి దగ్గరకు వెళ్లి ఆర్ అండ్ బి నిధులు కానివ్వండి, పంచాయతీ రాజ్ నిధులు కానివ్వండి యివ్వవలసిందిగా అడిగితే ' నా కళ్లలో రైతుల ఆత్మహత్యలు కనబడుతున్నాయి. వారి ఆర్తనాదాలు వినబడుతున్నాయి. సాగు నీటిని గురించి, త్రాగు నీటిని గురించి ఏదయినా ప్రాజెక్టు పెట్టండి. దాని గురించి పూర్తి నిధులు యిస్తాము' అని చెప్పారు. అందులో భాగంగా మెదక్ జిల్లాకు దాదాపు రు. 125 కోట్లు అందించారు. తెలంగాణాలోని ప్రతి చెరువుకు, కుంటకు నిధులు కేటాయించే విధంగా చూడవలసిందిగా ఈ ప్రభుత్వాన్ని కోరుతూ , ఈ అవకాశం యిచ్చిన తమకు ధన్యవాదాలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ యల్. రాజారావు (పాడేరు): అధ్యక్షా, రాష్ట్ర గవర్నర్ గారి ప్రసంగంపై ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై మాట్లాడడానికి అవకాశం యిచ్చినటువంటి మీకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.
సా.6.00

అధ్యక్షా, ఏ సమాజం అయినా అభివృద్ధి చెందాలంటే అది వెనుకబడిన వర్గాల అభివృద్ధి మీదే ఆధారపడి ఉంటుంది. ఈరోజున గవర్నర్‌గారి ప్రసంగ ప్రతిని కనుక పరిశీలించినట్లయితే సమాజంలో నూటికి ఎనభై శాతం మంది ఉన్నటువంటి ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీలకు సంబంధించిన సంక్షేమం పట్ల ఒక స్పష్టమైన విధానం ఈ ప్రభుత్వానికి లేదని తెలుస్తోంది. రాష్ట్రంలో 52 శాతం బి.సి.లు ఉన్నారు. వారి సంక్షేమానికి సంబంధించి రూ.300 కోట్లు కేటాయిస్తామని విధానపత్రంలో చెప్పారు తప్ప ఇంతవరకు వాటిని విడుదల చేయలేదు. ఎస్సీల అభివృద్ధి సంక్షేమానికి సంబంధించి కాని, ఎస్టీల అభివృద్ధి సంక్షేమానికి

సంబంధించి కాని ఒక స్పష్టమైన ఆలోచన గాని, హామీ గాని విధానపత్రం ద్వారా ఇవ్వలేకపోయారు. దీనిని బట్టి వీరి యొక్క సంక్షేమాన్ని ప్రభుత్వం విస్మరిస్తోందనే అభిప్రాయం మాలో ఉంది. కాబట్టి ఈ దురభిప్రాయాన్ని తొలగించవలసిన బాధ్యత ప్రభుత్వం మీద ఉందని తమరి ద్వారా తెలియచేస్తున్నాను.

అదే విధంగా గిరిజన ప్రాంతాల అభివృద్ధిని దృష్టిలో పెట్టుకున్నట్లయితే రాజ్యాంగంలోని అయిదవ షెడ్యూల్‌ను అనుసరించి గవర్నర్‌గారి పర్యవేక్షణలో గిరిజన ప్రాంతాల యొక్క అభివృద్ధిని, అది జరుగుతున్న తీరుతెన్నులను గాని పరిశీలించవలసిన అవసరం గవర్నర్‌గారి మీద ఉంది. కాని వాటికి సంబంధించిన అంశాల గురించి గవర్నర్‌గారి యొక్క ప్రసంగ పాఠంలో ప్రస్తావన లేకపోవడం చాలా బాధాకరం. ఈ విషయాన్ని ప్రభుత్వం పరిగణనలోకి తీసుకోవలసిన అవసరం ఉంది. అధ్యక్షా, అయిదవ షెడ్యూల్ ప్రకారం గిరిజన ప్రాంతాల్లో పరిపాలన జరుగుతుంది. ఈ పరిపాలన జరిగే క్రమంలో గిరిజనులకు సంబంధించి కొన్ని రాజ్యాంగ పరమైన ప్రత్యేకమైన చట్టాలున్నాయి. ప్రత్యేక హక్కులున్నాయి. సదుపాయాలున్నాయి. అవి ఎలా అమలు జరుగుతున్నవి అనే విషయాన్ని పరిశీలించవలసిన బాధ్యత కూడా గవర్నర్‌గారి మీద ఉంది. గిరిజన ప్రాంతాల అభివృద్ధికి సంబంధించి ఉన్న చట్టాలను, హక్కుల్ని పరిశీలించినట్లయితే, వాటికి వ్యతిరేకంగా ఈ రోజు గిరిజన ప్రాంతాల్లో ఉన్నటువంటి సంపదను, ఆ ప్రాంతంలో ఉన్న గనుల్ని వెలికి తీసే ప్రయత్నాలను ప్రభుత్వాలు చేస్తున్నాయి. అయిదవ షెడ్యూల్‌కు వ్యతిరేకంగా కొన్ని ప్రాజెక్టులు నిర్మించేందుకు ఆలోచిస్తున్నాయి. ప్రయత్నాలు చేస్తున్నాయి. గిరిజన ప్రాంతాల్లో ఉన్న గనుల త్రవ్వకాలకు సంబంధించి 1/70 చట్టం ఉంది. ఆ చట్టాన్ని ప్రక్కన పెట్టి, అక్కడ ఉన్న సంపదను తరలించే ప్రయత్నాలు కొన్ని సంస్థలు ప్రయత్నాలు చేస్తున్నాయి. ఖచ్చితంగా గిరిజనులకు ఈ విషయంలో ఉన్న హక్కుల్ని కాపాడవలసిన బాధ్యత ప్రభుత్వాలదే. అయితే అవే ప్రభుత్వాలు ఈనాడు ఆ చట్టాల్ని ధిక్కరించే ప్రయత్నాలు చేస్తున్నాయి. అది సరైనటువంటి పద్ధతి కాదు. ఇప్పటికే ఆ ప్రాంతాల్లో unrest క్రియేట్ అవుతోంది. ఇప్పుడు ఈ రకమైన చర్యలు ప్రభుత్వం చేపట్టినట్లయితే, భవిష్యత్తులో ఆ ప్రాంతాల్లో ఇంకా మరింత అన్‌రెస్టు క్రియేట్ అయ్యే పరిస్థితులు ఏర్పడుతాయి. అవి మరింత బలపడతాయి అనే విషయాన్ని దృష్టిలో పెట్టుకుని, ఒకవేళ చట్ట పరిధిలో వీటిని వెలికి తీసేటప్పుడు ఆ త్రవ్వకాల మూలంగా అక్కడ ఉన్న ప్రజలకు ఏ విధమైన ప్రత్యామ్నాయ పునరావాస సదుపాయాలు కల్పిస్తారో స్పష్టంగా నిర్ణయం తీసుకోవాలి. ప్రజలకు ఖచ్చితమైన హామి ఇవ్వగలగాలి. ఎందుకంటే ఆ ప్రజలు అక్కడి ప్రకృతి మీద, ప్రకృతి సంపద మీద

ఆధారపడి బ్రతుకుతున్నారు. కాబట్టి ఆ సంపదను, ఆ ఆధారాన్ని కాపాడవలసిన బాధ్యత కూడా ప్రభుత్వం మీదే ఉంది. దానిని దృష్టిలో పెట్టుకుని ఆ ఆధారం జోలికి బలవంతులు చొరపడకుండా ఉంచేందుకు, అటువంటి వారి నుండి గిరిజనులను కాపాడాలనే ఉద్దేశ్యంతో రాజ్యాంగకర్తలు ప్రత్యేకమైన చట్టాలను రాజ్యాంగం ద్వారా ప్రసాదించడం జరిగింది.

అధ్యక్షా, ఇక విద్య విషయానికి వస్తే, చాలా గ్రామీణ ప్రాంతాల్లో లేకపోతే గిరిజన ప్రాంతాల్లో విద్యకు సంబంధించి చాలా సమస్యలు ఉన్నాయి. విద్యార్థుల సంఖ్య పెరుగుతున్నది కాని వారికి సదుపాయాలు ఏ మాత్రం పెరగడం లేదు. టీచర్ల పోస్టులు భర్తీ కావడం లేదు. పాఠశాలల్లో విద్యార్థులను చేర్చుకుంటున్నారు, అంకెలు చూపిస్తున్నారు, ఉత్తీర్ణులవుతున్నారు కాని, పాస్ అయిన వారు ఏ మాత్రం ప్రయోజకులు అవుతున్నారు అనే విషయం మీద పరిశీలన లేదు. ఆ దిశగా ఆలోచించకుండా పోతున్నారు.

స్కాలర్‌షిప్స్‌కు సంబంధించి చూసినట్లయితే, ఎస్సీ, ఎస్టీ, బిసి విద్యార్థులకు సంబంధించి స్కాలర్‌షిప్పులను ఈ రోజు వరకు ప్రభుత్వం విడుదల చేయలేదు. అదే విధంగా డైట్ ఛార్జీలను ఈ రోజు వరకు విడుదల చేయలేదు. స్కాలర్‌షిప్స్ ఇవ్వకపోవడం వల్ల చాలా మంది విద్యార్థులు ఉద్యమాలు చేస్తున్నారు, ఆందోళన చేస్తున్నారు. కళాశాలల్ని బహిష్కరించి, ఇళ్లకు

వెళ్లిపోయే పరిస్థితి ఉంది.   ఈ విధంగా పేద, బడుగు, బలహీన వర్గాల వారికి సదుపాయాలు కల్పిస్తున్నా, సంక్షేమ పథకాలు ఉన్నా, అవి సరైన క్రమంలో సరైన పద్ధతిలో అమలు జరపకపోవడం వల్ల, వాటిని అందుబాటులోకి తీసుకుని రాకపోవడం వల్ల ఎస్సీ, ఎస్టీ, బిసి విద్యార్థులు విలువైన విద్యా సమయాన్ని, విద్యావకాశాల్ని కోల్పోయే పరిస్థితులు ఈ రోజు ఏర్పడుతున్నాయి.  కాబట్టి వీటిని దృష్టిలో పెట్టుకుని, రేపు ప్రవేశపెట్టబోయే బడ్జెట్‌లో అయినా ఖచ్చితంగా సంవత్సరానికి సరిపడ స్కాలర్‌షిప్ మొత్తాల్ని కేటాయించినట్లయితే , వారికి న్యాయం చేయడానికి అవకాశం ఉంటుంది.

ఇక డ్వాక్రా సంఘాల విషయానికి వస్తే, ట్రైబల్ ఏరియా నుండి వచ్చిన ముగ్గురు శాసనసభ్యులము గత అసెంబ్లీ సమావేశాల్లో ముఖ్యమంత్రిగారి దృష్టికి కూడా తీసుకుని వెళ్లడం జరిగింది. మహిళా సాధికారిక కార్యక్రమాల ద్వారా మహిళా సంఘాలు బలపడుతున్నాయి, కాని విద్యాపరంగా ఈరోజుకీ మహిళలు వెనుకబడే ఉంటున్నారు. దీనికి కారణం, ఇప్పటికీ మహిళలకు ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో ప్రత్యేకంగా డిగ్రీ కాలేజీలు లేవు. వాళ్లు దాదాపు 110, 200 కి.మీ.ల దూరంలో ఉన్న మైదాన ప్రాంతాలకు వెళ్లి చదువుకోవలసిన దుస్థితి ఉంది. ముఖ్యంగా మా ఏజెన్సీ ఏరియా అంతటికీ ఒకే ఒక మహిళా డిగ్రీ కాలేజ్ ఉంది. దాంట్లో సుమారు మూడు వేల మంది విద్యార్థినులు ఉన్నారు. సరైన అకామడేషన్ లేదు. ఈ రకమైన పరిస్థితులు మారుమూల గిరిజన ప్రాంతాల్లో ఉన్నాయి. ఈ విధంగా ట్రైబల్ ఏరియాలో ఇన్ని సమస్యలు ఉంటే, వాటిని పరిష్కరించడానికి ఫలాన చర్యలు తీసుకుంటామని గాని, హామీలు గాని గవర్నర్‌గారి ప్రసంగంలో లేకపోవడం చాలా బాధాకరం, విచారకరం.

ఇక వైద్య విషయానికి వస్తే  వైద్యుల కొరత చాలా ఉంది. గ్రామీణ, గిరిజన ప్రాంతాల్లో సరైనటువంటి వైద్య సదుపాయాలు లేవు. హాస్పిటల్స్ అయితే ఉన్నాయి కాని, వాటి నిర్వహణకు సరైన సదుపాయాలు లేవు. ముఖ్యంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో కేవలం ప్రాథమిక వైద్యం మాత్రం అందించగల్గుతారు తప్ప అంతకంటే మెరుగైన వైద్యం అందించడానికి సరైన సదుపాయాలు లేవు. ఏదైన క్రిటికల్ పొజిషన్ ఏర్పడితే, 200,300 కి.మీ. దూరంలో విశాఖపట్టణంలో ఉన్న కె.జి.హెచ్. హాస్పిటల్‌కు రోగులు వెళ్లవలసిన పరిస్థితి ఉంది.
సా.6.10

వైద్యం పొందక ముందే చాలా మంది చనిపోవడం జరుగుతోంది. దీనికి సంబంధించి వైద్య సదుపాయాలు మెరుగుపరచాలి. మెరుగైన వైద్య సదుపాయాల కోసం అక్కడి పిహెచ్‌సిలను 20 పడకల ఆసుపత్రులుగా చేయడం గాని, లేకపోతే కమ్యూనిటీ హెల్త్ సెంటర్సును 100 పడకల ఆసుపత్రులుగా చేస్తే మెరుగైన వైద్యం అందించడానికి అవకాశం ఉంటుంది. దీనికి సంబంధించి సబ్ సెంటర్సును పెంచవలసిన అవసరం ఉంది. అలాగే 3 సంవత్సరాల సర్వీసు ఉన్న ఉద్యోగులను ట్రైబల్ ఏరియాల నుంచి పట్టణ ప్రాంతాలకు బదిలీ చేయాలనే పోలసీ చేయాలి. ఇన్ని రకాలైన సమస్యలు ఉన్నప్పటికీ వెనుకబడిన ప్రాంతాల సంక్షేమం మీద ఏమి చేస్తామనే ఆలోచన లేకపోవడం చాలా ఇబ్బందికరం, బాధాకరమైన విషయం ప్రభుత్వ దృష్టికి తెస్తున్నాను.

అధ్యక్షా, ఇక విద్యుత్. దీనికి సంబంధించి ఈ విద్యుత్ ప్రాజెక్టులన్నీ గిరిజన ప్రాంతాలలోనే ఉన్నాయి. మాచ్‌ఖండ్, సీలేరు, డొంకరాయి వంటి చోట్ల ఉత్పత్తి అయి, మైదాన ప్రాంతాలకు సప్లయి చేస్తున్నారు. పక్కనే ఉన్న గిరిజన గూడేలకు కరెంటు లేదు. ఈ రకమైన సమస్యలున్నాయి. దీనికి సంబంధించి రూ.300 కోట్ల రైతుల బకాయిలను ప్రభుత్వం చెల్లించింది. వర్షాలు పడ్డాయి. కరెంటు తయారు అవుతోంది. విద్యుత్ సంస్థలకు లాభాలు వస్తున్నాయి. విద్యుత్‌కు సంబంధించి కొంత మంది తెల్ల రేషన్ కార్డులు ఉన్న ఎస్‌సి, ఎస్‌టి, బిసిల గృహ అవసరాలకు సంబంధించి కరెంటును ఉచితంగా ఇస్తే న్యాయంగా ఉంటుంది. రూ.300 కోట్లను మాఫీ చేసిన ప్రభుత్వం గృహ అవసరాలకు, ముఖ్యంగా రెండు మూడు బల్బులు మాత్రమే వాడుకుంటున్నారు వీరు. ఈ రకమైన విద్యుత్ సమస్యలున్నాయి.  ఈ రోజు చీకటిలో బ్రతికే పరిస్థితి ఉంది.

గృహ నిర్మాణానికి సంబంధించి, గ్రామీణ ప్రాంతాలలో, మైదాన ప్రాంతాలలో అయితే కమ్మలతో ఇళ్లు నేసుకుంటారు. కాని ట్రైబల్ ఏరియాలలో మాత్రం గడ్డితో నేసుకుంటారు. కాని, గత పదేళ్లుగా గడ్డి దొరకడం లేదు. తుఫాను వల్ల భారీ వర్షాల వల్ల వందలాది ఇళ్లు కూలిపోయాయి. చెట్ల కింద నివసించే పరిస్థితి ఉంది. దీనికి సంబంధించి హౌసింగ్‌కు ఏమి చేయాలి, ఏ విధంగా ఆదుకుంటారనేది ఈ ప్రసంగంలో ఎటువంటి హామీ లేదు. దీనికి సంబంధించి ప్రజలు అధికారుల చుట్టూ తిరుగుతున్నారు. పెంకులు కావాలని తిరుగుతున్నారు. ఇళ్లు కూలిపోయాయి. ఎక్కడ ఉండాలి? వర్షాలు వస్తే ఎట్లా బ్రతకాలి? ఏ చెట్ల కింద ఉండాలి? బ్రతికున్న మనుషులం మేము, చెట్ల కింద ఉండలేము అంటూ అధికారుల చుట్టూ తిరుగుతున్నారు. పెంకుల కోసం కళ్లు కాయలు కాచేలాగా చూస్తున్నారు. దీనికి సంబంధించి, ప్రభుత్వం ఆలోచించాలి.

రహదారులు. ఈ రోజు కంప్యూటర్ల యుగం వచ్చింది. ఇంటర్నేషనల్ ఏర్‌పోర్టు గురించి ఆలోచిస్తున్నాము. ఫ్లైఓవర్ల గురించి, వాటి నిర్మాణం గురించి ఆలోచిస్తున్నాము. గ్రామీణ, గిరిజన ప్రాంతాలు చూస్తే ఈ రోజు మనుష్యులే వాహనాలు, వాహనాలే మనుష్యులు. నెత్తి మీద 20 నుంచి 25 కేజీల బరువు పెట్టుకుని ఉత్పత్తులను అమ్ముకోడానికి వెళ్లే పరిస్థితి. దీనికి లింకు రోడ్లు నిర్మించవలసిన అవసరం ఉంది. కనీసం బస్సులు తిరిగే విధంగా అయినా రహదారులను తారు రోడ్లుగా నిర్మిస్తే రవాణా సౌకర్యం మెరుగుపడే అవకాశం ఉంది.

తర్వాత త్రాగునీరు. దీనికి సంబంధించి, గ్రామీణ ప్రాంతాలలో దరిదాపు 70 నుంచి 78 శాతం ప్రజలు నివశిస్తున్నారు. ఆ ప్రాంతం వారికి త్రాగునీరు సదుపాయం లేదు. ఈ కారణంగా చాలామంది జ్వరాలు, చిన్న వ్యాధుల వల్ల చనిపోతున్నారు. దీనికి సంబంధించి సదుపాయాలు కల్పించవలసిన బాధ్యత ప్రభుత్వానిది. దీనికి సంబంధించి హామీ ఇవ్వలేకపోయారు. ప్రభుత్వం ఆలోచించి ఈ త్రాగునీటి సదుపాయం మెరుగుపరచడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలి.

గతంలో చింతపల్లి, ఎస్.కోట ట్రైబల్ ఏరియాలలో వేలాది మంది చనిపోయారు. ఇందులో ఇంటర్మీడియెట్ విద్యార్థులు ఉన్నారు. హైస్కూలు విద్యార్థులు ఉన్నారు. చిన్నపిల్లలున్నారు. మనిషి ఆయుష్షు 60 సంవత్సరాలు అయితే,అక్కడ 30 సంవత్సరాలే. 30 సంవత్సరాలు పైబడి బ్రతకడం గగనం అయిపోతోంది అధ్యక్షా. త్రాగునీరు సదుపాయం లేకపోవడం వల్ల ఇటువంటి ఇబ్బందులు వస్తున్నాయి. ఈ పరిస్థితులు మెరుగు పడవలసిన అవసరం ఉంది. అదే విధంగా గత తుఫానులో ఉన్న రహదారులు పాడైపోయాయి. తారు రోడ్లు పాడైపోయాయి. బాగు చేయమంటే నిధులు లేవంటున్నారు. గవర్నమెంటుకి రాశాము గాని డబ్బులు లేవంటున్నారు. ఇటువంటి ఇబ్బందులు కష్టాలు వెనుకబడిన ప్రాంతాలలో ఉన్న ప్రజలు అనుభవిస్తున్నారు. కాబట్టి ఈ అన్ని సమస్యలను దృష్టిలో ఉంచుకుని బడ్జెటులో అవసరాలకు సరిపడే విధంగా పరిష్కారం చూపించి నిధులు కేటాయించి వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వం దృష్టి పెట్టాలని కోరుతున్నాను.

ఇక రేషను కార్డులు ఇస్తామన్నారు. కాని ఇవ్వడం లేదు. తర్వాత కొన్ని ప్రాంతాలలో అంత్యోదయ కార్డులు ఇచ్చారు. నా నియోజకవర్గంలో 5 మండలాలకు ఇచ్చారు. ఒక మండలంలో ఇవ్వలేదు. రేషను కార్డులు చాలా ప్రాంతాలలో గ్రామాలలో ఇవ్వలేదు. ఈ రకమైన సమస్యలు ఉన్నాయి.

యువతకు ఉపాధి. నిరుద్యోగ సమస్య పెరుగుతోంది. రాజీవ్ యువశక్తి పథకం పెట్టారు చాలా బాగుంది. కాని ఒక సమస్య ఉంది. దానికి ఏజ్ లిమిట్ పెట్టారు. రాజీవ్ యువశక్తి పథకానికి దరఖాస్తు చేసుకుంటే, ఋణం కోసం దరఖాస్తు చేసుకుంటే, మళ్లీ ఏజ్ లిమిట్ పెట్టడం వల్ల నిరుద్యోగ యువకులు బాధ పడుతున్నారు. దీనిని సరిగా ఉపయోగించుకోలేకపోతున్నారు. ఐటిడిఎ కి నిధులు లేవు. జిసిసికి నిధులు లేవు.

ప్రభుత్వం ప్రకటించిన ప్యాకేజీలలో ఒక ప్యాకేజీ కూడా ఏజెన్సీ ప్రాంతంలో లేదు. జ్వరాల టైములో ముఖ్యమంత్రి గారిని కలిస్తే దోమతెరలిస్తామన్నారు. ముఖ్యమంత్రి గారికి చెప్పాము. దోమ తెరలు చనిపోయిన వారికి కప్పడానికి ఉపయోగపడతాయి గాని, చనిపోయే వారికి జబ్బు తగ్గించడానికి, జ్వరంతో ఉన్న ప్రజలకు ఉపయోగపడదు. వారికి తిండి పెట్టాలి. మంచి వైద్యం ఇవ్వాలి. అంటే ముఖ్యమంత్రి గారు అర్థం చేసుకుని వైద్య సదుపాయంతో బాటు, 6 వేల టన్నుల బియ్యం ఇవ్వడం మూలంగా అక్కడి ప్రజలకు కొంతైనా తిండి సదుపాయం ఇవ్వడం మూలంగా ఆ విధంగా ప్రజలను బ్రతికించుకునే పరిస్థితి వచ్చింది. అక్కడ హృదయవిదారకమైన పరిస్థితి ఉంది కాబట్టి ప్రభుత్వం ఆలోచించాలి.

ఛైర్మన్ : రాజారావు గారూ ముగించండి. డిమాండ్సులో మాట్లాడుదురు గాని.

శ్రీ ఎల్. రాజారావు : అధ్యక్షా, వృద్ధాప్య ఫించనులు వంటి అనేక సమస్యలు ఉన్నాయి.

వీటికి సంబంధించి గవర్నరు ప్రసంగంలో ఎస్‌సి సంక్షేమం, ఎస్‌టి సంక్షేమం, బిసి సంక్షేమం, మైనారిటీ సంక్షేమం వీటికి స్పష్టమైన విధానం అనేది లేదు. ఆలోచన లేదు. అందువల్ల ఈ గవర్నరు ప్రసంగానికి నా నిరశన తెలియజేస్తున్నాను. నాకీ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

సా . 6 . 20

శ్రీమతి డి . కె . అరుణ (గద్వాల్) : అధ్యక్షా, గవర్నరుగారి ఆధ్వర్యంలో నడుస్తున్న మన రాష్ట్రప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమం సమపాళ్లలో నడుస్తుంది అని చెప్పడం మనకు గర్వకారణం . ఈ రాష్ట్రప్రభుత్వం అధికారంలోకి వచ్చిన గత రెండు సంవత్సరాల నుండి విద్య, సాగునీటి రంగాలలో గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి విషయంలో గానీ చూపుతున్న శ్రద్ధ ఇందులో పొందుపరచబడింది . ముఖ్యంగా ఉచిత విద్యుత్ పంజాబ్, మహారాష్ట్ర వంటి పెద్ద రాష్ట్రాలకు కూడా కొరుకుడు పడని పరిస్థితిలో మనం గత రెండు సంవత్సరాల నుండి కొన్ని చోట్ల సమస్యలున్నా విజయవంతంగా ఇవ్వగలుగుతున్నాము . అదే తరుణంలో ఇతర అవసరాలకు ఇబ్బంది లేకుండా గ్రామీణ అభివృద్ధికి, వ్యవసాయానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వడం హర్షించదగిన విషయం . గత పది సంవత్సరాలుగా ఈ రంగాలు వెనుకబడ్డాయి . సాగునీటి రంగంలో చేపట్టిన ప్రాజెక్టుల ద్వారా కొన్ని సంవత్సరాలలో లక్షలాది ఎకరాల భూ విస్తీర్ణంలో పంటలు పండుతాయి . మహబూబ్ నగర్ జిల్లా చాలా వెనుకబడిన జిల్లా . జూరాల ప్రాజెక్టు ఉన్నా కూడా కేవలం ఒక లక్ష ఎకరాలకు మాత్రమే గత కొన్ని సంవత్సరాలుగా నీళ్లు ఇవ్వగలుగుతున్నది . ఇప్పుడు చేపట్టిన ప్రాజెక్టుల ద్వారా మా జిల్లాలో దాదాపు 8 లక్షల ఎకరాలు సాగు కాబోతున్నది . ఇది అభివృద్ధికి దోహదపడే అతంత విలువైన పథకం . వీటిపైన ప్రతి ఒక్కరూ కూడా రైతులు ఎంతో ఆశ పెట్టుకుని ఇవి ఎప్పుడు పూర్తి అవుతాయా అని ఎదురు చూస్తున్నారు . మనం చూస్తున సాంకేతిక విషయాలకు సంబంధించి కొన్ని సందేహాలు ఉన్నాయి . మన రాష్ట్రంలో సాగునీటి ఉద్యమంలో అర్ధరధులు, అతిరధ మహారధులు , యొధానయోధులు పదవీ విరమణకు దగ్గరగా ఉన్న కొంతమంది ఇంజనీర్లు ఈ యొక్క మహాకార్యం పూర్తిచేస్తారా అనే సందేహం ఉంది . వార్షిక బడ్జెట్‌లో కేటాయించిన నిధులలో పనులకు కనీసం 60 శాతం ఖర్చుచేస్తే పూర్తిచేయలేము అనే అనుమానం కూడా కలుగుతున్నది . ఇటువంటి కారణాల వలన రైతులు అసలు ప్రాజెక్టులు ఏనాటికైనా వస్తాయా అనే సందేహం వ్యక్తం చేస్తున్నారు . దీనిపై ఆత్మపరిశీలన చేసుకోవలసిన అవసరం ఉన్నది . గతంలో పెద్దఎత్తున నిర్మించిన నాగార్జున సాగర్, శ్రీశైలం మినహాయించి నాణ్యత లేకుండా నిర్మించిన సాగునీటి ప్రాజెక్టులు మాత్రం మన రాష్ట్రంలో ఉన్నాయి . పూర్తి సామర్థ్యంతో నిర్మించిన ప్రాజెక్టులు ఎప్పటికైనా వినియోగించుకోగలమా అని అనుమానం వస్తుంది . పెన్న అహోబిలం, మిడ్ పెన్న, చిత్రావతి, సోమశిల, కండలేరు , ఎస్ . ఆర్ . ఎస్ . పి ప్రాజెక్టులలో ఏ మేరకు పూర్తి సామర్థ్యం నీరును నిల్వచేసుకోగలుగుతున్నాము అనేది ఆలోచించాలి . పూర్తిస్థాయి జాగ్రత్తలతో వాడుకోడానికి అవసరమైన తీరు తెన్నులు

కూడా గమనించవలసిన బాధ్యత మన మీద ఉంది . అధికారులు తప్పు చేస్తే తగిన చర్యలు తీసుకుని, ప్రాజెక్టు నిర్మాణం ఆగిపోకుండా తగుచర్యలు తీసుకోవలసిన అవసరం ఉంది . ప్రాజెక్టులన్నీ అనుకున్న సమయంలో పూర్తిచేయాలంటే ల్యాండ్ ఎక్విజిషన్ మేజర్‌గా భావించి, అది త్వరగా అయ్యే విధంగా ప్రభుత్వం తగుచర్యలు చేపట్టాలి . వ్యవసాయ రంగంలో కూడా రైతు దగ్గరకు ఎటువంటి ఫలితాలు చేరుతున్నాయనేది విశ్లేషించి వారికి కలుగుతున్న ప్రయోజనాలను ఇన్‌లైన్ సర్వే చేయాలి . దీనిపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను .

మత్స్యపరిశ్రమకు సంబంధించి ప్రైవేటు, పెద్దవారి ద్వారా , వారికి వచ్చే ఆదాయం ద్వారా ప్రభుత్వానికి ఆదాయం వస్తుంది గాని అసలైన మత్స్యకార్మికుల జీవితాలలో వెలుగు రావడానికి తీసుకునే చర్యల గురించి ప్రస్తావించబడాలి . తుఫాను సూచనలు ఇచ్చి సముద్రంలోకి వెళ్ల కూడదు అని ప్రకటించినా, వారి కుటుంబపోషణకు ప్రాణాలకు తెగించి సముద్రంలోకి వెళ్లేవారికి ప్రభుత్వం ఏమి ప్రయోజనం చేయబోతున్నది అనేది చెప్పాలి .

ఇందిరమ్మ గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి విషయానికి ఇందిరమ్మ ఆదర్శ గ్రామాల పేరిట మన రాష్ట్ర జనాభాలో వచ్చే మూడు సంవత్సరాలలో సాలుకు 30 శాతం వంతున గ్రామీణాభివృద్ధిని తీసుకోవడం జరిగింది . ఇది చాలా హర్షించదగిన విషయం . గ్రామాలలో ఉన్న బడుగు బలహీన వర్గాలకు ఇండ్లు లేనివారికి ఇండ్లు, వృద్ధులకు పింఛనులు వికలాంగులకు భృతి ఇచ్చే కార్యక్రమం హర్షించదగినది . ఇందిరమ్మ గ్రామాలలో ఇండ్ల నిర్మాణానికి ప్రభుత్వం ఒక కార్యక్రమం తీసుకుంటే బాగుంటుంది . ఇండ్లు ఇచ్చినా కట్టుకోలేని పరిస్థితిలో వాళ్లు ఉన్నారు . సగంలో ఇల్లు ఆగిపోవడం, శాంక్షన్ అయినా, పునాది స్థాయిలో నిలిచిపోవడం వంటి పరిస్థితులు ఉన్నాయి . దీనిని అధిగమించడానికి ప్రభుత్వం ఏమన్నా ఆలోచన చేయాల్సిన అవసరం ఉందని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను .

ఎడ్యుకేషన్ పరంగా గానీ, వైద్యపరంగా గానీ మన గ్రామాలలో ఏరియా హాస్పిటల్స్‌లో , ప్రాథమిక హాస్పిటల్స్‌లో వైద్య సదుపాయాలు చాలా అధ్వాన్నంగా ఉన్నాయి . పేదవాడు హాస్పిటల్‌కు వెళితే మందులు ఇచ్చే పరిస్థితి హాస్పిటల్స్‌లో లేదు . చాలా గ్రామాలలో కుక్కకాటుకు హాస్పిటల్స్‌కు వెళితే అందుకు కావలసిన మందు వేల రూపాయలలో ఉంటుంది . అది హాస్పిటల్స్‌లో అందుబాటులో లేకపోవడం వలన చాలామంది కుక్క కాటుకు చనిపోతున్న పరిస్థితి ఉంది .

విజయవాడ, విశాఖపట్టణాలలో సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్స్ పెట్టాలని ప్రతిపాదించినట్లుగా తెలిపారు .
సా. 6.30

చాలా సంతోషం . అదే విధంగా వరంగల్‌లో వున్న ఎం.జి.ఎం. ఆసుపత్రి స్థాయిని 690 పడకల స్థాయి నుంచి 1000 పడకల స్థాయికి పెంచారు, అది చాలా హర్షించదగిన విషయం. అదే విధంగా వెనుకబడిన మా మహబూబ్ నగర్ జిల్లాలో కూడా ఒక సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని ఏర్పాటు చేయాలని కోరుతున్నాను. ఏరియా ఆసుపత్రులలో వుండే సదుపాయాలను పెంచాలని, ఆసుపత్రిలో మందులను అందుబాటులో వుంచాలని, డాక్టర్లు మెరుగైన సేవలు అందించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

అట్లాగే విద్య విషయంలో రాష్ట్రంలో 3 ప్రాంతాలలోని ప్రజల విద్యావసరాలను తీర్చేందుకు ప్రభుత్వం నిజామాబాదు, రాజమండ్రి, కడపలలో 3 కొత్త విశ్వవిద్యాలయాలను ఏర్పాటు చేయాలని నిర్ణయిరిచింది. ఇది చాలా హర్షించదగ్గ విషయం . కాని మహబూబ్‌నగర్ లోని కళాశాలలను నిజామాబాదు విశ్వవిద్యాలయానికి ఎఫిలియేట్ చేయాలని ప్రతిపాదించినట్లుగా తెలుస్తోంది. అట్లా కాకుండా, హైదరాబాదుకు మహబూబ్‌నగర్ జిల్లా దగ్గరగా వుంటుంది కాబట్టి, ఉస్మానియా యూనివర్సిటీకి అఫిలియేషన్

ఇవ్వాలని, మాకు చాలా దూరంగా వున్న నిజామాబాదు విశ్వవిద్యాలయానికి విద్యార్థులు వెళ్లి రావాలంటే కష్టం కాబట్టి ఆ విశ్వవిద్యాలయానికి ఎఫిలియేషన్ ఇవ్వకూడదని తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

అట్లాగే మండలానికి కోటి రూపాయలను డ్వాక్రా సంఘాలకు పావలా వడ్డీకి గత సంవత్సరం ఇవ్వడం జరిగింది. ఈ సంవత్సరం మండలానికి రు.2 కోట్లు ఇవ్వడానికి ప్రభుత్వం నిర్ణయించింది. ఇది చాలా హర్షించదగిన విషయం . మహిళా గ్రూప్‌లకు ఇవ్వడానికి సంకల్పించడం చాలా మంచిదే, వారికి ఉపాధిని పెంచేందుకు అవకాశాలను కల్పిస్తున్నారు. ఈ విషయంలో ఒక చిన్న సలహా. మనం ఎటూ మండలానికి రు.2 కోట్లు చొప్పున ఇవ్వబోతున్నాము కాబట్టి మండలాన్ని ఒక యూనిట్‌గా తీసుకుని మహిళలకు చిన్న చిన్న కాటేజ్ ఇండస్ట్రీస్ ఏర్పాటు చేస్తే బాగుంటుందని తెలియజేస్తూ, ఈ అవకాశం ఇచ్చిన తమకు ధన్యవాదాలు తెలుపుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ జి.కిషన్ రెడ్డి : అధ్యక్షా, ఈ రోజు ఉదయం మనం ఒక తీర్మానాన్ని చేయడం జరిగింది. ముస్లిమ్ మతస్తులకు ఆరాధ్య దైవమైన మహ్మద్ ప్రవక్త మీద కార్టూన్లు వేసినందుకు నిరసనగా అసెంబ్లీలో అన్ని రాజకీయ పార్టీలూ కలసి, జరిగిన సంఘటనను ఖండిస్తూ, ముస్లిమ్‌లకు సంఘీభావం ప్రకటిస్తూ, మత దురహంకారాన్ని, మత వివక్షతను వ్యతిరేకిస్తూ ఒక తీర్మానాన్ని గౌరవ ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టడం జరిగింది. దానిని అందరం ఏకగ్రీవంగా ఆమోదించడం జరిగింది.

పాత నగరంలో మత ప్రార్థనల సందర్భంగా గుమిగూడిన ఒక వర్గం హిందువుల మీద పెద్దఎత్తున దాడి చేయడం జరిగింది. కొన్ని షాపులను, స్కూటర్లను తగల పెట్టడం జరిగింది. ఈ రోజు శుక్రవారం కాబట్టి అటువంటి సంఘటన జరుగడానికి అవకాశం వుందని మనకు ముందే తెలిసినప్పటికీ కూడా ఆ సంఘటనను ప్రభుత్వం అరికట్టలేకపోయిందని భావిస్తున్నాను. ఇక్కడ గౌరవ హోమ్ మినిస్టర్ గారు వున్నారు కాబట్టి ఒక స్టేట్‌మెంట్ చేయాలని కోరుతున్నాను.

చైర్మన్ : వారు ప్రకటన తరువాత చేస్తారు, ముందర మీరు గవర్నరుగారి ప్రసంగం మీద ధన్యవాదాలు తెలిపే తీర్మానం మీద మాట్లాడండి.

శ్రీ జి.కిషన్ రెడ్డి : సర్, నేను రేపు మాట్లాడతాను, నాకు కొంచం టైమ్ ఎక్కువ కావాలి.

చైర్మన్ : రేపు ముఖ్యమంత్రి గారు సమాధానం చెబుతారు, ముందు మాట్లాడండి.

శ్రీ జి.కిషన్ రెడ్డి : సర్, నాకు అవకాశం ఇవ్వకపోయినా పరవాలేదు కాని, నాకు 5 నిమిషాల సమయం మాత్రం సరిపోదు. అధ్యక్షా, గవర్నరుగారి ప్రసంగం మీద ధన్యవాదాలు తెలిపే తీర్మానాన్ని మన గౌరవ సభ్యులు డా. జి.చిన్నారెడ్డిగారు ప్రవేశపెట్టారు. నేను దానిని పూర్తిగా వ్యతిరేకిస్తున్నాను. ఎందుకంటే గవర్నరు గారి ప్రసంగం చాలా లోపభూయిష్టంగా వుంది. ప్రధానంగా రాష్ట్రంలో వున్న నీటి పారుదల శాఖకు సంబంధించి, జల యజ్ఞం పేరు మీద ఈ రాష్ట్ర ప్రభుత్వం చాలా కార్యక్రమాలను తీసుకుంటున్నది. నీటి పారుదల శాఖ అవినీతి పారుదల శాఖగా పేరు ప్రఖ్యాతులు గాంచిందని ఈ సందర్భంగా ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను.

ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్ గురించి వార్తా పత్రికలలో వార్త రాని రోజు వుండదు. ఈ పత్రికా, ఆ పత్రికా అని కాదు, అన్ని పత్రికలలో వార్తలు వస్తాయి. ఎన్ని వార్తలు వస్తున్నప్పటికీ దున్నపోతు మీద వర్షం కురిసినట్లుగా అధికారులు వ్యవహరిస్తున్నారు

తప్ప అక్కడ జరుగుతున్న పొరపాట్లను సరిదిద్దుకునే ప్రయత్నాలు మాత్రం చేయడం లేదని ప్రభుత్వం దృష్టికి ఈ సందర్భంగా తీసుకురాదలచుకున్నాను.

ప్రాజక్ట్ అంచనాలు ప్రతిరోజూ ఎందుకు పెరుగుతున్నాయి ? కాంగ్రెస్ పార్టీకి సంబంధించి అనేకమైన కంపెనీలకు కాంట్రాక్ట్‌లు ఇచ్చే సందర్భంగా అనేకానేక నిబంధనలను మార్చుకోవడం జరిగింది. ఈ రోజు ప్రాజక్ట్‌లలో వున్న అవినీతి గురించి మాట్లాడితే మొత్తం ప్రాజక్ట్‌లనే ప్రతిపక్ష పార్టీలు అడ్డుకుంటున్నట్లుగా ప్రభుత్వం ఒక తప్పుడు ప్రచారం చేస్తున్నది. ఈ రోజు అవినీతికి పాల్పడుతున్న వారు, ఆ అవినీతికి సంబంధించిన సాక్ష్యాలు దొరకకుండా చేస్తున్నట్లుగా కనిపిస్తోంది. ఈ రోజు అనేకమైన ప్రాజక్ట్‌ల విషయంలో పారదర్శకంగా వ్యవహరిస్తున్నామని ప్రభుత్వం చెబుతూ, ప్రాజక్ట్ స్థలాలలో చర్చ పెట్టడం జరిగింది. ఆ చర్చల ద్వారా ప్రభుత్వం ఏమి సాధించింది ? ఆ చర్చలలో వచ్చిన ఏ ఒక్క సూచననైనా ప్రభుత్వం తీసుకుందా అని అడుగుతున్నాను.

ఆ చర్చలకు అనేక పార్టీలు రాలేదు. ఈ ప్రభుత్వం సంగతి తెలిసి వారి మిత్ర పక్షాలు కూడా చర్చకు రాలేదు. మిత్రపక్షాలు కూడా చర్చలకు రాకపోయినప్పటికీ, ఇరిగేషన్ చర్చలలో మేము పాల్గొని ఇచ్చిన ఏ ఒక్క సూచనను కూడా ప్రభుత్వం సానుకూలంగా పరిగణనలోకి తీసుకోనపుడు ఎందుకు ఈ చర్చలు పెట్టడం ? ఏదో రకంగా ప్రాజక్ట్‌లను ప్రతిపక్షాలు అడ్డుకుంటున్నాయని ఒక వంక పెట్టి తప్పించుకోవడానికే ఈ చర్చలు పెడుతున్నారు తప్ప, చర్చలలో ప్రాక్టికల్‌గా వచ్చే సూచనలు ఏవైతే వున్నాయో, పొరపాట్లు జరుగుతున్నాయి, వాటిని సరిదిద్దుకోమని చెబుతున్నప్పటికీ, వాటిని చూస్తాము, చేస్తామని చెబుతున్నట్లుగా వుందే తప్ప ఆ చర్చలకు సంబంధించి ఏ విధమైన పటిష్టమైన నిర్ణయం తీసుకోవడం లేదు.

ఈ రోజు రు.46 వేల కోట్లతో 26 ప్రాజక్ట్‌లను ప్లాన్ చేసారు. నిధుల గురించి అడిగితే బిచ్చమెత్తుతాము, మనసుంటే మార్గం వుంటుంది అని రకరకాలుగా చెబుతారు కాని సరియైన నిర్మాణాత్మమైన నిర్ణయాన్ని మాత్రం చెప్పరు. ప్రభుత్వం యొక్క చిత్తశుద్ధి మాత్రం కనిపించడం లేదు. అనేకమైన ఆర్థిక సంస్థలు మాకు నిధులు ఇవ్వబోతున్నాయని ఊదరగొట్టేస్తున్నారు. ఇప్పటివరకూ ఏ సంస్థలతో ఆర్థికపరమైన ఒప్పందాలు కుదుర్చుకున్నారని అడుగుతున్నాను.
సా.6.40

ఈనాడు ఆసియా దేశం రాబోతుందని అన్నారు. చర్చలు జరుపుతున్నామని అన్నారు. ఆసియా దేశానికి అధికారులను పంపుతున్నామని అన్నారు. వారు వచ్చి పోయారని అన్నారు. మరి ఎక్కడ ఉంది. ఏది ఎక్కడ పోయిందో? ఇరిగేషన్ పాలసీ అన్నారు, విదేశీ పాలసీ అన్నారు. ప్రపంచ బ్యాంక్ అన్నారు. ఏమి అయ్యాయి. చాలా కబుర్లు చెప్పారు. ఆ విషయాలన్నీ చెప్పవలసిన అవసరం ఉంది. ఇంత వరకూ ఏ ఒక్కటీ కార్యరూపం దాల్చలేదు. ఈ రోజు ఒక్కరూ ఒక్క పైసా మనకు ఇప్పటికీ ఇవ్వలేదు. ఇప్పటివరకూ నీటిపారుదలకి సంబంధించి ప్రభుత్వానికి ఏ ఆర్థిక సంస్థలు ఎంతమేరకు నిధులు ఇచ్చాయి. ఇవ్వబోతున్నాయి. ప్రతిపక్ష పార్టీకి తెలియదు. ప్రభుత్వానికి ఏమైనా తెలుసా? తెలిస్తే పెట్టవలసిందిగా కోరుతున్నాను. ఇంతవరకూ ఎవరితో ఒప్పందం కుదుర్చుకున్నారు? ఎన్ని వేల కోట్లు తెచ్చారు. ప్రజలకు చెప్పవలంసిన బాధ్యత ఉందని తమ ద్వారా కోరుతున్నాను. ఈ రోజు రాష్ట్రంలో 5 సంవత్సరాలుగా పని చేస్తున్న ప్రముఖ ఆర్థిక పారిశ్రామికవేత్త ప్రస్తుతం కేంద్ర ఆర్థిక సంస్థ ఛైర్మన్ రంగరాజన్ రాష్ట్రంలో తలపెట్టిన ప్రాజెక్టుల మీద ఇచ్చిన ఆర్థిక సహాయం మీద పెదవి విరిచారు. ఆ సంగతి తమకు తెలుసు. మన కేంద్ర ఆర్థిక శాఖామంత్రి ఈ రాష్ట్రానికి ఆ విధంగా ఇస్తాము అనడం, రాష్ట్రాలకు ఇవ్వాలని చెప్పిన విషయం ఆయన పెదవి విరిచి చెప్పారు. ఈ రోజు పోలవరం ప్రాజక్ట్ విషయంలో ప్రభుత్వం మొండిగా వ్యవహరిస్తోంది. ప్రభుత్వం ప్రతిపక్ష పార్టీలతో చర్చలు జరిపిన , చర్చల్లో ఏదో ప్రచారానికి కండితుడుపు చర్యలే జరుగుతున్నాయి. ఏ ఒక్క నిర్మాణాత్మక సూచనలని ప్రభుత్వం తీసుకోవడానికి వీలు లేదు. మిగతా ప్రాజెక్ట్స్ విషయంలో జిల్లాకు చొప్పున చర్చలని, పోలవరం మీద జరిపిన చర్చలుల

నిర్మాణాత్మకంగా జరిగినట్లు, ఎందుకు చర్చలు? ప్రభుత్వం మంచి నిర్ణయానికి వస్తే ఎందుకు చర్చలు. ఈనాడు అభివృద్ధి అనేది అందరికి ఆమోదయోగ్యంగా ఉండాలి. ఈ రోజు సంస్కృతి, విధానాల మీద అభివృద్ధికి పునాది వేయాలితప్ప శవాలను పేర్చి వారధి కడదామంటే ఏ జాతి ఒప్పుకోదు. ఒరిస్సా కాల్పులలో గిరిజనులు చనిపోయిన సంగతిని మననచేస్తున్నాను. ఈ రోజు 29 ప్రాజెక్టులు కోస్తా జిల్లాలో 11, రాయలసీమలో 7 నిర్మిస్తున్నారు. కోస్తా జిల్లాలో 11 లో 9 ప్రాజెక్టులు గ్రావిటీ ద్వారా ఉన్నాయి రెండు మాత్రమే ఎత్తిపోతల పథకాలు. రాయలసీమలో 7 ప్రాజెక్టుల్లో 6 గ్రావిటి ద్వారా, 1 మాత్రమే ఎత్తిపోతల పథకాలు, తెలంగాణాలో నిర్మిస్తున్న 11 ప్రాజెక్టిల్లో 10 ప్రాజెక్టులు ఎత్తిపోతల పథకాలు ఉన్నాయి. 1 మాత్రమే గ్రావిటి ద్వారా నిర్మిస్తున్నారు. ఈ విధంగా ఈ ఎత్తిపోతల పథకాలు భవిష్యత్తులో పది కాలాల పాటు ఈ రాష్ట్రంలో పని చేయాలంటే వీరు పెట్టిన ప్రాజెక్టులు సకాలంలో తెలంగాణా ప్రాంతానికి అభివృద్ధి పని చేయాలంటే ఆ ప్రాజెక్టులకు సంబంధించి విద్యుత్ ఏ విధంగా ఇస్తారో చెప్పవలసిన అవసరం ఎంతైనా ఉంది. ఈ 10 ఎత్తిపోతల పథకాలకు విద్యుత్‌ని ఏ విధంగా తీసుకువస్తారో అది ఎక్కడ ఉత్పత్తి చేస్తారో తద్వారా సాగునీటిని అందిస్తే ఫీజిబిలిటి ఉంటుందా అనే విషయం ప్రభుత్వం స్పష్టం చేయవలసిన అవసరం ఉంది. భారతీయ జనతా పార్టీ తరపున మేము ఈ విషయాలు చెప్పడం జరిగింది. సాగునీటి ప్రాజెక్టుల్లో ఎత్తిపోతల పథకాల ద్వారా నిర్మాణాలు కొనసాగిస్తే వాటికి విద్యుత్ ఎక్కడ అనేది ఆలోచించాలి. తెలంగాణా ప్రజలు ఎప్పటి నుండో ఎదురుచూస్తున్నారు. ఇచ్చంపల్లి ప్రాజెక్ట్ గురించి ఎందుకు పట్టించుకోవడం లేదు. పోలవరానికి సంబంధించి అంటే ఇంటర్ స్టేట్ ప్రాజెక్ట్ కాబట్టి మధ్యప్రదేశ్, ఒరిస్సా రాష్ట్రాలతో ఒప్పందం గురించి మాట్లాడినప్పుడు మరి ఇచ్చంపల్లికి సంబంధించి చత్తీస్‌గడ్‌తో చర్చలు ఎందుకు జరపడం లేదు. పనులు ఎందుకు ప్రారంభించలేదని తమద్వారా బి.జె.పి. తరపున ప్రశ్నిస్తున్నాను. ప్రాణహిత, ఎల్లంపల్లి లింక్ ప్రాజెక్టులు ఎందుకు జలయజ్ఞంలో చేర్చలేదు. మేము సర్వే కోసం ఆదేశించాము. ఉత్తర్వు ఉందన్నారు. ఈనాడు దుమ్ముగూడెం, దేవాదుల తెలంగాణా జిల్లాలకు సంబంధించిన ప్రాజెక్టుల మీద ప్రభుత్వం ఎందుకు చర్చలు జరపడం లేదని తమ ద్వారా కోరుతున్నాను. గోదావరీ నీటిని భవిష్యత్తులో పోలవరం ద్వారా లేదా పులిచింతల ద్వారా తెలంగాణా జిల్లాలకు, రాయలసీమ జిల్లాలకు సంబంధించి ఏ విధంగా ఉపయోగించుకోవడానికి అవకాశం ఉందో ఆలోచించవలసిందిగా మా పార్టీ ద్వారా కోరుతున్నాను. నీటిపారుదల ప్రాజెక్టులకు కేంద్రం సత్వరమే అనుమతి ఇవ్వవలసిన అవసరం ఉందని కోరుతున్నాను. ఈ రోజు కాంగ్రెస్ పార్టీ నేతృత్వంలోని ప్రభుత్వం ఉన్నప్పటికీ ఈ సాగునీటి ప్రాజెక్టుల విషయంలో ఏమి సాధించామనే విషయం తేల్చవలసిన అవసరం ఉంది. రాష్ట్ర ప్రభుత్వం జలయజ్ఞం అని భారీ ప్రాజెక్టులు ప్రారంభించారు. ఈ ప్రాజెక్టులకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం మన రాష్ట్రానికి ఏమి ఇవ్వబోతోంది? ఏ రకమైన నిధులు తీసుకురాబోతుంది. రెండు సంవత్సరాలు అయింది. రెండు బడ్జట్‌లు అయ్యాయి. మూడవ బడ్జట్ రాబోతుంది. ఈ సాగునీటి ప్రాజెక్టులకి సంబంధించి ఏ రకమైన సహాయం తీసుకుంటున్నారో, దానికి తగు ప్రయత్నాలు ఏమి చేస్తున్నారో చెప్పవలసిన అవసరం ఉంది. ఈ సాగునీటి ప్రాజెక్టులు ఒకటే కాదు. నిజంగా గ్రామాలలో ప్రజలకు గ్రౌండ్ వాటర్ పెరగాలంటే ఉన్న చెరువులు, కుంటలు ప్రభుత్వం దృష్టిలో పెట్టుకొని వాటిని అభివృద్ధి చేయవలసిన అవసరం ఉంది. కాంగ్రెస్ పార్టీ గతంలో ప్రతిపక్షంలో ఉన్నప్పుడు రాజశేఖర రెడ్డిగారు నిరుద్యోగులకు సంబంధించి ఎక్కడ, ఎవరు సమావేశాలు జరిపినా హాజరై వారికి ఈ తెలుగుదేశం పార్టీ ఏమీ చేయడం లేదు. మేము అధికారంలోకి వస్తే మీకు ఉద్యోగాలు ఇస్తాము, పర్మినెంట్ చేస్తాము, పదోన్నతులు కల్పిస్తామని చెప్పేవారు. ఎన్నికల మ్యానిఫెస్టోలో స్పష్టంగా చెప్పారు. గవర్నర్‌గారి ప్రసంగంలో దానికి సంబంధించిన విషయం పొందుపరచలేదు. 2.50 లక్షల ఉద్యోగాలు ఇస్తామని అన్నారు. బి.సిలకు సంబంధించి 70,000 బ్యాక్‌లాగ్ పోస్టులు భర్తీ చేస్తామన్నారు. ఎస్.టి., ఎస్.సీలకు సంబంధించి 50,000 పోస్టులు భర్తీ చేస్తామన్నారు. ఈ రోజు గవర్నర్‌గారి ప్రసంగంలో అవేవి పొందుపరచలేదు. రాష్ట్రంలో ఈనాడు విధానపరమైన ఎన్నికల ప్రణాళికలో చెప్పిన 2.50 లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తారా, చేయరా? ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాల తరువాత అయినా చెప్పవలసిన అవసరం ఉందని కోరుతున్నాను. ఈ రోజు గత ప్రభుత్వం ఉద్యోగాలను తగ్గిస్తోందని ఆందోళన చేస్తున్నా, కాంగ్రెస్ పార్టీ అధికారంలో రాగానే ఉద్యోగాల నియామకాలు విస్మరించింది. అదే విధంగా రాజీవ్ యువశక్తి పథకంఅని వారి నాయకుడి పేరు పెట్టుకున్నారు. నిరుద్యోగుల పేరిట ఫలితంగా వస్తుందని అన్నారు. రాజీవ్ యువశక్తి ఎక్కడ ఉంది?

హైదరాబాద్ నగరంలో ఎంతవరకు ఇచ్చారు.  ఈ విషయంలోబ్యాంకుల మాట చెప్పారు.  కొల్లేటరల్ సెక్యురిటీ లేకుండా బ్యాంకులు ఏ విధమైన సహాయం చేయడం లేదు. ప్రభుత్వం ఆ విషయం ఆలోచన చేయాలి.

( అంతరాయం )

శ్రీ పి. కేశవ్: అధ్యక్షా, కోరమ్ లేదు.

( అంతరాయం )

లెక్క చూడడంలో కొంత మందిని మర్చిపోయి ఉంటారు.

( అంతరాయం )

వారంతా ఇప్పుడే వస్తున్నారు. చూడండి, చూడండి.

శ్రీ కె. రోశయ్య: తగిన కోరం ఉంది.  కోరం లేనప్పుడు, చెప్పేటప్పుడు దానికి ఒక ప్రొసీడ్జర్ ఉంది. తమరు బెల్ కొడతారు. చూస్తారు, కోరమ్ లేదంటే అడ్జర్న్ చేస్తారు.  అక్కడ కూర్చున్నవారు నేను చెప్పిన తరువాత వచ్చారు అనేది పద్ధతి కాదు. ఈ సంగతి వదిలేయండి. ప్రధాన ప్రతిపక్షం వైపు నుండి వారికి ఎంత ఆసక్తి ఉందో తెలుస్తూనే ఉంది.

సా.6.50

ప్రధాన ప్రతిపక్షంగా మీకు ఎంత ఆసక్తి ఉంది? మీరు ఒక్కరే ఉండి మిగతా వారిని బయటకు పంపించి ఒకవేళ 30కి మందికి తక్కువ లెక్క వేసుకోడానికా?

శ్రీ పి. కేశవ్ :- అధ్యక్షా, తమరు బెల్ కొట్టిన తరువాత నేను గుర్తు చేయడం సరైంది కాదు. సభ జరిగేటప్పుడు సభాపతి దృష్టికి 'కోరం' లేదు అన్న పాయింట్ తీసుకురావచ్చు.  రోశయ్య గారు రివర్స్‌లో చదువుకొంటారు.  ఏదో కౌన్సిల్ రూల్స్ చదువుకొని వచ్చి ఇక్కడ చెపుతున్నారు.  వారిని (అప్పుడే సభలో వచ్చిన సభ్యులను) కౌంట్ లోకి తీసుకోరాదని అనడం లేదు. నేను గుర్తు చేసిన తరువాత ఆ ఆరు మంది తో కలిపితే ముప్పై మంది అయ్యారు.  మా సభ్యులు సభలొ లేరని అంటే నేనే వారిని ప్రక్క రూమ్‌కి పంపించాను. ప్రజా సమస్యలపై ఎంత దృష్టి ప్రభుత్వం పెడుతోందో ఎక్స్‌పోజ్ చేయడానికి నేను చెప్పాను.

శ్రీ కె. రోశయ్య :- అధ్యక్షా, కేశవ్ గారు యువకుడు.  బాగా చదువుకొన్న వారు. నేను ఏదో ఎలిమెంటరీ పాఠశాలలో చదువుకొన్న వాడిని.  As per Rule 15 in Chapter-IV of Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly, "If at any time, it is brought to the notice of the Chair that there is no quorum, the quorum bells shall rung and if there is still jo quorum, the person presiding shall adjourn the House to a later hour on the same day or to the next day on which the Assembly ordinarilyu sits."  కనుక రోశయ్య గారు కౌన్సిల్‌లో చదువుకొన్నాడు ఇక్కడ ఎందుకు చదువుకొలేదని అంటున్నారు.  ఈ రూల్స్ బుక్ మీరు చదువుకోండి.

